# క్రాంతి

## లోపలి పేజీల్లో


వోల్కర్ వివాదం...........5వ పేజీ
డబ్లు.టి.ఓ సదస్సు........9వ పేజీ
జహనాబాద్..................11వ పేజీ
నల్లదండు ముఠాలు....23వ పేజీ
'సల్వా జుడూం'...........27వ పేజీ
కార్మిక వర్గం ప్రతిజ్ఞ-మధ్య పేజీ
ఫ్రాన్స్‌లో మంటలు.....49వ పేజీ
కళింగనగర్ కాల్పులు-51వ పేజీ



**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఎ.పి, ఎన్.టి, ఎ.ఒ.బి కమిటీల అధికార పత్రిక**

**సంపుటి : 30 సంచిక : 1 జనవరి-ఫిబ్రవరి 2006 వెల : ఐదు రూపాయలు**


# జలయజ్ఞం పేరిట కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న తప్పుడు విధానాలను ఎండగట్టండి! గోదావరిపై తెలంగాణాకు ఉపయోగపడే ప్రాజెక్టులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని పోరాడాలి!!

రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే జలయజ్ఞాన్ని ప్రారంభించింది. ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన ఈ యజ్ఞానికి ప్రచారానికి కొదువలేదు. దీన్ని ప్రారంభించిన రాజశేఖర్ రెడ్డి అపరభగీరథుడని, రైతుల ఆత్మహత్యలు మటుమాయం అవుతాయని, రాష్ట్రం హరితాంధ్ర ప్రదేశ్‌గా రూపు దిద్దుకొంటుందని, ప్రభుత్వం, దానికి వంత పాడే పత్రికలు వేనోళ్ల పొగిడాయి. ప్రజలు కూడా యిదంతా నిజమనుకునేలా ప్రచారం, ఆరంభ హడావుడి సాగింది. ఒక సంవత్సరం గడిచి పోయిన తదుపరి జలయజ్ఞం అసలు రూపం ప్రజల ముందుకొస్తున్నది. అవకతవకలతో ప్రారంభమైన టెండర్ల వ్యవహారం, ఎక్కడికక్కడ తలెత్తుతున్న నిర్వాసితుల సమస్యలు నీటి పంపకంలో ప్రాంతీయ విభేదాలతో రాష్ట్రం అట్టుడుకుతున్నది.

ప్రభుత్వం సమగ్రమైన జలవిధానాన్ని ప్రకటించకుండానే ప్రచారార్భాటంతో ప్రారంభించిన జలయజ్ఞం రాష్ట్రంలో తీవ్రమైన చర్చలకు దారి తీస్తున్నది. కానీ ప్రభుత్వం మాత్రం తన కార్యాచరణతో అసలు రంగు బయట పెట్టుకొంటున్నది. ప్రభుత్వ విధానాలను విమర్శించిన వారిని అభివృద్ధి నిరోధకులుగా చిత్రీకరిస్తున్నది. ఈ విధానాల వలన సమస్యలెదుర్కొనే ప్రజల ఆందోళనలను పోలీసు లాఠీలతో అణిచివేస్తున్నది. తోటపల్లి ప్రాజెక్టు నిర్వాసితుల పైన కాల్పులు చేసింది.

## జలయజ్ఞం నిజస్వరూపం

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక ప్రత్యేకమైన పరిస్థితిలో అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో బి.జె.పి నాయకత్వంలోని ఎన్.డి.ఎ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసి, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను బాహాటంగా భుజానేసుకొని పారిశ్రామికరణ, హైటెక్ పరిశ్రమల స్థాపన పై పెట్టుబడులను కేంద్రీకరించడం వలన దేశంలో వ్యవసాయ రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడి రైతుల ఆత్మహత్యలు సర్వసాధారణమైనాయి. రైతు సంక్షేమమే మా సంక్షేమమని దేశంలో రెండవ హరిత విప్లవాన్ని ప్రారంభిస్తామని చెప్పి కాంగ్రెసు నేతృత్వంలోని యు.పి.ఎ సర్కార్ కేంద్రంలోనూ, పూర్తిమెజారిటీతో కాంగ్రెస్ రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చాయి. కాంగ్రెసు ప్రభుత్వం తాను రైతు శ్రేయస్సుకే కట్టుబడి ఉన్నానని చెప్పుకోవడానికి జలయజ్ఞాన్ని హడావుడిగా ప్రకటించింది. 46 వేల కోట్ల పెట్టుబడితో 26 సాగునీటి ప్రాజెక్టులను ప్రకటించింది.

యిందులో 10 ప్రాజెక్టులు రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని 2006 నాటి ఖరీఫ్, రబి సీజన్లకు నీరందించాలనే నిర్ణయం చేసింది. తక్కిన వాటిని 5 సంవత్సరాల్లో పూర్తిచేసే లక్ష్యాన్ని నిర్ణయించింది. వీటిలో యిప్పటికే పూర్తి అయిన ఒకటి రెండు ప్రాజెక్టులతో పాటు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు కూడా వున్నాయి. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులకు సాగునీరు. తాగునీరు కలిపి 2028. 24 టి.ఎం.సిలు కావాలి. ప్రస్తుతం రాష్ట్రానికి అంత నీరు అందుబాటులో లేదు ముందు ముందు అంతర్రాష్ట్ర నదీజలాల ట్రిబ్యునల్ అవార్డుల ద్వారా, గోదావరి నీటిని కృష్ణానదికి తరలింపు తదితర చర్యల ద్వారా సమస్యను పూరించ వచ్చని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పటికీ ప్రాజెక్టులు వేటికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, అటవీశాఖ క్లియరెన్స్‌లు రాలేదు. భూమి సర్వేలేదు రాష్ట్రంలో

ఇంత భారీగా ప్రాజెక్టుల నిర్మాణం వలన నిర్వాసితులవుతున్న లక్షలాది ప్రజల విషయంలో ఎలాంటి పథకంలేదు. ప్రాజెక్టుల సర్వేలేదు. పథకాలన్ని కాగితాల మీదనే రూపొందించి హడావుడిగా 30 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన బడా కాంట్రాక్టర్లకు, వారితో మిలాఖతైన రాజకీయ నాయకులకు అనుకూలంగా టెండర్ల విధానాలను ఖరారు చేశారు. యిందులో దాదాపు వందల కోట్లు ముడుపుల రూపంలో కాంగ్రెసు పార్టీ నాయకులు కాజేశారని అంచనా. రాష్ట్రంలో పాలక వర్గ పార్టీలైన కాంగ్రెసు, తెలుగుదేశం మధ్య టెండర్ల వ్యవహారంపై పెద్ద రభసనే జరిగింది. ప్రాజెక్టులు ప్రారంభించకుండానే ముందుగా కాల్వలు తవ్వడానికి పథకం రూపొందించారు. వీటికి మొబిలైజేషన్ ఫండ్ పేరిట కోట్లాది రూపాయలు ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించింది. ప్రాజెక్టుల నిర్మాణ పనులు ప్రారంభం కాకుండానే కాల్వలు తవ్వడం ప్రారంభమైంది.

ప్రభుత్వం జలయజ్ఞం ప్రారంభించి సంవత్సరం పైగా గడించింది. ఇప్పటికీ గత ప్రభుత్వ కాలంలో నిర్మాణంలో ఉండి పూర్తి కావొచ్చిన ఒకటి రెండు ప్రాజెక్టులు పూర్తి అయ్యే అవకాశం మినహా ఈ రెండేళ్లలో పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకొన్న ప్రాజెక్టుల్లో శంకుస్థాపనలు తప్ప మరేమి నోచుకోలేదు. అయితే పులిచింతల, పోలవరం ప్రాజెక్టులను మాత్రం త్వరగా నిర్మించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. యిందులో పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్టును ప్రభుత్వం ప్రతిష్టగా తీసికొని నిర్మించడానికి పనులు ప్రారంభిస్తున్నది. ఈ లెక్కన చూసినట్టయితే ప్రభుత్వం రెండు సంవత్సరాలకు గాను పెట్టుకొన్న11 ప్రాజెక్టుల నిర్మాణ లక్ష్యసాధన సాధ్యమయ్యే పనికాదు. ఇలాగే గతంలో ప్రారంభించిన10 భారీ, 14 మధ్యతరగతి ప్రాజెక్టులు ఎప్పుడో పూర్తి కావలసి ఉండగా 20 ఏండ్ల నుండి నడుస్తూనే వున్నాయి. ఈ నత్తనడకను ఎత్తిచూపుతూ 60లక్షల 88వేల ఎకరాలకు సాగునీరు యివ్వగల 11 ప్రాజెక్టులపై రూ.2, 529 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఒక్కటంటే ఒక్క ఎకరానికి కూడా ప్రభుత్వం నీరివ్వలేక పోయిందని కాగ్ తన నివేదికలో పేర్కొంది. ప్రభుత్వం ప్రతిష్టగా తీసికొని ముందుగా పూర్తిచేయాలనుకునే పోలవరం ప్రాజెక్టును వెనుకబడిన ప్రాంతానికి నీరందించే లక్ష్యంతో గాకుండా అభివృద్ధి చెందిన క్రిష్ణా డెల్టా స్థిరీకరణకు ప్రధానంగా నీరందించే లక్ష్యంతో నిర్మిస్తున్నారు. ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో పూర్తి చేయతలపెట్టిన11 ప్రాజెక్టుల్లో 3 మాత్రమే తెలంగాణాకు నీళ్లందిస్తాయి. అందులో గుత్ప, ఆలీసాగర్, నిజాంసాగర్ ఆయకట్టును స్థిరీకరిస్తాయి. చొక్కారావు ఎత్తిపోతల పథకం క్రింద 2.15 లక్షల హెక్టార్లు సాగవుతుంది. గోదావరి పైన వెనకబడిన తెలంగాణ జిల్లాలకు నీరందించే శ్రీరాంసాగర్ వరద కాల్వ శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణం, ఎల్లంపల్లి, ప్రాణహిత ఎత్తిపోతల పథకం, దుమ్ముగూడెం లాంటి ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించకుండా, కృష్ణాడెల్టాకు నీరందించే పోలవరం ప్రాజెక్టును నిర్మించడానికి ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాల వలన దాని చిత్తశుద్ధి ఏమిటో అర్థమౌతోంది.

గోదావరి-కృష్ణానదుల అనుసంధానం పేరిట గోదావరి జలాలను తరలించే ప్రభుత్వ ప్రయత్నం గోదావరి పరివాహక ప్రాంతంలోని తెలంగాణా జిల్లాలకు తీరని అన్యాయం జరగడమే గాక, నదుల అనుసంధానం, జలపంపిణి మీద ప్రభుత్వ విధానాలు ఏమిటో స్పష్టమవుతున్నాయి. ఈ విధానాల వలన రాబోయే రోజుల్లో నీటి మీద హక్కు సంపన్నరైతులకు, మల్టినేషనల్ కంపెనీలకు హస్తగతం చేసే ప్రక్రియ జోరందుకుంటున్నది.

## గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం

ట్రిబ్యునల్ నిర్ణయం ప్రకారం గోదావరిలో నీరు మన రాష్ట్రానికి సుమారు 1480 టి.ఎం.సిలు చెందుతుందని అంచనావేసింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇప్పటికే 687టి.ఎం.సిల నీరు మన రాష్ట్రం ఉపయోగించుకొంటున్నది. మరో 113 టి.ఎం.సిల నీటిని ఉపయోగించుకొనేందుకు ప్రాజెక్టులు తయారవుతున్నాయి. ఇక మిగిలిన 680 టి.ఎం.సిల నీరును 6 భారీ ప్రాజెక్టులు, 32 మధ్య, చిన్నతరహా ప్రాజెక్టులు, పారిశ్రామికరంగం, త్రాగునీటికోసం వినియోగించుకొంటుందని చెప్పింది. యిందులో యిచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పెన్‌గంగా, ప్రాణహిత, పోలవరం భారీ ప్రాజెక్టులున్నాయి. పోలవరం నుండి 80 టి.ఎం.సిలు, దుమ్ముగూడెం నుండి 190 టి.ఎం.సిల నీటిని కృష్ణానదిలోకి తరలించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసికొంది. కృష్ణా నదిలోకి తరలించే ఈ జలాలతోనూ, నాగార్జున సాగర్ దిగువన చేరే కృష్ణానది నీళ్లతోనూ, సాగర్, కృష్ణాడెల్టా ఆయకట్టును స్థిరీకరించడంతో పాటు పెంపుదల చేయడానికి వాడుతామని ప్రభుత్వం చెబుతోంది. సాగర్ నుండి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేయవలసిన అవసరం లేకుండా చూడాలి. అలా చేసి కృష్ణ జలాలను శ్రీశైలం నుండి పోతిరెడ్డి పాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలించే ప్లాన్ చేసింది. అందుకే హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని11 టి.ఎం.సిల నుండి 44 టి.ఎం.సిలకు పెంచుతూ ముందుగా 170 జీ.వోను అఖిలపక్ష సమావేశం తదుపరి 223 జీ.వోను సవరణలతో విడుదల చేసింది. మిగిలిన కొంతనీటిని మహబూబ్‌నగర్ నల్గొండ మరికొంత వెలిగొండ సొరంగం ద్వార ప్రకాశం జిల్లాకు అందజేస్తారు.

క్రిష్ణానదిలో మన రాష్ట్రానికి ట్రిబ్యునల్ ప్రకారం మహారాష్ట్ర కర్ణాటకలకు పోగా 811టి.ఎం.సిల నీరు వాడుకొనే హక్కు లభించింది. నాగర్జున సాగర్ ద్వార కోస్తా 60 శాతం పైగా నీటిని వాడుకుంటుండగా, 68.5 శాతం పరివాహక ప్రాంతం కలిగి ఉన్న తెలంగాణా 35 శాతం వాడుకొంటుందని ప్రభుత్వం లెక్కలు చూపిస్తున్నది. కాని 10-15 శాతం మించి నీళ్లు అందడం లేదనేది వాస్తవం. తెలుగుగంగ, ఎస్.ఎల్.బి.సి (ప్రస్తుతం ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ) జలయజ్ఞంలో చేపట్టిన నెట్టెంపాడు, కల్వకుర్తి, గాలేరు, నగరి, హంద్రీ-నీవా, వెలిగొండ లాంటి ప్రాజెక్టులన్నింటిని కృష్ణానదిలోని మిగులు జలాలపై ఆధారపడి నిర్మాణాన్ని చేపట్టారు. తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలు నీటి పంపకం విషయంలో చాల అసంతృప్తిగా వున్నాయి.

ప్రభుత్వం గోదావరి జలాలను కృష్ణానదిలోకి తరలించడానికి తొందర పడుతున్నది. అందుకే పోలవరం ప్రాజెక్టుకు అగ్ర తాంబూలం యిచ్చింది. తదుపరి అదే ప్రయోజనంతో దుమ్ముగూడెం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది. జలయజ్ఞంలో ప్రతిపాదించిన తెలంగాణ ప్రాజెక్టులన్నింటికీ గ్రహణం పట్టించి ప్రభుత్వం ఈ పని చేస్తోంది. మరోవైపు తెలంగాణాకు నీరందించే దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ సామర్థ్యాన్ని 50 టి.ఎం.సి నుండి 12

టి.ఎం.సిలకు ఎల్లంపల్లి ప్రాజెక్టుక్రింద 5 లక్షల ఎకరాలకు సాగునీరిస్తామని చెప్పి దాన్ని రెండులక్షలకు తగ్గించారు. గోదావరి పరివాహక ప్రాంతం 80 శాతం ఉండికూడ నీటి కటకటతో తెలంగాణ సాగునీరు, త్రాగునీరుకోసం ఆందోళనలు చేయాల్సివస్తున్నది. పోలవరం ద్వార గోదావరి నీటిని విశాఖజిల్లాకు తరలించి అక్కడ అభివృద్ధి అవుతున్న నూతన పరిశ్రమలతో పాటు విశాఖ ఉక్కుఫ్యాక్టరీకి, మినరల్ వాటర్, కూల్‌డ్రింక్స్ కంపెనీలకు సరఫరా చేయడానికి కుట్ర జరుగుతున్నది. ఈ కుట్రను విశాఖప్రజల దాహార్తి తీర్చడానికని ప్రభుత్వం ముసుగువేస్తున్నది.

ఒక నదీ పరీవాహక ప్రాంత అవసరాలను తీర్చకుండా ఆ నదీ జలాలను మరోనదీ పరీవాహక ప్రాంతానికి మళ్ళించడం భారతదేశంలో, ప్రపంచంలో అమలులో వున్న జల విధానాల నియమాలకు విరుద్ధం. ఈ నియమం ప్రకారం గోదావరి పరీవాహక ప్రాంతం ముఖ్యంగా తెలంగాణా జిల్లాల అవసరాలు తీర్చిన తదుపరే కృష్ణా పరీవాహక ప్రాంతానికి మిగిలిన నీటిని తరలించవచ్చు. కానీ తెలంగాణా జిల్లాల్లో ఎనభై శాతం పరీవాహక ప్రాంతముండి ఆ జిల్లాలకు సరిపడే కేటాయింపులు లేవు. ప్రభుత్వం తెలంగాణా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నది. గోదావరి నుండి 270 టీ.ఎం.సీల నీటిని కృష్ణాకు తరలిస్తున్నది. దీనివలన గోదావరిపై తలపెట్టిన ప్రాజెక్టులకు అవసరమైన నీరులో కోత పడుతున్నది. సమగ్రమైన విధానం లేకుండా గోదావరి నీటిని తరలించడం సరియైనది కాదు.

పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచి రాయలసీమకు నీరందించే కార్యక్రమాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. అయితే కృష్ణాలో నుండి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని (ముఖ్యమంత్రే ఈ విషయాన్ని చెప్పాడు) ఆదా చేసి రాయలసీమకు యివ్వవచ్చు. గోదావరి నది నుండి నీటిని ఆఘమేఘాలమీద కృష్ణానదికి తరలించి ఆ పేరిట రాయలసీమకు నీళ్లకోసమే ఈ పని చేస్తున్నామని ప్రభుత్వం చెప్పి రాయలసీమకు తెలంగాణకు మధ్య వివాదాలను సృష్టిస్తున్నది. కృష్ణడెల్టాకు నీరందించడమే దాని పరమోద్దేశం. అందుకే పులిచింతల ప్రాజెక్టును కూడా ప్రాధాన్యతనిచ్చి నిర్మిస్తున్నారు.

పోతిరెడ్డిపాడు నుండి తరలించే నీటిలో ఎక్కువ భాగం ముఖ్యమంత్రి స్వంత ఊరు ఉన్న పులివెందుల నియోజక వర్గానికి తరలిస్తున్నారని విమర్శలున్నాయి. దీనితో అనంతపూర్ జిల్లాకు నీరందించడానికి పెన్నా హోబిలం బాలెన్సింగ్ రిజర్వాయర్‌కు(ఎ.పి.బి.ఆర్) తుంగభద్ర జలాలు; కే.సి కెనాల్‌కు కృష్ణాజలాలను వినియోగించబోయే విషయాన్ని 170 జి.వోనూ సవరించి తెచ్చిన 223జి.వోలో పొందుపరిచారు. బచావత్ అవార్డు ప్రకారం ఒకే పరీవాహక ప్రాంతంలో మళ్లింపులు ఉండరాదనే విషయం ఉన్నప్పటికి ఈ మళ్లింపులు జరుగుతున్నాయి.

## పోలవరం (ఇందిరాసాగర్)ప్రాజెక్టు నిర్మాణం-సమస్యలు

పోలవరం ప్రాజెక్టును 13,500 కోట్లతో కృష్ణా ఉభయగోదావరులు, విశాఖ పట్నం జిల్లాలకు 7.5 లక్షల ఎకరాలకు నీరందించడం, గోదావరి కృష్ణానదుల అనుసంధాన లక్ష్యం కలిగి 960 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యంతో నిర్మిస్తున్నారు. గోదావరి నదిపై పశ్చిమగోదావరి జిల్లా పోలవరం వద్ద ప్రాజెక్టునిర్మాణాన్ని చేపట్టారు. పోలవరం ప్రాజెక్టుక్రింద గోదావరి జలాలను 174 కిలో మీటర్ల కుడి కాలువ ద్వారా కృష్ణా జిల్లాకు 181.53 కిలో మీటర్ల ఎడమ కాలువ ద్వారా విశాఖపట్నం వరకు తరలిస్తారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన ఖమ్మం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎజెన్సీ ప్రాంతంలోని 9 మండలాల్లోని 276 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. యిందులో ఖమ్మం జిల్లాలో 4 మండలాలు పూర్తిగా మునిగిపోతున్నాయి. మొత్తంగా ఈ జిల్లాలో 206 గ్రామాలు మునిగి పోతున్నాయి. 2001 జనాభా లెక్కల ప్రకారం రెండు లక్షల ముప్పై ఏడువేలకి పైగా ప్రజలు నిర్వాసితులవుతున్నారు. నిర్వాసితుల్లో ఆదివాసీలు దళితులు 65.75 శాతం ఉన్నారు. సహజవనరులతో ముడిపడివున్న ఆదివాసీల సాంస్కృతిక జీవనం అంతరించిపోయి ఆదివాసీల్లో ఒక తెగ ఉనికి నిర్వీర్యమైపోయే పరిస్థితి ఏర్పడుతుంది. లక్షన్నర ఎకరాల భూమి ముంపుకు గురి అవుతున్నది. యిందులో అటవీ భూమి10 వేల ఎకరాలు పోను మిగతాది సాగు భూమి, పైగా ఎంతో సారవంతమైనది. ఎన్నో ఏళ్లుగా నిర్మాణం చేసిన రహదార్లు మునిగిపోతాయి. ఎంతో విలువైన క్వార్ట్జ్, మైకా, లాటరైట్, బ్రోమైట్, కంకర, గ్రాఫైట్, వంటి అనేక నిక్షేపాలు నీళ్ల పాలవుతాయి.

ఈ ప్రాజెక్టువలన పర్యావరణానికి తీవ్రమైన విఘాతం కల్గుతోంది. ఇక్కడ ఔషధ మొక్కలు, వన్యప్రాణి జీవులతో పాటు వెల కట్టలేని జీవవైవిధ్యం నాశనం అవుతోంది. తూర్పు, పశ్చిమ, గోదావరులు, ఖమ్మంజిల్లా అటవీ ప్రాంతంలో విస్తరించి వున్న పాపికొండ అభయారణ్యాలు ముంపుకు గురవుతున్నాయి. అడవులు నాశనం కావడంతో కొండల పైన కురిసే వర్షాల కారణంగా ఎగువ వున్న భూములు కొండ కోతకు గురై భూసారం కొట్టుకు పోవడంతో పాటు గోదావరి నదిలో పూడిక ఏర్పడి వరదలు సంభవించి భవిష్యత్తులో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నిరుపయోగం కావడమేగాక యిది పై జిల్లాల ప్రజలకు 'టైం బాంబు' కాగలదు. నిర్వాసితులైన ప్రజలు ప్రభుత్వం ప్రకటిస్తున్న పునరావాస గ్రామాలకు వెళ్లకుండా సరిహద్దు ప్రాంతాలకు తరలిపోయి అక్కడ వున్న అడవులు నరికి స్థిరపడే అవకాశం ఉన్నరీత్యా మరింతగా వీరు లోతట్టులోకి పరిమితం అయి నాగరిక సమాజానికి దూరం అవుతారు. అడవులు మరిన్ని నరికి వేయబడతాయి. ఇప్పటికే చింతూరులో అటవీ ప్రాంతాల్లో కొత్తగా అడవులు నరికివేయడం ప్రారంభించారు. ఇన్నిరకాల నష్టాలకు గురిచేస్తున్న పోలవరం ప్రాజెక్టు వలన లాభం కంటే కీడు ఎక్కువగా వుంది.

ఇక యిందులో ముఖ్యమైన సమస్య పెద్దఎత్తున నిర్వాసితులు అవుతున్న ప్రజల సమస్యలే. దేశంలో ఏ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురికానన్ని గ్రామాలు ఇక్కడ ముంపుకు గురవుతాయి. వీరందరికి దేశంలో ఎక్కడా అమలు చేయని మేలైన, మన్మోహన్‌సింగ్ కితాబ్ ఇచ్చిన పునరావాస ప్యాకేజిని అమలు చేస్తున్నామని ప్రభుత్వం ఊదర గొడుతున్నది. అగ్గిపెట్టెల్లాంటి ఇండ్లతో కూడిన యిరుకైన కాలనీలను నిర్మించి మోడల్ గ్రామాలుగా చూపెడుతున్నది. ప్రజలు కోల్పోయిన భూములకు సరైన ధర చెల్లించి దుమ్ముగూడెం, పుష్కర ఎత్తిపోతల పథకం ఆయకట్టు క్రింద భూములు ఇస్తామని చెబుతోంది. అన్నీ నీటిమూటలే అనే విషయం గత 50 సంవత్సరాలుగా ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులైన

కోట్లాది ప్రజల బాధలు చూస్తే అర్థమవుతుంది. మన రాష్ట్రంలో కూడా ఆనకట్టల నిర్మాణాల క్రింద నిర్వాసితులైన వారికి 27.69 శాతం మించి ప్రజలకు పునరావాసం అందలేదని నివేదికలు తెలుపుతున్నాయి. ఇది కూడ చాలా అరకొరగా అమలు జరిగింది. చాలా వరకు వీరికి బంజరు భూములు, సాగుకు యోగ్యంకాని భూములు యిచ్చారు. నాగార్జున సాగర్ నిర్వాసితులకు పునరావాస చర్యల్లో భాగంగా కనీసం 5నుండి 10 శాతంకు మించి మంచి నీటి సదుపాయం ప్రభుత్వాలు కల్పించలేక పోయాయి. జీవనాధారం కోల్పోయిన ఆదివాసులు బికారులుగా మారి పిల్లలను అమ్ముకొనే పరిస్థితి ఏర్పడింది.

## పాలకవర్గ పార్టీల తప్పుడు విధానాలను ఖండించాలి- సరియైన విధానాల్ని చేపట్టాలి.

జలయజ్ఞం ప్రకటించిన తర్వాత అన్ని బూర్జువా పాలకపక్ష పార్టీలు ఆహ్వానించాయి. రాష్ట్రంలో ప్రజలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు దీన్ని హర్షిస్తూనే, దీని వెనకున్న లోటు పాట్లు, చిత్తశుద్ధి, రాజకీయ ప్రయోజనాల పట్ల అనుమానంతో ఉన్నారు. జలయజ్ఞం ఆచరణలోకి వచ్చిన తదుపరి జలపంపిణీ విధానాలపై పోలవరం లాంటి డ్యాం నిర్మాణంపై రాష్ట్రంలో పెద్ద చర్చకు దారి తీసింది. జలయజ్ఞం విషయంలో టి.డి.పి మొదట్లో టెండర్లలో పోటీపడుతూనే, అక్రమాలపై అసెంబ్లీలో అల్లరి చేసింది. తదుపరి ప్రాంతీయ విభేదాలను చాకచక్యంగా వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నది. రాష్ట్రంలో జలయజ్ఞంలో భాగంగా ప్రాజెక్టుల విషయంలో తెలంగాణాకు అన్యాయం జరుగుతోందని గోదావరి జలాల సాధన పేరిట తెలంగాణాలో పాదయాత్రలు చేపడుతూనే క్రిష్ణాడెల్టాకు గోదావరి నుండి నీటిని తరలించే విధానాల్ని సమర్థిస్తుంది. పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను యధావిధిగా నిర్మించాలంటుంది. తొమ్మిది సంవత్సరాల తన పాలనలో వెనుకబడిన ప్రాంతాలకు, ముఖ్యంగా తెలంగాణాకు నీళ్లందించే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసిన తెలుగుదేశం పార్టీ, నేడు తెలంగాణాకు అన్యాయం జరుగుతోందని మొసలి కన్నీరు కారుస్తున్నది.

సి.పి.ఐ(యం) పోలవరం ప్రాజెక్టు వలన లాభాల కంటే నష్టాలే ఎక్కువని, డ్యాం బదులు బ్యారేజి నిర్మించాలని ప్రతిపాదిస్తున్నది. కృష్ణాడెల్టాకు గోదావరి జలాలను తరలించే ప్రత్యామ్నాయ ప్రతిపాదనలో భాగంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు ఎత్తు పెంచి పోలవరం నుండి క్రిష్ణాడెల్టాకు పంపే 80 టి.ఎం.సిల నీటిని పోలవరం కుడి కాల్వకు చేర్చి మళ్లించవచ్చని చెప్పింది. తెలంగాణాకు నీళ్లందించే ప్రాజెక్టుల విషయంలో పెద్దగా ఆందోళన చేయడం లేదు. సి.పి.ఐ పోలవరంకు ముందు దుమ్ముగూడెం నిర్మించాలని చెబుతున్నది. పోలవరం కావాలని కూడా ఆ రాష్ట్ర నాయకులు అంటున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా గోదావరి నీటిని కృష్ణాకు మళ్లించే పథకాన్ని బలపరుస్తున్నారు.

న్యూడెమోక్రసీ పార్టీ పోలవరం ప్రాజెక్టు అవసరమని, అయితే నిర్వాసితులకు పూర్తిగా పునరావాసం, నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నది. ప్రాధాన్యతా క్రమంలో తెలంగాణాకు నీరందించే ప్రాజెక్టులను కూడా చేపట్టాలని చెబుతున్నది. టి. ఆర్. ఎస్ గోదావరి నీటిని కృష్ణాకు మళ్లించడాన్ని, పోతిరెడ్డి పాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచే ప్రతి పాదనలు వ్యతిరేకిస్తూ గోదావరిపై తెలంగాణా ప్రాజెక్టులు నిర్మించాలని చెబుతున్నది. ఇంతేగాక కాంగ్రెస్, టి.డి.పి, సి.పి.యం, సి.పి.ఐలలో జలపంపిణీ, ప్రాజెక్టుల ప్రాధాన్యత, నిర్మాణం విషయంలో ప్రాంతాల వారిగా విబేధాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. వీరు ప్రాంతీయ విబేధాలు రెచ్చగొట్టి తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. పోలవరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఆదివాసీ సంఘాలు ఆందోళన చేపడుతున్నాయి. ముంపుకు గురి అవుతున్న గ్రామాల ప్రజలు మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తున్నారు. వీరు భూమి సర్వే కోసం వచ్చే అధికారులను ఘెరావ్ చేస్తున్నారు, బంధిస్తున్నారు. అధికారులు మా గ్రామాలకు రావద్దంటూ ప్రతి గ్రామంలో బోర్డులు వేలాడదీశారు. వారు ప్రభుత్వ నిర్వాసితుల ప్యాకేజీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు.

## ముగింపు

ప్రభుత్వం తలపెట్టిన జలయజ్ఞంలో చిత్తశుద్ధి లేదు. రాజకీయ ప్రయోజనాలాశించి జలయజ్ఞం నడుపుతోంది. సాగునీరు, తాగునీరు కోసం దీర్ఘకాలికంగా అల్లాడుతు ఆందోళనలు చేపడుతున్న వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణా జిల్లాలకు ప్రాధాన్యత యివ్వడం లేదు. తెలంగాణా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి, తెలంగాణాకు అన్యాయం చేస్తోంది. రాయలసీమకు నీరందించే కార్యక్రమంలో కొంచెం కదలిక వచ్చి నదీ జలాల పంపిణీపై సమగ్రమైన విధానం లేకపోవడం, కృష్ణాడెల్టాకు పెద్ద పీట వేయడం ద్వారా తెలంగాణా, రాయలసీమ మధ్య విభేదాలు రాజుకొంటున్నాయి. ఉత్తరకోస్తా ప్రాంతాలకు నీరందించే పేరుతో నీటిని పరిశ్రమలకు తరలిస్తున్నారు. ఈ మూడు ప్రాంతాల ప్రజలకూ అన్యాయం జరుగుతోంది. ముందుగా వెనుకబడిన తెలంగాణాలో ప్రాజెక్టులను నిర్మించకుండా, పోలవరం ప్రాజెక్టును నిర్మించడం, ఆ నీటిని కృష్ణా పరివాహక ప్రాంతానికి తరలించి కృష్ణా డెల్టాను మాత్రమే అభివృద్ధి చేయడం, పోలవరం ప్రాజెక్టు వలన ఖమ్మం జిల్లాకు ఎలాంటి ప్రయోజనం లేకుండా ఆ జిల్లాలో లక్షకు పైగా ప్రజలు నష్టపోవడం లాంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవి. పోలవరం ప్రాజెక్టును వ్యతిరేకించాలి. తెలంగాణాకు నీరు అందించే ప్రాజెక్టులను ముందుగా నిర్మించాలని డిమాండ్ చేయాలి. పెద్ద డ్యాంల నిర్మాణం వలన జరుగుతున్న నష్టాలను దృష్టిలో ఉంచుకొని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను, మధ్య, చిన్నతరహా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత యిచ్చి నిర్మాణం చేయాలి.

ఈ విధానాలను కాంగ్రెసు పార్టీ అమలు చేయడం కష్టం. దాని ఆచరణే దీన్ని తెలియజేస్తున్నది. తెలుగుదేశం పార్టీ సి.పి.ఎం, సి.పి.ఐ విధానాల్లో కూడా మౌలిక తేడాలేదు. ఈ పార్టీలన్నీ ఒకే గూటిపక్షులు. బడాబూర్జువా, భూస్వామ్యవర్గాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఈ పార్టీల అధికారాన్ని కూల్చి నూతన ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఏర్పరుచుకోవడం ద్వారానే వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందేలా సమగ్రమైన జలవిధానాన్ని రూపొందించుకోగలం, అన్ని ప్రాంతాలకు న్యాయం చేయగలం.

పాలక వర్గాలు, వాటి పార్టీలు నిరంతరం ఏదో ఒక సమస్యతో ప్రాంతీయ విబేధాలు, ప్రజల మధ్య చీలికలు సృష్టించి ప్రజల అనైక్యత మాటున తమ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం వాటి నైజం. ఆనవాయితీ కూడాను. కావున కార్మిక, కర్షక, ప్రజాస్వామిక వాదులు, మేధావులు పాలకవర్గ పార్టీల తప్పుడు విధానాలను ఖండిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. విశాల ప్రజారాసుల ఐక్యతకు కృషిచేయాలి.

*(తరువాయి 8వ పేజీలో .........)*

# వోల్కర్ కమిటీ నివేదిక ద్వారా మరోమారు బహిర్గతం అయిన పాలక వర్గాల అవినీతి; పార్లమెంట్ సభ్యుల ముడుపులతో మరింత బయటపడుతోన్న పార్లమెంట్ వికృతరూపం

రోజు రోజుకూ పాలకవర్గాల మీదా, పార్లమెంట్ వ్యవస్థ మీద ప్రజలు భ్రమలు కోల్పోతూనే వున్నారు. ఇటీవల కాలంలో వెంట, వెంటనే వెలుగు చూసిన వోల్కర్ కమిటీ నివేదిక, పార్లమెంట్‌లో ప్రశ్నలకు ముడుపులు, ఎం.పి లాడ్స్ సంఘటనలు వాటి నగ్న స్వరూపాన్ని మరింతగా బట్టబయలు చేశాయి. ప్రజలకు సేవ చేయడానికే ఉన్నామని చెప్పుకునే ప్రజా ప్రతినిధులు వాస్తవంగా ఎవరికి సేవ చేస్తున్నారో మరింత స్పష్టమైంది.

1991లో ఇరాక్‌పై అమెరికా దాడి చేసింది. ఈ దాడి వల్ల ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నం అయివున్న ఇరాక్‌పై అమెరికా కనుసన్నలలో మెలిగే ఐక్యరాజ్య సమితి తీవ్రమైన ఆంక్షలను విధించింది. ఇరాక్ జాతీయాదాయంలో 95శాతం, చమురు ఎగుమతుల ద్వారానే వస్తుంది. ఈ ఆర్థిక ఆంక్షల్లో భాగంగా ఐక్యరాజ్య సమితి, చమురును ఎగుమతి చేయనీయ లేదు. ఫలితంగా ఒక అంచనా ప్రకారం పది లక్షల మంది ఇరాక్ ప్రజలు ఆకలితో చనిపోయారు. ఈ నేపథ్యంలో 1996లో ఐక్యరాజ్య సమితి ఇరాక్‌పై కొంచెం దయతలిచి ఆహారాన్ని దిగుమతి చేసుకోవడం కోసం కొద్దిస్థాయిలో చమురును ఎగుమతి చేసుకోవడానికి అనుమతించింది. అయిల్ ఫర్ ఫుడ్ ప్రోగ్రాం (ఆహారం కోసం చమురు కార్యక్రమం) అని దీనికి పేరు. ఈ కార్యక్రమంలో ఐక్య రాజ్య సమితి అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు, కాంట్రాక్టింగ్ కంపెనీలు అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. ఐక్య రాజ్య సమితి జనరల్ సెక్రటరీ కోఫీఅన్నన్‌ను అడ్డం పెట్టుకొని అతని కొడుకు ఇరాక్‌లో చమురు కాంట్రాక్టలు సంపాదించాడని కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై విచారణ జరపడానికి- తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి కూడా- కోఫీఅన్నన్, పాల్‌వోల్కర్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసాడు.

ఈ కమిటీ విచారణ జరిపి ఆహారం కోసం చమురు కార్యక్రమంలో అనేక అక్రమాలు జరిగాయని నిర్ధారించింది. ఈ లావాదేవీల్లో పాలు పంచుకున్న అనేక దేశాలకు చెందిన వేల కంపెనీలు ఇరాక్ నుంచి చమురు కొనుగోళ్ల సందర్భంగానూ, ఇరాక్‌కు ఆహారపదార్థాలు వంటివి అమ్మిన సందర్భంలోనూ సద్దాం హుస్సేన్ ప్రభుత్వానికి సర్‌ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు, అంతర్గత రవాణా ఛార్జీల రూపంలో కొన్ని కోట్ల డాలర్లు ముడుపులుగా చెల్లించాయని వోల్కర్ కమిటీ తన నివేదికలో పేర్కొంది. మార్కెట్‌లో ఉన్న ధరకంటే అతి తక్కువ ధరకు చమురును పొందే అవకాశం ఉన్నందున అక్రమ మార్గంలో ముడుపులు చెల్లించి చమురు కాంట్రాక్టలు పొందాయని కమిటీ ఉద్దేశం. విదేశాంగ మంత్రి నట్వర్‌సింగ్ ముడుపులను ఇచ్చి అతని పేరుతోనూ, కాంగ్రెస్ పార్టీ పేరుతోనూ చమురును పొందాడని కమిటీ తన నివేదికలో భాగంగా వెల్లడించడంతో దేశవ్యాప్తంగా సంచలనం రేగింది. నట్వర్‌సింగ్‌కు 40 లక్షల పీపాలూ, కాంగ్రెస్ పార్టీకి 40లక్షల పీపాలు కేటాయించినట్టు వోల్కర్ కమిటీ ఆధారాలను చూపిస్తోంది.

ఇరాక్ ప్రభుత్వ ఆహ్వానంపై 2001 లో ఏఐసిసి కి చెందిన ఒక ప్రతినిధి వర్గం ఇరాక్‌ను సందర్శించింది. ఈ ప్రతినిధి వర్గానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ విదేశీ వ్యవహారాల విభాగం అధిపతిగా ఉన్న నట్వర్‌సింగ్ నాయకత్వం వహించాడు. ఏ.ఐ.సి.సి సభ్యుడు కాని నట్వర్‌సింగ్ కొడుకు జగత్‌సింగ్, తండ్రికి 'సహాయకుడు'గా ప్రతినిధి బృందంతో ఇరాక్ వెళ్లాడు. హమ్‌దాన్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ అధిపతి అయిన అందలీబ్ సెహగల్ జగత్‌సింగ్‌కు స్నేహితుడు. ఇతనూ అనధికార సభ్యుడుగా ప్రతినిధి బృందంతో ఇరాక్‌లో తిరిగాడు. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, ఆనాటి ప్రతినిధి బృందంలో సభ్యుడుగా ఉన్న అనిల్ మాత్‌రానీ ఇరాక్ పర్యటనను నట్వర్‌సింగ్, జగత్‌సింగ్‌కూ, అందలీబ్ సెహగల్‌కూ లావాదేవీలు కుదిర్చి పెట్టడానికి ఉపయోగించు కున్నాడని ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. నట్వర్‌సింగ్ పై వచ్చిన అవినీతి ఆరోపణలకు బలాన్ని చేకూర్చుతూ ఇచ్చిన మాత్‌రానీ ఇంటర్వ్యూ కూడా మీడియాలో సంచలనం రేపింది.

మొదట వోల్కర్ నివేదికను కొట్టి పడేయాలని చూసిన నట్వర్‌సింగ్‌కూ, కాంగ్రెస్ పార్టీకీ మాత్‌రానీ ఇంటర్వ్యూ మింగుడు పడనిదే అయింది. వోల్కర్ కమిటి వెల్లడి తదుపరి విదేశాంగ మంత్రి పదవి నుండి తప్పించి, పోర్టుఫోలియో లేని మంత్రిగా కేబినెట్‌లో కొనసాగిస్తున్న, కాంగ్రెస్ పార్టీకి, నట్వర్‌ను మంత్రి వర్గం నుండి సాగనంపడం తప్ప మరో మార్గం లేకుండా అయింది. రాజీనామా చేస్తే ఆరోపణలు నిజమేనని ప్రజలు అనుకుంటారనీ, తనతోనే రాజీనామాల పర్వం ఆగిపోదనీ, తాను రాజీనామా చేస్తే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సోనియాను కూడా రాజీనామా చేయమంటారనే వాదనలతో మంత్రి పదవిని పట్టుకొని వేళ్లాడిన నట్వర్‌సింగ్‌కూ చిట్ట చివరకు మంత్రి వర్గం నుండి రాజీనామా చేయక తప్పలేదు.

ఈ వ్యవహారంలో మరింత లోతుగా దర్యాప్తు జరిపించడం కోసం ఐక్య రాజ్య సమితి మాజీ అధికారి వీరేంద్ర దయాళ్ నేతృత్వంలో ఒక కమిటీనీ, జస్టిస్ పాఠక్ నేతృత్వంలో మరో కమిటీనీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీలు ఏమి తేల్చుతాయన్నది వేచి చూడవల్సిన అంశమే అయిప్పటికీ దేశంలో ఇప్పటికి నియమించిన ఎన్నో కమిటీలూ అవి పని చేసిన తీరూ, అవి సమర్పించిన నివేదికలు చెత్తబుట్ట పాలయిన తీరూ, అనుభవంలోకి వచ్చినదే కనుక బహుశా ఈ కమిటీల పట్ల పెద్దగా ఎవరికీ ఆసక్తి ఉండబోదు.

ఈ సంఘటనలో నట్వర్‌సింగ్ రాజీనామాతో పాటు, సోనియా రాజీనామానూ డిమాండ్ చేస్తూ పార్లమెంటులో ప్రతిపక్షమయిన బి.జె.పి పెద్ద ఎత్తున గొడవచేసింది. నట్వర్‌తో పాటు కాంగ్రెస్ చమురును పొందింది కనుక, ఆ పార్టీ అధ్యక్షురాలిగా సోనియా రాజీనామా చేయాలని అది డిమాండ్ చేసింది. అయితే 2001లో అధికారంలో ఉన్న బి.జె.పి కూడా ఈ విషయంలో లబ్దిని పొంది ఉన్నదే. ఆనాడు పెట్రోలియం శాఖ మంత్రిగా ఉన్న రామ్‌నాయక్ నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం ఇరాక్‌కు

వెళ్లింది. ఆ ప్రతినిధి బృందంలో అత్యధికులు పారిశ్రామిక వేత్తలే. రిలయన్స్ ప్రతినిధులు కూడా అందులో ఉన్నారు. చమురు ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఉద్దేశించినది మాత్రమే ఆ పర్యటన. ఒప్పందాలు కుదిర్చిన విషయాన్ని రామ్‌నాయక్ బాహాటంగా ఒప్పుకున్నాడు కూడా. వాజ్‌పేయ్ సన్నిహితులకు కూడ చమురు ఒప్పందాల లావాదేవీల్లో భాగస్వామ్యం ఉందని ఇరాక్‌లో రాయబారిగా పనిచేసిన రమేష్ భండారీ బాహాటంగానే ప్రకటించాడు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ కంటే ఏ మాత్రం తక్కువ తినని బి.జె.పి, తాను ఏ తప్పూ ఎరగనట్టు పార్లమెంటులో గగ్గోలు పెట్టడం హాస్యాస్పదం.

ఇరాక్ మీద క్రూరమైన ఆంక్షలు పెట్టి, ఆ ఆంక్షల్లో భాగంగా, ఆ ఆంక్షల ఫలితంగా, జరిగిన ఒక చిన్న కార్యకలాపంపై విచారణ ఎందుకు జరిపినట్టు? ఎవరి ప్రయోజనాల కోసం జరిపినట్టు? అనే సందేహం ఎవరికైనా వస్తుంది. పాల్‌వోల్కర్ అమెరికా వాడు. ఫెడరల్ రిజర్వ్‌బోర్డ్‌కు మాజీ చైర్‌పర్సన్. ఈ కమిటీ సభ్యుల్లోనూ, సిబ్బందిలోనూ అమెరికా గూఢచారి సంస్థ అయిన సి.ఐ.ఏకు చెందిన వారు కూడా ఉన్నారు. వీరి నేతృత్వంలో జరిగే విచారణ ఎవరి ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందో, అర్థం చేస్కోవడం పెద్ద కష్టం కాదు. అంతేకాక ఈ విచారణ జరిగింది ఒక స్వతంత్ర దేశంలో కాదు. అమెరికా దురాక్రమణలోని ఇరాక్‌లో. విచారణ సందర్భంగా సద్దాం పాలననాటి రికార్డుల్లోని కొన్ని అంశాలను మార్చారనీ, రికార్డులు వెల్లడి చేస్తోన్న కొన్ని అంశాలను అసలు పట్టించుకోలేదని, అంటే కొందర్ని రచ్చకీడ్చకుండా కాపాడారని తెలుస్తోంది. కోఫీ అన్నన్‌ను పూర్తిగా అనుకూలంగా తయారు చేసుకోవడానికి ప్రయత్నించిన అమెరికా, అతను లొంగకపోయే సరికి ఆయిల్ కుంభకోణాన్ని రుద్దబోయిందనీ, 2003లో ఇరాక్‌కు అమెరికా తరుపున సైన్యాన్ని పంపాలని బి.జె.పి చేసిన తీర్మానాన్ని తీవ్రంగా నిరసించినందుకు నట్వర్‌సింగ్‌పై కక్షకట్టి రచ్చకీడ్చిందని ఒక వాదన. ఇది వాస్తవం కూడా కావొచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సి.పి.ఐ(యం), ఇదంతా అమెరికా సామ్రాజ్యవాదపు కుట్ర అని కొట్టి పడేస్తుంది. అలా కొట్టిపడేస్తూ అది, దోషులను సమర్థించే ప్రయత్నమూ చేస్తోంది. ఇదంతా సామ్రాజ్యవాదపు కుట్ర అయినంత మాత్రాన, నట్వర్ దోషి కాకపోడు. ఆంక్షలతో అల్లాడుతున్న ఇరాక్ అవసరాలను అడ్డం పెట్టుకొని నట్వర్ లాభం పొందాడన్నది స్పష్టమే. బి.జె.పి చేసిందీ అదే. అయితే అమెరికన్ సామ్రాజ్యవాదానికి సాగిలాపడింది కనుక అది బి.జె.పిని టార్గెట్ చేయలేదు. నిజానికి నట్వర్ అమెరికాకు సైన్యం పంపడాన్ని వ్యతిరేకించాడంటే, అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాడని భావించలేం. ఆనాడు బి.జె.పి తీర్మానాన్ని ప్రతిపక్షంలో ఉన్నాడు కాబట్టి వ్యతిరేకించాడు. కాంగ్రెస్ పార్టీ ఆచరణ ఏ మాత్రం చూసినా ఈ విషయం తేలిగ్గానే బోధపడుతుంది. 2001లో ఇరాక్‌ను సందర్శించిన కాంగ్రెస్, బి.జె.పి రెండూ కూడా ఒకవైపు అమెరికాతో అంటకాగుతూనే మరోవైపు ఇరాక్‌ను ఆదుకునే ఫోజుతో లాభాన్ని పొందాయి.

సామ్రాజ్యవాదం తన ప్రయోజనాల కోసం ఇతరులు చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుతుందనీ, అవసరమైనపుడు కప్పిపుచ్చిన తప్పుల్ని బహిర్గతం చేస్తుందనీ అర్థం చేసుకోవడానికి వోల్కర్ కమిటీ నివేదిక మరింత ఉపయోగ పడుతుంది. ప్రధాన పాలక పక్షాలైన కాంగ్రెస్, బి.జె.పికి ఈ కుంభకోణంలో ముడుపులు అందాయి కనుక, ఈ వ్యవహారంపై అసలు వాస్తవాలు దేశ ప్రజల ముందుకు రావడం గానీ, లాభాలు పొందిన వ్యక్తులు శిక్షింప బడడం గాని, జరగదని కూడా అర్థం చేసుకోవచ్చు.

## పారిశ్రామిక వేత్తల గుప్పిట్లో పార్లమెంటు ప్రశ్నోత్తరాల కార్యక్రమం

వోల్కర్ వివాదం రగులుతూ ఉండగానే పార్లమెంటులో ప్రశ్నలు అడగడానికి 11 మంది పార్లమెంట్ సభ్యులు ముడుపులు తీసుకున్నారనే సంఘటన సంచలనానికి తెరలేపింది. కోబ్రాపోస్ట్ డాట్‌కాం, ఒక ప్రైవేట్ టీ.వీ ఛానెల్ కల్సి పథకం ప్రకారం పన్నిన వలలో 11 మంది పార్లమెంట్ సభ్యులు చిక్కుకున్నారు. ఈ పథకానికి వారు 'ఆపరేషన్ దుర్యోధన్' అనిపేరు పెట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా కోబ్రాపోస్ట్ డాట్‌కాం, టి.వి ఛానెల్‌కు చెందిన విలేకర్లు ఉత్తర భారతదేశ చిన్నతరహా ఉత్పత్తి దారుల సంఘం వాళ్లమని చెప్పుకొని, పార్లమెంట్ సభ్యులను కలిశారు. తమ సమస్యలను పార్లమెంట్‌లో ప్రశ్నల రూపంలో లేవనెత్తాలని వాళ్లు కోరారు. దానికి ప్రతిఫలంగా సదరు పార్లమెంట్ సభ్యులు విలేఖరులను ముడుపులు అడిగారు. ఆ విలేకరులు పార్లమెంట్ సభ్యులకు ముడుపులు ఇస్తూ దాన్ని కెమెరాలోకి ఎక్కించారు. ఇలా కెమెరాకు చిక్కినవారిలో ఆరుగురు బి.జె.పికీ, ముగ్గురు బి.ఎస్పీకీ, ఒకరు కాంగ్రెస్‌కూ, మరొకరు ఆర్.జె.డికి చెందిన వారు. కాగా, ఇందులో ఒకరు రాజ్యసభ సభ్యులు. మిగితా వారంతా లోక్‌సభకు చెందిన వారు. వీరి లంచావతారం టీవీలో ప్రసారం కావడంతో పార్లమెంట్ ఒక్కసారిగా 'ఉలిక్కిపడింది'. స్పీకర్ 'నిర్ఘాంత పోయాడు'. అన్నిరాజకీయ పార్టీలూ 'దిగ్భ్రాంతి చెందాయి'.

ఆ 'ఉలికిపాటు' 'నిర్ఘాంతతా' 'దిగ్భ్రాంతీ' తమ సభ్యుల అవినీతిని చూసి కాదు. అది అంత నగ్నంగా సామాన్య ప్రజలు కూడా చూడగలిగేంతగా బయటకు వచ్చినందుకు. ఎందుకంటే, ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీస్కోడం సర్వసాధారణ విషయమేననీ, కానీ ఇలా కెమెరాకు చిక్కడం మాత్రం మొదటిసారని, వెంటనే కొందరు సీనియర్ ఎం.పిలు వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యానాలు ఇంకా పార్లమెంట్ మీద కొద్దిమేరకన్నా భ్రమలున్న సామాన్య ప్రజలకు కొంచెం ఆశ్చర్యాన్ని కల్గిస్తాయి. భారత దేశంలో పార్లమెంట్ ఉనికిలోకి వచ్చిన అతికొద్ది కాలానికే 1951లోనే, ముద్గల్ అనే పార్లమెంట్ సభ్యుడు బంగారు వర్తకుల తరుపున పార్లమెంటులో ప్రశ్నలు వేయడానికి ముడుపులు తీసుకున్నాడన్న వార్త అప్పట్లో సంచలనాన్ని రేకెత్తించింది. 1993లో తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో గట్టెక్కడం కోసం జె.ఎం.ఎంకు, పి.వి. నర్సింహారావు ముడుపులు చెల్లించాడు. సామాన్య ప్రజలకు కూడా ఈ వార్తలు ఎరుకలోకి వచ్చాయి. అయితే అవి వినికిడి వార్తలు. కానీ తాజా సంఘటనను సామాన్య ప్రజలు సహితం తమ కళ్లతో టీ.వీలో చూశారు. అంతేగాక ముద్గల్, జె.ఎం.ఎం సంఘటనలను కొందరు వ్యక్తుల అవినీతిగానే సరిపెట్టుకున్న కొంతమంది భ్రమల్ని తాజా సంఘటన ద్వారా విస్తృతంగా ప్రచారంలోకి వచ్చిన అనేక విషయాలు పోగొట్టాయి. ప్రశ్నలకు ముడుపులు తీస్కోడం సర్వసాధారణ విషయంగా అందరికీ అర్థమైంది. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విధానాలను తెల్సుకునే కార్యక్రమం అని ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చెప్పుకుంటారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి కొన్ని కోట్ల ఖర్చు అవుతుంది. అయితే ఈ కార్యక్రమం పెట్టుబడిదారులకు,

సంపన్నులకు ప్రయోజనాన్ని చేకూర్చే కార్యక్రమంగానే ఉన్నది. తమ రంగాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాలను ముందే తెల్సుకోవడం కోసం పెట్టుబడిదారులు పార్లమెంటు సభ్యులకు ముడుపులిచ్చి ప్రశ్నలడిగిస్తారు. కొన్నిసార్లు యధాలాపంగానైనా కీలకమయిన ప్రశ్నలు వేసిన కొందరు సభ్యులు ఆ ప్రశ్నలు చర్చకు వచ్చిన రోజున గైరుహాజరౌతారు. దానికి కారణం ఆ ప్రశ్నలు చర్చకు రావడం ఇష్టంలేని పెట్టుబడిదారులు ఆ సభ్యులకు ముడుపులిచ్చి గైరుహాజరు చేయిస్తారు. అంటే ఏ విషయం మీద పార్లమెంటులో చర్చ జరగాలో, దేనిమీద జరుగకూడదో పెట్టుబడిదారులే శాసిస్తారు. పార్లమెంటు సమావేశ కాలంలో పెట్టుబడిదారులు పార్లమెంటు లాబీల్లో తిరుగుతూ ఉంటారు. నేడు నేరుగా ప్రజా ప్రతినిధులుగా పార్లమెంటులోకి ప్రవేశిస్తున్న పెట్టుబడిదారులకు పార్లమెంట్‌లోనే ప్రత్యక్షంగా పర్యవేక్షించే అవకాశం కల్గుతోంది. అంతేకాదు, ముడుపులు తీసుకుని ప్రశ్నలడగడం పార్లమెంటుకి పరిమితమైనది కాదనీ, అసెంబ్లీలోనూ జరుగుతున్న తంతేనని తె.దే.పార్టీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజేశ్వరరావు మాట్లాడిన మాటలు పెద్దగా ఆశ్చర్యాన్ని కలిగించవు. ఒక చెట్టుకొమ్మలన్నీ ఆ చెట్టు లక్షణాల్నే కల్గి ఉండడం ఆశ్చర్యపోవాల్సిన విషయం కాదు. ప్రయోజనం ఉంటేనే ప్రశ్నలు వేసే సభ్యులు, ఏ ప్రయోజనం లేకుంటే ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని కనీసం వినియోగించుకోరు. ఎటువంటి ప్రశ్నలూ వేయడానికి ఆసక్తి చూపరు. ప్రశ్నలు వేయడానికి సమస్యలు లేక కాదు, అట్లా వేయడం వల్ల తమకే ప్రయోజనమూ లేకనే. ఈ వ్యవహారమంతా ఎప్పటి నుండో జరుగుతున్నప్పటికీ తాజా సంఘటన ద్వారా విస్తృతంగా ప్రచారం అయి సామాన్య ప్రజలకు కూడా పార్లమెంట్ స్వరూపం తేటతెల్లమైంది.

ముడుపులు తీసుకున్న దృశ్యాల్ని టీ.వీలో చూసి 'నిర్ఘాంత'పోయిన స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ వెంటనే, పవన్‌కుమార్ బన్సాల్ నేతృత్వంలో అయిదుగురితో కూడిన సభా సంఘాన్ని ఈ వ్యవహారంపై విచారణకు నియమించాడు. విచారణ పూర్తయ్యేదాకా సభకు రావద్దని ఈ 11మంది సభ్యులకూ విజ్ఞప్తి చేశాడు. వాళ్లందరికీ రెండు రోజుల్లో సమాధానాలు ఇవ్వాల్సిందిగా సెక్రటేరియట్ వెంటనే నోటీసులు కూడా జారీ చేసింది. సంఘటన జరిగిన పదిరోజులకు సభాసంఘం ముడుపులు తీసుకున్న విషయం నిర్ధారించడంతో 11 మందినీ పార్లమెంటు నుంచి బహిష్కరించారు.

ఈ వ్యవహారంలో వెంటనే స్పందించిన స్పీకర్ చర్యను అందరూ ప్రశంసించారు. అయితే ఇటువంటి చర్యలు పార్లమెంటును ప్రక్షాళనం చేస్తాయని భ్రమపడక్కర్లేదు. అసలది సాధ్యం కూడా కాదు. పార్లమెంటు మీద ఎంతోకొంత భ్రమల్ని కాపాడ్డం పార్లమెంటు కొంతకాలం ఉనికిలో ఉండడానికి అవసరం. స్పీకర్ చర్య ఆ భ్రమల్ని కాపాడే ప్రయత్నమే తప్ప మరేమీ కాదు. అవినీతికి పాల్పడితే శిక్ష వుంటుందన్న నమ్మకం ప్రజల్లో కల్పించడమే ఇది. స్పీకర్ పట్టించు కోకుంటే ఈ ముడుపుల వ్యవహారం పెద్దగా పట్టించుకోవాల్సిన అంశం అయివుండేది కాదనే వ్యాఖ్యానాలు కొన్ని వచ్చాయంటే పార్లమెంటరీ వ్యవస్థ ఏ స్థితిలో ఉన్నదో అర్థమవుతుంది.

ఈ విషయంలో బి.జె.పి వ్యవహరించిన తీరు మరింత హేయమైనది. ఈ వ్యవహారంపై విచారణకు నియమించిన సభా సంఘంలో బి.జె.పి సభ్యుడు మల్హోత్ర ఉన్నాడు. సభాసంఘంలోని మిగతా నల్గురు సభ్యులూ 11మందినీ బహిష్కరించాలని సూచించగా, ఇతను మాత్రం ఆ అభిప్రాయంతో బహిరంగంగానే విభేదించాడు. ఈ వ్యవహారంలో అవినీతి కంటే తెలివి తక్కువ తనమే ఎక్కువగా ఉందన్నాడు అద్వానీ. అంటే ముడుపులు తీసుకోవడం తప్పుకాదు కానీ, దొరికిపోవడం తెలివితక్కువ తనం అని అతని ఉద్దేశం. ఇటువంటి అమాయకులకు బహిష్కరణ అనేది పెద్ద శిక్ష అని కూడా మాట్లాడినాడు. అంతేకాదు, బహిష్కరణా తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టినపుడు బి.జె.పితో పాటు కొన్ని ఎన్.డి.ఏ భాగస్వామ్య పార్టీలు సభనుంచి వాకౌట్ చేశాయి. ఈ 'తెలివితక్కువ' వాళ్లలో ఎక్కువ మంది (ఆరుగురు) తమ పార్టీ వారే కనుక, బి.జె.పి ఇంత నిస్సిగ్గుగా దోషుల పక్షాన్ని వహించింది. బహిర్గతమైన నగ్నత్వం నిర్లజ్జగా ఊరేగడం వంటిదిది. వోల్కర్ వివాదంలో నట్వర్ రాజీనామా కోసం పార్లమెంట్‌లో నెత్తీ,నోరూ కొట్టుకొని గొడవ చేసిన వీరే కొద్దిరోజుల తేడాతోనే తమ వారిని కాపాడుకోవడానికి నిస్సిగ్గుగా ప్రయత్నిస్తున్నారు.

సాధారణ అధికారులూ, ఉద్యోగులు లంచాలు తీసుకుంటే, అవినీతికి పాల్పడితే, అవినీతి నిరోధక చట్టం ప్రకారం వారిని అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేస్తారు. దేశానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో కీలక పాత్ర వహించే పార్లమెంట్ సభ్యులు అవినీతికి పాల్పడ్డం దేశానికి మరింత ప్రమాదకరం. అయితే, ఇంత ప్రమాద కారులను ప్రాసిక్యూట్ చేసే హక్కు కోర్టులకు లేదు. పార్లమెంట్‌కు సంబంధించిన వ్యవహారాల్లో కోర్టులు తల దూర్చడమంటే అది పార్లమెంట్ స్వయం ప్రతిపత్తికి భంగం కల్గించడమని జె.ఎం.ఎం ముడుపుల కేసులో సుప్రీం కోర్టు తీర్పుచెప్పింది. అంటే వీళ్లు పాల్పడ్డ ఇంతపెద్ద అవినీతికి పార్లమెంట్ నుంచి బహిష్కరించడం తప్ప మరో శిక్ష లేదు. బహిష్కరణ తర్వాత జరిగే ఉప ఎన్నికల్లో పోటీచేసి నెలలు తిరగకుండానే వీళ్లు మళ్లీ నిరాటంకంగా పార్లమెంట్‌లోకి ప్రవేశించవచ్చు. ఇంత అవినీతికి పాల్పడ్డవారు మళ్లీ పోటీ చేసి గెలవడం సాధ్యం కాదు అని ప్రజలెవరూ అనుకునే స్థితిలో లేరు. డబ్బులు గుమ్మరించి, ప్రజల్ని బెదిరించి, దొంగ ఓట్లు వేసుకొని గెలిచే అవకాశాలు ఉన్నందునే నేడు ఎంతోమంది గూండాలూ, హంతకులూ, నేరస్తులు సీట్లమీద కూర్చొని ఉన్నారు.

ఇంత అవినీతికి పాల్పడిన వారికి ఇంత చిన్నశిక్షనా? అని ప్రజలు భావిస్తుంటే బహిష్కరణకు గురైన 11మంది మాత్రం తమకు అన్యాయం జరిగిందని గగ్గోలు పెడ్తూ నిస్సిగ్గుగా కోర్టు కెక్కారు. తమ వాదనకు బన్సాల్ కమిటీ తగిన సమయాన్ని ఇవ్వలేదనీ, తమ ప్రాథమిక హక్కుకు భంగం కల్గిందనీ ఆరోపిస్తున్నారు. అయిదేళ్లపాటు ఇటువంటి ఎన్నో అక్రమాలకు పాల్పడి తమ ఆస్తులను పెంచుకునే ప్రాథమిక హక్కును వీళ్లు కోల్పోయారన్నమాట! అంతేకాదు, తమల్ని ప్రలోభపెట్టి ఆపరేషన్ నిర్వాహకులు లంచాలిచ్చారనీ, తాము 'అమాయకంగా' తీసుకున్నామనీ అంటూ తాము చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వీళ్లను శిక్షించడానికి హక్కులేని కోర్టులకు వీరిని రక్షించే హక్కులుండడం చూస్తే, చట్టాలు ఎవరి ప్రయోజనాల కోసం ఉన్నాయో మరింతగా అర్థమవుతుంది.

## ఎం.పీలాడ్స్, ఎం.పీల స్వార్థ ప్రయోజనాలకే

వోల్కర్, ప్రశ్నలకు ముడుపుల కుంభకోణాలు రగులుతూ ఉండగానే ఓట్లేసిన ప్రజలను వెక్కిరిస్తూ ఎంపీ లాడ్స్ కుంభకోణం రంగ ప్రవేశం చేసింది.

పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం

(ఎం.పి లాడ్స్) కింద ప్రతి పార్లమెంట్ సభ్యుడికి ఏడాదికి రెండుకోట్లు ప్రభుత్వం కేటాయిస్తుంది. వారి వారి నియోజక వర్గాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఆగిపోకుండా అత్యవసరంగా ఆదుకోవడం కోసం ఈ డబ్బుల్ని వినియోగించాలనే ఈ పథకం లక్ష్యం. ఎం.పిలు తమ విచక్షణాధికారంతో, కలెక్టర్ల అనుమతితో ఈ నిధుల్ని ఖర్చు చేయాల్సి వుంటుంది. ఈ పథకంలో జరుగుతున్న అక్రమాల్ని వెలికితీయడం కోసం డిగ్ అనే సంస్థ సహకారంతో ఒక ప్రైవేట్ న్యూస్ ఛానెల్ 'చక్రవ్యూహ్' పేరుతో ఒక ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కొందరు విలేఖరులు ప్రభుత్వేతర సంస్థ ప్రతినిధుల పేరుతో కొందరు ఎం.పీలను కల్సి తమ తమ ప్రాజెక్టులకు నిధుల్ని అడిగారు. వారు కోరినట్టుగా నిధులను జారీ చేయడానికి సదరు ఎం.పీలు ఈ విలేకరులను లంచాలు అడిగి కెమెరాకు చిక్కారు. ఇలా చిక్కిన ఆరుగురు ఎం.పీల ఉదంతం టీ.వీలో ప్రసారం కాగా మొత్తం 50 మంది చిక్కారని ఆపరేషన్ నిర్వాహకులు చెప్తున్నారు. ఈ ఆరుగురిలో ఇద్దరు బి.జె.పికీ, ఒకరు కాంగ్రెస్‌కూ, ఒకరు సమాజ్‌వాదీ పార్టీకీ మరొకరు బి.ఎస్‌పికి చెందినవారు. ప్రశ్నలకు ముడుపుల కుంభకోణంలో చిక్కిన బి.జె.పి ఎం.పీ ఒకడు ఇందులోనూ చిక్కాడు.

1993లో పి.వి.నరసింహారావు హయాంలో మొదలైన ఎం.పిలాడ్స్‌లో, ఎప్పటినుంచో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. అయితే ఈ అక్రమాలు కెమెరాకు చిక్కడం మాత్రం మొదటిసారి.

ఆపరేషన్ దుర్యోధన్ సూత్రధారి అయిన కోబ్రాపోస్ట్ ఎడిటర్ అనిరుధ్ బహల్ 2005 మార్చిలో హిందూస్తాన్ టైమ్స్‌కు రాసిన ఒక వ్యాసంలో రహస్య కెమెరాలను ఉపయోగించి ఎటువంటి చీకటికోణాలను వెలికి తీయవచ్చో కొన్ని ఉదాహరణలు చెప్పాడు. ప్రశ్నలకు ముడుపులు తీసుకునే అలవాటు ఎం.పీల్లో ఉందనీ, దాన్నికూడా వెలికి తీయవచ్చని రాసాడు. ఆ వ్యాసం మీద పార్లమెంట్‌లో చర్చ జరిగి అతనికి నోటీసులు కూడా అందాయి. ఆ తర్వాతనే అతను ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించాడు. అంటే ఒక రకంగా అనిరుధ్ బహల్ చెప్పి మరీ చేశాడు. అయినప్పటికీ ఇంత మంది చిక్కారు. మరి చెప్పకుండానే చేస్తే ఇంకెంతో మంది చిక్కి ఉంటారనడంలో సందేహం లేదు.

పార్లమెంట్, అసెంబ్లీ కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాన్ని టీ.వీల్లో చూస్తున్న కోట్లాది ప్రజలకు సభ్యుల చిత్తశుద్ధి స్పష్టంగా అర్థమవుతూనే వుంది. రోజురోజుకూ ప్రజల సమస్యలు పెరిగిపోతూ ఉంటే అవేవీ పట్టని సభ్యులు పరస్పర ఆరోపణలతో, గొడవలతో, కొట్లాటలతో, వాకౌట్లతో కాలయాపన చేస్తున్నతీరు, ఇంకొందరు వేటినీ పట్టించుకోకుండా సభలో హాయిగా నిద్రపోతున్న తీరు, ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. వాటికి తోడు వెంట వెంటనే బహిర్గతమైన పై ముడుపుల వ్యవహారాలు ప్రజలు పార్లమెంటరీ వ్యవస్థను మరింత చీదరించుకునేలా చేశాయి. డబ్బులు గుమ్మరించి గద్దెనెక్కిన రాజకీయ నాయకులు మరిన్ని డబ్బులు సంపాదించుకోవడానికి ఎన్నిరకాల అడ్డదార్లు తొక్కు తున్నారో ప్రజలకు మరింతగా అర్థమౌతూనే వున్నది. తమ ఆస్తులు పెంచుకోవడం కోసం ప్రజల ప్రయోజనాలను బలిపెడ్తూ, సంపన్నుల ప్రయోజనాలను ఎంతగా నెరవేర్చుతూ ఉన్నారో కూడా గ్రహించగలుగుతున్నారు. నిజానికి పార్లమెంటరీ వ్యవస్థ ఉనికిలోకి వచ్చిందే సంపన్నుల ప్రయోజనాలను కాపాడ్డానికనీ ప్రజల ప్రయోజనాలను తొక్కిపట్టడానికనీ, అర్థం చేసుకుంటే పై ముడుపుల వ్యవహారంలో ప్రజలు పెద్దగా ఆశ్చర్య పోయేదేం వుండదు.

గత 58 సంవత్సరాలుగా అధికారంలో వున్న దళారీ పాలక వర్గాలు అనేక కుంభకోణాలతో అక్రమంగా సంపద పోగుచేసుకోవడం, ఆ డబ్బును విదేశాల్లో దాచుకోవడం సర్వసాధారణ విషయమైంది. భోఫోర్స్, కార్గిల్ శవ పేటికలు, రక్షణ కొనుగోళ్లు, గడ్డికుంభకోణం, ఏలేరు, వోక్స్‌వాగన్ నుండి నేటి 'ఆహారం కోసం చమురు' ముడుపులు, మొదలైనవన్నీ పాలకవర్గాల అవినీతికి కొన్ని ఉదాహరణలు మాత్రమే. బయటపడని అక్రమ సంపాదన, వేల కోట్ల రూపాయల కుంభకోణాలు మరెన్నో ఉన్నాయి. చివరకు పార్లమెంట్ సభ్యుల ముడుపుల వ్యవహారాలు కూడా ముందుకు వచ్చాయి. 58 సంవత్సరాల 'స్వాతంత్ర్య' కాలంలో ఈ నేరాలకు ఏ ఒక్కరు శిక్షింప బడలేదు. అసలు బడాభూస్వామ్య బడాబూర్జువా అధికార వ్యవస్థలో, దాని పార్లమెంటులో ఇలాంటివి సర్వ సాధారణమైనవే. దేశంలో వీరి పరిపాలన కూలదోయకుండా ఈ అవినీతిని నివారించడం సాధ్యంకాదు. ఇటువంటి వ్యవస్థను మార్చుకునే కర్తవ్యం నేడు భారత విప్లవ ప్రజానీకం ముందు ఉంది.

---

*(........4వ పేజీ తరువాయి)*

* పాలకవర్గ పార్టీలైన కాంగ్రెసు, తెలుగుదేశం సి.పి.ఐ.ఎం సి.పి.ఐ, టి.ఆర్.ఎస్ తదితర పార్టీలు నీటి పంపకాల్లో ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి, ప్రజలమధ్య చీలికలు తెచ్చే కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు, మేధావులు ప్రజాస్వామిక వాదులు అప్రమత్తంగా ఉండాలి.

* రాష్ట్రంలో పాలక వర్గాలు అమలుచేస్తున్న అసమ జలపంపిణీ విధానాన్ని వ్యతిరేకించాలి. వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేకించి తెలంగాణాను నిర్లక్ష్యం చేసి అభివృద్ధి చెందిన కృష్ణా డెల్టా స్థిరీకరణకు గోదావరి నీటిని మళ్లించడాన్ని ఖండించాలి. గోదావరి నుండి మళ్ళించే నీటిని రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలి.

* నదీ జలాలను పేద, భూమిలేని రైతుల సంక్షేమం కోసం వారికి సాగు, త్రాగునీటి కోసం వాడాలి. సంపన్నరైతుల, భూస్వాముల బహుళజాతి కంపెనీల ప్రయోజనాలకి పట్టం గట్టే ప్రభుత్వ విధానాలను ఖండించాలి.

* పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకించాలి. గోదావరిపై ముందుగా శ్రీరాంసాగర్ వరదకాలువ శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణం ఎల్లంపల్లి, ప్రాణహిత ఎత్తిపోతల పథకం, దుమ్ముగూడెం ప్రాజెక్టులు నిర్మించాలనే డిమాండ్ చేయాలి.

* జలయజ్ఞం ఫలితంగా పెద్ద ఎత్తున నిర్వాసితులవుతున్న ప్రజానీకం న్యాయమైన డిమాండ్లకు మద్దతునివ్వాలి. వారితో భుజం భుజం కలిపి పోరాడాలి.

# మరోమారు సామ్రాజ్యవాదుల ముందు సాగిలపడిన భారత పాలక వర్గాలు!
# ప్రపంచ వాణిజ్య సంస్థనుండి భారత్ వెంటనే వైదొలగాలి!!

ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలో అమెరికా నాయకత్వాన సామ్రాజ్యవాదం ప్రారంభించిన ప్రపంచీకరణలో భాగంగా 1986 నుండి 1994 వరకు సాగిన గాట్ చర్చల ఫలితంగా 1995 జనవరి 1న ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ.టి.ఓ - WTO) ఏర్పడింది. సామ్రాజ్యవాద దేశాల ద్రవ్యపెట్టుబడి ప్రపంచ వ్యాప్తంగా ప్రవహించటానికి, ప్రపంచ మార్కెట్‌పై తమ ఆధి పత్యాన్ని చెలాయించి, పేద దేశాలను అవిచ్ఛిన్నంగా దోచుకోవడానికి ఏర్పాటు చేసిందే ప్రపంచ వాణిజ్య సంస్థ.

సంస్థ స్థాపన సమావేశం మారకష్‌లో జరిగింది. ఇందులో 149 సభ్యదేశాలున్నాయి. ప్రధాన కార్యాలయం జెనీవాలో వుంది. వాషింగ్టన్‌లో వున్న ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్‌లు కూడ దీనితో కలిసి సమన్వయంతో పనిచేస్తాయి. సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రధాన చోదక శక్తిగా వుంది. సంస్థలో విధాన నిర్ణయాలు చేసేది సభ్య దేశాల మంత్రుల స్థాయి అత్యున్నత కమిటీ ఒప్పందం ప్రకారం సదస్సు రెండేళ్ళకొకసారి జరగాలి. దేశాల మధ్య జరిగే బహుళ పక్ష వాణిజ్యానికి సంబంధించిన అన్ని విషయాలపైన మంత్రుల సదస్సు నిర్ణయాలు తీసుకుంటుంది. సంస్థ స్థాపించిన నాటినుంచి ఇప్పటి వరకు ఐదు సదస్సులు- సింగపూర్(1996), జెనీవా(1998), సియాటిల్(1999), దోహా(2001) కాన్‌కున్(2003)జరిగాయి. ఆరవ సదస్సు 2005 డిసెంబర్ 13నుండి 18 వరకు హాంకాంగ్‌లో జరిగింది.

పేరుకు మాత్రమే ఇవి స్వేచ్ఛావాణిజ్య చర్చలు, లక్ష్యం మాత్రం పేద దేశాలకు వాణిజ్య సంకెళ్లు వేయటం. సియాటిల్ సదస్సు నుంచి హాంకాంగ్ సదస్సు వరకు కనిపించేది ఇదే. సిద్ధాంత రీత్యా సభ్యదేశాలన్నీ సమానమే అయినప్పటికీ, సామ్రాజ్యవాద దేశాల బహుళజాతి కంపెనీలు అనేక విడతలుగా సమావేశాలు జరిపి చర్చించి, ఆమోదించిన అంశాలే ప్రపంచ వాణిజ్య సంస్థ కార్యవర్గ సమావేశపు ఎజెండాలోకి ఎక్కుతాయి.

గాట్ పరిధిలో మొదట సేవలు, వస్త్రాలు, మేధో హక్కులు, పెట్టుబడి మదుపు వంటి అంశాలలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వుండేది. ఉరుగ్వే చర్చల(1994) తర్వాత వ్యవసాయాన్ని కూడా ఇందులో చేర్చారు. ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటయిన పదేళ్లలో స్వేచ్ఛా వాణిజ్యం పేర సామ్రాజ్యవాద దేశాల దోపిడీ పేద దేశాలపై నిరాటంకంగా సాగుతూనే వుంది. ప్రతి సదస్సులోను సామ్రాజ్యవాద దేశాలు పేద దేశాల నెత్తిన భారాన్ని మోపుతూనే వున్నాయి. ఇప్పుడు సమాచార పరిజ్ఞానం, బయోటెక్నాలజీ వంటి వాటిని కూడా చేర్చి కాదేది సామ్రాజ్యవాద దోపిడీ కనర్హం అనే విధంగా తయారు చేసుకున్నాయి.

నూటికి 65 మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవించే భారతదేశ ప్రజలకు మన దేశం ప్రపంచ వాణిజ్య సంస్థ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో చేరటంతో పెరిగింది. ఆత్మహత్యలే తప్ప, ఆర్థిక స్థితిగతులు కాదు. పేద దేశాలను స్వేచ్ఛా వాణిజ్యం పేర నిలువు దోపిడీ చేయడానికే సామ్రాజ్యవాద దేశాలు వ్యవసాయాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాల్లో చేర్చాయి. పాశ్చాత్య దేశాల్లో నూటికి అయిదుగురే వ్యవసాయన్ని చేసేది. అమెరికాలో వ్యవసాయ క్షేత్రాలు వేలాది ఎకరాల్లో వుంటాయి. యూరోపియన్ యూనియన్(E.U)లో అవి వందల ఎకరాల్లో వుంటాయి. ఆయాదేశాల్లో ఈ పిడికెడు మంది ఎస్టేట్ వ్యవసాయదారులకు వందల కోట్ల డాలర్ల సబ్సిడీలు ఇస్తున్నారు. ఇంత భారీ సబ్సిడీలిచ్చుకునే బడాదేశాలు భారతదేశంలో భార్యల మెళ్లలోని తాళి తాకట్టు పెట్టి చేసే మడిచెక్క వ్యవసాయానికి కూడా సబ్సిడీలు రద్దు చేయమని, ఉచిత విద్యుత్తు ఇవ్వరాదని, రైతులకిచ్చిన రుణాలు ముక్కుపిండి వసూలు చేయమని ప్రపంచ బ్యాంకు ద్వారా షరతులు పెట్టిస్తున్నాయి.

ధనిక దేశాల్లో ఎస్టేట్ వ్యవసాయ దారులు పండించే పంటలకు ఉత్పత్తి ఖర్చుల కంటే కూడా ఎగుమతి ధరలు తక్కువగా వున్నాయి. అధిక సబ్సిడీలతో విరివిగా పండించిన పంటలతో పేద దేశాల మార్కెట్లను ముంచెత్తి, తక్కువ ధరలకు అమ్ముతున్నారు. ఇక ప్రభుత్వాల నుంచి ఎలాంటి సబ్సిడీలు అందక అప్పులతో వ్యవసాయం చేసే పేదదేశాల రైతాంగం ధనిక దేశాల ఎనుబోతులను, మార్కెట్ పోటీలో ఢీకొన లేక గిట్టుబాటు ధరలు లేక, పెట్టిన పెట్టుబడిదక్కక చితికి పోతున్నారు. చేసిన అప్పుతీర్చే దారిలేక అనేక రాష్ట్రాల్లో రైతులు చేసుకుంటున్న ఆత్మహత్యలే ఇందుకు సాక్ష్యం. అమెరికాలో పాతిక వేలమంది పత్తి రైతులకిచ్చే కోట్లాది డాలర్ల సబ్సిడీలవల్ల ఆఫ్రికాలో కోటిమంది రైతుల జీవితాలు నరక ప్రాయం అవుతున్నాయి. పేద దేశాలన్నింటిలోనూ రైతుల అనుభవం ఇదే. ఇదీ స్వేచ్ఛా వాణిజ్యం పేరిట బక్క ప్రాణితో బలిసిన వస్తాదులు ఆడుతున్న ప్రాణాంతకమైన కుస్తీపోటీ. వ్యవసాయేతర ఉత్పత్తుల విషయంలో కూడా ఇదే పరిస్థితి. ఇప్పటికే పేద దేశాల మార్కెట్లను ధనిక దేశాల పారిశ్రామిక ఉత్పత్తులు ముంచెత్తుతున్నాయి.

ఫలితంగా దేశీయ పరిశ్రమలు నష్టపోతున్నాయి. పర్యవసానం నష్టాల ఊబిలో చిక్కుకున్న వేలాది చిన్న తరహా పరిశ్రమలు మూతబడి ఉపాధి క్షీణించి, నిరుద్యోగం ప్రబలుతున్నది. గత పది సం..లుగా డబ్ల్యూ.టి.వో సదస్సులన్నింటిలోనూ ధనిక దేశాలు ఈ వినాశకర విధానాలను నెగ్గించు కుంటూనే వున్నాయి. ఈ విధానాలకు వ్యతిరేకంగా నోరెత్తిన పేద దేశాల్ని ఆశపెట్టి, అదిరించి, బెదిరించి, విభజించిపాలించే కుట్రలతో తమ పంతాన్ని నెరవేర్చుకుంటున్నాయి. దోహాసదస్సు నుండి ధనిక దేశాలిచ్చే సబ్సిడీలపై పేద దేశాలు నిరసన గళం విప్పుతున్నా, యూరోపియన్ దేశాల దన్నుతో అమెరికా దీనిపై ఎంత మాత్రం వెనక్కు తగ్గటంలేదు. ఇప్పుడు అమెరికా ఇచ్చే సబ్సిడీలు యూరోపియన్ దేశాలకు కూడా నష్టదాయకంగా తయారవటంతో, హాంకాంగ్ సదస్సులో ఆదేశాల నుండి కూడా దీనిపై వ్యతిరేకత ఎక్కువైంది. ఇంత వ్యతిరేకతను తగ్గించుకోవటానికి, దశల వారీగా సబ్సిడీలను ఉపసంహరించు కుంటామని, 2010 నాటికి పూర్తిగా సబ్సిడీలను నిర్మూలిస్తామని అమెరికా అన్నప్పటికీ, ఈ గడువు తమకు సరిపోదని ఇ.యు దేశాలు అడ్డుపడటంతో అది 2013 వరకు పొడిగించ బడింది. ఇది అమల్లోకి వచ్చి, వాస్తవ రూపం ధరిస్తుందన్న నమ్మకం లేదు. గత ఒప్పందాల్లో ఇచ్చిన హామీలను ధనిక దేశాలు

అమలుచేసిన దాఖలాల్లేవు. ఇంత వరకు సంపన్నదేశాలు అంగీకరించిన ప్రతిపాదనలలో ఇది అత్యంత ముఖ్యమైనదని ఇ.యు వాణిజ్య కమిషనర్ పీటర్‌మాండెల్సన్ మాట్లాడాడు. అంటే ఇంత కాలం సంపన్నదేశాలు ఈ పాటి "ఔదార్యాన్ని" కూడా చూపించలేదు. ఇప్పుడు ఒప్పందాన్ని అమలు చేయాలన్న చిత్తశుద్ధి కూడా వాటికి లేదు.

అమెరికా ఇస్తున్న భారీసబ్సిడీలకు నాలుగేళ్లుగా లెక్కలు చూపటంలేదు. సబ్సిడీల రూపం మార్చి నిరాటంకంగా కొనసాగించే ఏర్పాటు చేసుకుంది. వెనకబడిన దేశాల ఎగుమతుల్ని అనుమతిస్తామంటూనే బంగ్లాదేశ్, కాంబోడియాల జౌళి ఉత్పత్తులకు ఎగుమతి రాయితీలు ఇవ్వటానికి నిరాకరించి, తన వ్యూహం ఏమిటో స్పష్టం చేసింది. ఇక రకరకాల రూపాల్లో ఇస్తున్న వేలకోట్ల డాలర్ల సబ్సిడీల మాటెత్తకుండా, ముష్టివిదిల్చినట్లు వంద కోట్ల డాలర్ల సబ్సిడీలను తగ్గించటానికి ఇ.యు దయతలిచింది. పారిశ్రామిక ఉత్పత్తులపై సబ్సిడీల రద్దుకు ధనిక దేశాలు ససేమిరా అంటు న్నాయి. అంటే, ఎప్పుడైనా దోపిడీ దొంగలంతా ఒక్కటే. సబ్సిడీలు తగ్గించాలనే డిమాండుకు 2013 వరకు గడువు పెట్టారు. నిరుపేద దేశాలపై దయతలిచి మరో ఐదేళ్లు ఎగుమతి సబ్సిడీలు కొనసాగించు కోవచ్చునని ఉత్తుత్తి వరం ప్రసాదించేశారు.

ఈ మాత్రం దానికే తామేదో విజయం సాధించినట్లు భారత ప్రభుత్వం చంకలు గుద్దుకుంటున్నది. సంపన్న దేశాలు వ్యవసాయ సబ్సిడీలు తగ్గించనంత వరకు భారత్ తన రైతులకు రక్షణ కల్పిస్తుంది అని "ఎంతో సాధించాం "స్వీయ ప్రయోజనాలు కాపాడుకున్నాం" అంటూ కేంద్ర వాణిజ్య మంత్రి కమల్‌నాథ్ హాంకాంగ్ సందర్భంగా గప్పాలుకొట్టాడు. వాస్తవాలు పరిశీలిస్తే భారత్ సాధించిందేమి లేదు. ధనిక దేశాలు ఉత్తుత్తి హామీలకు లొంగిపోయి మరో సారి ప్రజలప్రయోజనాలను తాకట్టు పెట్టడానికి సిద్ధ పడ్డారు. విద్య, మంచినీటి సరఫరా, ఆరోగ్యం వంటి సేవారంగాల్లో ధనిక దేశాల ప్రవేశానికి అంగీకరించారు. పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో దిగుమతి సుంకాలను గణనీయంగాతగ్గించేందుకు సిద్ధపడ్డ ధనిక దేశాలు మెలిక పెట్టి రుద్దిన షరతులన్నింటికీ జీహుజూర్ అన్నారు. దళారీ పాలకులు అంతకంటే ఏమంటారు గనుక.

## ప్రపంచ వాణిజ్య సంస్థ పెత్తనానికి దాసోహమంటున్న భారత పాలకులు

గత పదేళ్లలోనూ ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల కనుగుణంగా దేశాన్ని మార్చేందుకు నరసింహారావు నుండి వాజ్‌పేయి మన్మోహన్ సింగ్ వరకు అన్ని ప్రభుత్వాలు రాజ్యాంగానికి సవరణలు చేశాయి. కొత్త చట్టాలు చేశాయి. బడ్జెట్ బడ్జెట్టేతర చర్యలు అమలు జరిపాయి. సుంక, సుంకేతర అవరోధాల తొలగింపు, వాట్ అమలు తో పాటు పన్నువ్యవస్థ సరళీకరణ వ్యవసాయ రక్షణలు, సబ్సిడీల తొలగింపు కార్పోరేట్ వ్యవసాయానికి ఎర్రతివాచీ పరవటం, మేధోపర హక్కుల విధానం కొత్తపేటెంట్ చట్టం, విత్తనాల బిల్లు, ప్రభుత్వరంగ పరిశ్రమల్లో వాటాల అమ్మకం, భీమా, బ్యాంకులు, పెట్టుబడి మార్కెట్ల ప్రైవేటీకరణ విదేశీ పెట్టుబడులకు స్వేచ్ఛా, విద్యుత్తు, ఫోన్లు, రైల్వేలు, రోడ్డు రవాణా పౌరవిమానయానం, రేవులు, విమానాశ్రయాలు, గనులు, ఆయుధ ఉత్పత్తి ప్రైవేటీకరణ, కాంట్రాక్టు కార్మికుల పెంపుదల, కార్మిక హక్కుల కుదింపు, సాంఘిక సంక్షేమ సేవలనుండి ప్రభుత్వ ఉపసంహరణ, విద్య వైద్య రంగాల ప్రైవేటీకరణ ప్రజాపంపిణీ వ్యవస్థ కుదింపు, త్రాగునీటినీ విదేశీపరం చేయటం మొదలైనవి వీటిలో వున్నాయి.

కేంద్రంలో, రాష్ట్రాలలోనూ పాలకవర్గ పార్టీలన్నీ ప్రపంచ వాణిజ్య సంస్థ రుద్దుతున్న LPG (సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ) విధానాలను అమలు జరపటానికి, సామ్రాజ్యవాదుల అడుగులకు మడుగులొత్తడానికి ఒకదాన్ని మించి ఒకటి మహా ఉబలాట పడి పోతున్నాయి. ఇక మార్కెట్ సోషలిస్టులు బెంగాల్లో బహుళజాతి కంపెనీల ముందు సాగిలబడుతున్నారు. సామ్రాజ్యవాదులకు దాసోహమనటంలో అత్యంత అభివృద్ధి నిరోధక బి.జె.పి నాయకత్వం లోని ఎన్.డి,ఎ కంటే, సి.పి.ఎం మద్దతు గల యు.పి.ఎ ఎక్కువగా దాసోహం అంటున్నది. అధికారంలో కొనసాగటానికి కీలకమైన సి.పి.ఎం మద్దతుతోనే కొత్తపేటెంట్ చట్టం తేవడం దీనికి సూచన.

ఇటువంటి విధానాలతో దేశీయ స్వావలంబిత అర్థికాభివృద్ధిని సాధిస్తామని మాట్లాడటమంటే ప్రజల్ని వంచించటం తప్పమరేమీకాదు. అందుకు నిదర్శనమేమంటే, హాంకాంగ్ సదస్సులో సామ్రాజ్యవాదుల షరతులకు తలొగ్గి, అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో చేతులు కలిపి దేశ ప్రయోజనాలను బలిపెట్టిన యు.పి.ఏ ప్రభుత్వ విధానమే. అంతేగాదు, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల బృందం నుండి వేరుపడి అమెరికా, ఇ.యుల నాయకత్వంలోని ఐదుగురి బృందంలో యు.పి.ఏ ప్రభుత్వం చేరింది. కొత్త పేటెంట్ చట్టంతో తన లొంగుబాటును ప్రదర్శించింది. అణుశక్తి అంతర్జాతీయ సంస్థ (IAEA) లో ఇరాన్ అణుపరిశోధనల హక్కుకు వ్యతిరేకంగా అమెరికా పన్నిన కుట్రకు అనుకూలంగా ఓటువేసి వర్ధమాన దేశాల్లో ఎంతో అగౌరవాన్ని పోగేసుకుంది. సేవారంగ సరళీకరణ పై చర్చా సమావేశానికి అమెరికాతో పాటు అధ్యక్షత వహించింది.

పేద దేశాలను సామ్రాజ్యవాదులు దోచుకోవటానికి తయారు చేసుకున్న వ్యూహాత్మక సాధనమే ప్రపంచవాణిజ్య సంస్థ. దీనివల్ల పేద దేశాలకు ఎటువంటి ప్రయోజనం లేదు. దాన్ని నాశనం చేయడం వల్లనే ప్రజలకు మేలు జరుగు తుంది. సామ్రాజ్యవాదులు విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి, ప్రపంచ వాణిజ్య సంస్థలో కొనసాగటం ద్వారా భారత ప్రజల ప్రయోజనాలను బలిపెట్టటానికే యు.పి.ఎ ప్రభుత్వం నిశ్చయించుకుంది. ఇందుకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలి. ప్రపంచ వాణిజ్య సంస్థను ఒక వాస్తవంగా చిత్రిస్తూ, దాని ప్రొసీజర్ల సాంప్రదాయాలను పట్టుకుని, ప్రపంచ వాణిజ్య సంస్థను సంస్కరించాలి, ప్రజాస్వామికరించాలి వంటి మంత్రాలను సి.పి.ఎం జపిస్తున్నది. గొంగడిలో తింటూ వెంట్రుకలు ఏరుతున్న సి.పి.ఎం వైఖరిని ప్రజలు ఎండగట్టాలి. ప్రపంచ వాణిజ్య సంస్థ పరిధిలో స్వావలంబిత జాతీయ అభివృద్ధి అసాధ్యం. అందువల్ల డబ్ల్యు.టి.వో నుండి వైదొలగటమే భారత్ తక్షణ కర్తవ్యం. సామ్రాజ్యవాదుల ముందు సాగిలపడే దళారీ పాలక వర్గాలు అందుకు ఎప్పటికీ సిద్ధం కావు. ప్రజల మిలిటెంట్ పోరాటాలే దాన్ని సాధ్యం చేయగలవు. ప్రతి డబ్లు.టి.వో సదస్సు సందర్భంగా, దానికి వ్యతిరేకంగా వేలాదిగా తరలివచ్చి పోరాడుతున్న బాధిత దేశాల రైతాంగ, కార్మికసంఘాల కార్యకర్తల సమరశీల పోరాటాలు ఇందుకు స్ఫూర్తికావాలి. హాంకాంగ్ సదస్సు సందర్భంగా దక్షిణ కొరియా రైతులు సమరోత్సాహంతో జరిపిన

*(తరువాయి 12వ పేజీలో.......)*

# చారిత్రాత్మకమైన జహనాబాద్ జైలు దాడి

2005 నవంబర్ 13 రాత్రి 9గం..లకు జహనాబాద్ జైలుపై మొదలైన 'ఆపరేషన్ జైల్‌బ్రేక్' దాడి జిల్లా జైలు, జిల్లాకోర్టు, పోలీసులైన్స్, పోలీసుక్వార్టర్లు, జిల్లా ఆయుధాగారం, టౌన్ పోలీసుస్టేషన్లను రెండున్నర గంటల పాటు స్వాధీనంలో ఉంచుకుని విజయవంతంగా లక్ష్యాన్ని సాధించింది.

సి.పి.ఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన కేంద్ర మిలిటరీ కమిషన్, బీహార్-ఝార్ఖండ్ ప్రత్యేక మిలటరీ కమిషన్‌ల సంయుక్త నాయకత్వంలో మూడువందల మంది ప్రజావిముక్తి గెరిల్లాలు, ప్రజామిలీషియా ఈ దాడిని విజయవంతంగా ముగించారు. బీహార్ చరిత్రలో మొట్ట మొదటిదైన ఈ దాడిలో పార్టీ తాను ఎంచుకున్న మూడు లక్ష్యాల్ని సాధించగలిగింది. మొదటిది, ఏళ్ల తరబడి జైల్లో మగ్గుతున్న పార్టీ నాయకత్వాన్ని, కార్యకర్తలను, సాధారణ ఖైదీలను సురక్షితంగా విడిపించగలిగింది. రెండవది, బీహార్ భూస్వామ్య వర్గం పెంచి పోషిస్తున్నటువంటిది, పాలకవర్గాల, ప్రభుత్వ అండదండలూ కలిగినదైన అభివృద్ధి నిరోధక ప్రజావ్యతిరేక రణవీర్‌సేన ముష్కరులను తొమ్మిది మందిని పట్టుకొని, సేన ద్వితీయ స్థాయి నాయకుడు శర్మతో సహా ముగ్గురు సేన ముఖ్యులను ఖతం చేయటం ద్వారా ప్రజాతీర్పును అమలు పరిచింది. మూడవది, జైలు పోలీసులకు చెందిన ఏడు .303 రైఫిల్స్, మందుగుండును స్వాధీనం చేసుకుంది.

పార్టీ కేంద్రకమిటీ ఇచ్చిన ఎత్తుగడల ఎదురుదాడి పిలుపునందుకుని కేంద్రమిలిటరీ కమిషన్ రూపొందించిన పకడ్బందీ (సూత్రబద్ధమైన) పథకంతో, వీరోచిత దాడులను విజయవంతంగా పి.ఎల్.జి.ఏ సాహస గెరిల్లాలు విజయవంతంగా పూర్తి చేశారు. పీడితప్రజల విముక్తిలో భాగంగా జరిగిన ఈ చారిత్రాత్మక దాడిలో కొందరు కామ్రేడ్స్ తమ అమూల్యమైన ప్రాణాలర్పించారు. ఈ చర్యలు మిలిటరీ పరంగా ప్రాముఖ్యత కలిగినవి మాత్రమే గాక, మావోయిస్టులు ప్రజల కోసం పోరాడుతున్నారనే వాస్తవాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్నాయి. చాలకాలం తర్వాత రణవీర్ సేన నాయకులకు పడిన శిక్ష ఇది. ఈ చర్య దేశంలోని పీడిత ప్రజలందరిని ఉత్తేజపరిచింది. ముఖ్యంగా భూస్వామ్య అరాచక మూకల చేతిలో భయానకమైన దాడులకు గురైన దళితులు, ఇతర పీడిత కులాల ప్రజల్ని ఎంతో ఉత్తేజపరిచింది.

కేంద్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎతో పాటు రాష్ట్రాల్లోని వివిధ పార్టీల ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా విప్లవోద్యమంపై అమలు జరుపుతున్న పాశవికమైన ప్రతీఘాతుక దాడికి జహనాబాద్ రాజకీయ-మిలిటరీ దాడి సరైన సమాధానం ఇచ్చింది. గత బి.జె.పి నాయకత్వంలోని ఎన్.డి.ఎ, ప్రస్తుత కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ కేంద్ర ప్రభుత్వాలు గాని, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని బి.జె.పి ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరాంచల్ రాష్ట్రాల కాంగ్రెస్ ప్రభుత్వాలు, బెంగాల్‌లో సి.పి.ఐ(ఎం) నాయకత్వంలోని వామపక్ష కూటమి ప్రభుత్వం, ఒరిస్సాలో బి.జె.డి ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాది పార్టీ ప్రభుత్వం, తమిళనాడులోని ఎ.ఐ.ఎ.డి.ఎం.కె ప్రభుత్వం వంటి వివిధ రాష్ట్రప్రభుత్వాలు గాని, సి.పి.ఐ(మావోయిస్టు) పార్టీ నాయకత్వాన్ని, కార్యకర్తలను, సానుభూతిపరులను పట్టుకుని దారుణంగా చంపే దుర్మార్గమైన హత్యాకాండను కొనసాగిస్తూ, వేలాదిమంది విప్లవకారులను, సాధారణ ప్రజలను అరెస్టుచేసి, వారిపై కుట్రపూరిత కేసులు బనాయించి, రాజ్యాంగం హామీయిచ్చిన కనీస మానవ హక్కుల్ని కూడా కాలరాచి వేస్తున్నాయి.

భారత నూతన కార్మికవర్గ పార్టీ అయిన సి.పి.ఐ(మావోయిస్టు) ఆవిర్భవించిన 14 నెలల కాలంలోనే 200 మందికి పైగా విప్లవకారుల్ని పోలీసులు చంపారు. ఇందులో ఎక్కువశాతం బూటకపు ఎన్‌కౌంటర్లలో పోలీసులు చేసిన హత్యలే. ఈ రాజ్యహింసకు తోడు, ప్రతీఘాతుక భారతపాలకవర్గాలు మావోయిస్టు పార్టీ ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలపై నీచాతినీచమైన దారుణ మారణకాండల పథకాలు కొనసాగిస్తున్నాయి.ఛత్తీస్‌గఢ్‌లో సల్వాజుడూం, జనజాగరణ అభియాన్ పేరుతో, ఝార్ఖండ్‌లో సేంద్ర పేరున, ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు, అరాచక గూండామూకలతో కలిపి ఏర్పాటుచేసిన నర్సాకోబ్రాలు, నల్లమలకోబ్రాలు, కాకతీయకోబ్రాలు మొదలైన పేర్లతో, ఝార్ఖండ్ బెంగాల్ రాష్ట్రాల్లో నాగరిక సురక్షా సమితి, గణసురక్షాసమితిల పేరున, ఒరిస్సాలో శాంతిసేన, బీహార్‌లో రణవీర్‌సేన వంటి పేర్లతో ఈ నీచాతినీచమైన పథకాలు అమలుచేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో గ్రామాలపై దాడిచేసి, ఊళ్లకు ఊళ్లు తగులబెట్టి, స్త్రీలు, వృద్ధులు, పిల్లల్నికూడా విడిచిపెట్టకుండా ఆదివాసీలను చంపే పైశాచిక మారణకాండ పథకాన్ని కొనసాగిస్తూ, గత జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 100 మందికి పైగా ఆదివాసీల ప్రాణాలను బలితీసుకున్నారు. ఈ మారణకాండ ఇప్పటికీ అదే స్థాయిలో కొనసాగుతున్నది. ఈ అరాచక మూకలు, కేంద్ర పారామిలిటరీ బలగాలు కలిసి పురుషుల్ని, మహిళల్ని, పిల్లల్ని తలలుతీయటం, మావోయిస్టు పార్టీ సానుభూతిపరులు, ప్రజాసంఘాల్లో పని చేస్తున్నటు వంటి మహిళలపై అత్యాచారాలు చేయటం లాంటి చెప్పనలవి కాని దారుణాలకు పాల్పడుతున్నాయి. ఇక మొత్తం మీడియా అంతా ప్రభుత్వాధికారులు, పోలీసులతో కుమ్మక్కై వాస్తవాలను తొక్కిపెట్టి, మావోయిస్టు పార్టీ నాయకత్వంలోని ఉద్యమానికి వ్యతిరేకంగా అబద్దాలను, దుష్ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. ఇది చాలక వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మానవ రహిత విమానాలు, హెలికాప్టర్లు, మైన్‌ప్రూఫ్ వాహనాలు, అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకుంటున్నాయి. సాయుధ పోరాటం కొనసాగుతున్న ప్రాంతాలన్నింటా మైన్స్‌ప్రూఫ్ పోలీసుస్టేషన్లు నిర్మిస్తున్నారు. పార్టీలోకి పెద్దయెత్తున కోవర్టులను ప్రవేశపెట్టి, ఆహారం, త్రాగేనీళ్లలో విషం కలిపి పార్టీ నాయకత్వాన్ని, పి.ఎల్.జి.ఎ బలగాలను చంపించే నీచమైన పథకాల్ని ఇంటలిజెన్స్ విభాగం, పోలీసుఅధికారులు అమలు చేస్తున్నారు. ఇటీవల ఏర్పాటైన జాయింటు టాస్క్‌ఫోర్స్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కొనసాగిస్తున్న దుర్మార్గమైన అణచివేత క్యాంపెయిన్‌కు జహనాబాద్ దాడి సరైన సమాధానం. దేశంలో కొనసాగుతున్న దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో ఇదొక మలుపులాంటి సంఘటన, జహనాబాద్‌జిల్లా పాలనాయంత్రాంగం, దాని పోలీసు బలగాలు, కేంద్ర పారామిలిటరీ బలగాలు, రణవీర్‌సేన, సన్‌లైట్‌సేన, బ్రహ్మర్షిసేన లాంటి ప్రతీఘాతుక అగ్రకుల భూస్వామ్యవర్గపు ప్రైవేటు సైన్యాలు గత రెండు దశాబ్దాలుగా అర్వాల్, లక్ష్మణ్‌పూర్‌బాతే వంటి దారుణ మారుణకాండలు కొనసాగిస్తున్న చరిత్రగలవి. అయినప్పటికీ, ఇటువంటి మారణ కాండలతో ప్రజాయుద్ధాన్ని, పీడిత ప్రజల

ప్రజాస్వామిక పోరాటాలను అణచాలని ప్రతీఘాతుక పాలకులు కలలు గంటున్నారు. అంతేగాక, నిబంధనలను తుంగలో తొక్కిన ఫలితంగా జైళ్లలో కొనసాగుతున్న అత్యంత దుర్భర పరిస్థితుల్లో వందలాది ప్రజలు ఎటువంటి విచారణ లేకుండా, ఏళ్ల తరబడి మ్రగ్గుతున్నారు.

మావోయిస్టులు చేసిన ఆపరేషన్ జైల్‌బ్రేక్‌దాడితో ప్రజలెంతో సంతోషించారనడంలో సందేహం లేదు. అందుకు నిదర్శనం, కనీసంగా 341 మంది ఖైదీలు జహనాబాద్ జైలు చీకటి కొట్లనుండి తప్పించుకోవడంలోనే మనకు కన్పిస్తుంది. అంతేకాక, పేరు మోసిన నేరగాళ్లు, ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చి పన్నులు ఎగ్గొట్టే వ్యాపారస్తులు, నల్లధనం పోగేసే దగాకోర్లు, బడా వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, అవినీతిలో పీకలబంటి మునిగిన అధికార్లు, రాజకీయ నాయకులు అధికారపగ్గాలు చేజిక్కించుకుని హాయిగా తిరుగుతుంటే, చెయ్యని నేరానికి అమాయక ప్రజలెలా జైళ్లలో మ్రగ్గుతున్నారో చూస్తున్న ప్రజానీకాన్ని కూడా ఈ వీరోచిత చర్య దేశవ్యాప్తంగా ఉత్తేజపరిచింది.

ఫిబ్రవరి 2004 లో కోరాపుట్ జిల్లా కేంద్రంలో వివిధ చోట్ల 500 ఆయుధాలు చేజిక్కించుకున్న కోరాపుట్ దాడిలాంటిది ఈ జహనాబాద్ రాజకీయ-మిలిటరీ దాడి. బలమైన శత్రుకేంద్రాల్లో చేసే యుద్ధంపై మావోచెప్పిన యుద్ధ తంత్రం పునాదిగా గల గెరిల్లా ఎత్తుగడలు ఎలా పైచేయి సాధిస్తాయనే దాన్ని ఈ దాడి చూపిస్తుంది. దృఢనిశ్చయం, నిర్భీతి, రాజకీయ చైతన్యం గల ప్రజాసైన్యం సంఖ్యరీత్యా తక్కువైనా, శత్రు బలగాల బలహీనతలపై స్పష్టమైన సర్వే, పకడ్బందీ పథకం, మంచి సమన్వయంతో హఠాత్తుగా వేగవంతమైన దాడి చేసినప్పుడు, మంచి ఆయుధ సంపత్తి, శిక్షణ, సంఖ్యాబలం అధికంగా గల శత్రుకిరాయి బలగాలు కూడా ప్రజాసైనిక బలగాలచేతిలో ఎలా ఓడిపోతాయో ఈ దాడి చూపిస్తుంది. నవంబర్ 11న ఝార్ఖండ్‌లోని గిరిఢీ జిల్లా కేంద్రంలో గల హోంగార్డు శిక్షణా కేంద్రంపై రెయిడ్ చేసి 185 ఆయుధాలు, 25,000 మందుగుండు చేజిక్కించుకున్న చర్య; బీహార్‌లో ముంగేర్ జిల్లా ఎస్.పి.ని ఖతం చేసిన చర్య; ఉత్తర బీహార్ లోని తూర్పు చంపారన్ జిల్లాకు చెందిన మధుబన్ పట్టణంలో చేసిన వీరోచిత చర్యలు; ఒరిస్సాలోని సంబల్‌పూర్ దగ్గర్లో గల పోలీస్ ఔట్‌పోస్ట్‌పై రెయిడ్ చేసి ఆయుధాలు చేజిక్కించుకోవటం, అక్టోబర్ 2005లో మల్కన్‌గిరి జిల్లాలో మాజీ మంత్రి అరవింద డాలికి రక్షణగా వున్న ఔట్‌పోస్ట్‌పై రెయిడ్ చేసి ఆయుధాలు చేజిక్కించుకున్న చర్యలు; ఏప్రిల్-జూన్ మధ్య 20 మంది సి.ఆర్.పి.ఎఫ్ పోలీసుల్ని ఖతం చేసి, 70 మందిని గాయ పరిచిన చర్య; దండకారణ్యంలో దంతేవాడ జిల్లాలో మైన్‌ప్రూఫ్ వాహనాన్ని పేల్చివేసి 24 మంది సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లను మట్టుబెట్టిన చర్య; ఉత్తర బస్తర్‌లో పి.ఎల్.జి.ఎ గెరిల్లాలు, ప్రజామిలిషియా కలిసి సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ల నుండి ఎల్.ఎం.జి, ఇన్సాస్‌రైఫిల్‌ను చేజిక్కించుకున్న చర్య, గఢ్‌చిరోలి, గోండియా జిల్లాలో ఎస్.టి.ఎఫ్ పోలీసులనుండి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నచర్య; ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లా ఎస్.పి లడ్హాపై దాడి, మహబూబ్ నగర్ జిల్లాలో ఎస్.ఐ ఖతం చర్యలు; నవంబర్ 13న జహనాబాద్ రాజకీయ-మిలిటరీ దాడి వంటి వీరోచిత చర్యలు దేశవ్యాప్తంగా ప్రజానీకాన్ని ఉత్తేజపరిచి భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా, సామ్రాజ్యవాదుల కబంధహస్తాల నుండి దేశాన్ని విముక్తి చేసే మార్గాన్ని చూపాయి. నానాటికి తీవ్రమౌతున్న కేంద్రపారామిలిటరీ, ఎస్.టి.ఎఫ్, గ్రేహౌండ్స్, ప్రత్యేక పోలీసు బలగాల చుట్టుముట్టి అణచివేత క్యాంపెయిన్‌ను తిప్పికొడుతూ ఈ ఎత్తుగడల ఎదురుదాడి చర్యలన్నీ జరిగాయి.

బీహార్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోని బేవూర్, పాట్నా, గయ, బక్సర్, రాంచీ, బెథియా, బాఘా జైళ్లలో మగ్గుతున్న వందలాది కామ్రేడ్స్‌ను, ఆంధ్రప్రదేశ్‌లో ఫాసిస్ట్ వై.యస్.ఆర్, తమిళనాడులో జయలలిత, కర్నాటకలో ధరంసింగ్ ప్రభుత్వాలు నిర్బంధించిన వందలాది కామ్రేడ్స్‌ను, ఒరిస్సాలోని బారిపద, సంబల్‌పూర్, జైపూర్, రాయగడ, కోరాపుట్ జైళ్లలోను; మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్, పశ్చిమ బెంగాల్‌లోని మిడ్నపూర్ తదితర జైళ్లలోనూ, ఇంకా దేశ వ్యాప్తంగా వున్న వివిధ జైళ్లలో నిర్బంధించిన వందలాది కామ్రేడ్స్‌ను మన పార్టీ కేంద్ర మిలిటరీ కమిషన్ నాయకత్వంలోని పి.ఎల్.జి.ఎ సాహస గెరిల్లాలు విడిపించగలరని ఆశిద్దాం. భారత ప్రజల శత్రువులను కూలదోసి, దోపిడీ, పీడనలులేని నూతన సమాజ నిర్మాణానికై పోరాడే ప్రజావిముక్తి సైన్యంగా పి.ఎల్.జి.ఎను మలచడానికి పీడిత ప్రజలు వేలాదిగా పి.ఎల్.జి.ఎలో చేరాలని మన పార్టీకేంద్ర కమిటీ పిలుపునిస్తున్నది. అనునిత్యం తమపై చెప్పనలవిగాని అకృత్యాలకు పాల్పడే శత్రు బలగాలు చావుదెబ్బ తిన్నందుకు జహనాబాద్‌లో ఇంకా దేశవ్యాప్తంగాను పీడిత ప్రజలెంతో సంతోషించారు. దాడి సందర్భంగా జరిగిన ఏర్పాట్లు, సమన్వయంలో క్రియాశీలక మద్దతునందించిన ప్రజల ఆకాంక్షల్ని జహనాబాద్ రాజకీయ-మిలటరీ దాడి ప్రతిబింబించింది. జహనాబాద్, గిరిఢీ ఇంకా అనేక చోట్ల మొక్కవోని బోల్షివిక్ దృఢనిశ్చయంతో, విప్లవ చేవ, ప్రాణాలకు తెగించే వీరోచితమైన సాహసంతో ఎత్తుగడల ఎదురుదాడులను పి.ఎల్.జి.ఏ వీర గెరిల్లాలు విజయవంతగా నిర్వహించారు. ఈ దాడిని విజయవంతంగా పూర్తి చేయడానికి విప్లవ ప్రజానీకం వివిధ రూపాల్లో తమ పూర్తి సహకారాన్ని అందించారు.

సంఖ్యాధిక్యత గల పోలీసుబలగాలు సాయుధ గెరిల్లాలను ఎదుర్కొనే ధైర్యంలేక పిరికిపందల్లా నిరాయుధులైన ప్రజలపై దుర్మార్గపు దాడులకు పాల్పడే అవకాశం వున్నందున, ఇటువంటి దాడుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుంది. శత్రుబలగాలు అమలు చేస్తున తీవ్రమైన అణచివేత క్యాంపెయిన్‌ను మరిన్ని జహనాబాద్‌లు సృష్టించి, శత్రుకేంద్రంలోనే మృత్యుసంకేతాల్ని పంపిస్తూ ప్రజలు తిప్పికొడతారు. ప్రజాయుద్ధ క్రమంలో అంతిమ విజయం సాధించే వరకు శత్రుఆయుధాలు గుంజుకుని ప్రజలు తమకు తాము సాయుధులు కావడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. ఈ క్రమంలో మన పార్టీ గెరిల్లా బలగాలు, అదే విధంగా మనదేశ విప్లవ ప్రజానీకం ఇటువంటి దాడుల్ని పెద్దయెత్తున చేపట్టి గెరిల్లా సైన్యాన్ని బలోపేతం చేసి, దాన్ని ప్రజావిముక్తి సైన్యంగా మలచాలి. దేశంలో కొనసాగుతున్న ప్రజాయుద్ధాన్ని విస్తృతపరిచి, మరింత తీవ్రం చేయడానికి విశాల జనబాహుళ్యం ముందుకు కదలాలి.

---

*(........10వ పేజీ తరువాయి)*

ప్రదర్శనలు సామ్రాజ్యవాద నాయకులకు చెమటలు పట్టించాయి.

డబ్ల్యు.టి.వో, ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్ లాంటి సంస్థలకు, వాటి యజమానులైన సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా పీడిత ప్రజలు ఇటువంటి పోరాటాలు తీవ్రం చేయాలి. అందులో మేధావులు, ప్రజాస్వామిక శక్తులు ఐక్యమై ముప్పేట దాడితో సామ్రాజ్యవాద సంస్థల్ని, వాటి సామ్రాజ్యవాద దోపిడీని నాశనం చేసే మిలిటెంట్ పోరాటాలు ప్రపంచ వ్యాపితం కావాలి. భారత బడాభూస్వామ్య, దళారీ బూర్జువా పాలక వర్గాలను కూలదోసి, నూతన ప్రజాస్వామిక పునాదితో నిర్మితమయ్యే కార్మిక వర్గ రాజ్యస్థాపన ద్వారానే దేశంలో నిజమైన స్వావలంబన, ఆర్థికాభివృద్ధిని సాధించుకోగలం.

# సాహసంతో శత్రువును ఎదుర్కొంటున్న పి.ఎల్.జి.ఏ బలగాలు

పాలకవర్గాల దోపిడి పట్ల ప్రజల్లో నానాటికి తీవ్రమౌతున్న నిరసన ప్రజాందోళనలుగా బ్రద్దలౌతుంటే వాటిని అణచడానికి ప్రభుత్వాలు కిరాయి పోలీసు బలగాలను ఉరకలెత్తిస్తున్నాయి. ఎంత చిన్న ప్రజా పోరాటాలకు కూడా శత్రువు వణికిపోతూ తుపాకులు ప్రయోగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన విప్లవస్రవంతులు రెండూ కలిసి ఐక్య పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు) ఆవిర్భవించిన తర్వాత విప్లవోద్యమం మరింత ఉత్తేజంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నది. పీడిత ప్రజల ఆశాజ్యోతి అయిన కార్మికవర్గ పార్టీ బలం పుంజుకోవడంతో సహజంగానే పాలకవర్గాల వెన్నులో వణుకు మొదలైంది. అందుకే దేశంలో వామపక్ష తీవ్రవాదం ప్రధాన ముప్పుగా తయారయిందంటూ శత్రువు మున్నెన్నటికంటే క్రూరంగా విప్లవోద్యమంపై విరుచుకు పడుతున్నాడు. తమ మధ్య వైరుధ్యాలెన్ని వున్నా ఉద్యమాన్ని అణచివేసే విషయంలో పాలకవర్గాలన్నీ ఒక్కటయ్యాయి. ఈ అణచివేతకు పాలకవర్గాల సామ్రాజ్యవాద యజమానులు ఆర్థికసహాయం, ఆయుధాలు, పథకరచనలు, పోలీసు అధికారులకు కౌంటర్ ఇన్‌సర్జెన్సీ శిక్షణతోపాటు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ, మార్గనిర్దేశనం చేస్తున్నారు. ఆ దన్నుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో యుద్ధానికి దిగాయి. విప్లవోద్యమం కొనసాగుతున్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంమంత్రులు, పోలీసు డి.జి.పిలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పథకరచన చేసి, ఒకదాని తర్వాత ఒకటిగా అన్ని రాష్ట్రాల్లో విప్లవోద్యమాన్ని తుడిచి పెట్టాలని దీర్ఘకాలిక పథకంతో అణచివేత క్యాంపెయిన్ మొదలు పెట్టాయి. ఇందులో భాగంగానే ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర విప్లవోద్యమంపై గత చంద్రబాబు ప్రభుత్వానికి ఎంతమాత్రం తీసిపోకుండా ఫాసిస్టు రాజశేఖరరెడ్డి ప్రభుత్వం పాశవిక నిర్భంధాన్ని అమలు చేస్తున్నది. ఒక పక్క ఎన్‌కౌంటర్లు కొనసాగిస్తూనే, మరోపక్క చర్చలకు తామెప్పుడూ సిద్ధమే, హింసను సహించేది లేదంటూ "నక్సల్స్ అణచివేతే తక్షణ మార్గం-వారితో చర్చలను చివరి అస్త్రంగా మాత్రమే ఉపయోగించుకుంటాము" అని హోంమంత్రి జానారెడ్డి నోటితో తన అణచివేత వైఖరిని స్పష్టం చేస్తున్నది. పార్టీపై నిషేధాన్ని విధించి వేలాది కేంద్ర పారామిలిటరీ, ఎస్.టి.ఎఫ్, గ్రేహౌండ్స్, ప్రత్యేక పోలీసు బలగాలను ఉపయోగించి చుట్టుముట్టి అణచివేత దాడులను కొనసాగిస్తున్నారు. కొత్తగా రెండు గ్రేహౌండ్స్ బెటాలియన్లను కర్నూలు, విశాఖపట్నంలలో, 'రెండు ప్రత్యేక రాష్ట్ర పోలీసు బెటాలియన్లను ఖమ్మం, అనంతపూర్‌లలో ఏర్పాటు చేస్తున్నారు'. కాశ్మీరులో, నేడు దండకారణ్యంలో అణచివేతకు ఉపయోగిస్తున్న గ్రామీణ పోలీసు వ్యవస్థలో భాగంగా గ్రామ స్పెషల్ పోలీసు ఆఫీసర్లను(ఎస్.పి.ఓ) పద్ధతిని ప్రవేశపెడుతున్నారు'. నిరంతర కూంబింగ్ ఆపరేషన్లతో గ్రామాల్లో, అటవీప్రాంతాల్లో ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తున్నారు. పార్టీ నాయకత్వాన్ని, దళసభ్యులు, సంఘసభ్యుల్ని, సానుభూతిపరులు, సాధారణ ప్రజల్ని కూడా బూటకపు ఎన్‌కౌంటర్లలో పోలీసులు హత్య చేస్తున్నారు. ఏ ప్రతిఘటనను ఎదుర్కోకుండా ఒకేసారి ఎక్కువ సంఖ్యలో విప్లవకారులను నిర్మూలించే నీచమైన ఎత్తుగడలతో 'మానాల' వంటి ఘటనలకు పాల్పడుతున్నారు. చర్చల ప్రతినిధి రియాజ్‌ను హత్యచేసి, చర్చల్లో మధ్యవర్తులుగా వ్యవహరించిన కా. వరవరరావు, కళ్యాణరావులను జైల్లో పెట్టి ప్రభుత్వం చర్చల పట్ల తన అసలు వైఖరిని బయట పెట్టుకుంది. ప్రజాసంఘాల నాయకులను, కార్యకర్తలను నర్సాకోబ్రాలు, నల్లమల కోబ్రాలు వంటి కొత్తపేర్లు తగిలించుకున్న నల్లదండుముఠాలతో పోలీసు అధికారులు హత్యలు చేయిస్తున్నారు. సాధారణ ప్రజానీకాన్ని అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టటం, రోజుల తరబడి లాకప్‌లో వుంచి విడిచిపెట్టటానికి డబ్బుగుంజటం, బెయిల్ రాకుండా కేసుల మీద కేసులు బనాయించి నెలల తరబడి జైళ్ళలో కుక్కుతున్నారు. కోవర్టుల ద్వారా పార్టీనాయకత్వాన్ని, దళాలను నిర్మూలించే పథకాలు వేస్తున్నారు. ఈ క్రూర నిర్బంధాన్ని ఎదుర్కొని దూకుడుగా వస్తున్న శత్రువును నిలువరించి, అణచివేత క్యాంపెయిన్‌ను తిప్పికొట్టి ఆం.ప్ర, ఎన్.టి, ఏ.ఓ.బిల ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవటంలో భాగంగా ఈ ఉద్యమ ప్రాంతాలన్నింటా ప్రజామిలీషియాతో కలిసి ఆయా దళాలు అనేక ప్రతిఘటనా దాడులు(చర్యలు) చేశాయి. అవి :

### 1. సీలేరులో కానిస్టేబుల్ కాల్చివేత

ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతం విశాఖపట్టణం జిల్లా సీలేరు పట్టణంలో గత మార్చి 7న కానిస్టేబుల్ జి.బాబురావును పి.ఎల్.జి.ఎ యాక్షన్ టీం కాల్చి చంపింది.

### 2. చిలకలూరిపేట పోలీసు స్టేషన్లపై రెయిడ్

చర్చలను తుంగలో తొక్కి శత్రువు పార్టీపై దాడి

ప్రారంభించి, కోవర్టు కుట్రతో నిజామాబాద్ జిల్లాలో మానాల బూటకపు ఎన్‌కౌంటర్లో జిల్లా కార్యదర్శితో సహా 10 మంది కామ్రేడ్స్‌ను దారుణంగా చంపిన సంఘటనకు దీటైన సమాధానం ఇస్తూ వెంటనే జరిగిన దాడి ఇది. ఇది మైదాన ప్రాంతంలో చేసిన రెయిడ్.

చిలకలూరి పేట పట్టణం గుంటూరు జిల్లాలో ఉద్యమ ప్రాంతానికి సుమారు 100 కి.మీ దూరంలో కలకత్తా-చెన్నై జాతీయ రహదారిపై వున్న మండల కేంద్రం. 2005 మార్చి 11న శత్రువు ఊహించని విధంగా టౌన్ పోలీసు స్టేషన్, రూరల్ పోలీసు స్టేషన్, సి.ఐ కార్యాలయాలపై పి.ఎల్.జి.ఎ బలగాలు మెరుపుదాడి నిర్వహించి ఎటువంటి నష్టాలు లేకుండా రిట్రీట్ అయ్యాయి.

ఈ దాడిలో గెరిల్లాలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కాల్చిచంపారు. స్టేషన్‌పై దాడిచేసి పోలీసులనుకుని అస్సాల్ట్‌టీం జరిపిన గ్రైనేడ్ దాడిలో మరుసటిరోజు పరీక్షల కోసం వుంచిన ప్రశ్నాపత్రాలు తీసుకుపోవడానికి వచ్చిన పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగులు ఇద్దరు గాయపడ్డారు. కాల్పుల్లో స్టేషన్‌లో పనిచేసే ఉద్యోగులు ఇద్దరు చనిపోయారు. ఈ కాల్పుల శబ్దం విని మన టార్గెట్ అయిన ఎస్.ఐ తప్పించుకున్నాడు. ఈ ఎస్.ఐ గుంటూరు జిల్లా ఉద్యమ ప్రాంతంలోని దుర్గి మండల పోలీసు స్టేషన్‌లో పనిచేసి అనేక ఎన్‌కౌంటర్లకు నాయకత్వం వహించాడు. ఎందరో మిలీషియా సభ్యుల్ని బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్యచేశాడు. ఈ దుర్మార్గుడి కోసం ఇంటిపై దాడిచేసి, మూసివున్న తలుపులపై కాల్పులు జరుపగా ఎస్.ఐ తల్లి చనిపోయింది. ఈ దాడిలో గెరిల్లాలకు చిక్కిన రూరల్ పోలీసు స్టేషన్ ఎస్.ఐని టార్గెట్ కానందువల్ల 0.38 రివాల్వర్ స్వాధీనం చేసుకుని వదిలిపెట్టారు. మరికొందరు పోలీసులను కూడా వదిలి పెట్టారు.

### 3. మల్కాపురం దాడి

నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామం 9వ నంబర్ జాతీయ రహదారిపై వుంది. దీనికి దగ్గర్లో జాతీయ రహదారిపైనే వున్న ఒక పెట్రోల్ బంక్ వద్ద పోలీసులపై 2005 మార్చి 15 న పి.ఎల్.జి.ఎ యాక్షన్ టీం దాడిచేసి ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళను, ఒక కానిస్టేబుల్‌ను మట్టుబెట్టింది. హైవేపై పెట్రోలింగ్ చేసే పోలీస్ పార్టీ ప్రతిరోజు పెట్రోల్‌బంక్ దగ్గరకు రావడం కనిపెట్టిన యాక్షన్‌టీం అక్కడ మాటుగాసి సర్‌ప్రైజ్‌గా దాడి చేసింది. ఇందులో ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్ అక్కడికక్కడే చావగా మరొక కానిస్టేబుల్ ఆసుపత్రిలో చనిపోయాడు.

### 4. బాల్‌నగర్‌లో పోలీసుకానిస్టేబుల్ కాల్చివేత

మహబూబ్‌నగర్ జిల్లా బాల్‌నగర్ మండల కేంద్రంలో మార్చి 17న పోలీసు స్టేషన్‌కు అతి సమీపంలోనే కానిస్టేబుల్ శంకర్‌ను పి.ఎల్.జి.ఎ యాక్షన్ టీం కాల్చి చంపింది.

### 5. అచ్చంపేట పోలీసుస్టేషన్‌పై దాడి

నల్లమల అడవుల్లోని మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలో వున్న పోలీసుస్టేషన్‌పై 2005 మార్చి 31న రాత్రి గం.8.45లకు పి.ఎల్.జి.ఎ యాక్షన్‌టీం దాడి నిర్వహించింది. మహబూబ్‌నగర్- శ్రీశైలం జాతీయ రహదారిపై వున్న ఈ పోలీసు స్టేషన్ ఆవరణలోనే ఉప్పునూతల, సిద్దాపూర్ పోలీసుస్టేషన్లు కూడా వున్నాయి. పి.ఎల్.జి.ఏ బలగాల దాడి నుండి రక్షణకోసం రాష్ట్రంలో అనేకచోట్ల ఈ విధంగా రెండు, మూడు పోలీసుస్టేషన్లు కలిపి ఒకే చోట ఏర్పాటు చేస్తున్నారు.

ఈ దాడిలో యాక్షన్‌టీం స్టేషన్ ఆవరణలో వున్న పోలీసులకు అతి సమీపంలోకి వెళ్ళి అస్సాల్ట్ చేయడంతో ఇద్దరు పోలీసులు అక్కడికక్కడే మట్టిగరిచారు. వందమంది సి.ఆర్.పి.ఎఫ్ పోలీసులున్న స్టేషన్‌పై యాక్షన్‌టీం దాడిచేస్తే కనీసం పొజిషన్లు కూడా తీసుకోలేదు. రాష్ట్రంలో గెరిల్లాలకు ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసుస్టేషన్లపై దాడిచేసే సామర్థ్యం లేదని, ప్రధానమైన హార్డ్‌కోర్‌ను నిర్మూలించామని పోలీసులు విర్రవీగుతున్న సమయంలో ఈ సర్‌ప్రైజ్ దాడి నల్లమల అడవికి 10 కి.మీ దూరంలో వున్న అచ్చంపేటలో జరగడం నిజంగా పోలీసులకు ఊహించని పరిణామమే. చిలకలూరిపేటలో మాదిరిగా మావోయిస్టులు పెద్దసంఖ్యలో దాడికి వచ్చారని పోలీసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సమయంలో వీధుల్లోనే వున్న 10 మంది పోలీసులు ప్రతిఘటించే సాహసం చేయలేదు. గెరిల్లాలు 15 తూటాలు కాల్పులు జరిపి వెళ్ళిపోయేంత వరకూ సి.ఆర్.పి.ఎఫ్ బలగాలు స్టేషన్‌లో లైట్లు ఆర్పివేసి చేష్టలుడిగి పోయాయి. ఈ దాడిలో మరో పోలీసు కూడా గాయపడ్డాడు.

### 6. ఎస్.పి మహేష్‌చంద్ర లడ్డాపై స్పెషల్ యాక్షన్‌టీం దాడి

కలకత్తా-చెన్నై జాతీయ రహదారిపై పూర్తిగా మైదాన ప్రాంతంలో వున్న ప్రకాశంజిల్లా కేంద్రమైన ఒంగోలు పట్టణంలో ప్రకాశం జిల్లా ఎస్.పి లడ్డాపై స్పెషల్ యాక్షన్ టీం దాడి చేసింది. మైదాన ప్రాంతాల్లో నిశ్చింతగా వుంటున్న శత్రువు ఈ దాడితో బెంబేలెత్తి పోయాడు. కాని, మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ, దాడిలో బ్రతికి బయటపడి బిక్కచచ్చిన లడ్డాను రెండుగంటల తర్వాత దాడి జరిగిన స్థలానికి తీసుకొచ్చి కొయ్యబొమ్మను నిలబెట్టినట్లు నిలబెట్టి డి.ఐ.జి తదితర ఉన్నతాధికారులు, పోలీసులు నైతిక స్థైర్యం కోల్పోలేదని చూపించుకోవడానికి నానా తంటాలు పడ్డారు. మరి లడ్డాను అక్కడినుంచి బదిలీ

చేసిందెందుకో ప్రజలకు అర్థంకాదా?!

ఈ దాడితో వి.ఐ.పి లందరికీ భద్రతను కట్టుదిట్టం చేశారు. చంద్రబాబు నాయుడులాగా తనకు ఉన్నతస్థాయి వ్యక్తిగత భద్రత అవసరం లేదని ప్రకటించుకున్న రాజశేఖరరెడ్డి నెల తిరక్కుండానే తన కాన్వాయ్‌లో రిమోట్ జామర్ కారు, పదికోట్ల ఖర్చుతో పకడ్బందీ బిల్డింగ్ కట్టించుకున్నాడు.

## 7. కొచ్చర్లలో కానిస్టేబుల్ కాల్చివేత

గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండలం కొచ్చర్ల గ్రామంలో మే26న మిలిషియా యాక్షన్‌టీం ఒక కానిస్టేబుల్‌ను కాల్చి చంపి అతని వద్ద వున్న రైఫిల్‌ను స్వాధీనం చేసుకుంది.

## 8. రిజర్వు ఎస్.ఐ కాల్చివేత

కడప జిల్లాలో వెల్లంపల్లి మండలంలో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద కూంబింగ్ చేస్తున్న ప్రత్యేక పోలీసు బలగాలపై జూన్ 22న పి.ఎల్.జి.ఎ దాడిచేసి ఒక రిజర్వు ఎస్.ఐని కాల్చిచంపింది.

## 9. అమ్రాబాద్, మన్ననూరు పోలీసుస్టేషన్లపై దాడి

జూన్ 3 రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా అమ్రాబాద్, మన్ననూరు పోలీసుస్టేషన్లపై ఒకే సమయంలో పి.ఎల్.జి.ఎ గెరిల్లాలు దాడిచేశారు. రెండు గంటలపాటు పోరాటం జరిగింది. మన్ననూరు పోలీసుస్టేషన్ పూర్తిగా ధ్వంసమైంది. కానీ, పోలీసులు స్టేషన్ వెనుకనున్న కాలేజి భవనంలోకి పారిపోయి తప్పించుకున్నారు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు.

## 10. కుకునూరు పోలీసు స్టేషన్‌పై దాడి

మన్ననూరు దాడి జరిగిన మరో రెండు రోజుల వ్యవధిలోనే ఖమ్మంజిల్లాలో కుకునూరు పోలీసుస్టేషన్‌పై 40 మంది పి.ఎల్.జి.ఎ గెరిల్లాలు దాడిచేశారు. గెరిల్లాల్ని చూసిన పోలీసులు ఒక్క తూటా కూడా పేల్చకుండా స్టేషన్ విడిచి పారిపోయారు.

## 11.ఎం.ఎల్.ఏ చిట్టెం నర్సిరెడ్డిపై దాడి

కాంగ్రెస్ పార్టీకి చెందిన చిట్టెం నర్సిరెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ శాసనసభ్యుడు. జిల్లాలో, ముఖ్యంగా మక్తల్ నియోజకవర్గంలో పేరుమోసిన రాజకీయ నాయకుడు. తన రాజకీయ పలుకుబడితో ఆ ప్రాంతంలో కల్తీకల్లు వ్యాపారాన్ని ఏక ఛత్రాధిపత్యంతో నడిపిస్తూ కోట్లు గడించాడు. ఎంతోమంది పేద ప్రజల కల్తీకల్లు మరణాలకు కారకుడు. కరువుజిల్లాలో ప్రజలు ఆకలితో అలమటిస్తూ, వలసలు పోతున్నా ఇలాంటి పలుకుబడి గల రాజకీయ నాయకులు మాఫియాల స్థాయిలో కల్తీకల్లు దందా నడుపుతూ ప్రజావ్యతిరేకులుగా తయారయ్యారు. ఇటువంటి రాజకీయ నాయకులే అధికార పగ్గాలు చేజిక్కించుకుని, చట్టాల్ని తమ చుట్టాలుగా మార్చుకుని, తమ దోపిడిని ఎదిరిస్తున్న ప్రజల్ని, ప్రజాఉద్యమాలను అణచివేయడానికి తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. ప్రభుత్వ అణచివేతకు ప్రతిఘటనలో భాగంగా విధాన నిర్ణయాలు చేసే రాజకీయ నాయకులపై కూడా దాడులు చేయాలనే పార్టీ నిర్ణయం మేరకు గత ఆగస్టు 15 బూటకపు స్వాతంత్ర్య దినోత్సవం నాడు తమ లాంటి దోపిడి దొంగలకే స్వాతంత్ర్యం వచ్చిందని చాటుకోవడానికి నారాయణపేటలో జండా ఎగురవేసేందుకు వచ్చిన చిట్టెం నర్సిరెడ్డిని యాక్షన్‌టీం కాల్చి చంపింది. దాడిలో యాక్షన్‌టీం గన్‌మెన్ నుండి కార్బైన్‌ను స్వాధీనం చేసుకుంది.

ఈ దాడితో రాజకీయ నాయకులు బెంబేలెత్తి, జిల్లా కేంద్రాలకు, హైదరాబాద్‌కు పరుగులు తీశారు. పీడిత ప్రజల పార్టీ నాయకత్వాన్ని నిర్మూలించాలనుకునే పాలకవర్గ పార్టీలకు కూడా అదే గతి పడుతుందనే హెచ్చరిక ఈ దాడి. ఈ దాడి తర్వాత పాలకవర్గ పార్టీలన్నీ ఏక కంఠంతో మన పార్టీపై నిషేధం విధించాలని మాట్లాడాయి. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఫాసిస్టు రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఇదే అదనుగా పార్టీ, ప్రజాసంఘాలతో పాటు, విరసంను కూడా నిషేధించింది.

## మాజీ మంత్రి ఇంటిపై దాడి

ఎ.ఓ.బి పరిధిలో ఒరిస్సా రాష్ట్రంలోని మల్కన్‌గిరి జిల్లాలో మాజీమంత్రి అరవింద డాలీకి రక్షణగా వున్న ఔట్‌పోస్టుపై నవంబర్ 2న పి.ఎల్.జి.ఎ గెరిల్లా దళం దాడిచేసి ఎస్.ఎల్.ఆర్ తుపాకులు నాలుగు, 0.303 రైఫిల్స్ నాలుగు, మందుగుండును స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ప్రతిఘటన లేకుండా గెరిల్లాలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.డాలీ ఇంటినీ పోలీసు ఔట్‌పోస్టును పేల్చి వేశారు.

నవంబర్ 15న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తున్న నిర్బంధంపై ఇచ్చిన బంద్ పిలుపు ఎ.ఓ.బిలో మంచి ప్రభావాన్ని చూపించింది.

## 12. మల్లంపేట ఔట్ పోస్టుపై దాడి

ఖమ్మంజిల్లా చింతూరు మండలం మల్లంపేట గ్రామంలో భూస్వామి శ్యామల వెంకటరెడ్డి పేద ప్రజల భూములు ఆక్రమించుకుని, తన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు అండగా పోలీసు ఔట్‌పోస్టు ఏర్పాటు చేయించాడు. గ్రామంలో పార్టీకి వ్యతిరేకంగా ఒక వర్గాన్ని కూడగట్టి, దళం, సంఘనాయకుల గురించి పోలీసులకు సమాచారం అందించటం చేస్తుండగా, పార్టీ ఈ భూస్వామిని ఖతం చేయటం జరిగింది. ఆ తర్వాత కూడా ఔట్‌పోస్టును పోలీసులు అలాగే కొనసాగిస్తూ, ప్రజల్ని రకరకాల ఆశలుపెట్టి ఇన్‌ఫార్మర్లుగా తయారుచేసి, ఆ ప్రాంతంలో ఉద్యమాన్ని దెబ్బతీయడానికి పథకాలు వేస్తున్నారు. దీన్ని

అడ్డుకోవడానికి 300 మిలీషియా గత డిసెంబర్ 3వ తేదీన ఔట్‌పోస్టుపై దాడిచేసి, ధ్వంసం చేసింది. రాష్ట్రంలో జరుగుతున్న దాడులతో ఔట్‌పోస్టుపై దాడిని ముందే ఊహించిన పోలీసులు దాడికి ముందురోజు ఔట్‌పోస్టు ఖాళీచేసి వెళ్ళిపోయారు. మిగిలిన సామాను స్థానిక ప్రజలతో తెప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా, మిలీషియా దాడిచేసింది. ఔట్‌పోస్టు పెట్టించడానికి ఎవరూ ప్రయత్నించవద్దని, అది లేనంతవరకు గ్రామంలో ఎవరూ భయపడనవసరం లేదని, ఎవరి పనులు వాళ్ళు నిరభ్యంతరంగా చేసుకోవచ్చని ప్రజలకు మిలీషియా కామ్రేడ్స్ వివరించారు. దాడి జరిగిన తర్వాత పోలీసులు గ్రామానికి వెళ్ళడానికి, గాలింపులు చేయడానికి భయపడ్డారు.

## కూంబింగ్ బ్యాచ్‌పై ఆంబుష్

ఖమ్మంజిల్లా ఇల్లెందు మండలం అడవుల్లో దళంకోసం కూంబింగ్ జరుపుతున్న పోలీసులపై గెరిల్లా దళం ఆంబుష్ చేసింది. డిసెంబర్ 7న ఇల్లెందు మండలంలో దళం కోసం 50 మంది స్పెషల్ పార్టీ పోలీసులు రెండు బ్యాచ్‌లుగా కూంబింగ్ జరుపుకుంటూ వస్తున్నారు. పోలీసులు నడుచుకుంటూ చెట్టుపల్లి నుంచి కొమరారం వైపు వెళ్తుండగా మధ్యలో పాలగండి-పోతురాజుగండి గుట్ట దగ్గరకు వచ్చినప్పుడు గెరిల్లాదళం క్లేమోర్ మైన్లు పేల్చి పోలీసు పార్టీపై ఆంబుష్ చేసింది. ఇందులో ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరు స్పృహతప్పి సంఘటన స్థలంలోనే పడిపోయారు.

## మందుపాతర హెచ్చరికతో ట్రాఫిక్ స్తంభన

గత డిసెంబర్ 14న రాత్రి శ్రీకాకుళం డివిజన్‌లోని భామిని మండల కేంద్రానికి సమీపంలో అలికాం- బత్తిలి రోడ్డుపై కదంబరం కల్వర్టు వద్ద మందుపాతర అమర్చినట్లు చెప్పి గెరిల్లాదళం బస్సులను ఆపి, కండక్టర్ ఎస్.ఆర్‌లో కొన్ని డిమాండ్లు వ్రాసి, ప్రయాణీకులతో మాట్లాడి వెళ్ళింది. ఈ చర్యతో మరుసటిరోజు ఉదయం బాంబు స్క్వాడ్ వచ్చే వరకు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. ఎటువంటి ఆస్తినష్టం లేకుండా ఒక చిన్న ఉపాయంతో చేసిన చర్య ఇది.

## జండాల ఎరవేసి దాడి

గత డిసెంబర్ 21న మెదక్‌జిల్లా కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామ శివారులో రంగాయకుంట సమీపంలో గల అమరవీరుల స్థూపం వద్ద జండాలు పాతి, అవి తొలగించడానికి వచ్చిన తొగుట ఎస్.ఐ, కానిస్టేబుల్‌పై అప్పటికే అక్కడ మాటువేసిన గెరిల్లాలు క్లేమోర్ మైన్ పేల్చి దాడిచేసారు. ఈ దాడిలో ఎస్.ఐ రమేష్, కానిస్టేబుల్ రాములుకు కాళ్ళు, చేతులు విరగ్గా, వాళ్ళతోపాటు వచ్చిన మరో ఎస్.ఐ, కానిస్టేబుల్ బతుకు జీవుడా అంటూ వాళ్ళను వదిలేసి పారిపోయారు. ఈ దాడితో మెదక్‌జిల్లాలో ఉద్యమాన్ని అణచివేశామని విర్రవీగుతున్న పోలీసులకు ముఖం మీద చరిచినట్లైంది.

## సీలేరు పోలీసుస్టేషన్, జెన్‌కో పవర్‌హౌస్‌లపై దాడి

గత డిసెంబర్ 24 రాత్రి గూడెం కొత్తవీధి మండలం సీలేరు పోలీసుస్టేషన్‌పై గెరిల్లాలు  దాడిచేసి 6 రాకెట్లు ప్రయోగించారు. ఈ దాడిలో ఒక కానిస్టేబుల్ గాయపడ్డాడు. అనంతరం ప్రక్కనే వున్న గెస్ట్‌హౌస్‌ను పేల్చివేశారు.

ఆదివాసీ ప్రాంతాల్లో డ్యాంలు కట్టి, విద్యుత్ ఉత్పత్తి చేసి పెట్టుబడిదారులకు, బడా వ్యాపారులకు ఆ విద్యుత్‌ను సప్లైచేసే ప్రభుత్వం, అక్కడి ఆదివాసీలను చీకటిలో మగ్గేటట్లు చేస్తున్నది. ఎన్నిసార్లు డిమాండ్ చేసినా ఇంతకాలం ఆదివాసీలకు విద్యుత్ ఇవ్వనందుకు నిరసనగా అదే రోజు రాత్రి సీలేరులోని జెన్‌కో పవర్ హౌస్‌ను పేల్చివేసి ఆదివాసీ ప్రజల ఆగ్రహాన్ని చూపించారు. దీనితో పవర్‌హౌస్ నుంచి 20 రోజుల పాటు విద్యుదుత్పత్తి ఆగిపోయి, రూ.20 కోట్లు నష్టం జరిగింది. ప్రజల్ని నిర్లక్ష్యంచేసే ప్రభుత్వాలకు ప్రజలెలా గుణపాఠం చెప్పగలరో ఈ చర్యతో చూపించారు.

## ఆర్.పి.ఎఫ్ పోలీసులపై దాడి

విజయనగరం జిల్లా కూనేరు రైల్వే స్టేషన్లో ఆగివున్న రైలుపై పి.ఎల్.జి.ఎ గెరిల్లాదళం దాడిచేసి 7.5 లక్షల డబ్బు, ఏడు .303 రైఫిల్స్, ఒక రివాల్వర్, 200 తూటాలు స్వాధీనం చేసుకుంది. గత డిసెంబర్ 25వ తేదీ మధ్యాహ్నం గం.12.00లకు విజయవాడ నుండి రాయగడ వెళ్తున్న పాసింజర్ రైల్లో ఆర్.పి.ఎఫ్ పోలీసు సిబ్బందికి ఇచ్చే జీతాల డబ్బు తీసుకు వెళ్తుండగా రైలు కూనేరు రైల్వే స్టేషన్‌కు చేరుకోగానే గెరిల్లాదళం దాడిచేసింది. ఎదురుదాడికి దిగి కాల్పులు జరిపిన ఎ.ఎస్.ఐ పాణిగ్రాహిని, మరో ముగ్గురు ఆర్.పి.ఎఫ్ పోలీసులను గెరిల్లాలు  కాల్చివేశారు. కాల్పుల్లో మరో ముగ్గురు పోలీసులు గాయపడగా, లొంగిపోతానని ఆయుధం ఇచ్చివేసిన పోలీసులను ప్రాణాలతో వదిలి పెట్టారు.

ఎ.ఓ.బి జోన్‌లో నవంబర్, డిసెంబర్ మాసాలలో పి.ఎల్.జి.ఎ జరిపిన ఆంబుష్‌లలో ఐదుగురు ఎస్.ఎస్.ఎఫ్ పోలీసులు గాయపడ్డారు.ఇదే కాలంలో ఇద్దరు హోంగార్డులు, ముగ్గురు ఇన్‌ఫార్మర్లను కూడా ఖతం చేశారు.

## తాడ్వాయి స్టేషన్ సమీపంలో ఆంబుష్

తాడ్వాయి మండల కేంద్రంలో ఫారెస్టు ఆఫీసును రాత్రి పేల్చివేసి గెరిల్లాలు రోడ్డుకు మాటుగాసి పోలీసుల రాకకోసం చూశారు. పోలీసు బలగాలు రోడ్డుకు అతి సమీపంలోకి రాగానే గెరిల్లాలు క్లేమోర్స్ పేల్చడంతో అవి పేలలేదు. వెంటనే కాల్పులు

జరపడంతో ఒక పోలీసు గాయపడ్డాడు. పోలీసుస్టేషన్‌కు అతి సమీపంలో ఈ దాడి జరగడంతో పోలీసులు షాక్ తిన్నారు. ఇది ప్రజలకు మంచి ఉత్సాహాన్నిచ్చింది.

### పోలీసు జీపుపై ఆంబుష్

గత డిసెంబర్‌లో గుంటూరుజిల్లా కారంపూడి-వినుకొండ సిమెంటు ఫ్యాక్టరీకి సమీపంలో పోలీసు జీపుపై పి.ఎల్.జి.ఎ గెరిల్లాలు క్లేమోర్ మైన్లతో ఆంబుష్ చేయగా మైన్ గురితప్పటంతో పోలీసులు తప్పించుకున్నారు.

### కానిస్టేబుళ్ళ కాల్చివేత

విజయనగరం జిల్లా ఎ.పి.ఎస్.పి 5వ బెటాలియన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌ను బస్‌లో ప్రయాణిస్తుండగా అన్నవరానికి సమీపంలోని బందబయలు వద్ద పి.ఎల్.జి.ఎ గెరిల్లాలు దాడిచేసి ఇద్దర్నీ కాల్చి చంపారు.

### హోంగార్డు కాల్చివేత

వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన జగదీష్ హోంగార్డుగా పనిచేస్తూ, దళం ఆచూకీ తెలుసుకుని పోలీసులకు సమాచారం అందిస్తుండటంతో గెరిల్లాలు డిసెంబర్ 15న ఈ హోంగార్డును ఇంటిలోనే కాల్చి చంపారు.

## ప్రజాద్రోహులకు శిక్షలు

### కోవర్టు క్రిష్ణ ఖతం

నల్గొండజిల్లాలో తూంబాయి తండా దగ్గిర జరిగిన ఎన్‌కౌంటర్లో జిల్లా కమిటి సభ్యుడు కా॥ రాజు, కా॥ ప్రేమలత, కా॥ మంజుల మరణాలకు కారకుడైన కోవర్టు క్రిష్ణను గెరిల్లాదళం కాల్చిచంపింది. కృష్ణ 2005 జూలైలో పోలీసులకు చిక్కి కోవర్టుగా మారి దళాల ఆచూకి పోలీసులకు అందించటం, తూంబాయి తండా దగ్గర ఎన్‌కౌంటర్‌కు కారకుడయ్యాడు.

జిల్లా కమిటి కార్యదర్శి కా॥ రవి పనులమీద బయటకు వెళ్తూ క్రిష్ణను కూడా తీసుకువెళ్ళి ఒక షెల్టర్‌లో వుంచగా, ఈ ద్రోహి పోలీసులకు సమాచారం అందించి కా॥ రవి, యాదగిరిల మరణానికి కారకుడయ్యాడు. తరువాత పోలీసులు ద్రోహి కృష్ణను మరలా పార్టీలోకి పంపి నాయకత్వాన్ని, దళాలను నిర్మూలించాలని ప్రయత్నించారు. ఇది పసిగట్టిన పార్టీ తిరిగి వచ్చిన ఈ ద్రోహిని ప్రశ్నించగా అన్నీ ఒప్పుకున్నాడు. ఇంతమంది కామ్రేడ్స్ మరణాలకు కారకుడైన ఈ హంతకుడికి పార్టీ మరణశిక్ష విధించింది.

### పరకాల ఏరియాలో కోవర్టు ద్రోహి రాజు- పి.ఎల్.జి.ఏ చేతిలో కుక్క చావు

వరంగల్ జిల్లా పరకాల ప్రాంతం, రేగొండ మండలం వెంకటేశ్వర్ల పల్లెకు చెందిన బానోతు రాజు(సాంబయ్య) గతంలో సంఘంలో పనిచేశాడు. అనేకసార్లు అరెస్ట్ అయ్యాడు. చిత్రహింసలకు గురయ్యాడు. తెలుగు దేశం పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్‌తో పాటు కుమ్మరి సాంబయ్య రేగొండ ఎస్.ఐ నందిరామ్ నాయక్‌తో కలిసి రాజును కోవర్టుగా మార్చుకుని దళంలోకి పంపించి పార్టీ నాయకులను చంపడానికి ప్లాన్ చేశారు. దళంలోకి వచ్చిన రాజు, రాము, లక్ష్మణ్‌లు కలిసి రెండు, మూడుసార్లు కా. యాదన్నను చంపడానికి ప్లాన్ చేసి విఫలమైనారు.

2004 చర్చల కాలంలో ఒడ్డుగూడెం కోవర్టు ఘటనలో ప్లానింగ్‌లో వున్న సాంబయ్య హాస్పటల్‌కు వెళ్ళడంతో తాను తిరిగి దళానికి వచ్చాడు. ఒడ్డుగూడెం ఘటన తర్వాత సాంబయ్య ప్రవర్తనపై ప్రజల, సంఘ కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేయడంతో ఇంటరాగేషన్ చేయడంతో తాను కోవర్టు పని చేస్తున్నానని చెప్పాడు.

ఒడ్డుగూడెం ఘటన తర్వాత మళ్ళీ దళంలో వుంటూ నాయకత్వాన్ని చంపాలని జిల్లా ఎస్.పి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో మళ్ళీ వచ్చానని ఒప్పుకున్నాడు. తాను తప్పు చేశానని క్షమాభిక్ష పెట్టమని అడగడంతో 2004 సెప్టెంబర్‌లో జిల్లా విలేకరుల ముందు సాంబయ్యను ప్రవేశపెట్టి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేసి సాంబయ్యను పార్టీ వదిలేసింది.

సాంబయ్య(రాజు) తిరిగి పోలీసుల చెంత చేరి విలేకరుల సమావేశంలో చెప్పిందంతా ఒట్టి బూటకం, భయానికి చెప్పానని తిరిగి మాట్లాడాడు. అంతే కాకుండా, పోలీసు కనుసన్నల్లో వుంటూ సమాచారం సేకరించటం, పోలీసులకు చేరవేయడం చేశాడు. బెదిరింపులు చేశాడు.ఈ విప్లవ ద్రోహి, పోలీసు ఏజెంట్‌ను చంపాలనే డిమాండు సంఘాల నుండి రావడంతో పి.ఎల్.జి.ఏలో భాగమైన మిలీషియా రాజు కదలికలను నిరంతరం పసిగడుతూ సమాచారం సేకరించింది. రేగొండ నుండి ఆటోలో వస్తున్న సాంబయ్య సుల్తాన్‌పూర్-వెంకటేశ్వర్లపల్లె మధ్య మాటువేసిన మిలీషియా చంపివేసింది.

### రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్‌కు దేహశుద్ధి

పినపాక మండలం గొల్ల గూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ కానిస్టేబుల్ గొల్లగూడెంలో వుంటూ దళం సమాచారాన్ని పోలీసులకు చేరవేస్తూండే వాడు.అతనికి ఒకసారి దేహశుద్ధి చేయడం జరిగింది. తర్వాత అణిగి మణిగి వున్నట్లే నటించాడు. అయినా తన పద్ధతులు మార్చుకోకుండా తాను జీతం డబ్బులు తీసుకోవడానికి వెళ్ళిన సందర్భంగా ఎవరికీ అనుమానం రాకుండా మణుగూరు డి.ఎస్.పిని కలిసి సమాచారాన్ని అందజేస్తుండేవాడు. అనేకసార్లు ఇతన్ని గ్రామం విడిచి వెళ్ళాల్సిందిగా పార్టీ

హెచ్చరించింది. ఇతనిచ్చిన సమాచారంతో ఒక కిరాణా వ్యాపారిని పోలీసులు అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురిచేయడంతో ఆ వ్యాపారి దీర్ఘకాలం హాస్పటల్‌లో వుండి మరణించాడు. కానిస్టేబుల్ తన పద్ధతిని మార్చుకోవాలని చివరిసారిగా చెప్పినా కుంటే అతన్ని ఫిబ్రవరి 14న సాయంత్రం పి.ఎల్.జి.ఏ దేహశుద్ధి చేసింది.

పి.ఎల్.జి.ఎ దాడులు పెరగటంతో భీతిల్లిన పోలీసు అధికార్ల రక్షణలేని అనేక చిన్న పోలీసుస్టేషన్లను పెద్ద పోలీసు స్టేషన్లతో కలిపి వేశారు. జహనాబాద్ దాడి తర్వాత సబ్ జైళ్ళను పెద్ద జైళ్ళతోనూ కలిపివేశారు. అన్ని పోలీసు స్టేషన్లలో గట్టి ఫోర్టిఫికేషన్, మూడు సెంట్రీలు ఏర్పరచారు. పోలీసు స్టేషన్ల రక్షణకు ప్రతీ రోజూ రాత్రి 20, 30 మంది విప్లవ సానుభూతిపరులను బలవంతంగా జమ చేసి పడుకోబెడెతున్నారు. ప్రజలను మానవ కవచాలుగా వాడుకుంటూ పోలీసులు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు.

రాజకీయనాయకులపై దాడులు పెరగటంతో భద్రతలేకుండా ఎక్కడా తిరగవద్దని, అధికార కార్యక్రమాలు, కదలికలు ముందుగా బహిర్గతం చేయవద్దని పోలీసులు అనేక జాగ్రత్తలు చెపుతున్నారు. ఇక మహబూబ్‌నగర్ ఎస్.పి ఏకంగా 'తారకమంత్రం'(12 గైడ్‌లైన్స్‌తో గల పాకెట్ పుస్తకం) నే ఉపదేశిస్తున్నాడు.

ప్రజలపై క్రూర నిర్బంధాన్ని అమలుచేసే పాలకవర్గాలు, పోలీసులకు కూడా ప్రజలు అదే పరిస్థితి సృష్టించాలి, సృష్టిస్తారు. శత్రువు కాగితపు పులేననేది పై సంఘటనల్లో బయటపడుతూనే వుంది. కాని, విప్లవకారులు నిజమైన పులిగా ఎంచి క్రియాశీలంగా ప్రతిఘటించడం ద్వారానే శత్రువును ఓడించగలరు. అందుకు సరైన రాజకీయ, మిలిటరీ ఎత్తుగడలు జోడించి యుద్ధంలో శత్రువుమీద పైచేయి సాధించాలి. ప్రజాపంధాను అంటిపెట్టుకునే కార్మికవర్గ పార్టీ, సైన్యం, ప్రజల క్రియాశీలమైన పాత్ర, మద్దతుతో ఎన్ని యుద్ధాలైనా గెలవగలదు. ఈ నిజాన్ని ఋజువు చేస్తూ ప్రజల్ని మిలీషియాలో చేర్పించి, తద్వారా పి.ఎల్.జి.ఎను బలోపేతం చేయాలి. మరిన్ని ప్రతిఘటన దాడులతో శత్రువును ముప్పు తిప్పలు పెడుతూ, ముఖాముఖి యుద్ధంలో మట్టి కరిపిస్తూ(పైచేయి సాధిస్తూ) దీర్ఘకాలిక శత్రు అణచివేత క్యాంపెయిన్‌ను తిప్పికొట్టాలి.

***మన కామ్రేడ్స్ తప్పకుండా ప్రజలకు సన్నిహితం కావాలి, వాళ్ల భావాలను సరిగా అర్థం చేసుకోవాలి, వాళ్ళ భావాలతో, ఉద్వేగాలతో మన మెదడు ప్రభావితం కావాలి. ప్రజల భావాలు మన మెదడుపై బలమైన ముద్రవేయకపోతే మనం సులభంగా ఊగిసలాటకు గురవుతాము. ప్రజల భావాలు మన మెదడుపై బలమైన ముద్ర వేసివుంటే మన పనిలో మనకు సమస్యలు ఎదురయినప్పుడు వాటిని సులభంగా ఎదుర్కోగలం. గతంలో యుద్ధాలలో అనేక సార్లు సమస్యలను ఎదుర్కొనే వాళ్లం. కొన్ని సందర్భాలలో అర్ధ రాత్రివరకు కూడా పరిష్కారాన్ని కనుక్కోలేకపోయే వాళ్లం. తరువాత సమస్యను పక్కన బెట్టి నిద్ర పోయే వాళ్లం. కాని మరునటి రోజు మాకు పరిష్కారం లభించేది. 'సమస్యలు ఎడతెగనివిగా కన్పిస్తాయని' సన్-యెట్-సేన్ చెప్తాడు. అతనికి 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవముంది. మనకు కూడా దశాబ్దాల అనుభవముంది. ఎప్పుడు సమస్య ఎదురయినా ప్రజలను సంప్రదించాలని మనకు బాగా తెలుసు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేయడం వల్ల హాయిగా నిద్రపోగలం.***

**-మావో**

## 25 యేళ్ళ రజితోత్సవాల సందర్భంగా దండకారణ్యం ప్రజలకు విప్లవ జేజేలు!
## ఈ అనుభవాల వెలుగులో భారత విప్లవాన్ని మరింతగా పురోగమింపజేద్దాం!!

దండకారణ్యా విప్లవోద్యమానికి 25 సంవత్సరాలు నిండాయి. ఇన్ని సంవత్సరాల కృషి నుంచి భారత రాజ్య వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా బీజరూపంలో విప్లవ రాజ్యాధికారం ఉద్భవించింది. భారత విప్లవానికి ఇదొక మైలురాయి. ఇది పాలక వర్గాలపై ప్రజలు పొందిన విజయం. ఈ పరిణామం భారత ప్రజలకు విప్లవం పట్ల గొప్ప విశ్వాసాన్ని కలిగిస్తున్నది.

ఈ విజయం వెనుక ఎంతో కృషి వుంది. ఎన్నో త్యాగాలున్నాయి. భారత విప్లవానికి సరైన దిశను నిర్దేశించింది నక్సల్బరీ శ్రీకాకుళ పోరాటాలు. అయితే ఆ ఉద్యమాలను పాలక వర్గాలు పాశవికంగా అణచివేసాయి. అక్కడ ఒక అడుగు వెనకేసిన ఉద్యమం జగిత్యాల సిరిసిల్లాలలో ఉప్పెనై ఎగిసింది. ఇక ఆ ఉప్పెనకు అడ్డు కట్టవేయడం పాలక వర్గాల తరం కాలేదు. ఎందుకంటే ఓటముల నుండి గుణపాఠాల నుండి వేసిన ముందడుగది. ఉద్యమాన్ని కాపాడుకోవడానికి వెనుక తట్టుగా వుండడం కోసం కొండలూ, గుట్టలూ, దట్టమైన అడవులున్న దండకారణ్యంలోకి ప్రవేశించాలనీ దాన్ని గెరిల్లాజోన్‌గా తద్వారా విశాల దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతంగా అభివృద్ధి చేయాలనేకర్తవ్యాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్టు - లెనినిస్టు) (పీపుల్స్‌వార్ ) తన 12వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలో చేపట్టింది. ఆ కర్తవ్య సాధన కోసం ఏడు దళాలు (దాదాపు 40 మంది విప్లవకారులు) 1980లో దండకారణ్యం- బస్తర్, చంద్రపూర్, ఆదిలాబాద్, తూర్పు గోదావరి. ఖమ్మం, కరీంనగర్, వరంగల్, జిల్లాల సరిహద్దు అడవుల-లోకి అడుగుపెట్టాయి.

ఈ విప్లవోద్యమ విస్తరణను అడ్డుకోవాలని అన్ని రాష్ట్రాల పోలీసు బలగాలు తీవ్రమైన నిర్బంధ కాండను చేపట్టాయి. మహారాష్ట్రకు విస్తరించిన రెండోరోజే 1980 నవంబర్ 2వ తేదిన పోలీసు కాల్పుల్లో కా. పెద్ది శంకర్ అమరుడయ్యాడు. దండకారణ్యా విముక్తి కోసం నెత్తురు చిందించిన తొలి అమరుడాయన. ఆ నెత్తుటితో తడిసిన మట్టిని దండకారణ్యమంతా విత్తులుగా వెదజల్లారు మిగతా సహచరులు. ఆ ఫలితం నేడు ప్రజలందరి ముందు నిలిచింది.

విప్లవోద్యమం ప్రవేశించే నాటికి ఇక్కడ ఆదివాసీ ప్రజానీకం తమ గడ్డ మీద తాము పరాధీనులుగా బతుకున్న పరిస్థితి, ఆకూ, అలమూ ముట్టుకున్నా జరిమానాలు, శిక్షలు విధించే ఫారెస్టు అధికారులతో అటవీ సంపదను, ఆదివాసీల శ్రమతోనే యధేచ్ఛగా కొల్లగొడుతున్న దళారీ నిరంకుశ పెట్టుబడిదారులతోనూ, ఊర్లో తమపై ఆధిపత్యాన్ని చెలాయించే భూస్వామ్య, పెత్తందారులతోను నలిగిపోతూ ఉన్న పరిస్థితి. అప్పుడు వాళ్ళ మధ్యకు వచ్చిన విప్లవోద్యమం 'అడవిపై అన్ని హక్కులు ఆదివాసీలకే' అని చెప్పింది. అన్ని రకాల ఆధిపత్యాలను కూలదోసి ప్రజా రాజ్యాధికారం స్థాపించుకోవాలనీ చెప్పింది.

దోపిడితో సతమతమవుతున్న ప్రజలు అనివార్యంగా విప్లవోద్యమం వైపు చూసారు. గతంలో తాము చేసిన పోరాటాలను తల్చుకున్నారు. ఆ పోరాట వీరులు గేంద్ సింగ్, వీరబాబురావు సడ్మక్, గుండాదూర్, అల్లూరి, కొమురం భీంలను స్మరించుకున్నారు. వారి త్యాగాలను వృధా పోనీయకూడదనే పట్టుదలతో విప్లవోద్యమంతో అడుగులు కలపడం మొదలు పెట్టారు. ఇక ఆ నడక దృఢంగా ముందుకే సాగుతున్నది.

విప్లవోద్యమ దన్నుతో తమ అడవి నుంచి ఫారెస్టు ఆధికారులను తరిమివేసారు. వెదురు, తునికాకు కూలీ పోరాటాలు చేసి తమ శ్రమను దోచుకుంటున్న దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల మెడలు వంచారు. తమ గ్రామాల్లో భూస్వామ్య, పెత్తందార్ల ఆధిపత్యాన్ని కూలదోశారు. వారి భూములను ఆక్రమించారు. ఈ భూపోరాటాల ఫలితం వల్ల నేడు దండకారణ్యంలో భూమి లేని రైతు ఒకరు కూడా లేరు. సంఘటితమవుతూ, పోరాడుతూ, విజయాలు పొందుతూ ఆ విజయాల స్ఫూర్తితో మరింతగా సంఘటితమవుతున్నారు. రైతు కూలీ సంఘం,(డి.ఎ.కె.ఎం.ఎస్) మహిళా సంఘం, (కె.ఎ.ఎం.ఎస్) బాలల సంఘం (ఎ.బి.ఎస్) రచయితల, కళాకారుల సంఘం(సి.ఎన్.ఎం) లలో సంఘటితమవుతున్నారు. ఇలా సంఘటితం అయ్యే క్రమంలో రాజ్య హింసను తీవ్రంగా ఎదుర్కొన్నారు వీరు. చాప లచ్చుమన్న, దేవిదాస్, వాయిన పండన్న, సుఖాయి, వంటి ఎందరో సంఘ నాయకులను పోలీసులు కాల్చి చంపారు. అయినప్పటికీ ప్రజలు వెనుకడుగు వేయలేదు. తమ అడవిపై తమకు హక్కును, మొత్తంగా తమ జీవితాలపై తమ హక్కును కాపాడుకోవాలంటే రాజ్యంతో తలపడక తప్పదని గ్రహించారు. అందు కోసం మరింతగా సంఘటితం కావాలనీ గ్రహించారు. ఫలితంగా నేడు అన్ని సంఘాల సభ్యత్వం కలిసి లక్షన్నరకు పైగా దాటింది.

నిర్బంధంతో ఈ ప్రజలను భయపెట్ట లేకపోయిన ప్రభుత్వాలు సంస్కరణలతో వీరిని విప్లవోద్యమంనుంచి పక్క దారులు పట్టించాలని చూస్తున్నాయి. అయితే ఈ సంస్కరణలు తీసుకొస్తాయంటున్న 'అభివృద్ధి'ని కాలదన్ని, తమ కాళ్ళపై తాము నిలబడే పేద ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధిని ఇక్కడ ప్రజలు సాధిస్తున్నారు. పరస్పర సహకారాన్ని ఒక ఉద్యమ రూపంలో చేపట్టి శ్రమను సమిష్టీకరించి అందరికి ప్రయోజనకరంగా ఉండే అభివృద్ధి పనులను చేపడుతున్నారు. తమకు కావల్సింది చిన్నా చితకా ఆర్థిక ప్రయోజనాలు కాదనీ, రాజ్యాధికారమనీ, తెగేసి చెప్తున్నారు, తమ రాజ్యం మాత్రమే తమ అభివృద్ధి కోసం పాటు పడుతుందని వారు స్పష్టంగానే గ్రహించారు. అందుకే దోపిడి రాజ్యాధికారాన్ని వారు గుర్తించడం లేదు. ఆ రాజ్యాధికారానికి సాధనంగా ఉన్న పార్లమెంటరీ ఎన్నికలను బహిష్కరిస్తున్నారు. ఎన్ని ఖాకీ బలగాలను దింపి ఎంత హింస ప్రయోగించినా ఈ ఎన్నికలలో ప్రజలు పాల్గొనడం లేదు. దానికి ప్రత్యామ్నాయంగా గత దశాబ్ద కాలంగా ప్రజలు తమ ప్రభుత్వాలను తమ గ్రామాల్లోనే ఎన్నుకుంటున్నారు. వీటిని జనతన సర్కార్లుగా వ్యవహరిస్తున్నారు.

ఈ అభివృద్ధి అంతటిలోనూ మహిళల పాత్ర సగర్వమైనది. పురుషుల కంటె ఎన్నోరెట్లు అధిక శ్రమ చేసే మహిళలకు ఆస్తిలోనూ, అధికారంలోనూ భాగస్వామ్యం లేని పూర్వ స్థితిని

మహిళలు తమ సొంత చేతులతో కూలగొడుతున్నారు. దోపిడీ పితృస్వామ్యానికి వ్యతిరేకంగా సంఘటితం అవుతూ సాయుధ మవుతున్నారు. వర్తమాన భారత దేశంలో పెద్ద ఎత్తున మహిళలు సాయుధమవుతున్నది దండకారణ్యంలోనే. . నేడు దండకారణ్య ప్రజా యుద్ధంలో 40 శాతం మంది మహిళలు సైనికులుగా, కమాండర్లుగా, ఆర్గనైజర్లుగా, నాయకురాళ్ళుగా, ఉపాధ్యాయినులుగా, డాక్టర్లుగా, టెక్నీషియన్‌లుగా, రచయితలుగా. కళాకారులుగా అన్ని రకాల బాధ్యతలను పురుషులతో సమానంగా నిర్వహిస్తున్నారు. పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి పాలక పార్టీలు కుంటి సాకులు చెప్తుంటే ఇక్కడ విప్లవోద్యమం జనతన సర్కార్లలో మహిళలకు 50 శాతం హక్కును కల్పిస్తోంది. తన పాలనను నిలబెట్టుకోవడానికి దోపిడి వర్గాలు పెంచి పోషిస్తున్న సంస్కృతిని ఇక్కడ విప్లవ ప్రజానీకం మార్చుకుంటున్నారు.

ఈ మార్పు కోసం ఇప్పటికీ 300 మంది విప్లవకారులు తమ విలువైన ప్రాణాలను అర్పించారు. ఆ త్యాగాల బాటలో నడుస్తూ విముక్తి ప్రాంత లక్ష్యంతో ముందుకుపోతున్న దండకారణ్య ఉద్యమం భారతదేశ విప్లవానికి సైనిక, రాజకీయ , ఆర్గనైజేషన్‌కు సంబంధించిన అనేక గొప్ప అనుభవాలను ఇస్తున్నది. భారత విప్లవం మరింత వేగంగా పురోగమించడానికి ఈ అనుభవాలు మార్గదర్శకంగా ఉంటాయి. అందుకే పాలక వర్గాలు ఇక్కడి ఉద్యమాన్ని సహించలేకపోతున్నాయి. ఈ ఉద్యమాన్ని ఉపేక్షిస్తే ఇక్కడ నేడు బీజరూపంలో రూపొందుతున్న రాజ్యాధికారం రేపు దేశ వ్యాప్తంగా విస్తరిస్తుందని వాటికి తెల్సు. అందుకే అవి తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయి. ఈ జనతన సర్కార్లు భారత దోపిడి సర్కార్‌కే కాక సామ్రాజ్యవాదానికి కూడా సవాల్‌గా మారుతున్నాయి. కనుక సామ్రాజ్యవాదుల కనుసన్నల్లో కేంద్ర, రాష్ట్రాల మధ్య మునుపెన్నడూ లేనంతటి సమన్వయంతో ఇక్కడి విప్లవోద్యమంపై బహుముఖ దాడులు కొనసాగుతున్నాయి. అయితే సరైన లక్ష్యంతో, బలమైన సిద్ధాంత వెలుగులో సాగే పోరాటాలు అంతిమంగా విజయం సాధిస్తాయి. రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంటాయి. దండకారణ్య ప్రజానీకం 25 సంవత్సరాల విప్లవోద్యమాల రజితోత్సవాలను జరుపుకుంటున్న సందర్భంలో క్రూరమైన 'సల్వాజుడూం' ను ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ విప్లవ విజయం మీద విశ్వాసంతో ఇంత నిర్బంధం మధ్యనే రజితోత్సవాలను జరుపుకుంటూ మరింత సంఘటితంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేస్తున్నారు.

పార్టీ, పి.ఎల్.జి.ఎ, ప్రజలు కలిసి వర్గ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేసి రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే లక్ష్యంతో ముందుకు తీసుకుపోతారనీ భారత విప్లవానికి బలమైన పునాదులను ఏర్పరుస్తారనీ ఆశిద్దాం. అంతిమ విజయం ప్రజలదే.

*గత 20 సంవత్సరాలుగా మన పార్టీ ప్రతి రోజూ ప్రజలను సమీకరిస్తున్నది. గత 12 సంవత్సరాలుగా ప్రతి రోజూ ప్రజా పంథా గురించి మాట్లాడుతున్నది. మనం ఎల్లప్పుడు విప్లవోద్యమాన్ని, ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించడంపైననే ఆధారపడి ఉండేలా ప్రతి ఒక్కరి సహకారం వుండేలా నిర్వహించాము. కొద్ది మంది వ్యక్తులు ఆజ్ఞలు జారీ చేసే విధానం ఉండడాన్ని వ్యతిరేకించాము. ఇప్పటికీ కొద్ది కామ్రేడ్స్ యొక్క కార్యక్రమాలు పూర్తిగా ప్రజా పంథాపై ఆధారపడి వుండడం లేదు. వాళ్ళు ఇప్పటికీ కొద్ది వ్యక్తులపై మాత్రమే ఆధారపడి పనులు నిర్వహిస్తున్నారు. దీనికి కారణమేమిటంటే, వారు ఏది చేసినా దాన్ని వారు నాయకత్వం వహిస్తున్నటువంటి ప్రజలకు అర్థం చేయించడానికి ఎల్లప్పుడు విముఖంగా వుండడం, వారు నాయకత్వం వహిస్తున్న ప్రజల సృజనాత్మక శక్తిని ఎందుకు, ఎలా ఉపయోగించుకోవాలో వాల్లు సరిగ్గా అర్థం చేసుకోకపోవడం. ఈ కామ్రేడ్స్ స్వీయాత్మకంగా ప్రతి ఒక్కరు పనిలో భాగస్వాములు కావాలని కోరుకుంటారు. కాని ఆ పనిని ఎందుకు చేయాలో లేదా ఏ విధంగా చేయాలో మిగతా ప్రజలకు మాత్రం అర్థం చేయించరు. సమస్య ఈ విధంగా ఉన్నప్పుడు, ఏదయినా ముందుకు వెళ్లుతుందని, సక్రమంగా పరిష్కరించబడుతుందని ఎవరయినా ఎలా అనుకోగలరు. ఈ సమస్య పరిష్కరించబడాలి అంటే ప్రాథమికంగా ప్రజా పంథాకు సంబంధించిన సైద్ధాంతిక విద్యను అందించాలి. అదే సందర్భంలో ఈ కామ్రేడ్స్‌కు నిర్ధిష్టమైన పని పద్ధతులు తప్పని సరిగా నేర్పించాలి.*

-మావో

# నిత్య నిర్బంధం మధ్యనే విజయం సాధించిన సింగరేణి కార్మిక సమ్మె పోరాటం

సింగరేణి ప్రాంతం ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో విస్తరించి వుంది. ఈ గనులలో 97 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది గని కార్మికులు వున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం అమలులోకి రావలసిన 7వ వేతన ఒప్పందం కొరకు జె.ఎ.సి రెండు సార్లు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ రెండు సార్లూ సమ్మెలు విజయవంతమైనాయి. ఈ సమ్మెలను సింగరేణి యాజమాన్యం, పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర సర్వీసుల చట్టం ప్రవేశపెట్టి విఫలం చేయడానికి ప్రయత్నం చేశాయి.

2004 నవంబర్ 24న ఒక సమ్మెకు జె.ఎ.సి(సికాస, ఐ.ఎఫ్.టి.యు, ఎ.ఐ.ఎఫ్.టి.యు, ఐ.ఎఫ్.టి.యు(ప్రతిఘటన), ఎస్.జి.కె.ఎస్,) ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమై సమ్మెను విఫలం చేయడానికి ప్రయత్నం గావించారు. బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ గోదావరి ఖని, మణుగూర్, భూపాల్‌పల్లి ప్రాంతాలలో జె.ఎ.సి నాయకులను దాదాపు 20 మందిని అరెస్టు చేశారు. ఐ.ఎన్.టి.యు.సి, ఎ.ఐ.టి.యు.సి నాయకులు కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూర్, బెల్లంపల్లి, మందమర్రి, ప్రాంతాలలో సమ్మెకు వ్యతిరేకంగా ప్రచారం గావిస్తూ సమ్మెను విఫలం చేయడానికి శాయ శక్తులా ప్రయత్నం చేశారు. అయినప్పటికీ 90 శాతం మంది కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు. బొగ్గు ఉత్పత్తి ఆగిపోయింది.

2005 ఏప్రిల్ 25,26,27 తేదీలలో సింగరేణిలోని విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, పరిష్కారం కాకుండా పెండింగ్‌లో వున్న, దేశ వ్యాప్తంగా 6 లక్షల మంది బొగ్గుగని కార్మికుల 7వ వేజ్ బోర్డు సత్వరమే పరిష్కరించాలనే డిమాండ్‌తో ఇచ్చిన 72 గంటల సమ్మె పిలుపును సింగరేణి కార్మికులు నిర్బంధాల మధ్య విజయవంతం చేశారు. సమ్మెకు ముందే విప్లవ కార్మిక సంఘాలు నిర్వహించిన సమావేశాలను పోలీసులు విచ్ఛిన్నం చేయడమే కాకుండా శ్రీరాంపూర్, మందమర్రి, గోదావరిఖని, ప్రాంతాలలో కొంత మంది నాయకులను అరెస్టు చేశారు. సమ్మె పోస్టర్లను బొగ్గు బావుల మీద, కార్మికుల వాడలల్లో అంటించితే పోలీసులు వెంటనే పోస్టర్లను చింపివేశారు. అయినప్పటికీ సింగరేణి కార్మికుల సమ్మెను నిలువరించలేక పోయారు. సమ్మె అప్రస్తుతమని ఒక్క సింగరేణిలోనే సమ్మె చేస్తే వేజ్ బోర్డు పరిష్కారం కాదని ఏవో కొన్ని అరాచక శక్తులు తమ ఉనికి కోసం సమ్మెలు చేస్తున్నాయని ఒక వైపు సింగరేణి యాజమాన్యం మరో వైపు పోలీసు అధికారులు సాగించిన ప్రచారాన్ని కార్మికులు తిప్పికొట్టారు. యాజమాన్యం అండదండలతో "సింగరేణి కార్మిక మిత్ర మండలి" పేరు మీద సింగరేణి వ్యాప్తంగా కరపత్రాలు పంచిపెట్టారు. ఆ కరపత్రాల్లో "సింగరేణి కార్మిక సమాఖ్య"పై దుమ్మెత్తి పోశారు. దుష్ప్రచారం చేశారు.

అయితే వారి ఎత్తులను మోసకారితనాన్ని కార్మికులు చిత్తు చేసి సికాసను తమదిగా భావించారు.

సమ్మెకు మొదట్లో విప్లవ కార్మిక సంఘాలే పిలుపునిచ్చినా తమ బలహీనత బయటపడకుండా ఉండడానికి సి.పి.ఐ, సి.పి.ఎం కార్మిక సంఘాలు దాన్ని బలపరచాయి. హెచ్.ఎం.ఎస్ కూడ బలపరిచింది. ఐ.ఎన్.టి.యు.సి అధికార సంఘంగా వుంది. సమ్మెను వ్యతిరేకిస్తున్నామని ప్రకటించింది. టి.ఎన్.టి.యు.సి, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కూడ సమ్మెకు మద్దతు తెలిపాయి. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం, మేనేజ్‌మెంట్, పోలీసు బలగాలను దించి కాలరీ ప్రాంతంలో యుద్ధ వాతావరణాన్ని సృష్టించాయి. కార్మికులను బలవంతగా తీసుకెళ్ళి ఓపెన్ కాస్ట్ గనుల్లో నిర్బంధించారు. సమ్మెకు ముందు రోజు డ్యూటీలను చేసిన కార్మికులను ఇండ్లకు పోనివ్వకుండా ఓపెన్ కాస్ట్ స్థలాల్లో నిర్బంధించి సమ్మె కాలంలో వారి చేత బలవంతంగా పనులు చేయించారు. ఈ సమ్మెకు ముందు పోలీసులే యూనియన్ నాయకుల మాదిరిగా గనుల మీద గేటు మీటింగ్‌లు పెట్టి సమ్మెకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. గుర్తింపు సంఘం తప్ప మరే సంఘం కాని, మరే సంస్థ కాని బావుల మీద మీటింగ్‌లు పెట్టరాదని నిర్దేశించే యాజమాన్యం అన్ని హంగులతో పోలీసులతో మీటింగ్‌లు పెట్టించడం నిరంకుశమైనది. సింగరేణి యాజమాన్యం ప్రసార మాధ్యమాల ద్వారా సమ్మెకు వ్యతిరేకంగా ప్రచారం చేసింది. అత్యవసర సర్వీసుల చట్టం ప్రవేశపెట్టి ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక స్వభావాన్ని బయటపెట్టుకుంది. సమ్మెకు వారం రోజుల ముందే సింగరేణి సి.ఎం.డి వివిధ ఏరియాలను సందర్శించి ఆయా జిల్లాల పోలీసు ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి సమ్మెను అణచడానికి చేసిన ప్రయత్నాలను సింగరేణి కార్మికులు తిప్పికొట్టారు. అరెస్టులు, కేసులు, పోలీసు మూకల దౌర్జన్యాలు

ఏపీ కూడా సమ్మెలో పాల్గొంటున్న కార్మికుల ఉత్సాహాన్ని నీరుకార్చ లేదు. సమ్మెలో 90 శాతం ఓపెన్ కాస్ట్ గని కార్మికులు పాల్గొన్నారు. ఏప్రిల్ 24న డ్యూటీ చేసిన వాళ్లను లోపలే నిర్బంధించి పెట్టారు. అయితే వాళ్ళు కూడా డ్యూటీ చేయకుండా పోలీసులతోని ఘర్షణ పడ్డారు. భూగర్భ గనులలో నూటికి నూరు శాతం కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.

ఏప్రిల్ 26న హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రజా సంఘాల కార్యకర్తలు గోదావరి ఖని, శ్రీరాంపూర్, మంచిర్యాల ప్రాంతంలో సింగరేణి సమ్మెను ప్రత్యక్షంగా చూసి చివరికి గోదావరి ఖని ఆఫీసులో ఆ సాయంత్రం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సమ్మెకు మద్దతు తెలుపుతూ ప్రభుత్వ దమన కాండను ఖండించారు.

2004 అక్టోబర్‌లో మేధావులు మంచిర్యాలలో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన ప్రయివేటీకరణ, యాంత్రికరణ సమస్యలపైన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసదస్సును సికాస తెరవెనుక నుండి నడిపిస్తున్నదనే నెపంతో పోలీసులు నిఘాను తీవ్రతరం చేశారు. సదస్సుకు వచ్చే కార్మికులను రాకుండా చేయడానికి మంచిర్యాల పట్టణంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించి సదస్సు దగ్గర హాల్లో చుట్టూతా పోలీసులను పెట్టి వచ్చే వారందరిని చెక్ చేసి భయభ్రాంతులను సృష్టించారు.

రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఒక వైపు చర్చలకు సిద్దమంటూనే మరో వైపు కనీస ప్రజాస్వామిక పద్దతుల్లో సదస్సు జరుపుకుంటుంటే ఆ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి నానా తంటాలు పడ్డది. అయినప్పటికీ సదస్సు నిర్బంధం మధ్యనే విజయవంతం అయింది. సింగరేణి ప్రాంతంలో కార్మికుల్లో ఎలాంటి కదలిక రాకుండా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం, పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు.

ఆదిలాబాద్ జిల్లా జైపూర్ మండలం శివ్వారం గ్రామ సమీపంలో 2005 ఫిబ్రవరి 3న జరిగిన ఎన్‌కౌంటర్లో సింగరేణి ఆర్గనైజర్ కా.రంజిత్, మోపాసా టీచర్ కా. శ్రీకాంత్ దళ సభ్యుడు కా. అంజన్నలు అమరులయ్యారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా సికాస ఉత్తర తెలంగాణకు బంద్‌కు (ఫిబ్రవరి 10.2005) పిలుపునిచ్చింది. ఈ బంద్ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా ముఖ్యంగా బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, గోదావరి ఖని, భూపాలపల్లి ప్రాంతాలలో బొగ్గు బావి కార్మికులు పనిలోకి పోకుండా బంద్‌కు తమ మద్దతునిచ్చారు. దీనితో ఆ రోజు ఉత్పత్తి ఆగిపోయి, బంద్ ప్రభావం సింగరేణి ప్రాంతంలో విస్తృతంగా కనబడింది. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా గోదావరి ఖనిలో బుల్డోజర్‌ను కాలబెట్టారు. రెండు కంపెనీ జీపులను తగులబెట్టారు. కా.రంజిత్ దగ్గర డైరి దొరికిందనే నెపంతో సింగరేణి వ్యాప్తంగా అరెస్టులు కొనసాగించారు. ఇక సికాస పనైపోయిందని పోలీసులు విస్తృత ప్రచారం గావించారు. పాత రామగుండం గ్రామంలో శ్రీను, లక్ష్మినారాయణ, రమేష్‌ల ఇండ్ల మీద పోలీసులు దాడులు చేశారు. అశోక్ అనే అతన్ని అరెస్టు చేసి విపరీతంగా చిత్రహింసలు పెట్టి రామగుండం ఎమ్మార్వో ముందు హాజరుపర్చి పర్సనల్ బాండ్ మీద విడిచిపెట్టారు. గోదావరి ఖని ప్రాంతంలోని జనగామ గ్రామంలో సికాస పోస్టర్లు వేశారని 10 మంది యువకులను అరెస్టు చేసి కేసులు పెట్టారు. బెల్లంపల్లి పట్టణంలో ఆర్టీసి కండక్టరయిన శ్రీనును అరెస్టు చేసి వారం రోజులు పోలీస్‌స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలు పెట్టి సికాస కార్యదర్శి కా.శ్రీధర్‌ను పట్టించమని ఒత్తిడి చేశారు. అతని సెల్‌ఫోన్‌ను ఎస్.ఐ నరేందర్ తీసుకున్నాడు. ఇదే విధంగా రమేష్ అనే అతనిని అరెస్టు చేసి కొట్టారు. మందమర్రిలో పని చేస్తున్న సింగరేణి కార్మికుడు రాజమల్లు, గోలేటి కార్మికుడు పోషం, చెన్నూర్‌లో పని చేస్తున్న రాంచందర్, సాంబశివరావు, సత్యం, భూపాలపల్లికి చెందిన శ్రీనును అరెస్టు చేసి సికాస కార్యకర్తలు లొంగిపోయినట్టుగా పోలీసులు ప్రకటించారు. ఈ విధంగా సింగరేణి వ్యాప్తంగా సింగరేణి యజమాన్యం, పోలీసులు కలిసి సికాస బలపడకుండా తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. నిరుద్యోగులుగా వున్న యువకులను చేరదీసి పోలీసులు ఇన్‌ఫార్మర్లుగా మార్చుకుంటున్నరు. మైత్రి సంఘాలలో పెడుతూ ఏ వాడకు ఎవరు కొత్త మనుషులు వచ్చినా తెలుసుకునే విధంగా నిఘా పెడుతున్నారు. అనుమానం వచ్చిన వెంటనే ఐ.డి పార్టీలు వచ్చిఇండ్లను సోదా చేస్తున్నాయి. ఇన్‌ఫార్మర్లకు సెల్‌ఫోన్లు, మోటర్ సైకిల్లు, రెగ్యులర్‌గా జీతాలు ఇస్తున్నారు.

ప్రపంచీకరణలో భాగంగా మన దేశంలో నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నారు. సింగరేణిలో "న్యూ కోల్ పాలసీ"లో భాగంగా ప్రయివేటికరణను, యాంత్రీకరణను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారు. 1,14,000 కార్మికులను 97 వేలకు తగ్గించారు. క్రమంగా2007 వరకు 80 వేలకు తగ్గించాలని పథకం వుంది. అందుకనీ సింగరేణిలో ఎలాంటి సమ్మెలు జరగకుండా సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం పోలీసు యంత్రాంగం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాయి. అధికార సంఘమైన ఐ.ఎన్.టి.యు.సి నాయకులు వెంకట్రావు, జనక ప్రసాద్, దాలయ్య, యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. నిత్య నిర్బంధాల మధ్యనే 7వ వేజ్ బోర్డు సాధన కొరకు టోకెన్ సమ్మెను విజయవంతం కావడం అనేది కార్మిక శక్తిని ఏ శక్తి అడ్డజాలదు అని నిరూపించింది.

# నల్లదండుల ముసుగులో బీభత్సకర రాజ్యహింస

తమ ఇంటిని చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేస్కోవడం, నివాసయోగ్యంగా మలుచుకోవడం, ఎలుకలూ పందికొక్కులూ, క్రిమికీటకాల బారినుండి రక్షించుకోవాలని ఆరాటపడ్డం మానవులకు అత్యంత సహజమైన విషయం. అంతేకాదు తమ మనుగడకు అవసరమైన విషయం కూడా. అలాగే సమాజాన్ని బాగుచేసుకోవాలని ఆరాటపడ్డం, అందరి శ్రేయస్సుకు అనుకూలంగా దాన్ని మలుచుకోవాలని తపనపడ్డం కూడా మానవులకు అంతే సహజమైన విషయం, తమ మనుగడకు అవసరమైన విషయం కూడా. కానీ ఇంత సహజమైన విషయం నేడు ఆంధ్రరాష్ట్రంలో నేరమైపోయింది. ఇంత అవసరమైన విషయం ఘోరమైపోయింది.ఇలా ఆరాటపడేవాళ్లు అత్యంత పాశవికంగా చంపదగిన నేరస్తులయ్యారు.

ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి అత్యంత ఘనమైన పోరాట చరిత్రవుంది. ఇక్కడి రాజ్యానికి మాత్రం ఆ పోరాటాలను అణచడానికి ఎన్నెన్నో నీచమైన పద్ధతులను అవలంభిస్తోన్న అత్యంత హీనచరిత్ర వుంది.

మావోయిస్టు పార్టీని రాజ్యం చట్ట విరుద్ధ సంస్థగా ప్రకటించి, నిషేధించింది. అయితే ఈ 'చట్ట విరుద్ధ' సంస్థతో అదెన్నడూ చట్టం ప్రకారం వ్యవహరించలేదు, తాను తయారు చేసుకున్న చట్టాన్ని తానే తుంగలో తొక్కి బూటకపు ఎన్‌కౌంటర్లు, మూకుమ్మడిదాడులు, కోవర్ట్ హత్యలకు పాల్పడుతున్నది. తన దోపిడీకి ఆటంకంగా నిలిచినందుకు అది ఉద్యమంపై రికార్డ్ స్థాయిలో హింసను గుమ్మరిస్తున్నది. అయితే ఈ హింసాకాండ కేవలం 'చట్ట విరుద్ధ సంస్థ' కు మాత్రమే పరిమితం కాలేదు. చట్టానికి లోబడి పని చేస్తున్న అనేక ప్రజాస్వామిక సంస్థలపైన బీభత్సకరమైన హింసను ప్రయోగిస్తున్నది. ప్రజా సమస్యల పట్ల ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యాన్ని కల్గించే కృషిని ఈ సంస్థలు చేస్తున్నాయని వీటి ఆచరణను ఏ మాత్రం పరిశీలించినా ఎవరికైనా అర్థమయ్యే విషయం. మాటల్లో వల్లె వేయటం తప్ప, ఆచరణలో ప్రజాస్వామ్యాన్ని ఎన్నడూ ఏ కొంచెంగా కూడా స్వీకరించని రాజ్యం, ప్రజల్లో కనీస ప్రజాస్వామిక చైతన్యాన్ని కూడా భరించలేక పోతున్నది. అందుకే ఈ చైతన్యాన్ని కల్గిస్తోన్న సంస్థలపై ఉక్కుపాదాన్ని మోపుతున్నది.

అయితే అది తన హింసకు ఎప్పుడూ ముసుగులు వేస్తూంటుంది. అజ్ఞాత కార్యకర్తలను సజీవంగా పట్టుకుని చిత్రహింసలు పెట్టి కాల్చివేసి ఎదురుకాల్పులంటుంది. నక్సలైట్లు ముందుగా కాల్పులు జరిపితే తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే తాను ఎదురుకాల్పులు జరిపానంటుంది. నిరాయుధంగా పట్టుకున్న వారి మృతదేహాల పక్కన ఆయుధాల్ని పెడుతుంది.సాధారణ దుస్తులను ధరించిన వారికి ఆలీవ్‌గ్రీన్ దుస్తులను తొడుగుతుంది. అట్లా అది తన చట్టవిరుద్ధ చర్యకు ముసుగు వేసి చట్టబద్ధమైన చర్యగా మార్చే ప్రయత్నం చేస్తుంది. ప్రజాసంఘాల కార్యకర్తలను ఇలా హత్య చేయడం అన్నివేళల్లో దానికి సాధ్యం కాదు. బహిరంగ జీవితంలో ఉన్నవాళ్లను అజ్ఞాత కార్యకర్తలని చెప్పడం కొంచెం కష్టం (కొన్నిసార్లు అలా చెప్పి అది తీవ్ర ప్రజావ్యతిరేకతను ఎదుర్కొన్నది కూడా. తాజాగా ఆంధ్రప్రదేశ్ చైతన్య మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యురాలైన లక్ష్మిని సజీవంగా పట్టుకుని కాల్చిచంపి దళసభ్యురాలని ప్రకటించింది. అయితే తేటతెల్లంగా ఉండిన ఆమె బహిరంగ జీవితం రాజ్యం కథను పొసగనివ్వలేదు, దాని చర్యకు వ్యతిరేకంగా తీవ్ర నిరసనను వెల్లువెత్తించింది.) అంతేకాదు వాళ్ళు ముందు కాల్పులు జరిపితే తాను ఎదురుకాల్పులు మాత్రమే జరిపానని చెప్పడానికి ప్రజాసంఘాల కార్యకర్తల దగ్గర తుపాకులుండవు. అందుకే ఇక్కడ తన చర్యకు ముసుగు వేయటం కాకుండా రాజ్యమే ముసుగును ధరిస్తోంది. కొన్నిసార్లు అది 'గుర్తుతెలియని వ్యక్తుల' ముసుగును ధరిస్తే మరికొన్నిసార్లు అది రకరకాల 'టైగర్ల' ముసుగును ధరిస్తుంది. తాజాగా అది 'కోబ్రా' అనే కుబుసపు ముసుగును తొడుక్కుంది.

అయితే ఎన్ని ముసుగులు వేసుకున్నా అది తన వికృత రూపాన్ని కప్పిపుచ్చుకోలేక పోతోంది. ఏ ముసుగులో అది హత్యకు పాల్పడినా సాధారణ ప్రజలు సహితం ఆ ముసుగులోని రాజ్యం వికృత ముఖాన్ని స్పష్టంగా చూడగలుతున్నారు. అయినా దానికి లెక్కలేదు. పసిపిల్లల వైద్యుడు రామనాధంనూ, ప్రజల న్యాయవాది నర్రా ప్రభాకర్‌రెడ్డినీ, ప్రజావైద్యుడు ఆమెడ నారాయణనూ 'గుర్తుతెలియని' వ్యక్తులు హత్యచేసారు. అయితే వాళ్లను హత్య చేయాల్సిన అవసరం ఎవరికుంటుందో ప్రజలు మాత్రం వెంటనే గుర్తుపట్టేశారు. రాజ్యం పోలీసులకు మారువేషం వేయించి ఈ హత్యలు చేయించింది.

ఆ తర్వాత తన హంతక బలగాలను మరింత పెంచుకోవడంలో భాగంగా అది మాజీ నక్సల్స్‌ను చేరదీసింది. నయీం ,సమ్మిరెడ్డి, కత్తుల సమ్మయ్య, జడల నాగరాజు, హరిభూషణ్, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఈశ్వరయ్య, బాలయ్యల వంటి క్రూరులనూ, కోవర్ట్ హంతకులనూ చేరదీసింది. వారితో నల్లదండు ముఠాలను ఏర్పరిచి ఉద్యమకారులను హత్యచేస్తూ ఉద్యమాలను అణచివేయాలని చూస్తున్నది. మొత్తంగా రాష్ట్రంలో ఒక బీభత్స వాతావరణాన్ని సృష్టిస్తోంది. ఈ నల్లదండు ముఠాలు రాష్ట్రంలో చేసిన మొదటి హత్య బెల్లి లలిత అనే ప్రజా కళాకారిణిది. ప్రత్యేక తెలంగాణ కోసం గళమెత్తినందుకు ఈమెను హత్యచేసారు. అత్యంత క్రూరుడూ, ఈ నల్లదండు ముఠాలకు నాయకుడు అయిన నయీం జైలులో ఉంటూనే ఈ హత్యకు పథకం పన్నాడు. వీడి పథకం ప్రకారం బెల్లిలలితను అత్యంత జుగుప్సాకరంగా 17 ముక్కలుగా నరికి ఖండిత భాగాలను అక్కడక్కడా పడేశారు. అట్లా ఆమెను 'మాయం' చేయాలనుకున్నారు. అయితే అప్పుడు వెల్లువెత్తిన ప్రజా ఉద్యమం రాజ్యం పురమాయింపుతో నయీం ఈ హత్య చేయించాడనే నిజాన్ని బయటపెట్టింది. బెల్లి లలిత హత్య తర్వాత జైలు నుంచి బయటకు వచ్చిన నయీం మరెన్నో హత్యలకు పాల్పడ్డాడు. 'గ్రీన్‌టైగర్స్' పేరుతో వాడి ముఠా జననాట్యమండలి కళాకారుడు గద్దర్ పైనా, ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం నాయకుడు పురుషోత్తం అనే న్యాయవాది పైనా హత్యాప్రయత్నం చేసింది. అయితే పై యిద్దరూ ప్రాణాప్రాయం నుండి తృటిలో

తప్పించుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో పురుషోత్తంనూ, నల్లగొండలో పౌరహక్కుల సంఘానికే చెందిన ఆజం ఆలీని నడిరోడ్లమీద అత్యంత క్రూరంగా నరికి చంపింది ఈ గ్రీన్‌టైగర్స్ ముఠా. ఇందులో సమ్మిరెడ్డిది కూడా ప్రాధానపాత్ర. పురుషోత్తం హత్యను అప్పటి హైదరాబాద్ కమీషనర్ సురేంద్రబాబు దగ్గరుండి పర్యవేక్షించాడు. ఆగస్టు 15 న మక్తల్ ఎమ్మెల్యేను ప్రజావిముక్తి గెరిల్లాసైన్యం శిక్షించిన తర్వాత 'నర్సాకోబ్రాస్' పేరుతో మరో నల్లదండు ముఠాను సృష్టించింది రాజ్యం. ఈ ముఠా మహబూబ్‌నగర్‌లో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన కనకాచారి అనే ఉద్యమకారుడిని అత్యంత క్రూరంగా నరికి హత్యచేసింది. ఇతను ఉపాధ్యాయుడు, జిల్లాలోని పౌరహక్కుల, ఉపాధ్యాయ, తెలంగాణా ఉద్య్మ చురుకైన పాత్ర వహించాడు. నూతనంగా ఏర్పడిన దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమంలోనూ నాయకుడుగా ఉన్నాడు. ఇతని హత్య తర్వాత ప్రకాశం జిల్లాలో కులనిర్మూలనా పోరాట సమితి నాయకుడైన మన్నెం ప్రసాద్‌ను అతను పనిచేస్తోన్న బ్యాంకులోనే అందరూ చూస్తుండగా గొడ్డళ్లతో నరికి హత్యచేసారు. ఆ తర్వాత కరీంనగర్ జిల్లా అంబటిపల్లి గ్రామంలో నక్సలైట్ బాధితులుగా ప్రకటించుకున్న ఒక ముఠా కిలింగరావు అనే ఉద్యమ సానుభూతిపరుడిని హత్యచేసింది.

రాజ్యం తాను చంపదల్చుకున్న ప్రజా సంఘాల వారిని చంపడానికి కొన్ని సందర్భాల్లో అవకాశం కోసం ఎదురుచూస్తున్నది. ఉద్యమానికి అడ్డుతగులుతున్న పోలీసు అధికారులనో ,రాజకీయ నాయకులనో గెరిల్లాలు శిక్షించిన సందర్భాలను ఎంచుకొన్న రాజ్యం తన లక్ష్యాలుగా ఉన్న ప్రజాసంఘాల వారిని చంపేస్తున్నది. ప్రజల నిరసన తీవ్రతను తగ్గించడం కోసం ఈ ఎత్తుగడ. రామనాథం, నర్రా ప్రభాకర్‌రెడ్డిలను ఇలాంటి సందర్భాలు ఎంచుకుని హత్యచేసింది. అలాగే నర్సిరెడ్డిని ఖతం చేసిన సంఘటన జరిగిన వెంటనే కనకాచారినీ, మన్నెం ప్రసాద్‌నూ హత్యచేసింది. కిళింగరావును కూడా ఒక ఇన్ఫార్మర్‌ను శిక్షించిన వెంటనే హత్యచేసింది.

ప్రజాసంఘాల నాయకులనే కాక ఈ ముఠాలు పార్టీ సానుభూతిపరులను కూడా హత్యచేస్తున్నాయి. నల్లగొండ జిల్లాలో వాసు, మల్లేష్ అనే సానుభూతిపరులను హత్యచేశాయి. ఇదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్ననూర్‌కు చెందిన దుర్గారావు, మెదక్ జిల్లాలోని ఇస్లాంపూర్‌కు చెందిన బెస్త క్రిష్ణయ్య, ఆంజనేయులులనూ, ఇదే జిల్లాకు చెందిన గిరాయిపల్లివాసి పోచయ్యనూ ఈ ముఠాలు ఆచూకీ తెలియకుండా మాయం చేశాయి.

అజ్ఞాత కార్యకర్తలను కూడా ఈ నల్లదండు ముఠాలు హత్యచేస్తున్నాయి. నక్సలైట్ ఉద్యమాన్ని అణచడానికి మాజీ నక్సల్స్‌ను ఉపయోగించుకోవడం ఒక ముఖ్యమైన అణచివేత విధానంగా రాజ్యం చేపడుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా అనేకదేశాల్లో జరిగిన ఎన్నో ఉద్యమాలను అణచడానికి పోలీసులూ, సైన్యంతోపాటు ఉద్యమ ద్రోహులనూ, దొంగలనూ, రౌడీలనూ, తిరుగుబోతులను ముఠాలుగా ఏర్పర్చి ఉద్యమాలపైకి ప్రయోగించిన చరిత్ర దాదాపు అన్ని దేశాల పాలకవర్గాలకు ఉన్నది. భారత పాలకులు కూడా ఈ విషయంలో తక్కువేమి తినలేదు. అందులోనూ ఆంధ్రాపాలకులు రెండాకులు ఎక్కువే చదివారు. చంద్రబాబు పాలనలో ఢిల్లిలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో చంద్రబాబు, నక్సలైట్ ఉద్యమాన్ని అణచడానికి మాజీ నక్సల్స్‌ను ఉపయోగించుకోవాలనీ, కోవర్ట్ హత్యలను ప్రోత్సహించాలనీ మాట్లాడాడు. అతని పాలనలోనే అత్యంత క్రూరమైన ఈ నల్లదండు ముఠాలను ఏర్పర్చాడు. ప్రత్యక్షంగా పరిపాలించే పార్టీలు ఏవి మారినా సామ్రాజ్యవాదుల కనుసన్నలలోనే నడిచే విధానాలు మారేదేమీ ఉండదు. ఉద్యమాలను అణచే విషయంలోనూ అన్ని పార్టీలదీ ఒకే విధానంగా ఉంటుంది. అందుకే చంద్రబాబు తయారు చేసి, పెంచి పోషించిన నల్లదండులను రాజశేఖర్‌రెడ్డి కూడా 'ప్రేమ'గానే సాకుతున్నాడు.

నల్లదండు నాయకుడు నయీం సానుభూతిపరులనూ, కొందరు అజ్ఞాత కార్యకర్తలనూ కూడా కోవర్ట్‌లుగా మార్చుతున్నాడు. సిరాజ్‌ను కోవర్ట్‌గా మార్చి నల్లగొండ జిల్లాకమిటీ సభ్యుడు అయిన కా. నర్సింహులును హత్యచేయించాడు. దక్షిణ తెలంగాణా ప్రాంతంలో, నల్లమల డివిజన్ ప్రాంతంలో, ఎన్నడో ప్రభుత్వానికి లొంగిపోయిన వారినీ, ఈ మధ్యకాలంలో లొంగిపోయిన వారినీ ప్రతిఒక్కరినీ కలుస్తూ నల్లదండు ముఠాల్లో చేరమని బెదిరిస్తున్నాడు, ప్రేరేపిస్తున్నాడు. క్రూరత్వానికి పరాకాష్ట అని చెప్పదగిన స్వభావమున్న ఈ దుర్మార్గునికి లొంగకుండా ఎవరైన ఉండడమంటే పాశవిక అత్యాచారానికో, హత్యకో సిద్ధం కావడమే. బతుకుమీది తీపితో ప్రభుత్వానికి లొంగిపోయిన రాజకీయ బలహీనులు అధికశాతం నల్ల దండు ముఠాలతో చేతులు కలిపి విప్లవోద్యమానికి తీరని ద్రోహం చేస్తున్నారు. కొందరు ఇన్ఫార్మర్లుగా మారుతున్నారు. మరికొందరు కోవర్టులుగా మారి తిరిగి ఉద్యమంలోకి వస్తామని నమ్మించి ద్రోహం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో మెదక్ జిల్లాకు చెందిన ముత్యం, అనే ఒక మాజీ ఇలా ద్రోహిగా మారి తిరిగి ఉద్యమంలో చేరుతానని కబురుచేశాడు. అతడితో మాట్లాడటం కోసం వెళ్లిన దళకమాండర్‌ను అతి దగ్గరి నుండి కాల్చి హత్యచేశాడు. మరికొందరు కూంబింగ్ బ్యాచ్‌లతో చురుగ్గా తిరుగుతూ దారులూ, డెన్‌లూ, నీటిస్థలాలూ చూపిస్తున్నారు. ఈ విధంగా ద్రోహులుగా మారడానికి సిధ్దపడని వారిని ఈ ముఠాలు మానసికంగా వేధిస్తూ హత్యలకు సహితం పాల్పడుతున్నాయి. నల్లగొండ జిల్లాలో లింగన్న అనే జిల్లాకమిటీ సభ్యుడు లొంగిపోతే అతన్ని నయీం అనేకసార్లు కలిసి ద్రోహిగా మారమని వేధించాడు. అతను లొంగిపోకపోవడంతో అతన్నీ, అతని సహచరినీ హత్యచేసి బావిలో పడేసింది ఈ దుర్మార్గుడి ముఠా. నల్లగొండ జిల్లాలో పనిచేసి లొంగిపోయి హైదరాబాద్‌లో నివాసముంటోన్న పుష్ప అనే మాజీ నక్సల్‌నూ ఎ.పి.సి.ఎల్.సి సభ్యుడైన ఆమె భర్తనూ తరచూ కలుస్తూ లక్ష్మణ్‌ను కిడ్నాప్ చేయమనీ, వరవరరావు, కళ్యాణరావులను హత్యచేయమని వత్తిడి చేస్తున్నాడని వారిద్దరూ పత్రికా ముఖంగా వెల్లడించారు. ఈ పరిస్థితి ఎలా పరిణమించిందంటే ప్రభుత్వానికి లొంగిపోయిన ప్రతిఒక్కళ్ళూ, నల్లదండు ముఠాలకు లొంగిపోయి ద్రోహిగా మారాల్నా? ఈ ముఠాల చేతిలో చావాల్నా? అనేది నిశ్చయించుకోవల్సిన స్థితి నేడు ఆంధ్రరాష్ట్రంలో నెలకొని ఉంది. అంటే తాము కోరుకున్నట్లు జీవించగల్గే కనీస ప్రజాస్వామ్య వాతావరణం ఎంతగా కొరవడిందో అర్ధమవుతున్నది.

విప్లవోద్యమ అణచివేతలోనే కాక నయీం ఎన్నో అరాచకాలకు పాల్పడుతున్నాడు. అధికారికంగా ఏ అధికారం లేనివాడే, కానీ ఎందరో అధికారులపై పెత్తనం చేస్తాడు. అధికారికంగా ఏ రాజకీయ పార్టీ సభ్యుడు కాదు. కానీ ఎందరో రాజకీయ నాయకులను తన చెప్పు చేతుల్లో ఉంచుకుంటున్నాడు. బెదిరించి లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేస్తున్నాడు. ఈ

మధ్య కాలంలో నాలుగైదు నెలల్లో 2 కోట్లు సంపాదించాడని ఒక అంచనా. ఎందరో అధికారుల, రాజకీయ నాయకుల, వ్యాపారుల వ్యతిరేకతను ఎదుర్కుంటూ సహితం రాజ్యం నయీంను వెనకేసుకొస్తున్నది. అంటే నయీం సేవలను ఎంతగా ఉపయోగించుకుంటున్నదో అర్థం చేసుకోవచ్చు. అతనెక్కడికి వెళ్లినా ఒక పెద్ద రాజకీయ నాయకుడి కాన్వాయ్‌లా, నాలుగైదు టాటా సుమోలు కదులుతాయి. ఎప్పుడు ఎందులో ఉంటాడో ఎవరికీ అర్థం కాదు(ఎంత పిరికి తనం!). అంటే రాజ్యం ఎంత రక్షణ కల్పిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు.

ఈ ముఠాలు, భౌతిక దాడులకూ కిడ్నాప్‌లకూ పాల్పడుతున్న సంఘటనలు అనేకం ఉంటున్నాయి. పోలీసులూ, ఈ ముఠాలూ కల్సి అనేక అరాచకాలకు పాల్పడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బిచ్చారెడ్డి అనే పౌరహక్కుల సంఘం నాయకుడిని కారుతో గుద్దించి హత్యాప్రయత్నం చేశారు. తీవ్ర గాయాలతో అతను ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. నిజామాబాద్ ఉద్యమ అణచివేతలో ప్రముఖ పాత్ర వహించిన హరిభూషణ్ ముఠా తెలంగాణా జనసభ నాయకుడు సుదర్శన్ ఇంటిపై దాడిచేసి రూ. 75 వేలు ఎత్తుకుపోయింది. సిరాజ్‌ను కోవర్ట్‌గా పార్టీ బహిర్గతం చేసిన సందర్భంలో, ఇక అతడిని తర్వాత చంపుతారని భావించి లక్ష్మణ్‌ను నయీం ముఠా కిడ్నాప్ చేసింది.

సిరాజ్‌ను చంపితే లక్ష్మణ్‌ను చంపుతామని ప్రకటించింది. చివరికి అతన్ని మానసికంగా శారీరకంగా అనేక విధాలుగా హింసించి వదిలేసింది. ప్రకాశం జిల్లాలో రవీంద్ర అనే ప్రజా కళామండలి సభ్యుడిని పోలీసులు కిడ్నాప్ చేశారు. అయితే అతన్ని చంపామని 'నల్లమల నల్లత్రాచుల' పేరుతో ఫోన్లో ఒక సమాచారం వచ్చింది. శవం కోసం అందరూ ఆందోళనగా వెతికారు. ఆ తర్వాత అతన్ని విడుదల చేశారు. ఇదే జిల్లాకు చెందిన అనిల్‌కుమార్ అనే పౌరహక్కుల నేతను కిడ్నాప్ చేసారని టీ.వీలో ఒక వార్త వచ్చింది. నిజానికి అతన్ని కిడ్నాప్ చేయలేదు. టీ.వీకి ఆ సమాచారం ఒక ఫోన్‌కాల్ ద్వారా వచ్చింది. ఆ ఫోన్ నంబర్ ఒంగోలు పోలీస్‌స్టేషన్‌ది అనే విషయం తర్వాత వెలుగులోకి వచ్చింది.

ప్రారంభంలో గుర్తుతెలియని వ్యక్తుల పేరుతో హత్యలూ దాడులూ చేయించిన రాజ్యం, ఆ తర్వాత కాలంలో రకరకాల పేర్లను ప్రకటిస్తోంది. ఫియర్ వికాస్, క్రాంతిసేన, గ్రీన్ టైగర్స్, తిరుమల టైగర్స్, రాచకొండ టైగర్స్ ఇప్పుడు తాజాగా నర్సాకోబ్రాస్ పేరుతో కనకాచారి, మన్నెం ప్రసాద్‌లను హత్య చేస్తే నక్సల్స్ బాధితులు పేరుతో కిలింగరావును హత్యచేసింది. కనకాచారిని హత్యచేసినప్పుడు 'భారత కమ్యూనిస్ట్ పార్టీ (మక్తల్ నర్సాకోబ్రాస్) మహబూబ్‌నగర్ జిల్లాకమిటీ' పేరుతో ప్రకటన ఇచ్చింది. అంతేకాదు, తమ 'జన గెరిల్లా సైన్యం' ఈ హత్యను చేసిందని చెప్పింది. ప్రసాద్‌ను హత్య చేసినప్పుడు తమ 'యాక్షన్‌టీం' ఈ హత్యను చేసిందని చెప్పింది. మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ కమిటీలు, సైనిక విభాగాలను క్రూర పరిహాసంతో అనుకరిస్తూ ఈ నల్లదండు ముఠాలు నిప్పుతో చెలగాట మాడుతున్నాయి. ఇలా రకరకాలుగా తమ హత్యలను ప్రకటించుకుంటున్న ఈ ముఠాలు ఇటీవల కాలంలో కొందరు సానుభూతిపరులను హత్యచేసి మావోయిస్టుల పైకి నెట్టె ప్రయత్నం కూడా చేస్తున్నాయి. మావోయిస్టు పార్టీ పేరుతో లెటర్‌హెడ్స్‌ను తయారుచేసి, "ఇన్ఫార్మర్లుగా పనిచేస్తున్నందుకు చంపాం" అని అందులో ఈ ముఠా సభ్యులు రాసి పెడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమ్రాబాద్ మండలానికి చెందిన చెన్నయ్యనూ, ఇదే జిల్లాకు చెందిన అప్పాయిపల్లి ఉపసర్పంచ్ లింగస్వామిని, నల్లమల డివిజన్ పరిధిలోని చెంచు నాగన్ననూ ఈ ముఠాలు చంపి పార్టీ చేసిన హత్యలుగా ప్రకటించాయి.

చంపకుండానే, చంపినట్టు ప్రచారం చేయడం, కిడ్నాప్ చేయకుండానే, చేశామని ప్రచారం చేయడం తాము చంపి, మావోయిస్టులు చంపారని ప్రచారం చేయడంలోని ఈ ముఠాల ఉద్దేశం రాష్ట్రంలో ఒక అయోమాయ, భయానక, బీభత్స వాతావరణాన్ని నెలకొల్పడమే.

చంపుతామనే ఒక హిట్‌లిస్టును ప్రకటించడం కూడా ఇదే ఉద్దేశంతో. నర్సిరెడ్డి సంఘటన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసే 21 మంది ప్రజాసంఘాల కార్యకర్తల హిట్‌లిస్ట్‌ను నర్సకోబ్రాస్ ప్రకటించింది. అందులో పేర్కొన్న కనకాచారిని వెంటనే అది హత్యచేసింది. ఆ తర్వాత అతని అంత్యక్రియల్లో పాల్గొన్న మరో 16 మందిని చంపుతానని ఇంకో 'హిట్‌లిస్టు'ను ప్రకటించింది. కనకాచారి, ప్రసాద్‌ల అంత్యక్రియలకు హాజరు కావొద్దనీ, సంస్మరణ సభలు పెట్టొద్దని పెడితే మీకూ ఇదేగతి పడుతుందని ఈ ముఠాలు అందర్నీ హెచ్చరించాయి. తాను చేస్తోన్న హింసను ప్రశ్నిస్తున్న, ప్రచారం చేస్తున్న వాళ్లను మొదటి నుండీ రాజ్యం తీవ్రంగా పరిగణిస్తోంది. అందుకే పౌరహక్కుల సంఘం సభ్యులను హత్యచేయడం మొదలు పెట్టింది. ఇప్పుడు నల్లదండు ముఠాలు ఇదే పనిని చేస్తున్నాయి. ఆత్మీయులు చనిపోయినప్పుడు దు:ఖించడం, దు:ఖించేవారిని ఓదార్చడం, వారి గుణగణాలను తల్చుకోవడం, చనిపోయింది ఒక హత్య వల్లనయితే హంతకుల పట్ల ఆక్రోషాన్ని ప్రకటించడం, వారిని శిక్షించాలని కోరడం... ఇవన్నీ అసంకల్పిత చర్యలు, హక్కులు అనే పెద్ద పదం కూడా వద్దు. కానీ రాజ్యం ఏడిస్తే చంపుతానంటోంది. ఏడ్చేవాళ్లను ఓదార్చితే చంపుతానంటోంది. నేరస్తులను శిక్షించమంటే చంపుతానంటోంది. ప్రతి నేరానికీ భారతీయ శిక్షాస్మృతిలో శిక్ష వుంటుంది. అలా ఉంది కనుక శిక్షించమని కోరడమూ ఉంటుంది. శిక్షించమని కోరే హక్కులేనప్పుడు భారతీయ శిక్షాస్మృతికి అర్థం ఏముంటుంది.? దాని అవసరం ఏముంటుంది.? ఈ మాట ప్రజలు అంటే రాజ్యం ఒప్పుకోదు.

ప్రజాసంఘాల నాయకులను రాజీనామా చేయమనే బెదిరింపుల్ని కూడా బీభత్సంగా చేస్తున్నాయి ఈ ముఠాలు. హఠాత్తుగా మోగిన ఫోన్‌ని ఎత్తితే "నేను నయీంని" అనే పాము బుసలాంటి మాట ప్రజాసంఘాల కార్యకర్తల కుటుంబ సభ్యులకు అలవాటయిపోయింది. నువ్వు రాజీనామా చేస్తావా? లేదా? నీ భర్తను రాజీనామా చెయ్యమంటవా? లేదా? నీకూతురుతో రాజీనామా చేయిస్తావా? లేదా? అనేది ఈ ఫోన్ల సారాంశంగా ఉంటుంది. రాజీనామా చేయకపోతే వారిని ఎలా చంపుతాడో, ఎలా అత్యాచారం చేస్తాడోననే జగుప్సాకరమైన వర్ణన వినాల్సి వస్తుంది.

రాజ్యం ఒక కళాకారుడని ఎందుకు రాజీనామా చేయమంటున్నట్లు? ప్రజాకళ జీవించడం ఇష్టం లేకనే కదా! ఒక విప్లవ రచయితను ఎందుకు రాజీనామా చేయమంటున్నట్లు? ప్రజలను చైతన్య పరిచే సాహిత్యాన్ని తొక్కిపట్టాలనే కదా! ఒక

మహిళాసంఘ నాయకురాల్ని ఎందుకు రాజీనామా చేయమంటునట్లు? మహిళలు ఆలోచన పరులు కావడం భరించలేకనే కదా! ఒక కులనిర్మూలనా సంఘం నాయకుడిని ఎందుకు రాజీనామా చెయ్యమంటున్నట్లు? దళితులు తలెత్తుకోవడం నచ్చకనే కదా! ఒక హక్కుల నేతను రాజీనామా చెయ్యమంటున్నారంటే ప్రజలకు హక్కుల్లేవని తెగేసి చెప్పడమే కదా! కళలు ఉండని, చైతన్యం ఉండని, ఆలోచనలు ఉండని, ఆత్మగౌరవాలుండని, అస్తిత్వాలుండని, హక్కులు ఉండని ఎటువంటి చీకటిసమాజాన్ని కోరుకుంటున్నట్లు రాజ్యం? తాను కోరుకుంటున్న చీకటి సమాజానికి నల్లదండు ముఠాలు ఒక ముఖ్యమైన సాధనాలవుతాయని అది భ్రమపడుతున్నది.

ఇంత బీభత్సకాండను సృష్టిస్తోన్న నల్లదండు ముఠాతో నాకేం సంబంధం లేదని అది చెప్తున్నప్పటికీ ప్రజలెవ్వరూ నమ్మే స్థితిలో లేరు. ఎందుకంటే ఎంతో స్పష్టంగా ఈ సంబంధాలు, కళ్లులేని న్యాయస్థానాలు కూడా చూడగల్గేంత స్పష్టమైన సాక్ష్యాధారాలతో అనేక సార్లు బయటపడ్డాయి. ప్రత్యేక సైనిక శిక్షణకోసం ఇజ్రాయిల్‌కు విమానంలో పంపిస్తుంటే, అందులోంచి పడిపోయి కత్తుల సమ్మయ్య చచ్చాడు. కత్తుల సమ్మయ్యను రాజ్యం ఇంకెంతగా వాడుకో దల్చుకుందో ఏ ఉద్దేశంతో శిక్షణ ఇప్పించ దల్చుకుందో ఈ క్రూరుడి చావుతో బయటపడింది. జైల్లో ఉండి బెల్లి లలితను హత్య చేయించిన నయీంను జైలునుంచి వెంటనే విడుదల చేయడంలో గల ఉద్దేశం అతన్ని ముఖ్యమైన సాధనంగా వాడుకోవాలనే అనేది స్పష్టం. వరవరరావు, కళ్యాణ్‌రావులను చంపమని వత్తిడి చేస్తున్నాడని పుష్ప భర్త గణేష్ కేసు పెడ్తే ఎఫ్.ఐ.ఆర్‌లో నయీం పేరును పోలీసులు పేర్కొనక పోవడాన్ని బట్టి పోలీసులకు అతని మీద ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతున్నది. ప్రజాకళామండలి రవీంద్రను పోలీసులు కిడ్నాప్ చేస్తే, 'నల్లమల నల్లత్రాచుల' పేరుతో అతన్ని చంపామనే ఫోన్ సమాచారం వచ్చింది. అతన్ని పోలీసులు కిడ్నాప్ చేస్తే, 'త్రాచుల'కెలా తెల్సింది? అనిల్‌కుమార్‌ను కిడ్నాప్ చేసినట్టు ఒంగోల్ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ఫోన్ వచ్చింది. ఒక పుకారు వార్తను పోలీసులెందుకు ప్రచారం చేసినట్టు? మన్నెం ప్రసాద్‌ను హత్య చేసిన హంతకులు అతి నింపాదిగా రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్లారు. పోలీసులు పట్టుకుంటారనే భయం వారికెందుకు లేదు? మన్నెం ప్రసాద్ అంత్యక్రియలకు వెళ్లిన 20 మంది కులనిర్మూలనా పోరాటసమితి కార్యకర్తలను పోలీసులు కస్టడీలోకి తీసుకుని అంత్యక్రియలు పూర్తయిన తర్వాత వదిలేశారు. అంత్యక్రియలకు హాజరుకావొద్దని కోబ్రాలు బెదిరించాయి. బెదిరింపును లెక్కచేయని వారిని పోలీసులు అడ్డుకొని అంత్యక్రియలకు హాజరుకాకుండా చూశారు. ప్రజాసంఘాలకు మావోయిస్టు పార్టీతో సంబంధాలున్నాయనే విషయాన్ని పోలీసులూ, కోబ్రాలు ఒకే రకంగా ప్రచారం చేస్తున్నారు. ఇద్దరి మధ్య ఇంత భావసారూప్యత ఎలా సాధ్యమౌతున్నది.?

ఈ ముఠాలు 'రియల్ ఎస్టేట్' లోకి చొరబడి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నాయి. ఈ లావాదేవీల్లో రాజకీయ నాయకులకూ పోలీసు అధికారులకూ ఈ ముఠాలు అండదండలను అందిస్తున్నాయి. డి.టి నాయక్‌కూ ఈ ముఠాలకు ఉన్న సంబంధం పత్రికాముఖంగా వెలుగులోకి వచ్చింది. ఈ రియల్ ఎస్టేట్ గొడవల్లోనే సమ్మిరెడ్డి చచ్చిన విషయం కూడా తెల్సిందే. పైపైమాటలకు అప్పుడప్పుడూ ఈ ముఠాలను అరికడుతాం అని ప్రభుత్వము పోలీసులూ ఒకవైపు మాట్లాడుతూ మరోవైపు నక్సల్స్ బాధితులే ఇటువంటి హత్యలకు పాల్పడుతున్నారని ఈ క్రూరహత్యలకు ఒక లెజిటమసీని కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. చర్యకు ప్రతి చర్య ఉంటుందన్నాడు ఈ హత్యలగురించి మాట్లాడుతూ డి.జి.పి. ఏ చర్యకైనా ప్రతిచర్య చట్టం పరిధిలోనే ఉండాలనీ, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దనీ చెప్పాల్సిన ఒక పోలీసు అధికారి బహిరంగంగానే హింసను ప్రోత్సహించే మాటలు చెప్తున్నాడు. మేమేమన్నా పాములోల్లమా, పాముల్ని పట్టడానికి? అని కూడా అన్నాడు. అంటే 'కోబ్రాల్ని' పట్టుకోం అని తేల్చి చెప్పాడు. అయినా పెంచి పోషిస్తూ మెడలో వేసుకున్నవాళ్లు ఎలా పట్టుకోగలరూ? ఇక 'ఎవరీనయీం' అని ప్రశ్నించిన మీనా 'అమాయకత్వం' బీభత్సంలో నలిగిపోతున్న రాష్ట్ర ప్రజలకు ఏవగింపును కల్గిస్తోంది. పోలీసులు ఒకవైపు తాము చేయదల్చుకున్న ఘోరాలను ఈ ముఠాలతో చేయిస్తున్నారు. కొన్ని సార్లు తామే చేసి కూడా ఈ ముఠాల పేరును అడ్డం పెట్టుకుంటున్నారు. ఇటీవల అమరవీరుల బంధుమిత్రుల కమిటీ నాయకుడు ఉప్పుక్రిష్ణపై పోలీసులు దాడి చేసి చేతులు విరిగిపోయేలా కొట్టి, కోబ్రాలు దాడిచేశారని బుకాయించారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోన్న ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించడం కోసం రాష్ట్రంలో 47 ప్రజాసంఘాలతో ఒక ఐక్యకార్యాచరణ కమిటీ ఏర్పడింది.ఈ కమిటీ కోరిక మేరకు గౌతం నావల్ఖా నేతృత్వంలో 2005 సెప్టెంబర్‌లో ఒక అఖిలభారత నిజనిర్ధారణ బృందం మహబూబ్‌నగర్, కరీంనగర్, ప్రకాశం జిల్లాల్లో పర్యటించింది. ఈ బృందం తమ నిజనిర్ధారణ అనంతరం రాజ్యమే ఈ నల్లదండు ముఠాలను పెంచి పోషిస్తూ రాష్ట్రంలో ఒక భయానక నిర్బంధ వాతావరణాన్ని నెలకొల్పిందనే తమ నిర్ధారణను ప్రకటించింది. ఈ బృందం పర్యటించకుండా ప్రభుత్వం ఆటంకాలు కల్పించింది. నక్సల్స్ బాధితులం అని చెప్పుకున్న కొందరు వీరి కారును అటకాయించారు. అయితే వీరిని పోలీసులే ఉసిగొల్పారని ఈ బృందం తమ నివేదికలో తెల్పింది.అంతేకాదు ఇలా ఉసికొల్పి తమ ప్రజాస్వామిక కార్యకలాపాలకు విఘాతం కల్గించినందుకు ప్రకాశం జిల్లా ఎస్.పి.పై చర్యలు తీసుకోవాలని తమ నివేదికలో వీరు డిమాండ్ చేశారు.

నిర్బంధానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 26, 2005లో ఈ ఐక్యకార్యాచరణ కమిటీ ఒక సభను జరుపతలపెట్టింది. అయితే ఈ సభను జరిపితే చంపుతామని అన్ని సంఘాల వారికి కోబ్రా బెదిరింపులు పోయాయి. అయినప్పటికీ సభ విజయవంతమైంది.

ఉద్యమాలు ముందుకు తెస్తోన్న ఎన్నో సమస్యలను పరిష్కరించలేని రాజ్యం ఉద్యమాలను నడుపుతున్న వారిపై దాడులూ హత్యలు చేసి భయభ్రాంతుల్ని చేసి ఉద్యమాలను చల్లార్చాలని చూస్తున్నది. భయానకమైన నిర్బంధం ఉద్యమాలను ఒక్కోసారి తాత్కాలికంగా బలహీన పర్చగలదేమోగానీ సమస్యలున్నంత వరకూ ఉద్యమాలు ముందుకు వస్తూనే ఉంటాయి. అణచివేతను ఎదుర్కొన్నకొద్దీ మరింత ఉధృతమవుతూనే ఉంటాయి. ఆంధ్రరాష్ట్ర ఉద్యమాలు ఈ సత్యాన్ని ఎప్పుడో చాటాయి. రాజ్యం చేసే ప్రతి తప్పు, ప్రజాపోరాట చరిత్రలో నమోదు అవుతూనే వుంటుంది. ఆ తప్పులకు అది మూల్యం చెల్లించుకోవడమే రేపటి మహోజ్వల చరిత్ర అవుతుంది. ❑

# జాగృతమవుతున్న ప్రజలను చూసి పాలకవర్గాల్లో చెలరేగుతున్న అశాంతి ఫలితమే 'సల్వాజుడూం'

'జనజాగరణ్ అభియాన్' (జనాన్ని మేల్కొలిపే ప్రచారం), 'సల్వాజుడూం' (శాంతి ప్రచారం) ఇది అర్ధ సం..గా నిరంతరాయంగా వార్తల్లో ఉంటోన్న అంశం. దీన్ని దండకారణ్యంలో 25 ఏళ్లుగా నడుస్తోన్న నక్సలైట్ ఉద్యమంపై స్థానిక ఆదివాసీల తిరుగుబాటుగా దృశ్య, శ్రవణ, పఠనా మాధ్యమాలన్నీ వక్రీకరిస్తోన్నాయి. నిజానికి ఇది జనజాగరణ్ కాదు, దోపిడీకి వ్యతిరేకంగా మేల్కొంటున్న ఆదివాసీలను చూసి ఉలిక్కిపడ్డ పాలక వర్గాలు చేస్తోన్న జన హననం. ఇది శాంతి అభియాన్ కాదు, యుద్ధాలు ఉండని శాంతియుత సమాజం కోసం నడుంకట్టిన ఆదివాసీల జీవితాల్లో నరహంతక పాలకవర్గాలు రేపుతున్న కల్లోలం. ఇది ఆదివాసీల తిరుగుబాటు కాదు. తమ భవిష్యత్తును తాము నిర్మించుకుంటున్న ఆదివాసీలపై పాలకవర్గాలు చేస్తోన్న దుర్మార్గయుద్ధం.

దండకారణ్య ఉద్యమం గురించి కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తరతరాలుగా పాలక వర్గాల దోపిడీకీ, తెగ ఆధిపత్యానికీ గురౌతూ, ఆ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ, గెలుస్తూ, ఓడుతూ వున్నఆదివాసులకు నక్సలైట్ ఉద్యమం ఒక శాస్త్రీయ పోరు మార్గాన్ని చూపింది. ఆ మార్గంలో అంతిమంగా గెలుస్తామనే నమ్మకం వారికేర్పడింది. ఇక అంతే పాతికేళ్లుగా ఆ మార్గంలో దృఢంగా పోరుతూ, తమపై సాగుతున్న ఎన్నోరకాల దోపిడీ, ఆధిపత్యాలను సవాల్ చేస్తున్నారు. బీజరూపంలోనైనా తమదైన రాజ్యాధికారాన్ని స్థాపించుకున్నారు. అలా ఈ మారు మూలన పుట్టి పెరిగిన ఆదివాసీలు భారత విప్లవ ప్రజానీకపు కలల సాఫల్యకులుగా నిలిచారు. దండకారణ్యాన్ని దేశ ప్రజలందరి ముందూ ఒక అనుసరణీయ నమూనాగా నిలిపారు.

ఇందుకే, పాలక వర్గానికి దండకారణ్యం కంట్లో నలుసైంది. దండకారణ్య ఉద్యమాన్ని అణచివేయాల్సిన అవసరం రెండు విధాలుగా ముందుకొచ్చింది దానికి. దండకారణ్యంలో ఉద్యమం వున్నన్నాళ్లూ అది ఇక్కడి సంపదను నిరాటంకంగా దోచుకోలేదు. సామ్రాజ్యవాదులకు దోచిపెట్టనూ లేదు. దళారీ నిరంకుశ పెట్టుబడిదారులూ, సామ్రాజ్యవాదులూ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో అనేక ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. 14 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో టాటా, ఇంతే స్థాయి పెట్టుబడులతో ఎస్సార్, రిలయన్స్, జిందాల్, మిట్టల్ కంపెనీలు ఇక్కడి సంపదను దోచుకోవడానికి ముందుకొస్తున్నాయి. నిక్కో బహుళజాతి కార్పోరేషన్ కాంకేర్ జిల్లా చార్‌గావ్‌లో పనులు ప్రారంభించి సమరశీల ప్రజా నిరసనతో ఆపుకున్నది. అమెరికా టెక్సాస్ విద్యుత్ ఉత్పాదక కార్పోరేషన్ ఛత్తీస్‌గఢ్‌లో రూ. 5,500 కోట్ల పెట్టుబడులతో విద్యుత్ రంగంతో పాటు ఇతర అనేక పరిశ్రమలను తెరవడానికి వస్తున్నది. ఇక్కడి ఉద్యమం వీరి దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను కూడగడుతూ పనులను అడ్డుకుంటున్నది. గతంలో హీరానార్‌లో రోమాల్ట్ స్టీల్ ప్లాంటును అడ్డుకోగా దానిని అనివార్యంగా జగ్‌దల్‌పూర్ పరిసరాల్లోని నగర్నార్‌కు తరలించుకు పోయారు. గత ముప్పయ్ ఏళ్లుగా బైలదిల్లా నుండి ఇనుప ఖనిజాన్ని జపాన్ కారుచౌకగా కొల్లగొట్టడాన్ని ఇక్కడి ఉద్యమం ప్రశ్నిస్తున్నది. ఇలా ఉద్యమం వీరి దోపిడీకి అడ్డుగా ఉన్నది. దళారీ నిరంకుశ పెట్టుబడిదారులూ, సామ్రాజ్యవాదులతో, ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు, కార్యరూపం దాల్చాలంటే ఇక్కడి ఉద్యమాన్ని అణచడం తప్ప మరో మార్గంలేదు. 'సల్వాజుడూం'కు ప్రధానమైన కారణం ఇదే.

ఇక రెండవది, అంత వరకూ రెండు పాయలుగా సాగుతోన్న పీపుల్స్‌వార్, ఎం.సి.సి.ఐలు ఏకమై మావోయిస్టు పార్టీ ఆవిర్భవించడాన్ని పాలకవర్గాలు, తమ భవిష్యత్తుకు మరింత ముప్పు వాటిల్లే చర్యగా సరిగానే అంచనా వేశాయి. ఐక్యపార్టీ నేతృత్వంలో భవిష్యత్ విప్లవ పరిణామాల్ని అవి సరిగ్గానే ఊహించగల్గాయి. అందుకని అవి వామపక్ష తీవ్రవాదమే, ముఖ్యంగా మావోయిస్టు నక్సలిజమే దేశ భద్రతకు ముప్పుగా ఉన్నదని ప్రకటించాయి. తమ భద్రతకు ముప్పుగా ఉన్నదాన్ని దేశ భద్రతకు ముప్పుగా ఉన్నట్టు ప్రచారం చేస్తూ, మునుపెన్నటి కంటే తీవ్రంగా అణచివేత పథకాలను అమలు చేయసాగాయి. సాపేక్షికంగా అభివృద్ధి చెంది, విముక్తి లక్ష్యంతో ముందుకు పోతున్న దండకారణ్యాన్ని గానీ, ఝార్ఖండ్‌ను గానీ చూస్తూ ఉపేక్షిస్తే అవి విముక్తి ప్రాంతాలుగా మారి దేశవ్యాప్త ఉద్యమానికి దన్నుగా నిలుస్తాయని వాటికి స్పష్టంగానే తెల్సు. అందుకనే ఎంత ఖర్చుపెట్టయినా, ఎన్ని బలగాలను మోహరించయినా, ఎంత రక్తపాతాన్ని సృష్టించయినా ఈ ఉద్యమాలను అణచివేయాలని దాని ప్రయత్నం.

దండకారణ్య ఉద్యమానికి ఇటువంటి నిర్బంధం మొదటిది కాదు. గతంలో 1990 లోనూ 1997 లోనూ అది 'జనజాగరణ్' పేరిట తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొనే వుంది, వాటిని ఓడించే వుంది. అయితే ఈసారి సామ్రాజ్యవాదుల సౌజన్యంతో పాలకవర్గాలు మరింత పకడ్బందీగా బహుముఖ దాడిని రూపొందించాయి. గతంలో రెండు 'జనజాగరణ్' లను ముందుండి నడిపించిన మహేంద్రకర్మను ఈసారి దాడికి ప్రత్యక్ష నాయకుడుగా ఎంచుకున్నాయి. మహేంద్రకర్మ బస్తర్ జిల్లాకు చెందిన ఆదివాసీ భూస్వామి. ఇక్కడి ప్రజలు, పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమించడం మొదలు పెట్టాక అతని పెత్తనం సాగక గ్రామాన్ని వదిలి పట్నం బాట పట్టాడు. ప్రస్తుతం ఇతను అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు. సామ్రాజ్యవాదానికి నమ్మిన బంటు. బహిరంగ సభల్లో "సామ్రాజ్యవాదం జిందాబాద్" అని నినాదాలిస్తున్న సిగ్గులేని వాడు. ఇతనికి దాడుల్లో కుడి భుజంగా ఉంటున్నవాడు రాజేంద్ర పాంబోయి. ఇతను కూడా తన పెత్తనం సాగక పట్నం పట్టిన ఆదివాసీ భూస్వామి. ప్రస్తుతం అసెంబ్లీలో ప్రతిపక్ష ఉపనాయకుడు. వీరు 2005 జనవరి నుండే తమ క్రూర దాడికి సన్నాహాలను మొదలుపెట్టారు. అందులో భాగంగా పశ్చిమ బస్తర్‌లోని ఉద్యమ ప్రభావం సాపేక్షికంగా తక్కువగా ఉన్న ప్రాంతంలోని, ఉద్యమం వల్ల దోపిడీ ప్రయోజనాలు దెబ్బతిన్న భూస్వాములనూ, పెత్తందారులనూ రహస్యంగా కలిసి తమకు అనుకూలంగా మార్చుకున్నారు. జూన్ నుంచి వీరి భౌతిక చర్యలు మొదలయ్యాయి. జూన్ 5వ తేదిన పశ్చిమ బస్తర్‌లోని అంబేరి అనే గ్రామంలో వీరి నాయకత్వంలో మొదటి 'జనజాగరణ్' సభ జరిగింది. ఈ సభకు అయిదుగురు సంఘసభ్యులను మోసపూరితంగా రప్పించి పోలీసులకు అప్పగించారు.

జూన్ 5 నుంచీ 18 వరకూ పశ్చిమ బస్తర్‌లోని పార్టీ నిర్మాణాలు లేని, బలహీనంగా ఉన్న ప్రాంతంలో సభలూ

సమావేశాలూ జరుపుతూ, అక్కడి ప్రజానీకాన్ని తమ అదుపులోకి తెచ్చుకున్నారు. ఈ సభల్లో 'జనజాగరణ్' నేతలు ఉద్యమంపై విషం కక్కారు. నక్సలైట్లు తునికాకు కోత పనులను నిలిపివేసి ఆదివాసీల పొట్టలు కొడుతున్నారనీ, నిత్యావసర సరుకుల కోసం నిరుపేద ఆదివాసీలు ఆధారపడే వారాంతపు సంతలను బంద్ పెట్టించారనీ, గోటుల్లను బంద్ పెట్టి ఆదివాసీ సంస్కృతిని విధ్వంసం చేస్తున్నారనీ, రోడ్డుపనులను నడవకుండా చేస్తూ అభివృద్ధిని అడ్డుకోవడమే కాక ప్రజల ఉపాధి అవకాశాలను నీరు కారుస్తున్నారనీ, ఇన్‌ఫార్మర్‌ల నెపంతో ఆదివాసీలను విచ్చలవిడిగా హత్యలు చేస్తున్నారనే అబద్ధపు, అసంబద్ధపు ఆరోపణలు చేశారు. తునికాకు కోతకు ప్రతిఫలంగా అతి తక్కువ కూలీ యిచ్చి ఆదివాసీల శ్రమను తర తరాలుగా దోచుకున్నాయి పాలకవర్గాలు. ఆ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతం చేశారు నక్సలైట్లు. ఆ చైతన్యంతో పోరాడి తమ కూలీరేటును పెంచుకున్నారు ఆదివాసీలు. ఈ పోరాటం వల్ల నక్సలైట్ల ప్రాబల్యం పెరుగుతున్నదని ప్రభుత్వమే అనేక సార్లు తునికాకు కోతను నిలిపివేసింది. ఇక్కడ నక్సలైట్లు అడ్డుకుంటున్నది తునికాకు కోతను కాదు. అందులోని దోపిడిని మాత్రమే. కాగా, ఆదివాసుల పొట్టలు కొడుతున్నది ప్రభుత్వమే.

వారాంతపు సంతలను నక్సలైట్లు బంద్ పెట్టించారనేది కూడా ఇటువంటి అబద్ధపు ఆరోపణే. ప్రజలను ఇబ్బందులకు గురి చేయడంలో భాగంగా అనేక సార్లు పోలీసులు నిలిపివేస్తే పార్టీ నాయకత్వంలో ప్రజలు రోడ్ల మీదికెక్కి వారాంతపు సంతలను తెరవాలని డిమాండ్ చేసిన అనేక సంఘటనలు చరిత్ర నుండి తుడిచేస్తే పోయేవి కాదు.

ఇక గోటుల్ల మూసివేతకు సంబంధించి మరో అసంబద్ధపు ఆరోపణ. గోటుల్ అనేది ప్రజల రాజకీయ, సాంస్కృతిక కేంద్రం. ఈ గోటుల్లను ఎక్కడా బంద్ చేయించలేదు. అయితే ఉత్తర బస్తర్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ గోటుల్లలో యువతీ, యువకుల మధ్య లైంగిక సంబంధాలు బహిరంగంగా జరుగుతాయి. మారుతున్న సమాజంలో ఈ సంబంధాలు మహిళలకు అవమానకరంగానూ, పీడాకరంగానూ మారాయి. కనుక ఈ సంబంధాలు వద్దంటూ వేలాది మహిళలు ఉద్యమిస్తున్నారు. ఫలితంగా ఈ సంబంధాలు నిలిచి పోవడం మొదలైంది. ఇదొక మంచి పరిణామం. మహిళలు ఎంతగానో ఊరట పొందుతున్న విషయం. మరి నక్సలైట్లు విధ్వంసం చేసింది ఎటువంటి సంస్కృతిని?

నక్సలైట్లు రోడ్లను అడ్డుకుంటున్నారనేది మరో ప్రచారం, దండకారణ్యానికి మాత్రమే పరిమితమైనది కాదు. ఇక్కడ రోడ్లువేసేది ఆదివాసీల అభివృద్ధి కోసం కాదు, ఇక్కడి సంపదను సునాయాసంగా తరలించుకుపోయి దండకారణ్యాన్ని డొల్లగా మార్చడం కోసమే! ఇటువంటి 'అభివృద్ధి'ని అడ్డుకుంటూ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఎన్నో అభివృద్ధి పనులను ఇక్కడ చేపడుతున్నది నక్సలైట్ ఉద్యమమే.

ఇన్ఫార్మర్ల పేరుతో ప్రజలను చంపుతున్నారనే ప్రచారం కూడా పార్టీపై దేశవ్యాప్తంగా పాలక వర్గాలు చేస్తున్నదే. ఉద్యమానికి ఆటంకంగా నిలిచేవారిని కొందరిని అనివార్యంగా చంపాల్సి వస్తుంది. ఇవి విచ్చలవిడి హత్యలు కావు. ఎన్నో హెచ్చరికలు చేసినా మారని ద్రోహులను అంతిమంగా, అనివార్యంగా చంపాల్సి వస్తుంది. నిజానికి ఈ హత్యల పాపం పాలక వర్గాలదే. ఎందుకంటే, ప్రజలను ఇన్ఫార్మర్లుగా తయారు చేస్తున్నది అవే కనుక. వాస్తవాలిలా ఉండగా, వాస్తవాలు పట్టించుకోదల్చని పత్రికలు నక్సలైట్లతో విసిగి వేసారిన జనమంతా వారికి వ్యతిరేకంగా చైతన్యవంతమౌతున్నారు అని ఈ సభల గురించి రాశాయి.

తమకు లొంగిపోయిన ప్రజలను కూడా కలుపుకొని 'సల్వాజుడూం' గూండాలూ, పోలీసులూ 'సల్వాజుడూం'కు లొంగని గ్రామాలపై భౌతికదాడులను మొదలుపెట్టారు. జూన్ 18న పశ్చిమ బస్తర్ లోని తాడిమేండ్రిలో కనపడ్డ వాళ్ళనల్లా గొడ్డళ్లతో నరకడం, బాణాలను వేయడం, కత్తులతో పొడవడం మొదలుపెట్టారు. దీన్ని ప్రజలు, మిలీషియా స్థానిక దళాలు కలిసి తిప్పికొట్టారు. జూన్ 19న ఇదే డివిజన్‌లోని ఉద్యమం బలంగా ఉన్న కోత్రంపాడు గ్రామంపై దాదాపు వెయ్యిమంది దాడిచేసారు. ఈ దాడిని కూడా ప్రజలూ, మిలీషియా వీరోచితంగా తిప్పికొట్టారు. ఈ ప్రతిఘటనలో ముగ్గురు గూండాలు చచ్చారు. ఆరుగురు గాయపడ్డారు. ప్రజలు 12మందిని బందీలుగా పట్టుకున్నారు. ఆ తర్వాత 15గ్రామాల(దాదాపు 6 వేలమంది) ప్రజలతో ప్రజాకోర్టు నిర్వహించి బందీలుగా పట్టుకున్న వారిలో ఒకరిని చంపి, మిగితావాళ్లను తప్పు ఒప్పించి వదిలేసారు. అయితే ఈ సంఘటనను పత్రికలు వక్రీకరించి రాశాయి. పదిమంది ఆదివాసీలను నక్సలైట్లు చంపేశారనీ, అనేకమందిని బందీలుగా పట్టుకున్నారనీ పతాక శీర్షికలుగా రాశాయి. అంతేగాక, అభియాన్‌ను నడపడానికి 'జనజాగరణ్' నేతలకు పోలీసు, అర్ధసైనిక బలగాల రక్షణ అవసరమని సంపాదకీయాలూ, వ్యాఖ్యానాలూ చేశాయి.

ఇక్కడ, ఛత్తీస్‌గఢ్‌లో నెలకొనివున్న అప్రజాస్వామిక వాతావరణం గురించి కొంచెం చెప్పుకోవాలి. 'సల్వాజుడూం'కు ప్రత్యక్షంగా నాయకత్వం వహిస్తున్నది ప్రతిపక్ష నేతలు. అంటేనే ఇక్కడి బి.జె.పి. ప్రభుత్వమూ కాంగ్రెస్ ప్రతిపక్షమూ ఏకమయ్యాయని అర్థమవుతుంది. కాంగ్రెస్ పార్టీ 'సల్వాజుడూం'లో చురుకైన పాత్ర వహిస్తున్నదంటే కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లోనే ఇది నడుస్తోందని కూడా అర్థమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ, పాలక, ప్రతిపక్షాలూ, ఏకమై ఎక్కడా చిన్న వ్యతిరేక స్వరం కూడా రాకుండా తొక్కిపడుతున్నాయి. పత్రికలన్నింటినీ తమ గుప్పిట్లో పెట్టుకొని తమకు అనుకూలంగా రాయించు కుంటున్నాయి. బూర్జువా పత్రికలు పెట్టుబడిదారీ విషపుత్రికలుగా పాలక వర్గాలకు ఎంతగా దాస్యం చేస్తాయో ఇక్కడి పత్రికలు నిరూపిస్తున్నాయి. అంతేకాదు పాలకవర్గాలు పత్రికలనూ, బూర్జువా మేధావులనూ గుప్పిట పెట్టుకొని చరిత్రను ఎంతగా వక్రీకరిస్తాయో కూడా ఈ నడుస్తోన్న చరిత్ర ద్వారా మరింతగా అర్థం చేసుకోవచ్చు.

కోత్రంపాడు సంఘటనను సాకుగా చూపి ప్రభుత్వం సి.ఆర్.పి.ఎఫ్‌ను మోహరించింది. గెరిల్లా యుద్ధ శిక్షణ పొందిన బెటాలియన్‌ను పంపమని కేంద్రాన్ని కోరగా, అది వెంటనే జూలై మొదటి వారానికల్లా నాగా ఆర్మ్‌డ్ పోలీస్‌కు చెందిన ఒక బెటాలియన్‌ను పంపింది. పొద్దున లేస్తే అసెంబ్లీ, పార్లమెంటుల్లో రకరకాల ఆరోపణలతో జుట్లు పట్టుకొని కొట్లాడుకునే విపక్ష పార్టీలుగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉద్యమాలను అణచడంలో ఎంతటి సమైక్యత వున్నదో అర్థం చేస్కోవచ్చు. ఈ బలగాలను సమన్వయం చేయడానికి ఇద్దరు ఎస్.పి స్థాయి అధికారులనూ, ముగ్గురు డి.ఎస్.పి.లు, పదిమంది ఇన్‌స్పెక్టర్లు, పదిమంది ఎస్.ఐలు ఇంకా ఎ.ఎస్.ఐలను ప్రత్యేకంగా నియమించారు. ఎస్.ఐ.బిని కూడా ఏర్పాటు చేశారు. ఇక ఈ

బలగాలన్నీ కలిసి, ఉద్యమం బలంగా ఉన్న గ్రామాలపై అకస్మాత్తుగా దాడిచేసి కనబడ్డ వాళ్లను విచక్షణా రహితంగా కాల్చుతూ, మహిళలపై అత్యాచారాలు చేస్తూ, ఇండ్లను తగులబెడ్తూ, గొడ్డూ, గోదా, కోళ్ళూ, ధాన్యం అన్నింటినీ సర్వనాశనం చేస్తూ బీభత్సకాండను సృష్టిస్తున్నాయి. పోలీస్, సి.ఆర్.పి.ఎఫ్, నాగాలు, గూండాలు, కొందరు లొంగిన ప్రజలూ అందరూ కలిసి ఒక గ్రామంపై వెయ్యి మందికి తగ్గని సంఖ్యతో చేసే ఈ మూకుమ్మడి దాడి విదేశీ దురాక్రమణను తలపించే రీతిలో ఉంటున్నది. సంఘ సభ్యులను ప్రధాన లక్ష్యంగా చేసుకొని అత్యంత క్రూరంగా ఊచకోతకు పాల్పడుతున్నారు.

వీరు మనికిల్ గ్రామంలో గ్రామ పార్టీ కార్యదర్శి కా. కోవాల్‌ను పట్టుకొని కాల్చిచంపి, గుండె దగర నరికి గుండె, కార్జాలు అత్యంత పాశవికంగా బయటకు తీశారు. మూకవెల్లి గ్రామంపై దాడిచేసి, పొలంలో ఉన్న వెడింజమల్లి, నంగి అనే మహిళలపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి హత్యచేసారు. వీరిలో నంగి నిండు గర్భవతి. పోలీసులు దగ్గిరినుండి కాల్చడంతో ఆమె కడుపులోని పిండం ఎగిరి కింద పడింది. కర్రిమర్కలో ఒకే కుటుంబానికి చెందిన నల్గురిని (భార్యా, భర్తా, ఇద్దరు పిల్లలు) చంపి, ప్రజలను భయభ్రాంతులను చేశారు. పుంబాడ్ అనే గ్రామంలో పొట్టంచేరి అనే ముసలిరైతును మూడు ముక్కలుగా నరికి వేసారు. పద్దేడ్ అనే గ్రామంలో స్థానిక చేతన నాట్య మంచ్‌లో పనిచేస్తున్న కా. పుల్లాల్ తండ్రి మాగుడును హత్యచేసి అదే గ్రామ సంత గద్దెలకు వేలాడదీశారు. తక్కిన దేహాన్ని మాయం చేశారు. హరియల్ అనే గ్రామంలో పదిమందిని వరుసగా నిలబెట్టి సామూహికంగా హత్యచేశారు. కర్రిమర్కలో కె.ఎ.ఎం.ఎస్ కమిటీ సభ్యురాలైన మాడవి సరితపై నాగా పోలీసులు అత్యాచారం చేసి స్పృహ కోల్పోయిన ఆమెను తీసుకుపోయి పోలీస్ స్టేషన్లో బంధించారు. ఇవి ప్రభుత్వ పాశవికతకు అతికొద్ది ఉదాహరణలు మాత్రమే. ఇలా మొత్తంగా 100 మందికి పైగా చంపేశారు. 50 మంది మహిళలపైనా అత్యాచారం చేశారు. అనేక మంది స్త్రీ పురుషులను ఎత్తుకుపోయారు. అలా ఎత్తుకుపోయిన అనేకమంది ఆచూకీ ఇప్పటికీ తెలియదు. దాదాపు 400 మందిని జైళ్ళల్లో పెట్టారు. ఈ గూండాలు కొంత మంది టీచర్లను కూడా హత్యచేశారు. ఈ హత్యలు నక్సలైట్లే చేసినట్టుగా పత్రికల్లో రాయించారు.

ఈ దాడుల్లో చేస్తున్న ఆస్తి నష్టం అంతా యింతా కాదు. 70కి పైగా గ్రామాల్లో 1500 లకు పైగా ఇండ్లను తగుల బెట్టారు. చేతి కొచ్చిన పంటలను తగులబెట్టారు. పశువుల్ని, మేకల్ని చంపి తిన్నారు. ఆహార పదార్థాలను నాశనం చేశారు, వస్తువుల్ని ధ్వంసం చేశారు, దోచుకున్నారు. ఇట్లా ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ కొందరిని లొంగదీసుకున్నారు. రకరకాల పుకార్లను పుట్టించి మరి కొందరిని లొంగతీసుకున్నారు. లొంగిపోయిన వారిని గ్రామాల నుండి తరలించి 'సహాయ శిబిరాల్లో' పెడుతున్నారు. ఈ సహాయ శిబిరాలను నిజానికి చిత్రహింసల ఛాంబర్లు అని చెప్పుకోవాలి. ఇందులోని వారిని చిత్రహింసలు పెడుతున్నారు. కొందరిని చంపుతున్నారు. కొందరు సంఘసభ్యులు లొంగిపోయి ఈ శిబిరాల్లో ఉంటున్నప్పటికీ వారు గతంలో చురుగ్గా పనిచేసి వుంటే వారిని గుట్టుచప్పుడు కాకుండా చంపి ఇంద్రావతి నదిలో పడేస్తున్నారు. ఎందరో యువతులు వీటిలో అత్యాచారాలకు గురౌతూ గర్భవతులై ఈ మృగాల అమానుషత్వానికి నిదర్శనంగా బతుకులీడుస్తున్నారు. సంఘ నాయకత్వాన్ని చంపాలని లొంగిన ప్రజలను నిర్బంధిస్తున్నారు. లొంగిన యువతను 'గ్రామ సురక్షా సమితులు'గా ఏర్పర్చి వారందరికీ సైనిక శిక్షణను ఇచ్చి స్పెషల్ పోలీస్ ఆఫీసర్లు(ఎస్.పి.ఓ)గా వీరికి పేరుపెట్టి రూ. 500నుంచి రూ. 1500ల వరకూ జీతాలు ఇస్తూ దమనకాండలో భాగం చేస్తున్నారు. ఇప్పటికి 700మందిని పైగా ఎస్.పి.ఓలుగా మార్చారు.

మధ్యయుగాలను తలపింప చేసే ఈ హింసాకాండ ప్రసార మాధ్యమాల్లో చోటు చేసుకోకుండా తొక్కిపడుతున్న ప్రభుత్వం, ఇక్కడ ఏం జరుగుతున్నదో తెల్సుకుందామని గౌతంనావల్ఖ ఆధ్వర్యంలో ఒక నిజనిర్ధారణ బృందం వస్తే, ఆ బృందాన్ని ఇక్కడ పర్యటించనీయకుండా అడ్డుకున్నది. ఈ నిర్బంధకాండను ఒక నమూనాగా మార్చి దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని అణచిపెట్టాలని పాలక వర్గాలు కలలు కంటున్నాయి.

అయితే ఉద్యమం బలహీనంగా ఉన్నచోట, ఉద్యమ ప్రభావం లేనిచోట ప్రజలు 'సల్వాజుడూం' బీభత్సకాండకు భయపడీ పుకార్లను నమ్మి లొంగిపోయినప్పటికీ, ఉద్యమ చైతన్యాన్ని పొందివున్న ప్రజలు మాత్రం ఈ మారణకాండను వీరోచితంగా ప్రతిఘటిస్తున్నారు. కొన్ని గ్రామాలు శత్రువుకు లొంగలేదు. అటువంటి గ్రామాలకు పెదకోర్మా అనే గ్రామం ఒక ఉదాహరణ. ఈ గ్రామంపై గూండాలు ఇప్పటికి ఇరవై సార్లు దాడి చేశారు. అయినా ప్రజలు వీరోచితంగా ప్రతిఘటిస్తున్నారు. గ్రామాలలో ఉండలేని పరిస్థితుల్లో పిల్లా జెల్లలతో అడవుల్లో గెరిల్లా జీవితం గడుపుతున్నారు. అనేక గ్రామాల ప్రజలు గ్రామాలను ఖాళీ చేసి రహస్యంగా అడవిలో గుట్టల అంచుల్లో ఇండ్లు కట్టుకొని కొత్తగా గ్రామాలను ఏర్పరచుకుంటున్నారు. ఈ గ్రామాలను శత్రువునుంచి కాపాడుకోవడానికి ప్రతి ఇల్లూ, ప్రతి వాడా శత్రువుకు మృత్యు కుహరంగా మార్చాలనే దానితో బూబీట్రాప్స్ అమర్చుతున్నారు. మిలీషియా, పి.ఎల్.జి.ఎ రక్షణలో తమ పనులను చేసుకుంటున్నారు. పంటలను కోసుకుంటున్నారు. ఇలా తమల్ని తమ ఆస్తులనూ రక్షించుకుంటునే పి.ఎల్.జి.ఏతో కలిసి 'సల్వాజుడూం' గూండాలపై మెరుపు దాడులు చేస్తున్నారు. ఇట్లా యిప్పటికి ప్రజల చేతుల్లో 60కి పైగా గూండాలు ఖతమయ్యారు. కొందరు పోలీసులతో పాటు ఒక నాగా పోలీసు చచ్చాడు. వివిధ ఆంబుష్‌ల్లో కొందరు పోలీసులు గాయపడ్డారు. ఇద్దరు నాగాలు కూడా గాయపడ్డారు. పి.ఎల్.జి.ఎ కొన్ని ఆయుధాల్ని స్వాధీనం చేసుకుంది. కొన్ని వందల మందిని బందీలుగా పట్టుకొని తప్పు ఒప్పించి వదిలేస్తున్నారు. అనేక మంది యువతీ, యువకులు మరింత తెగింపుతో పి.ఎల్.జి.ఏలో భర్తీ అవుతున్నారు. మరింతగా తెగించి యుద్ధం చేయడం ద్వారానే గత 25 ఏళ్లుగా తాము సాధించుకున్న విజయాలను నిలబెట్టుకోగలమనీ, తమల్ని తాము కాపాడుకోగలమనీ గ్రహించి పోరాడుతున్నారు. ప్రజలు అజేయులనీ, చరిత్ర గమనం ముందుకే వుంటుందనీ నిరూపిస్తున్నారు.

ఇంతటి తీవ్ర నిర్బంధ కాండను ఎదుర్కొంటూ కూడు, గుడ్డా, నీడలతో పాటు విలువైన ప్రాణాల్ని కూడా కోల్పోతున్నా సహితం, ఉద్యమాన్ని దృఢంగా అంటిపెట్టుకుంటూ, ఉద్యమాన్ని కాపాడుకుంటూ ప్రతిఘటిస్తోన్న బస్తర్ విప్లవ ప్రజానీకానికి అన్ని రకాలుగా మద్దతునిద్దాం. ప్రభుత్వ పాశవిక దాడిని ఓడిద్దాం. భారత విప్లవాన్ని మరింతగా పురోగమింప చేద్దాం. ❑

# కార్మిక వర్గం నిజమైన కార్మికవర్గ

మార్క్సిజం కార్మికులకు ప్రకాశవంతమైన మార్గం చూపించింది. మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం మరింత ముందుకు వెళ్లి, కార్మికవర్గ నియంతృత్వం కింద విప్లవాన్ని కొనసాగించేందుకు మరింత అనుభవాన్ని అందించింది. అయితే, ప్రపంచవ్యాప్తంగా రివిజనిస్టులు కార్మికవర్గానికి ద్రోహం చేస్తూనే ఉన్నారు. ఈ ద్రోహాలతో కార్మికులను సంస్కరణ, ఆర్థికవాదాలలోకి దిగజార్చారు. పెట్టుబడి భారీ దాడులకు బలిపశువులను చేస్తున్నారు.

ఈ ప్రపంచీకరణ కాలంలో, ముఖ్యంగా 2001 సెప్టెంబరు 11 నాటి నుంచీ కార్మిక వర్గం మీద పెట్టుబడి దాడి రెండో ప్రపంచ యుద్ధం తరువాత కనీ వినీ ఎరుగని రీతిలో సాగుతున్నది. కార్మికులు తమ హక్కుల కోసం వీరోచిత పోరాటాలు చేస్తున్నప్పటికీ కార్మిక సంఘాల నిరంతర విద్రోహాల వల్ల ఈ పోరాటాలు నీరుకారిపోతున్నాయి. కార్మికుల పరిస్థితులు మరింతగా క్షీణిస్తున్నాయి. ఇంతకాలం వెనకబడిన దేశాలలో కార్మికులను వెంటాడిన ఆకలి, పేదరికం ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వెంటాడుతున్నాయి. వేతనాలలో కోతలు, లేబర్ కాజువలీకరణ, పెరిగిన పని గంటలు, సామాజిక సంక్షేమంలోనూ పించను పథకాలలోనూ కోతలు, ఉద్యోగ, కార్మిక హక్కుల తొలగింపులు, మొదలయినవి ప్రపంచం మొత్తం మీద ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇదంతా బడా పెట్టుబడి ప్రయోజనం కోసమే. దీనికి తోడుగా, బూర్జువా వర్గపు ఫాసిస్టు కోరలు అన్ని దేశాలలోనూ వెల్లడవుతున్నాయి. బూర్జువా ప్రజాస్వామ్యం ముసుగు తొలగిపోతున్నది.

రానున్న కాలంలో సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం కార్మిక వర్గం మీద మరిన్ని పెద్ద దాడులు చేస్తుంది. బూర్జువా/రివిజనిస్టు సంఘతత్వం నుంచి బయటపడకపోతే పెట్టుబడికి వ్యతిరేకంగా యుద్ధాలు విజయవంతం కావు.

ఈ ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికవర్గ పిలుపు ఈ విధంగా ఉండవచ్చు - 'బడా పెట్టుబడి దాడిని ప్రతిఘటించండి', 'విద్రోహుల నుంచీ కార్మికవర్గ ఉద్యమాన్ని విడిపించండి', 'ప్రజల సంపూర్ణ విముక్తి కోసం ఇతర పీడిత సెక్షన్‌లన్నింటితోనూ ఏకం కండి'.

అయితే ఈ నినాదాలతో పని చెయ్యాలంటే అంతర్జాతీయ పరిస్థితి చట్రంలో కార్మికవర్గం ప్రస్తుతం ఉన్న స్థితిని గురించి తెలుసుకోవాలి. యావత్తు కార్మికవర్గమూ ముఖ్యంగా దాని అగ్రగామీ ఇది తీసుకువస్తున్న సవాళ్లను అర్థం చేసుకోవాలి.

## కార్మికవర్గం మీద ద్రవ్య పెట్టుబడి దాడి

2004 సంవత్సరంలో పెరుగుదల రేటు ఎక్కువగా ఉన్నదన్నారు. కానీ నిజానికి నిరుద్యోగం ఆకాశాన్నంటుతున్నది. గత సంవత్సరం మార్చి నెలలో జర్మనీలో తొంభై వేల ఉద్యోగాలు పోయాయి. దీంతో నిరుద్యోగ రేటు యాభై లక్షలకు చేరుకుంది. అనధికార లెక్కల ప్రకారం ఇది అరవై లక్షలు. అంటే, కార్మిక శక్తిలో 12 శాతం. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో హిట్లర్‌ను అధికారంలోకి తీసుకువచ్చిన మహా మాంద్యం తరువాత మళ్లీ ఇప్పుడే ఇంతటి పరిస్థితి వచ్చింది. ఫ్రాన్స్‌లో కూడా ఇదే పరిస్థితి ఉన్నది. అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాలలో పరిస్థితి దీనికి భిన్నంగా లేదు.

గతంలో సోవియట్ బ్లాక్‌లో ఉన్న సామ్రాజ్యవాద దేశాలలో పరిస్థితి అత్యంత ఘోరంగా ఉంది. రష్యాలో పేదరికం 1990లో రెండు శాతం ఉంటే, 1998లో నలభై శాతానికి పెరిగింది. వేళ్ల మీద లెక్కబెట్టగలిగిన కొందరు మాత్రం కోట్లకు కోట్ల రూపాయలు డబ్బులు సంపాదించుకున్నారు. జీవిత కాలం బాగా పడిపోయింది. ఈ హీనమైన పరిస్థితులలో పుతిన్ తీసుకువచ్చిన సంస్కరణలు ఇప్పటికే ఆకలితో అల్లల్లాడుతున్న ప్రజలను మరింత పేదరికంలోకి నెడతాయి. 2005 జనవరి నెలలో పించనుదారులకు, మిలిటరీకి పోలీసులకూ సమస్త రాయితీలూ తొలగించాలని చూసింది ప్రభుత్వం. ఉచిత ప్రభుత్వ రవాణా ఉచిత మందుల సౌకర్యాన్నీ తీసివేసింది. విద్యుత్తు, గ్యాస్ మొదలయిన వాటికి చెల్లింపులు తగ్గించింది. వేతన చెల్లింపులను నామమాత్రంగా పెంచింది. ఆరోగ్యం, విద్య, ఇళ్ల నిర్మాణం రంగాలలో మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని చూస్తున్నది. దేశవ్యాప్తంగా భారీ మిలిటెంటు ప్రదర్శనలు జరగడంతో ఈ చర్యలను పాక్షికంగా వెనక్కి తీసుకున్నది.

చైనాలో 3,300 ప్రభుత్వ రంగ యూనిట్లు మూసివెయ్యడంతో 62 లక్షల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. ఇటీవల, ప్రాథమిక సౌకర్యాలకు సంబంధించిన నాలుగు కీలక రంగాలలో ప్రైవేటు పెట్టుబడిని ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అవి - విద్యుత్తు, టెలికాం, రైలు, పౌర విమానయానం. దీని అర్థం ఏమంటే మరి కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు పోతాయి. వారానికి ముప్ఫై పని గంటలుగా ఉన్నదానిని పెంచాలన్న ఫ్రాన్స్ ప్రభుత్వ ప్రయత్నానికి వ్యతిరేకంగా భారీ ప్రదర్శనలు కుదిపివేసాయి.

# సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలి

కార్మిక వ్యతిరేక చట్టానికి సంబంధించి అమెరికా మార్గం వేస్తోంది. ప్రభుత్వ రంగంలో సుమారు నలభై శాతం మంది కార్మికులకు మౌలిక సమిష్టి బేరసార హక్కులు లేవు. ఇరవై లక్షలకు పైగా ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగులు ఫెడరల్ లేబర్ రిలేషన్స్ ఆక్ట్, 1978 కిందకి వస్తారు. ఈ చట్టం ప్రకారం సమ్మెలు నిషేధం. పనిగంటలు, వేతనాలు, ఆర్థిక ప్రయోజనాలను సమిష్టిగా అడగడం నిషేధం. యాజమాన్యానికి విస్తారంగా హక్కులు ఇస్తుంది. కార్మిక సంఘాల హక్కుల మీద చట్టబద్ధ ఆంక్షల వల్ల 320 లక్షల మంది కార్మికులు సమిష్టిగా బేరసారాలు ఆడుకోవడాన్ని నిషేధించారు. ఇక ప్రైవేటు కంపెనీలు కార్మిక సంఘాల కార్యకర్తలను వేధిస్తూనే ఉన్నాయి. సంఘాలు పెట్టుకునే అన్ని ప్రయత్నాలనూ నిరుత్సాహ పరుస్తున్నారు. దీనికి తోడుగా, ఉత్పత్తి స్థాయిలో ప్రతిష్టంభనకు గురి అవుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గుత్తగా విపరీత లాభాలు సంపాదించాలన్న ప్రయత్నంలో కార్మిక ఉద్యోగాలు తీసివేసి భారీ ఎత్తున గుమాస్తా ఉద్యోగాలు తయారు చేస్తున్నాయి. కార్మికవర్గ పొందికలో మరో ముఖ్యమైన మార్పు ఏమంటే, శాశ్వత ఉపాధి స్థితి నుంచీ తాత్కాలిక/పాక్షిక/వెసులుబాటు ఉపాధికి ఇంకా ఇంకా మారుతున్నది. భారీ ఉత్పత్తి చేసే పాత ఫోర్డిస్టు నమూనా నుంచీ తక్కువ ఉత్పత్తికి, లేదా జస్ట్ ఇన్ టైం (జెఐటి) పద్ధతికి మారడంతో ఇది ముడిపడి ఉంది. ఈ కొత్త పద్ధతి ఏమంటే, మార్కెట్‌కు సరిగ్గా అవసరమైనంతగానూ అంత గుణంతోనూ ఆ నిర్దిష్టతతోనూ ఉత్పత్తి చెయ్యడం, సరఫరా చెయ్యడం. లేదా చాలా తక్కువ సమయంలో తయారు చెయ్యమని అడగడం. అత్యంత వేగవంతమైన రవాణానూ కమ్యూనికేషన్‌లనూ కంప్యూటరీకరించిన ఎక్కౌంటింగునూ ఇది డిమాండ్ చేస్తుంది. డిమాండ్‌కూ సప్లైకూ లంకె కుదుర్చుతుంది. దీని వల్ల తయారయిన వస్తువులను పెద్ద ఎత్తున దాచి పెట్టవలసిన అవసరం ఉండదు. కార్మికులను ఎటువంటి ఆంక్షలూ లేకుండా నియమించుకోవడం, తీసివెయ్యడం, లేదా అతి స్థాయిలో క్యాజువలీకరణను ఎక్కువగా చెయ్యడం వంటి చర్యలతోనే ఇది సాధ్యమవుతుంది. ఇంటర్నెట్ రావడంతో కార్మికులతో ఇళ్ల నుంచే పనులు చేయించుకుంటున్నారు. జెఐటి కాకుండా, వేతన బిల్లును తగ్గించడం కోసం, సంఘటితీకరణ చెందిన కార్మిక శక్తితో వ్యవహరించకుండా ఉండేందుకూ ఉపాధిలో ప్రమాణం లేకుండా చేస్తున్నారు. ఇది వేర్వేరు రూపాలు తీసుకుంటుంది. అమెరికాలో దీనిని సాధారణ మాటల్లో, 'బ్రెజీలీకరణ' అంటారు. అంటే, బ్రెజిల్‌లో ప్రారంభించిన కార్మిక విధానాలను అనుసరించడం. ఐరోపా దేశాలలో తాత్కాలిక కాంట్రాక్ట్ కింద ఉద్యోగులు 1985 - 1998 మధ్య కాలంలో యాభై శాతంగా పెరిగారంటే, ఇటువంటి అలవాటులు అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాలలో ఎంత వేగంగా వ్యాపిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. నూతన ఆర్థిక విధానంలో కొట్టొచ్చేట్టుగా కనిపించే మరో ముఖ్యమైన పరిణామం ఏమంటే, నలభై గంటల పని వారం లేకుండా పోవడం. మరే ఇతర పారిశ్రామిక దేశంలో కంటే అమెరికాలో కార్మికులు ఎక్కువ గంటలు పని చేస్తారు. నిజానికి గంటలవారీ చెల్లింపు తగ్గింది. ఉద్యోగాలు చాలా వరకూ కాజువల్‌వే ఉన్నాయి. అందువల్ల చాలా మంది రెండు ఉద్యోగాలు చెయ్యవలసి వస్తున్నది. రెండు సంవత్సరాల క్రితం ఒక ఉద్యోగం నుంచే వచ్చే ఆదాయం ఇప్పుడు రెండు చేస్తే కానీ రావడం లేదు. పైగా అమెరికాలో ఇరవై లక్షల మంది ఖైదీలను (ప్రపంచంలో అతి పెద్ద సంఖ్య) ఆధునిక బానిస శ్రమకు వాడుకుంటున్నారు. మైక్రోసాఫ్ట్ వంటి బడా బహుళజాతి కంపెనీలు వాడుకునే ఈ శ్రమకు దాదాపుగా చెల్లింపు ఏమీ ఉండదు.

కార్మికవర్గ పొందికలో మరో ముఖ్యమైన పరిణామం ఏమంటే, మహిళలు పెరగడం. తక్కువ నైపుణ్యం ఉన్న ఉద్యోగాలను విధేయంగా ఉండి తక్కువ ధరకు లభించే శ్రమశక్తికి, అంటే మహిళలకు ఇవ్వడం. దాదాపుగా అన్ని దేశాలలో పరిశ్రమల్లో, వ్యవసాయంలో, గని పనిలో, సేవా రంగాలలో చాలా కాలంగా ఈ పద్ధతి కొనసాగుతున్నది. ఉదాహరణకు ఐరోపా దేశాలలో 1960 - 1990 మధ్య కాలంలో శ్రమశక్తిలో భాగమయిన 290 లక్షల మంది నూతన కార్మికులలో 200 లక్షల మంది మహిళలు.

ఉద్యోగాలను తూర్పు ఐరోపా, భారతదేశం, ఇతర వెనుకబడ్డ దేశాలకు పంపడానికి ఉన్నత సాంకేతికత, ఇంటర్నెట్‌లు పెద్ద ఎత్తున వాడుతున్నారు. బీ.పీ.ఓ వ్యాపారం ఎక్కువ అవుతున్నది. నేషనల్ రైల్ ఎంక్వైరీ సర్వీస్ నైరుతి ప్రాంతంలో బెంగుళూరుకు మారవచ్చునని గార్డియన్ పత్రిక బయటపెట్టింది. రెండు రోజుల తరువాత, బ్రిటన్‌లో 4,000 కస్టమర్ సర్వీస్ ఉద్యోగాలను తగ్గించి వాటిని ఆసియాకు మారుస్తున్నానని హెచ్‌ఎస్‌బీసీ (హాంగ్‌కాంగ్ షాంఘై బ్యాంకింగ్ కార్పొరేషన్) ప్రకటించింది. బీటీ, బ్రిటన్ ఎయిర్‌వేస్, లాయిడ్స్ టీఎస్‌బీ (ఇతర అనేక సంస్థలు) ఇప్పటికే తమ కాల్ సెంటర్లను భారతదేశానికి మారుస్తున్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో బ్రిటన్ ఆర్థిక, భీమా పరిశ్రమల నుంచీ కనీసం ముప్పై వేల ఎగ్జిక్యూటివ్ పదవులు భారతదేశానికి బదిలీ కావచ్చునని ఒక అంచనా. అమెరికాలో 2015 సంవత్సరం లోపు 33 లక్షల గుమాస్తా ఉద్యోగాలు తగ్గుతాయని, ఇవి వెనుకబడ్డ దేశాలకు వెళతాయనీ మరో అంచనా.

ప్రపంచంలో అగ్ర స్థానంలో ఉన్న 500 టీఎన్‌సీలకు 1993లో లాభాలు 60 శాతం ఉంటే, 1994లో 45 శాతానికి పైగా ఉన్నాయి. ఈ లాభాలు కార్మికవర్గం నెత్తురు నుంచీ పీల్చుకున్నవే.

అభివృద్ధి చెందిన దేశాలలో కంటే వెనుకబడ్డ దేశాలలో పరిస్థితులు పది రెట్లు ఎక్కువ ఘోరంగా ఉన్నాయి. ఇక్కడ, ఈ ప్రపంచీకరణ కాలంలో ద్రవ్య పెట్టుబడి లక్షలాది కార్మికుల, ఉద్యోగుల జీవితాలను నాశనం చేసింది. లాటిన్ అమెరికా దేశాలు వినాశనానికి గురయ్యాయి. అర్జంటీనా, ఈక్వడార్ మొదలయిన దేశాలలో నిరుద్యోగం 25 శాతానికి పెరగడమే కాక, విదేశీ బ్యాంకులకు చెల్లించవలసి రావడంతో ప్రజల యావత్తు ఆదాయం తుడిచి పెట్టుకుపోయింది. భారతదేశంలో మాదిరిగానే ఇతర దేశాలన్నీ సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల వల్ల బాగా దెబ్బ తిన్నాయి.

భారతదేశంలో సంఘటిత కార్మికులను భారీగా తొలగించడంతో సైన్యం, పోలీసులలో తప్ప శాశ్వత ఉద్యోగానికి అవకాశం లేకుండా పోయింది. గడచిన ఆరు సంవత్సరాలలో 84 లక్షల మందికి ఉద్యోగ వయసు వచ్చింది. ఎక్కడికి వెళ్లాలి వాళ్లు? టెంపరరీ ఉద్యోగాలు, కాజువల్ ఉద్యోగాలు, కాంట్రాక్ట్ ఉద్యోగాలు. ఇవే దొరికేది. సంఘటిత రంగంలో ఉద్యోగాలు తగ్గుతున్నాయి. ప్రపంచ బాంకు ఆదేశాల ప్రకారం ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు ఇంకా తగ్గాలి. రైల్వేశాఖ మరో మూడు లక్షల మందిని తీసివెయ్యాలనుకుంటున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు రెండున్నర లక్షల మందినీ కేంద్రం ఐదు లక్షల మందినీ తగ్గించాలనుకుంటున్నాయి. బ్యాంకులలో ఇప్పటికే స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) ఇచ్చి లక్ష మందిని, అంటే 12 శాతం మందిని తీసేసారు. ప్రైవేటు రంగ కంపెనీల్లో ఉద్యోగాలు నిరంతరం తగ్గిపోతున్నాయి. ఉదాహరణకు గడచిన ఐదు సంవత్సరాలలో టిస్కో తన శ్రామిక శక్తిని 75,000 నుంచీ 45,000కు తగ్గించింది. పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నదంటే, 1993-'94లలో అసంఘటిత రంగంలో 28 శాతంగా ఉన్న ఉత్పత్తి 2000లో 39 శాతానికి పెరిగింది. వేతనాల శాతం తగ్గి, లాభాల శాతం పెరిగిందంటే పెట్టుబడి, కార్మికుల నుంచి ఎంతగా గుంజుకుంటున్నదో అర్థం చేసుకోవచ్చు. 1981 నుంచీ 2000 మధ్య రెండు దశాబ్దాలలో వేతనాలు 30 శాతం నుంచీ 18 శాతానికి పెరిగాయి. లాభాలు 47 శాతం నుంచీ 62 శాతానికి పెరిగాయి. దేశంలో అన్ని కార్మిక సంఘాల చట్టాలనూ కార్మికవర్గాన్ని పెట్టుబడి నిర్దాక్షిణ్యమైన ఆధిపత్యానికి పూర్తిగా కట్టుబడి ఉండేట్టు చెయ్యడానికి వీలుగా సవరించారు.

అయితే ఈ పరిస్థితిని కార్మికవర్గం చూస్తూ ఊరుకోవడం లేదు. పెట్టుబడి మీద మరిన్ని మిలిటెంటు దాడులు చేస్తున్నారు.

## ఎగుస్తున్న కార్మికోద్యమాల వెల్లువ

గత సంవత్సరం ఐరోపాలో రష్యాలో అమెరికాలో కార్మికోద్యమం పెద్ద ఎత్తున వెల్లువెత్తింది. ప్రపంచీకరణ ప్రభావం బాగా పడుతున్న నాటి నుంచీ ఈ ఉద్యమాలలో వెల్లువ పెరుగుతున్నది. 1998లో సియాటిల్‌లో డబ్ల్యుటీఓ సమావేశాన్ని వ్యతిరేకిస్తూ ప్రదర్శనలతో ప్రారంభమైన ప్రపంచీకరణ వ్యతిరేక ఉద్యమం యుద్ధాలకు వ్యతిరేకంగా భారీ ఉద్యమాలకూ భారీ రాజకీయ సమీకరణలకూ దారితీసింది. 1994-'97ల మధ్య ఐరోపా, లాటిన్ అమెరికా, ఆసియా, ఉత్తర అమెరికాలలో పాతిక వరకూ రాజకీయ సాధారణ సమ్మెలు జరిగాయి. ఇరవయ్యవ శతాబ్దంలో చాలా ఎక్కువగా జరిగిన కాలం ఇదే. ఒక్క 1996 సంవత్సరంలోనే సామ్రాజ్యవాద ప్రపంచీకరణ వల్ల వచ్చిన ప్రైవేటీకరణ పథకాలు, ఫించను కోతలు, చాలీ చాలని వేతనాలు, కార్మిక వ్యతిరేక, సమ్మె వ్యతిరేక చట్టాలు మొదలయిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వివిధ దేశాలలో ఏడు సాధారణ సమ్మెలు జరిగాయి. జర్మనీలో 1996లో 11 లక్షల మంది కార్మికులు అనారోగ్యంలో ఉన్నప్పుడు వేతన చెల్లింపులలో కోతకు వ్యతిరేకంగా సమ్మె చేసారు.

జర్మనీలో 2004 సంవత్సరం అక్టోబరులో ఓపెల్ (జనరల్ మోటార్స్) కర్మాగారంలో జరిగిన భారీ సమ్మెతో పాటుగా బోష్, సీమెన్స్, డేమ్లర్ క్రిస్లర్ కంపెనీలలో కార్మికవర్గం సమ్మెలు చేసింది. సోమవార ప్రదర్శనలు, బెర్లిన్ మీదకు కవాతు జరిగాయి. ఓపెల్ సమ్మెకు సంఘ నాయకత్వం ద్రోహం చేసినప్పటికీ కింది స్థాయి నాయకత్వం బలపడుతున్నది.

గత సంవత్సరం ఫిబ్రవరిలో సమ్మెలు యావత్తు ఫ్రాన్స్‌ను కుదిపివేసాయి. మూడు లక్షలకు పైగా కార్మికులు పని గంటల వారాన్ని పొడిగించాలన్న ప్రభుత్వ పథకానికి వ్యతిరేకంగా ప్రదర్శన చేసారు. ఈ మార్పు వల్ల కార్మికులు ప్రస్తుతం ఉన్న 35 గంటలు కాక, 48 గంటలు పని చేయవలసి వస్తుంది. మొత్తంగా 140 ప్రదర్శనలలో 3,21,000 మంది పాల్గొన్నారు.

గత సంవత్సరం జనవరిలో రష్యాలో సంక్షేమ పథకాలను రద్దు చెయ్యాలనీ, ముఖ్యంగా ఫించనుదారులూ, ప్రభుత్వ ఉద్యోగులకు రద్దు చెయ్యాలన్న నూతన చట్టాలకు వ్యతిరేకంగా మిలిటెంటు ప్రదర్శనలు జరిగాయి. రోడ్డు, రైలు ఆపివెయ్యడం, ప్రభుత్వ భవనాలను ఆక్రమించడం జరిగింది. వీటికి మద్దతుగా విద్యార్థులు కూడా నిరసనలు తెలిపారు. సైన్యం, పోలీసుల నుంచి కూడా మద్దతు ఉంది.

అమెరికాలో ప్రస్తుత ఆర్థిక సంక్షోభ ప్రభావాన్ని తగ్గించుకోవడానికి కార్పొరేషన్‌లు కార్మికులను తొలగించడం, వేతనాలు తగ్గించడం, ధరలు స్తంభనకు గురి చెయ్యడం లేదా రాయితీలు తగ్గించడం చేపట్టాయి. దీనికి నిరసనగా అనేక వేల మంది కార్మికులు సమ్మె చేస్తామని హెచ్చరించారు. కొన్ని వేల మంది కార్మికులు సమ్మె చేసారు. యాజమాన్యంతో ఒప్పందాలు కుదుర్చుకుందామన్న దళారీ కార్మిక సంఘ సంప్రదాయ ఎత్తుగడలు ఇక్కడ పని చెయ్యలేదు. ఇప్పుడు కార్మికులు చొరవ తీసుకుంటున్నారు. వారిలో నుంచీ నాయకత్వం పుట్టుకు వస్తున్నది. 2003లో సమ్మెలు, నిరసన ప్రదర్శనలు వెల్లువలా వచ్చాయి. పని నుంచి తొలగింపు (రిట్రెన్చ్‌మెంటు) పథకాలకు వ్యతిరేకంగా ఇంటర్నేషనల్ లాంగ్‌షోర్ ఎండ్ వేర్‌హౌస్ యూనియన్ (ఐఎల్‌డబ్ల్యుయు) అనేక పోరాటాలు నడిపింది. ఈ యూనియన్ అత్యంత మిలిటెంటుగా ఉంటుంది. సియాటిల్ ప్రదర్శనకు సంఘీభావం తెలిపింది. దక్షిణాఫ్రికా నుంచీ ఎల్‌సాల్వడార్ వరకూ అంతర్జాతీయ కార్మికులకు సంఘీభావం చూపించింది. పదిన్నర వేల మంది డాక్ కార్మికులు లాకౌట్ ప్రకటించడంతో పశ్చిమ తీరంలో 29 డాక్‌లు మూతపడ్డాయి. దీని వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకి రోజుకు రెండు వందల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లింది. టఫ్ట్ రార్ట్‌లీ ఆక్ట్ అమలు చేసి అమెరికా అధ్యక్షుడు కార్మికులను బలవంతంగా పనిలోకి పంపించాడు.

గత సంవత్సరం ఫిబ్రవరి నుంచీ మార్చి నెల వరకూ బ్రిటన్‌లో ఫించనులో భారీ కోతలకు వ్యతిరేకంగా భారీ సమ్మె కార్యక్రమాలు జరిగాయి. కొన్ని సంవత్సరాలుగా ఉత్పత్తి రంగంలో ఉపాధి పడిపోతున్నది. 1997లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ ముప్పై ఐదు లక్షలకు పడిపోయింది. గత సంవత్సరం మొదటి మూడు నెలలలో మరో 26,000 ఉద్యోగాలు పోయాయి.

భారతదేశంలో కూడా ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో పెద్ద సమ్మెలు జరుగుతున్నాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని క్రూరంగా అణిచివేస్తున్నాయి. రివిజనిస్టు, బూర్జువా నాయకత్వాలు ద్రోహం చేస్తున్నాయి. రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్, తమిళనాడు రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కొన్ని నెలల పాటు సమ్మెలు చేసారు. రాజస్థాన్‌లో 2,500 మంది అరెస్టయ్యారు. జమ్మూ కాశ్మీర్‌లో ఎస్మా అమలు చేసారు. తమిళనాడులో సమ్మె ప్రారంభించిన రెండో రోజునే ఐదు వేల మందిని పైగా ఉద్యోగాల నుంచీ తీసివేసారు. వందలాది మందిని అరెస్టు చేసారు. ఉత్తరప్రదేశ్‌లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్తు బోర్డు కార్మికులు చేసిన సమ్మెలో 17,000 మంది అరెస్టయ్యారు. మూడు వేల మందిని డిస్మిస్ చేసారు. వీరిలో చాలా మందికి తిరిగి ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ మరింత అవమానకరమైన పరిస్థితులలో వాళ్ళు పని ప్రారంభించవలసి వచ్చింది. 2001, 2002లో కార్మిక చట్టంలో కార్మిక వ్యతిరేకమైన సవరణలకు వ్యతిరేకంగా అఖిల భారత సమ్మె కార్యక్రమాలు జరిగాయి. మహారాష్ట్రలో బంద్ విజయవంతంగా జరిగింది. అయితే బూర్జువా, రివిజనిస్టు సంఘాల నాయకత్వం వల్ల ఈ పోరాటాలు ముందుకు సాగలేదు.

ఇవన్నీ చూస్తే, ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గ ఉద్యమంలో వెల్లువ పెరుగుతున్నప్పటికీ నాయకత్వ విద్రోహాల వల్లనూ పాలకుల విషపూరిత తత్వం వల్లనూ యుద్ధంలో నిరంతరం ఓటమే ఎదుర్కొంటున్నది. కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను క్రమేపీ లాగేసుకుంటున్నారు. వారి జీవనస్థాయి దిగజారిపోతున్నది. ఆర్థిక డిమాండుల మీద జరిగిన యుద్ధాలలో నిరంతరం ఓటములు ఎదురైతే ఇది మనోనిబ్బరం పోగొడుతుంది. యాజమాన్య దళారీలుగా రివిజనిస్టులకు కావలసినది సరిగ్గా ఇదే. కానీ ఈ ఓటములలో నుంచీ ఒక నూతన నాయకత్వం పైకి వస్తున్నది. భారీ అంగలతో, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెరుగుతున్న అసంఘటిత రంగాన్ని సంఘటితం చెయ్యడానికి మార్గాలూ, పద్ధతులూ కనిపెట్టడం తక్షణ అవసరం.

వర్గ చైతన్యం ఉన్న కార్మికవర్గం తమ విజయాలనూ ఓటములనూ పరిగణనలోకి తీసుకుని నేటి పరిస్థితి విసురుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి నూతన ఎత్తుగడలు రూపొందించుకోవాలి. పెరుగుతున్న పెట్టుబడి దాడిని తిప్పికొట్టాలి. కార్మికులు 'గెలుచుకోవడానికి ఒక ప్రపంచం ఉంది'. అయితే ఇందుకోసం, తమను సంస్కరణవాద కార్మిక సంఘాలకు కట్టుబడి ఉంచే బంధనాలను తెంచుకోవడం అవసరం.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ జరుగుతున్న ఈ తరుణంలో, 'అన్ని దేశాల పీడిత ప్రజలారా ఐక్యం కండి' అన్న నినాదం మరింత అవసరం.

### అమెరికా సామ్రాజ్యవాదం, సమస్త మానవాళికీ ప్రప్రథమ శత్రువు

ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం వల్ల ఆర్థిక దోపిడీతో పాటుగా రాజకీయ బానిసత్వం పెరుగుతున్నది. యుద్ధాలు, దురాక్రమణలూ పీడిత ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ పెరుగుతున్న ప్రమాదం గురించి అర్థం చేసుకోవడం అవసరం.

ఎన్నికలలో బుష్ గెలవడంతో అమెరికా సామ్రాజ్యవాదులు విదేశాలలో తమ యుద్ధోన్మాద విధానాలు కొనసాగిస్తారనీ దేశంలో ఫాసిస్టు నిర్బంధాన్ని పెంచుతారనీ స్పష్టమవుతున్నది. సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థలలో, ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థలో సంక్షోభం తీవ్రతరమవుతున్నది. మార్కెట్‌లనూ ముడి పదార్థాల వనరులనూ గుంజుకోవడానికి దీన్నుంచి ఇతర సామ్రాజ్యవాద దేశాలు, ముఖ్యంగా ఐరోపా, రష్యాలను దూరంగా ఉంచాలనీ అమెరికా సామ్రాజ్యవాదులు మరింత ఉన్మాదానికి గురవుతున్నారు. 2004 సంవత్సరంలో ఎన్నడూ లేని విధంగా 617 బిలియను డాలర్ల వ్యాపార లోటు ఏర్పడింది. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 24 శాతం ఎక్కువ. బడ్జెట్‌లో 450 బిలియను డాలర్ల భారీ లోటు ఏర్పడింది. 1,500 బిలియను డాలర్ల ప్రభుత్వ రుణం ఉన్నది. ఇది ప్రపంచంలో అతి ఎక్కువ. డాలరు విలువ నిరంతరం పడిపోతున్నది. దీంతో అమెరికా సామ్రాజ్యవాదం నిస్పృహలో ఉంది. యూరో కంటే డాలరు విలువ నలభై శాతం నుంచీ యాభై శాతానికి పడిపోయింది. దీంతో అనేక దేశాలలో కేంద్ర బ్యాంకులు తమ రిజర్వులను డాలరు నుంచీ యూరోకు మార్చుకుంటున్నారు. ప్రపంచ పెట్రోలియం పరిశ్రమలో కొంత భాగంలో యూరోలు ప్రారంభమయినా ఈ ధోరణి మరింత పెరుగుతుంది. సద్దాం దీనిని మొదలుపెట్టాడు. అమెరికా దురాక్రమణతో ఇది ఆగిపోయింది. ఇవాళ ఉన్న భౌగోళిక రాజకీయ పరిస్థితిలో రష్యా ఈ ధోరణి ప్రారంభించవచ్చునని, ఇరాన్, వెనిజులా దీనిని అనుసరించవచ్చుననీ ఒక అంచనా. అమెరికా డాలరు మొదటిసారిగా గట్టి సవాలును ఎదుర్కొంటున్నది. కేవలం ఆర్థిక పోటీతో ఇక ఇది ఎంతమాత్రం పై చెయ్యి నిలుపుకోలేకపోతున్నది. అందుకే సైనిక బలాన్ని ప్రయోగిస్తున్నది.

పశ్చిమాసియాలో తన దురాక్రమణ విధానాన్ని మరోసారి అమలు చేస్తున్నది. ఇరాన్‌నూ సిరియానూ బహిరంగంగా బెదిరిస్తున్నది. ఇప్పటికే ఇరాన్‌లో అమెరికా కమాండోలు పని చేస్తున్నారనీ, దేశాన్ని అస్థిరపరచమని పాత రాచరిక శక్తుల మీద ఒత్తిడి తీసుకువస్తున్నారనీ నివేదికలు తెలియజేస్తున్నాయి. ఇరాన్ అణు కేంద్రాల మీద క్షిపణి దాడులు చేస్తానని ఇజ్రాయిల్ బహిరంగంగా ప్రకటిస్తే, నేరుగా దాడి చేసే ముందు దౌత్యానికి అవకాశం ఇస్తానని అమెరికా అంటున్నది. లెబనాన్‌లో మాజీ ప్రధాన మంత్రిని హత్య చేయించి ఆ తప్పును సిరియా మీదకు నెట్టింది. ఆ తరువాత లెబనాన్‌లో సిరియా బలగాలను తొలగించాలంటూ 'కేదార్ విప్లవం' చెయ్యమని, హెజబొల్లా మీద ఒత్తిడి తీసుకు రావాలనీ పిలుపు ఇచ్చింది. పాలస్తీనాలో మిలిటెంటు పాలస్తీనా గ్రూపులను నాశనం చేసి వారిని నిరాయుధం చెయ్యమని ఇజ్రాయిల్ తన కొత్త కీలుబొమ్మ మహమూద్ అబ్బాస్ మీద ఒత్తిడి తెస్తున్నది. దీనికి తోడు అమెరికా నూతన విదేశాంగ శాఖ కార్యదర్శి కాండలీజా రైస్ డేగ కన్నును విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. బర్మా, జింబాబ్వే, బెలారస్‌లు అందులో కొన్ని. ఈ దేశాలన్నింటిలోనూ పాలనలో మార్పు అవసరం అని ఆమె ఉద్దేశ్యం.

రష్యా వెనుకపక్క అది 'ఆరెంజ్ రివల్యూషన్' (ఆరెంజ్ అంటే కమలా రంగు, రివల్యూషన్ అంటే విప్లవం) చేయిస్తున్నది. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చివేస్తున్నది. రష్యా అనుకూల పాలకులకు వ్యతిరేకంగా వాళ్లకు ఐరోపా దన్ను ఉన్నది. గడచిన మూడు సంవత్సరాలుగా వాషింగ్టన్ గత సోవియట్ రిపబ్లిక్‌లు - బాల్టిక్‌లు, (ఎస్తోనియా, లాట్వియా, లిథువేనియా)లలోనూ బాల్కన్స్ (బల్గేరియా మొదలయిన ప్రాంతం)లోనూ కాకసస్ (జార్జియా, ఆర్మీనియా, అజర్‌బైజాన్ మొదలయిన)లోనూ కేంద్ర ఆసియా (కిరిగిస్తాన్, కజక్‌స్తాన్, ఉజెబెకిస్తాన్, తజికిస్తాన్)లోనూ తన ప్రభావాన్ని పెంచుతున్నది. ఈ విషయంలో దాని దూకుడు రష్యాను కలతపెట్టింది. అయితే ఈ రెండు విషయాలలోనూ కూడా రష్యనులు అమెరికాను అధిగమించారు. ఆ మేరకు అమెరికా అధికారంలో ఉంచిన వ్యతిరేకతను ఓడించారు. ఇదే కాక, బుష్, పుతిన్ శిఖరాగ్ర సమావేశం వల్ల రష్యా లాంఛనంగా ఇరాన్‌తో అణ్వాయుధ ఇంధన ఒప్పందం కుదుర్చుకుంది. వెనిజులాలో అమెరికా వ్యతిరేక చావెజ్ ప్రభుత్వానికి ఆయుధాలు అమ్మాలని నిర్ణయించుకుంది.

ఎన్నికయిన తరువాత ఐరోపాలో బుష్ అత్యున్నత స్థాయి పర్యటన జరిగినప్పటికీ ఐరోపాతో అమెరికాకు ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఐరోపా యూనియన్‌తో వ్యాపార వివాదాలు పెరుగుతున్నాయి. రాయితీలలో కోత విధించాలన్న డబ్ల్యుటీఓ నిర్ణయాన్ని అమలు చెయ్యనందుకు ఇప్పుడు అమెరికాకు వ్యతిరేకంగా ఆంక్షలు విధించారు. ఈ రెండింటి మధ్యనూ ఘర్షణలు పెరగడంతో డబ్ల్యుటీఓ ప్రతిష్టంభనకు గురవుతున్నది. నిజానికి దోహా సమావేశాల నాటి నుంచీ ఇది కొనసాగుతున్నది. ఇరాక్ విషయంలో, ముఖ్యమైన ఈయూ (ఐరోపా యూనియన్) దేశాలు అక్కడి బూటకపు పాలనకు పైపై సానుభూతి చూపిస్తున్నారే తప్ప తమ బలగాలను పంపడానికి ఇష్టపడడం లేదు. ఒక గమ్మత్తు సంఘటన ఏమంటే, ఒక ఇటలీ దేశ రహస్య ఏజెంటును ఇరాక్‌లో కిడ్నాప్ చేసి వదిలిపెట్టిన తరువాత ఆమె బాగ్దాద్ విమానాశ్రయం దగ్గరకు వస్తుంటే అమెరికా బలగాలు తూటాలు కురిపించాయి. గాయాలు తగిలినా ఆమె

తప్పించుకుంది. ఆమె బాడీగార్డుచనిపోయింది. ఈ ఘటన ఇటలీలో సంచలనం సృష్టించింది. ఆమెను ఎందుకు టార్గెట్ చేసారన్నది ఇప్పటివరకూ స్పష్టం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వ్యవహారాలు రాను రానూ అర్థం కాకుండా తయారవుతున్నాయి.

గత సంవత్సరంలో జరిగిన రెండు నియామకాలు చూస్తే, అమెరికా దురాక్రమణ పథకాలు స్పష్టమవుతాయి. మార్చి నెల ఆఖరులో ప్రపంచ బ్యాంకుకు నూతన అధ్యక్షుడిగా రక్షణ శాఖ మాజీ ఉప కార్యదర్శి పాల్ వోల్ఫోవిజ్‌ను నియమించారు. బుష్ ప్రభుత్వంలో అతి దూకుడుగా ఉండే రాబందుగానూ ఇరాక్ యుద్ధ ముఖ్య రూపకర్తగానూ ఇతను పేరు పొందాడు. 1991 యుద్ధంలో కూడా ఇరాక్‌ను ఆక్రమించుకోవాలని గట్టిగా మాట్లాడిన వాడు. 9/11 రోజులలో దాడులు చేద్దామని బహిరంగంగా అన్నవాడు. అతను ఇజ్రాయిల్‌కు చాలా అనుకూలుడు. నేషన్ స్టేట్స్‌కు వ్యతిరేకంగా ముందుగానే దాడులు చెయ్యాలని సిద్ధాంతరీకరించిన మొదటి వాళ్లల్లో ఒకడు. ఇండొనేసియాలో సుహార్తో రెండు లక్షల మంది తూర్పు తైమోరీయులను ఊచకోత కోసినప్పుడు అతను అక్కడ రాయబారిగా ఉన్నాడు. అటువంటి వాడు ఇప్పుడు సంవత్సరానికి ఇరవై బిలియను (ఒక బిలియను వంద కోట్లు) డాలర్లు దేశాలకు ఇచ్చే పనిని చేపట్టాడు. ఇక ఈ నిధులు ఎలా పంపిణీ అవుతున్నాయో ఎవరైనా ఊహించగలిగేదే.

ఆ తర్వాత ఐక్యరాజ్యసమితి భద్రతా సమితికి బుష్ నూతన దౌత్యవేత్తను నియమించాడు. అతను జాన్ బాల్టన్. స్టేట్ డిపార్ట్‌మెంటులో సీనియర్ ఆర్మ్స్ కంట్రోల్ అధికారి. ఐక్యరాజ్యసమితిని వలలో వేసుకున్నవాడు. అమెరికాకు ప్రత్యక్షంగా సేవ చేస్తేనే ఐక్యరాజ్యసమితికి విలువ ఉంటుందని మాట్లాడిన వాడు. సమితిని అమెరికాకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించాలని బహిరంగంగా అన్నాడు.

ఇది అమెరికా అత్యంత సైనిక తత్వం తప్ప మరొకటి కాదు. సైనిక సాధనాల ద్వారా ఆర్థిక ప్రయోజనాలు చూసుకోవడమే. అమెరికా ఆదేశాలను కాదంటే, నేరుగా సైనిక దాడులు లేని చోట మరింత పెత్తనం, ఒత్తిడి చెయ్యడం ఆర్థికంగా రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చెయ్యడం మొదలయినవి ఉంటాయి.

భారతదేశంలో సామ్రాజ్యవాదులు పరిశ్రమల్లో, ఆర్థికంలో, వ్యవసాయంలో, ఆరోగ్య రంగంలో, విద్య, సంస్కృతి, సైనిక, పోలీసు, ఇంటెలిజెన్స్ సేవలు మొదలయిన వాటిల్లో, నిజానికి దేశ జీవితంలో ప్రతీ రంగంలో బహుముఖ దాడి చేస్తుండడం చూస్తున్నాం. పాలక వర్గం సామ్రాజ్యవాదులకు మోకరిల్లింది కనక, సైనిక దురాక్రమణ అనవసరం. వాళ్ల షరతులన్నింటినీ ఒప్పుకుంటున్నది. నూతన పేటెంటు చట్టం అమలులో, వాట్ పన్ను సంస్కరణలలో, బ్యాంకులను మరింతగా విదేశీ పెట్టుబడులకు విడిచిపెట్టడంలో కస్టమ్స్ సుంకాలను మరింతగా తగ్గించడంలో మొదలయిన విషయాలలో ఇది స్పష్టమవుతుంది. ఇవన్నీ ప్రజల జీవితాల మీద వినాశకరమైన ప్రభావం వేస్తున్నాయి. భారతదేశంలో సామ్రాజ్యవాదులందరూ పోటీ పడినప్పటికీ ప్రధానంగా అమెరికా సామ్రాజ్యవాదుల దోపిడీ ఎక్కువ.

అందుకని ప్రపంచవ్యాప్తంగా 'అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధ పథకాలను తిప్పికొట్టండి' అనే పిలుపు ఇవ్వడం అవసరం. అమెరికా ప్రపంచవ్యాప్తంగా తీసుకుంటున్న యుద్ధ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడం అవసరం.

దీనికోసం ఈ నినాదాలు చేపడదాం -

**- కార్మికవర్గానికి నిజమైన కార్మికవర్గ సిద్ధాంతాన్ని తిరిగి కల్పించండి**

**- అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధ పథకాలను తిప్పికొట్టండి**

**- సకల దేశాల కార్మికులూ పీడిత ప్రజలూ ఐక్యం కండి**

***ప్రజలకు సేవ చేయాలంటే, వారి ప్రయోజనాలకనుగుణంగా వ్యవహరించాలంటే, వారి ప్రయోజనాలేమిటో సరిగా అర్థం చేసుకోవాలంటే, అగ్ర గామి దళం, పార్టీ తప్పకుండా తమ కార్యక్రమాలన్నింటిని ప్రజల మధ్యనే నిర్వహించాలి. ఎటువంటి మినహాయింపులు లేకుండా అందులో ప్రధానమైన వారినందరిని ఉద్యమంలోకి తీసుకరావాలి. ప్రజలతో మన సంబంధాలు నిష్పాక్షికంగా నిర్వహించబడుతున్నాయా, ఆ సంబంధాలు సజీవంగా ఉన్నయా అనేది ప్రతి సందర్భంలో జాగ్రత్తగా పరిశీలించుకోవాలి. ఈ పద్ధతిలో మాత్రమే అగ్రగామి దళం తాను సుశిక్షితం కాగలదు. ప్రజలను చైతన్యం వంతం చేయగలదు, వారి ప్రయోజనాలను వ్యక్తపరచగలదు, వారికి నిర్మాణయుతం కావడం ఎలాగో బోధించగలదు. వారి కార్యక్రమాన్నింటిని చైతన్యయుత వర్గ రాజకీయ పంథా కనుగుణంగా నిర్వహించేలా నిర్దేశించగలదు.***

***------ లెనిన్***

# నిర్బంధ నిశీధిలో వెలుగు బాటలు వేసిన వేగు చుక్కలు
## (ఆంధ్ర, ఉత్తర తెలంగాణ, ఏ.ఓ.బిల అమరవీరులు)

రాష్ట్రంలో మొదటి విడత చర్చలతోనే పాలకుల గుండెల్లో గుబులు పుట్టింది. ప్రజలు శాంతి యుతంగా సభలకు పెద్ద ఎత్తున కదలడం, శాంతి, స్వావలంబన, దున్నేవారికి భూమి అనే నినాదాలతో రాజకీయ రంగంపైకి కదిలి సాయుధ పోరాటానికి దన్నుగా నిలబడడం, మరో ప్రక్క పీపుల్స్‌వార్, ఎం.సి.సి.ఐ పార్టీలు మావోయిస్టు పార్టీగా ఆవిర్భవించడంతో భారత పాలకులకే కాదు అమెరికన్ సామ్రాజ్యవాదానికీ దాని ప్రపంచ బ్యాంక్‌కు వణుకు పుట్టింది. అందుకే దేశ అంతర్గత భద్రతకు మావోయిస్టులతో ముప్పు ఏర్పడుతుందని భావించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి చంద్రబాబు తరహాలోనే ప్రపంచ బ్యాంకు ఏజెంట్‌గిరి చేయడానికి రాజశేఖర్ రెడ్డి బరి తెగించి ముందుకు పోతున్నాడు. అందుకే విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి పూనుకున్నాడు.

శాంతి చర్చల నుండి అధికారికంగా వైదొలగకుండానే చర్చల మాటున నరహంతక రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో రక్తపాతానికి ఒడిగట్టింది. అడవులు, మైదానాలు అనే తేడా లేకుండా వేలాది మంది గ్రేహౌండ్స్ బలగాలను ఒక్క సారిగా దింపి మావోయిస్టు నేతలను అంతమొందించడానికి పూనుకుంది. 2005 జనవరి నుండి ఇప్పటిదాకా దాదాపు 100 మంది విప్లవకారులను హత్య చేసి తన నరహంతక స్వభావాన్ని చాటుకున్నది. భారత విప్లవానికి తమ ప్రాణాల్ని తృణ ప్రాయంగా అర్పించిన ఈ వీర యోధులలో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు కా. యాదన్న, పది మంది జిల్లా కమిటీ సభ్యులు, 20 మంది ఏ.సి సభ్యులు, దాదాపు 50 మంది దళ సభ్యులు, 20 మంది మిలిషియా, సంఘ సభ్యులు ఉన్నారు. కొంత మంది విప్లవాభిమానులను కూడ ప్రభుత్వం పొట్టనపెట్టుకుంది.

నిజామాబాద్ జిల్లా మానాల వద్ద 10 మంది విప్లవకారులపై కోవర్టు ద్వారా విషప్రయోగం చేసి సజీవంగా పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపిన అత్యంత హేయమైన ఘటన ప్రభుత్వ క్రూరత్వానికి అద్దం పట్టింది. జనశక్తి పార్టీ నుండి చర్చల ప్రతినిధిగా పాల్గొన్న కా. రియాజ్‌ను కాల్చి చంపి చర్చల విషయంలో దాని చిత్తశుద్దిని చాటుకుంది. ఆంధ్రప్రదేశ్ చైతన్య మహిళా సమాఖ్య కార్యకర్త లక్ష్మిని పట్టుకొని నల్లమల డివిజన్‌లో కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కథ అల్లింది. రాష్ట్రంలో ఇక చర్చలుండవని తేల్చి చెప్పిన మొదటి 'ఎన్‌కౌంటర్' ఇదే.

ఈ సంవత్సర కాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని నల్లగొండ జిల్లాలో కా. రవి(జిల్లా కమిటీ కార్యదర్శి) కా. రాజు (జిల్లా కమిటీ సభ్యుడు), కా. ప్రేమలత (ద.స), కా. మంజుల (ద.స) ఇంకా మరికొందరు కామ్రేడ్స్. మహబూబ్‌నగర్ జిల్లాలో కా. సంతోష్ (జిల్లా కమిటీ సభ్యుడు) కా.పుష్ప (ఏ.సి సభ్యురాలు) కా. రఘు (ఏ.సి.ఎస్), నల్లమల డివిజన్‌లో కా. విజయ్ (డి.వి.సి.ఎం) కా. ఆజాద్ (ఎ.సి.ఎం, యాక్షన్ టీం సభ్యుడు), మరొక ఇద్దరు యాక్షన్ టీం సభ్యులు, చింతల వద్ద జరిగిన ఎన్‌కౌంటర్లో కా. భాస్కర్ (దళ కమాండర్) తో పాటు మరో ముగ్గురు కామ్రేడ్స్ కా. శ్రీధర్ (కొరియర్) కా. సుంకన్న (ఆర్.ఎస్.యు నాయకుడు) ఇతనితో పాటు మరొక కామ్రేడ్, గుంటూరు జిల్లాలో కా. విజయ (ఎ.సి సెక్రటరి), కా. సునీల్ (ఎ.సి సభ్యుడు), కా.గురవయ్య మరో ఇద్దరు సంఘ సభ్యులు, కా. చిన్న సైదా(రాజు) ఇంకా మరికొంత మంది కామ్రేడ్స్, అనంతపురం జిల్లాలో మద్దిలేరు ప్లటూన్‌కు చెందిన నలుగురు కామ్రేడ్స్ ఇంకా మరికొందరు కామ్రేడ్స్.

**ఉత్తర తెలంగాణలోని** ఖమ్మం, వరంగల్ డివిజన్లో ఎస్.జడ్.సి.ఎం కా. యాదన్న అందుగులమేది వద్ద పోలీసులు దాడిలో అమరుడయ్యాడు. ఇదే ఘటనలో కా. నవీన్(పి.ఎం), నరేందర్ (ఏరియా రక్షక దళం), ప్రభాకర్ (వి.ఆర్.సి.ఎస్)లు అమరులయ్యారు. తెలంగాణ పోరాటవాదులు కా. సుదర్శన్, నల్ల వసంత్‌లను కూడ పోలీసులు ఇదే డివిజన్‌లో కాల్చి చంపారు. ఇంకా డివిజన్‌లో కా. మమత (ఎస్.జి.ఎస్ సభ్యురాలు), సురేందర్ (పి.ఆర్), సురేష్ (ద.స) అమరులయ్యారు.

నిజామాబాద్ డివిజన్లో మానాల ద్రోహ ఘటనలో కా. రమేష్(డి.సి.ఎస్), కా. బాబన్న(డి.వి.సి.ఎం), కా. శోభ (కమాండర్), కా. రఘు(కమాండర్), కా. శ్రీను (కమాండర్), కా. సునీత (ద.స), కా. శంకర్(ద.స), కా. స్నేహ(ద.స), కా పూడూర్ రమేష్(ఆర్.ఎస్.యు.)లు అమరులయ్యారు. ఇంకా ఇదే జిల్లాలో కా. సలీం(పార్టీ సభ్యుడు), కా. రాజు (పార్టీ సభ్యుడు), కా. అనిల్ (ఆర్.ఎస్.యు), కా. పద్మక్క(పి.ఎం), కా. గోవర్ధన్(ద.స) మరొక దళ సభ్యుడు అమరులయ్యారు. కరీంనగర్ జిల్లాలో కామ్రేడ్ శ్రీను (డి.సి.ఎం), కా. గణేష్( పి.ఎం), కా. మొగిలి (పి.ఎం), కా. వసంత(పి.ఎం), కా. సంపత్ (సంఘ సభ్యుడు), కా.తిరుపతి(సంఘ సభ్యుడు), కా. నర్సన్న (వి.ఆర్.సి.ఎస్), కా. ఎర్రన్న(ద.స), కా.సంపత్ (కమాండర్), కా. రజిత (ద.స), కా. సుధాకర్(గార్డు), కా. జోగాల్ (గ్రామస్థుడు) అమరులయ్యారు. ఆదిలాబాద్ జిల్లాలో సింగరేణి నాయకుడు కా. రంజిత్ (డి.సి.ఎం), కా. శ్రీను( పి.ఎం) అమరులయ్యారు. వీరితో పాటు కా. శ్రీకాంత్(డి.సి.ఎం) అమరుడయ్యాడు. కా. కనక కిషన్ (సానుభూతిపరుడు), కా. జనార్ధన్(డి.సి.ఎం), కా. సలీం (డి.సి.ఎం), కా. సుధాకర్ (కమాండర్), కా. కొండన్న (ద.స), కా. భరత్, (ద.స), కా. ఆటో రవిబాబు, (ద.స), కా. సోంజీ (ద.స), మరో మహిళా కామ్రేడ్ అమరులయ్యారు.


ఎ.ఓ.బి లో ఈస్ట్ డివిజన్‌లో గునుకురాళ్ళ ఎన్‌కౌంటర్లో కామ్రేడ్ రమణ (కమాండర్), కా. అనిత(పి.ఎం), కా. నిర్మల(ద.స), కా. శాంతి(ద.స) అమరులయ్యారు. పుట్టకోట ఎన్‌కౌంటర్లో కా. కైలాసం(ఎ.సి సభ్యుడు), బూటకపు ఎన్‌కౌంటర్లో కా. సుదర్శన్(ప్లటూన్ సభ్యుడు) అనారోగ్యానికి గురై కా. రామాల్ మల్కన్‌గిరి జిల్లాలో క్యాంపు మీద జరిగిన దాడిలో కా. శ్వేత, గ్రెనేడ్ పేలి కా. ప్రసాద్ (ఎల్.జి.ఎస్ కమాండర్) ఇద్దరు మిలీషియా కామ్రేడ్స్, మోసపూరితంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక మిలీషియా కమాండర్ అమరులయ్యారు.

# ఉత్తర తెలంగాణా కొలిమిలో పదునెక్కిన ఆయుధం కా. యాదన్న (విజయ్‌కుమార్)

వరంగల్ జిల్లా రఘునాథ్‌పల్లిలో కా. యాదన్న పుట్టి పెరిగాడు. తల్లిదండ్రులు అతనికి పెట్టుకున్న పేరు విజయ్‌కుమారస్వామి. రఘునాథ్‌పల్లిలోనే 10వ తరగతి వరకూ చదివాడు. ఆ తర్వాత జనగాంలో ఇంటర్ మీడియెట్‌పూర్తిచేసి డిగ్రీలో చేరాడు. డిగ్రీ చదువును మధ్యలోనే ఆపేసి1990 లో జనగాంలోనే ఒక ప్రయివేట్ ఎలక్ట్రికల్ కంపెనీలో ఉద్యోగిగా చేరాడు.

1990లో, ఉత్తర తెలంగాణాలో ఉప్పెనై ఎగుస్తున్న భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు అతన్ని ఉద్యమంలోకి ఆకర్షింప జేసాయి.పార్టీ సంబంధాల్లోకి వచ్చిన తర్వాత కా. యాదన్న తాను పనిచేస్తున్న కంపెనీ యాజమాన్యం దోపిడీ,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కార్మిక పోరాటాలను నడిపి యాజమాన్యం మెడలు వంచాడు.

ఆ తర్వాత క్రమంగా విద్యార్థి, యువజన రంగాల్లో పనిచేస్తూ వారిని సంఘటితం చేశాడు. ఫలితంగా అతనిపై పోలీసు నిర్బంధం పెరిగింది. పార్టీ ప్రతిపాదన మేరకు ఏ మాత్రం తటపటాయింపు లేకుండా 1991 లో పూర్తికాలం కార్యకర్త అయ్యాడు. 1991 జూలైలో చేర్యాల దళ సభ్యుడిగా చేరాడు. దళంలో ప్రతి పనిలో ముందుండే వాడు. ప్రజల తోటీ, దళ సభ్యులతో మమేకమై పోయేవాడు. పోరాటాలలో చురుకుగా పాల్గొనేవాడు. ఉద్యమాన్ని అణచడానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర తెలంగాణా గడ్డపై నెత్తుటి ఏరుల్ని పారించింది. బి.ఎస్.ఎఫ్ బలగాలను దింపి ఎదురుకాల్పుల పేరిట పాశవిక హత్యాకాండకు పాల్పడింది. పల్లెల్ని వల్లకాడులను చేసింది. ఈ భయానక వాతావరణం మధ్యనే కామ్రేడ్ యాదన్న రాటుదేలాడు. తోటి దళ సభ్యులకు ధైర్యం చెప్తూ. ఉత్సాహ పరిచేవాడు. ఉద్యమంపై కత్తిగట్టిన భూస్వాములు, పెత్తందార్లు, ఇన్‌ఫార్మర్‌లను శిక్షించడంలో ముందుండేవాడు.



ఇలా ఉద్యమంలో దృఢంగా ఎదుగుతూ 1994 చివరలో చేర్యాల కమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు.ఆ నాటికి ఆ ప్రాంతంలో ఉద్యమం దెబ్బతిన్న స్థితి. ఆ పరిస్థితిని చక్కదిద్దడానికి కా. యాదన్న తీవ్రంగా కృషి చేశాడు. ప్రజలకు శత్రుదాడిని అర్థం చేయించాడు. పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచి సంఘటితం చేసి పోరాటాల్లోకి కదిలించాడు. 1995లో పాలకుర్తి ఏరియా కార్యదర్శి కా. శ్రీమన్ నారాయణ అమరుడు కావడంతో కా. యాదన్న పాలకుర్తి ప్రాంత బాధ్యతలు చేపట్టాడు. 1997మార్చిలో నెక్కొండ ప్రాంత ఏరియాలో కార్యదర్శి ఉద్యమం నుండి వెళ్లిపోగా యాదన్న ఆ ప్రాంతంలో బాధ్యతలు తీసుకొని పనిచేసాడు. ఇట్లా అవసరానికనుగుణంగా పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతనూ స్వీకరిస్తూ పార్టీకి ఒక ఆధారపడ తగిన నాయకుడిగా ఎదిగాడు. జిల్లా ఉద్యమంలో ముఖ్యమైన భూమికను పోషిస్తూ కా. యాదన్న1998లో జరిగిన జిల్లా ప్లీనంలో జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2001లో చిట్యాల,జనగామ, నర్సంపేట ప్రాంతాలకు నాయకత్వం వహించాడు. ఉద్యమం ఎదుర్కునే అనేక సవాళ్లను అధిగమించడానికి తీవ్ర కృషి చేశాడు. శత్రువు కొనసాగిస్తున్న క్రూర దాడిలో సైతం ప్రజలను అంటిపెట్టుకొని ఉద్యమాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేసాడు. కవర్‌సంఘాలను ఆర్గనైజ్‌చేసి ప్రజలను పోరాటాల్లోకి కదిలించాడు. నరహంతక చంద్రబాబు ప్రభుత్వం కొనసాగించిన దాడి మూలంగా ఉత్తరతెలంగాణా ఉద్యమం ఆటు స్థితికి చేరుకుంది. కష్టకాలంలో బాధ్యతలను తీసుకోవడంలో ఏ మాత్రం వెనుకాడని కా. యాదన్న ఈ కాలంలో వరంగల్ జిల్లా కార్యదర్శి బాధ్యతలను స్వీకరించాడు. ఆటు పోటులను,సైద్ధాంతికంగా అర్థం చేసుకొని క్యాడర్‌కు అర్థంచేయించడానికి కృషి చేసాడు. ఊపిరి సలుపని దాడుల మధ్య క్యాడర్‌ను అంటిపెట్టుకుని ఎప్పటికప్పుడు పరిస్థితిని అర్థం చేయిస్తూ శత్రు దాడులను తిప్పికొట్టే కృషి చేశాడు. ఇన్ఫార్మర్లనూ ఉద్యమానికి నష్టం చేస్తున్న బి.జె.పి.నాయకులను దెబ్బకొట్టాడు.

వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం జిల్లా ఉద్యమాన్ని కూడా అర్థం చేసుకుంటూ అటవీ,మైదాన ఉద్యమాలను సమన్వయం చేయడానికి కృషి చేసాడు. మైదాన ఉద్యమంలో పుట్టి పెరిగిన కా.యాదన్న అటవీ ఉద్యమంపై పట్టుసాధించడానికి తీవ్రంగా కృషి చేశాడు.మైదాన ఉద్యమాన్ని అభివృద్ధి చేయడానికి తగిన ఎత్తుగడలను చేపట్టి అమలు చేయడానికి కృషి చేసాడు. లొంగుబాటులూ, అమరత్వాల మూలంగా ఉద్యమం నష్టపోతున్న సందర్భాల్లోనూ గుండె నిబ్బరంతో ఉంటూ క్యాడర్ స్థైర్యాన్ని నిలబెట్టాడు.ఆర్గనైజేషనల్‌గా ఎంతో పట్టుదలనూ,చొరవనూ, సృజనాత్మకతనూ కల్గి వుండిన కా. యాదన్న మిలటరీ పరంగా కూడా చొరవగా, సాహసంగా ఉన్నాడు.

1996 లో సిర్పూర్(యు) పోలీస్‌స్టేషన్‌పై చేసిన దాడిలో ముందువరుసలో ఉన్నాడు.1997లో రాయపర్తి మండల కేంద్రంలో ఎస్ఐతో పాటు స్పెషల్ కానిస్టేబుల్‌ను చంపిన సంఘటనకు నాయకత్వం వహించాడు 1998లో లింగంపల్లి గ్రామం వద్ద ఎస్కార్ట్ పోలీసులపై దాడి చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్న సంఘటన కా.యాదన్న నాయకత్వంలో జరిగిందే. ఆ తర్వాత జిల్లాలో ఏర్పడిన ప్లటూన్‌కు కార్యదర్శిగా ఉంటూ ప్లాటూన్ చేసిన అనేక దాడులకు నాయకత్వం వహించాడు. తిరుమలగిరి రెయిడ్‌కు నాయకత్వం వహించి విజయవంతం చేసాడు. పరకాల ఎ.ఎస్.ఐని కాల్చిచంపి ఎ.కె స్వాధీనపర్చుకున్న సంఘటనకు పథక రచన చేసాడు.

1998లో వరంగల్‌లో తీవ్ర నిర్బంధం అమలవుతున్న కాలంలో కా.యాదన్న మిలిటరీ బాధ్యతలు చేపట్టాడు. వివిధ మిలటరీ ఎత్తుగడలు అవలంభిస్తూ శతృవును అనేక రకాల వేధింపులకు గురి చేసాడు. ప్రజాగెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసాక 2001లో జనగామ ప్రాంతంలో నల్లదండుముఠా నాయకులను పోలీస్ ఇన్ఫార్మర్లను తెలుగుదేశం నాయకులను శిక్షించాడు.కా.యాదన్న శతృవుపై దాడులు చేసి ముప్పుతిప్పలు పెట్టడమే కాక శతృవు చుట్టుముట్టి చేసిన దాడులను ఛేదించిన ధీరుడు. 1993లో మిదికొండ నుండి మొదలుకుంటే 2002

లో సర్వాపూర్, రాంపూర్, ఊటమడుగు దాడుల్లో శత్రువును ప్రతిఘటిస్తూ క్యాడర్‌నూ, నాయకత్వాన్ని సురక్షితంగా రిట్రీట్ చేయించాడు.

కా.యాదన్న మంచి ఉపాధ్యాయుడు కూడా. రాజకీయ, మిలటరీ విషయాలను బోధించడంలో మంచి నేర్పరి, క్యాడర్‌కు సులువుగా అర్థం చేయించేవాడు. అంతేకాదు మంచి మిలటరీ ఇన్‌స్ట్రక్టర్ కూడా. ఇన్ని సమర్థతలు కల్గిన కా. యాదన్న 2003 నవంబర్‌లో జరిగిన ప్లీనంలో ఉత్తర తెలంగాణా స్పెషల్ జోనల్ కమిటీ ఆల్టర్‌నేటివ్ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు చర్చలంటూనే మరోవైపు కోవర్ట్ ద్వారా యాదన్న హత్యకు పథకం పన్నింది. 2004 జూలై10 వతేదీన ఒడ్డుగూడెం అడవుల్లో కోవర్ట్‌లు దాడి చేయగా గాయాలతో బయటపడ్డాడు.

ఒక పక్క గాయాలతో ఉంటూనే చర్చల కాలాన్ని ఉపయోగించుకోవడం కోసం తీవ్రమైన కృషిచేశాడు. దెబ్బతిన్న సంబంధాలను పునరుద్దరించాడు. ప్రజలను పోరాటాల్లోకి కదిలించాడు. ఇటువంటి విలువైన కామ్రేడ్, 2005 మార్చి19 న పక్కా సమాచారంతో గ్రేహౌండ్స్ పోలీసులు అందుగులమేది అడవుల్లో నిద్రిస్తున్న వారిపై చేసిన దాడిలో అమరుడయ్యాడు. అదే స్థలంలో ముందే అరెస్ట్ చేసిన కామ్రేడ్స్ నవీన్, ప్రభాకర్, సురేందర్‌లను కాల్చి చంపి ఎదురుకాల్పుల కథ అల్లారు.

కా. యాదన్నను హత్యచేసి శత్రువు ప్రజలకు అతని ప్రత్యక్ష నాయకత్వాన్ని లేకుండా మాత్రమే చేయగలిగాడు.కానీ అతను తర్ఫీదు చేసిన విప్లవశ్రేణులు, అతను నడిసిన దారిలో నడుస్తూ అతని లోటును తప్పక తీరుస్తారు. అతనికి మరణం లేదని చాటుతారు.

## కా. నవీన్

వరంగల్ జిల్లా రాఘవాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో కా. నవీన్ పుట్టాడు. 10వతరగతి వరకూ చదివాడు. చిన్న వయసులోనే పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. సంఘంలో చురుకైన పాత్ర వహించాడు. అది సహించలేని పోలీసులు అరెస్టు చేసి చిత్ర హింసలు పెట్టారు అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా పూర్తికాలం పనిచేయడానికి ముందుకు వచ్చి గ్రామంలో ఏర్పాటయిన మిలీషియా దళానికి డిప్యూటీ కమాండర్ అయ్యాడు. క్రమంగా పార్టీసభ్యుడుగా ఎదిగాడు. ఆ తర్వాత వెంకటాపురం దళంలోకి సభ్యుడిగా వచ్చాడు. దళంలో టీచర్‌గా, డాక్టర్‌గా వుంటూనే పలు మిలటరీ ఘటనల్లో చురుకైన పాత్ర వహించాడు. ఏపిటి కోసం లక్ష్మీదేవిపేటకు వెళ్లిన కా. నవీన్‌ను 2005 మార్చి 18న పోలీసులు పట్టుకొని చిత్ర హింసలు పెట్టి కా. యాదన్నను ఎన్‌కౌంటర్ చేసిన అందుగులమేది వద్దకు తీసుకువచ్చి కాల్చిచంపారు.

## కా. ప్రభాకర్

కా. ప్రభాకర్ వరంగల్ జిల్లా మద్దూర్ మండలం కొండాపూర్ నివాసి. పేదరికం వల్ల 7వ తరగతి వరకూ చదివి ఆపేశాడు. కూలీ పనులు చేస్తూ విప్లవోద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. 1994లో దళంలోకి రిక్రూట్ అయ్యాడు. 1995లో ఆర్.వై.ఎల్ బాధ్యుడిగా ఉండి శత్రువుకు సవాల్‌గా మారాడు. 1996లో కుటుంబ మమకారాన్ని చంపుకోలేక లొంగిపోయాడు. కానీ ఎన్నిచిత్రహింసలు పెట్టినా శత్రువుకు రహస్యాలు చెప్పలేదు. నల్లదండు ముఠాలు తమతో చేతులు కలుపమని ఎంతగా బెదిరించినా వాటికి లొంగలేదు.

2004లో తన స్వయం విమర్శను పార్టీ ముందు పెట్టి పూర్తికాలం కార్యకర్తగా మారాడు జి.ఆర్.డి కమాండర్‌గా బాధ్యతలు చేపట్టి కాంటాక్టుకి వస్తుండగా లక్ష్మిదేవి పేటలో కా. నవీన్ పోలీసులకు దొరికాడు పోలీసులు ఇతన్ని కూడా అందుగులమేదికి తీసుకెళ్లి కాల్చిచంపారు.

## కా. సురేందర్

వరంగల్ జిల్లా చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో కా. సురేందర్ పుట్టాడు. చేర్యాలలో 10వ తరగతి చదువుతూ 1995లో పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. ఆర్.ఎస్.యు ఆర్.వై.ఎల్ బాధ్యతలను స్వీకరించి విస్తృతంగా పోరాటాలు లేవదీశాడు. 1996లో కుటుంబాన్ని కలవడానికి వెళ్లినప్పుడు అన్నదమ్ములు అతన్ని కట్టేసి పోలీసులకు సరెండర్ చేయించారు. తర్వాత సురేందర్ తిరిగి పార్టీతో సంబంధాలు పునరుద్దరించుకొని గ్రామ యువతను సంఘటితం చేసాడు. రైతు కూలీ సంఘం ఏరియా కార్యదర్శిగా బాధ్యతల్ని చేపట్టాడు. ఈ క్రమంలో కా. నవీన్‌తో పోలీసులకు దొరికిపోయాడు. ఇతన్ని కూడా పోలీసులు అందుగులమేదిలో కాల్చిచంపారు.

# మానాల అమరవీరులకు ఎర్రెర్రని జోహార్లు

2005 మార్చి 7న నిజామాబాద్ జిల్లా మానాల వద్ద 10 మంది విప్లవ కారులకు పోలీసులు కోవర్టు ద్వారా మత్తు మందు కలిపిన ఆహారాన్ని ఇప్పించి స్పృహ కోల్పోయిన కామ్రేడ్స్‌ను పట్టుకొని చిత్రహింసలు పెట్టి అదే రోజు కాల్చి చంపి ఎన్‌కౌంటర్ కట్టు కథ అల్లారు. ఆ అమరులే వీరంతా.................

## కా. రమేష్ (గంగుల వెంకటస్వామి)

మానాల మారణకాండలో అసువులు బాసిన పది మంది ప్రియతమ కామ్రేడ్స్‌లో కా. గంగుల వెంకటస్వామి (రమేష్) ఒకరు. కా. వెంకటస్వామి అమరుడయ్యే నాటికి నిజామాబాద్ డివిజన్ ఉద్యమ సారధిగా నాయకత్వం వహిస్తూ డివిజన్ ఉద్యమాన్ని పురోగమింప చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. పశ్చిమ కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల ఉద్యమాల కలయికతో ఏర్పడిన నిజామాబాద్ డివిజన్ కమిటీకి కార్యదర్శి బాధ్యతల్ని నిర్వర్తిస్తూ దెబ్బతిన్న విప్లవోద్యమాన్ని పెంపొందింప జేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేసాడు.

కరీంనగర్‌లోని మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో కా. గంగుల వెంకట స్వామి జన్మించాడు. చితికిపోయిన చేనేత కార్మికుని ఇంట్లో పుట్టిన కా. వెంకటస్వామి ఇంటర్మీడియేట్ వరకు మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజిలో చదివి ఆర్థిక కారణాల రీత్యా పై చదువులకు వెళ్లలేకపోయాడు. ఇంటి వద్ద ఉన్నప్పుడే అదే గ్రామానికి చెందిన కా. లతతో వివాహం జరిగి ఒక కొడుకు పుట్టాడు. కుటుంబ పోషణార్థం గ్రామంలో ప్రయివేటు పాఠశాలను ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయునిగా విద్యార్థులకు

పాఠాలు చెప్పాడు.

ఇంటర్‌మీడియేట్ చదువుతుండగానే విద్యార్థి పోరాటాల్లో ఎ.బి.వి.పి గూండాయిజాన్ని ఎదిరించడంలో చురుగ్గా ఉండిన కా. రమేష్ ఆ తర్వాత ప్రయివేటు పాఠశాలలో పని చేస్తూ ఊళ్ళో భూస్వాములకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నడిపాడు. బీడి కార్మిక మహిళల్ని కూడా సంఘటితం చేశాడు. ఆ క్రమంలో భూస్వాముల కంట్లో నలుసుగా మారాడు. దానితో కా. రమేష్‌ను అరెస్టు చేయించారు. చిత్రహింసలూ, జైలు జీవితం అతనిలో విప్లవ చేవను చంపలేక పోయాయి.

1991లో కన్న కొడుకునూ, కట్టుకున్న సహచరిని వదిలి పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. ఆ తర్వాత అతని సహచరి కా. లతను కలుస్తూ ఆమెను పూర్తి కాలం కార్యకర్తగా ఎదిగించాడు. (2000నవంబర్‌లో ఎల్.జి.ఎస్ కార్యదర్శిగా పని చేస్తూ కా. లత పైడిమడుగు ఎన్‌కౌంటర్‌లో అమరురాలయ్యింది).

కా. రమేష్ 1993లో మెట్‌పల్లి దళ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. 1999 జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు. నిత్య నిర్బంధం మధ్య దృఢంగా నిలబడ్డాడు. చంద్రబాబు నిర్బంధ పాలనలో జిల్లాలో 10 మంది క్యాడర్ మాత్రమే మిగిలినప్పటికీ ఢీలా పడకుండా భవిష్యత్ పట్ల గొప్ప ఆశాభావంతో వ్యవహరించాడు.



కా. రమేష్ మంచి సైనిక కమాండర్, ఇబ్రహీంపట్నం, రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లపై చేసిన దాడులకు నాయకత్వం వహించాడు. సిరికొండ గ్రామం వద్ద చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన ఆంబుష్‌కు నాయకత్వం వహించాడు. వివిధ సందర్భాలలోజరిగిన 38దాడులను ప్రతిఘటించి బలగాలను సమర్థవంతంగా రిట్రీట్ చేయించాడు. 2000 సంవత్సరం నుండి 9వ ప్లటూన్‌కు కమాండర్‌గా కొనసాగాడు. ఆ తర్వాత నిజామాబాద్ డివిజన్‌లో సబ్ కమాండ్ మెంబర్‌గా కొనసాగాడు.


కా. రమేష్ మంచి కళాకారుడు కూడా. అవకాశమున్నప్పుడల్లా కాలికి గజ్జెకట్టి గొంగడి భుజాన వేసి పాటలు పాడుతూ ప్రజల్లో విప్లవోత్తేజాన్ని నింపేవాడు.

దెబ్బతిన్న నిజామాబాద్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా, పార్టీ 2004 డిసెంబర్‌లో నూతనంగా జిల్లా కమిటీని ఏర్పాటు చేసింది. కా. రమేష్ కమిటీ కార్యదర్శి బాధ్యతల్ని స్వీకరించాడు. జిల్లా కమిటీ సారధిగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్న క్రమంలో విద్రోహానికి బలై అమరుడయ్యాడు.

## కా. బాబన్న

కరీంనగర్ జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో పేద దళిత కుటుంబంలో కా. బాబన్న పుట్టాడు. పేదరికం వల్ల 7వ తరగతి వరకు చదువుకోగలిగాడు. పాలేరుగా పని చేస్తూ కష్ట జీవుల బతుకుల గురించి ఆలోచించాడు. ఆ ఆలోచనకు పరిష్కార మార్గంగా వాళ్ల ప్రాంతంలో జరుగుతున్న వర్గ పోరాటం కనిపించింది. 1994లో గ్రామ సంఘంలో చేరాడు.

పాలేరు జీతాల పెంపుదల పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ క్రమంలో పోలీసులు ఒక సారి అరెస్టు చేసి చిత్ర హింసలకు గురి చేసారు. ఆ తర్వాత మరింత దృఢంగా తయారయిన కా. బాబన్న పూర్తికాలం కార్యకర్తగా మారి 1997 లో దళ సభ్యునిగా చేరాడు. 1998లో సాక్ మెంబర్‌గా, 1999 లో కొడిమ్యాల కమాండర్‌గా 2003 జూన్‌లో ఏరియా కమిటీ కార్యదర్శిగా 2004 డిసెంబర్‌లో జిల్లా కమిటీ సభ్యునిగా బాధ్యతల్ని స్వీకరించాడు. పశ్చిమ కరీంనగర్‌తో పాటు నిజామాబాద్ జిల్లాలో వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తూ విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకపోవడానికి తీవ్రంగా కృషి చేశాడు. ఈక్రమంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు.



వర్గ పోరాటానికి అనుగుణంగా మిలటరీ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ కోనరావుపేటలో నడిచి వస్తున్న పోలీస్ బ్యాచ్‌పై ఆంబుష్ నిర్వహించి, ఒక ఎస్.ఐ, కానిస్టేబుల్‌ను మట్టుబెట్టడంలో ముందున్నాడు.

పోలీసు ఇన్‌ఫార్మర్లను, తెలుగు దేశం, బి.జె.పి పార్టీల నాయకత్వాన్ని, భూస్వాములను శిక్షించడంలో చురుగ్గా పాల్గొన్నాడు.

అలాగే గ్రేహౌండ్స్, ఎస్.ఎస్.ఎఫ్ బలగాలను గెరిల్లా దళాలతో ప్రతిఘటించడంలో ముందున్నాడు.

తనకు నాయకత్వం వహించిన అనేక మంది కామ్రేడ్స్ అమరులైనా అధైర్య పడకుండా కీలక సమయాల్లో విప్లవోద్యమంలో దృఢంగా నిలబడ్డాడు.

10 సంవత్సరాల విప్లవ జీవితంలో ఎంతో క్రమ శిక్షణతో ఆదర్శంగా ఉండే ఈ కామ్రేడ్ తన సహచరులతో పాటు విద్రోహానికి బలయ్యాడు.

## కా. శ్రీను

కా. శ్రీనుది వరంగల్ జిల్లా చిట్యాల మండలం పాశిగడ్డ తండా. పేద కుటుంబం కావడంతో చిన్న తనంలోనే పాలేరుగా వుంటూ కుటుంబ పోషణలో భాగం పంచుకున్నాడు.

పాశిగడ్డకు విప్లవోద్యమంలో ప్రత్యేక స్థానం వుంది. ఎంత నిర్బంధంలోనైనా పార్టీని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామమది. అటువంటి గ్రామంలో సహజంగానే కామ్రేడ్ శ్రీను విప్లవోద్యమం వైపు ఆకర్షితుడై వి.ఆర్.సి.ఎస్‌లో పని చేసాడు. క్రమంగా పూర్తికాలం కార్యకర్తగా దళంలోకి వచ్చాడు. రిక్రూట్ అయిందే తడవుగా నర్సంపేట దళంలోకి బదిలీ చేస్తే ఎటువంటి స్థానిక తత్వాన్ని ప్రదర్శించకుండా విప్లవ స్ఫూర్తితో వెళ్ళాడు. 1999లో ఎస్.జడ్.సి.ఎం కు గార్డుగా బాధ్యతల్లోకి వెళ్ళాడు. 2001లో తిరిగి దళ సభ్యుడిగా జగిత్యాల దళంలోకి వెళ్ళాడు. 2003లో ఎ.సి సభ్యుడిగా ప్రమోట్ అయి సిరిసిల్ల, కామారెడ్డి ఎ.సిలో పని చేసాడు. అమరుడయ్యే నాటికి లోకల్ గెరిల్లా దళం కార్యదర్శిగా ఉన్నాడు.

శత్రు ఇన్ఫార్మర్ నెట్‌వర్క్ బలంగా వుండి, భూస్వాములకు పెట్టని కోటగా వున్న జగిత్యాల ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ, భౌగోళిక పరిస్థితిపై పట్టు సంపాదించాడు. ప్రజలను పోరాటాల్లోకి కదిలించడానికి ఎంతగానో కృషి చేసాడు. రాజకీయంగా, నిర్మాణ పరంగా, మిలటరీ పరంగా మరింతగా అభివృద్ధి అవుతున్న దశలో కా. శ్రీను అమరుడు కావడం ఉద్యమానికి తీవ్రమైన నష్టం.

## కా. శోభ

కరీంనగర్ జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామం కా. శోభది. చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో శోభను తండ్రి ప్రేమగా పెంచాడు. 7వ తరగతి వరకు చదివించాడు. పేదరికం వల్ల ఆ పై చదువులు చదువలేక, ఆమె బీడి కార్మికురాలిగా మారింది. లోకజ్ఞానం వస్తున్న కొద్దీ స్త్రీ పురుషులకు సమానమైన కూలీ ఎందుకివ్వరని ఆలోచించింది. అందులోని పితృస్వామ్యాన్ని, వాళ్ళ గ్రామంలో కొనసాగుతున్న విప్లవోద్యమం ఆమెకు అర్థం చేయించింది. ఆ చైతన్యం క్రమంగా బీడి కంపెనీ యజమాని దోపిడికి వ్యతిరేకంగా ఆమెను నిలబెట్టింది. ఆ దోపిడికి వ్యతిరేకంగా బీడి కార్మికులను సంఘటితం చేసింది.



ఉద్యమంలో మరింత మమేకం కావాలని ఆశించి 2000 లో దళ సభ్యురాలిగా మారింది. 2001లో కా. పద్మ(రజిత)కు గార్డుగా బాధ్యతల్ని స్వీకరించింది. ఎన్నో ఎన్‌కౌంటర్లలో వీరోచితంగా పోరాడుతూ బాధ్యురాల్ని కాపాడుకుంది. 2004లో ఎ.సి మెంబర్‌గా ప్రమోట్ అయి 2005 జనవరిలో మెట్‌పల్లి ఎల్.జి.ఎస్ కార్యదర్శిగా బాధ్యతల్ని స్వీకరించింది.

బక్కగా ఉన్నప్పటికీ కష్టమైన పనుల్లో సహితం పోటీ పడేది. 2004లో జరిగిన ఎం.సిలో పాల్గొని తన మిలటరీ నైపుణ్యాన్ని పెంచుకుంది.

జిల్లాలో ఎన్నో అమరత్వాలు, ద్రోహాల మధ్య దృఢంగా నిలిచిన కా. శోభ అమరత్వం పార్టీకి పెద్ద నష్టమే. మానాల ద్రోహంలోనే అమరుడైన కా.శ్రీను, కా. శోభకు జీవిత సహచరుడు.

ప్రమోట్ అయ్యాడు. జగిత్యాల దళంలో కొన్నాళ్ళు పని చేసి తర్వాత సిరిసిల్లా దళం కార్యదర్శి అయ్యాడు. కొత్త ప్రాంతం, కొత్త ప్రజలు అయినప్పటికీ త్వరగా పట్టు సాధించాడు. తన బాధ్యతా నిర్వహణలో అమరుడయ్యాడు.

## కా. పద్మ

కరీంనగర్ జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లె గ్రామంలో పద్మ నిరుపేద కుటుంబంలో పుట్టింది. చిన్నప్పటి నుండి కూలీనాలీ చేసుకుంటూ కుటుంబ బాధ్యతల్లో పాలుపంచుకుంది. బరువు దించుకుందామనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు చిన్నప్పుడే పెళ్ళి చేశారు. అత్తింటి బాధల్ని భరించ లేక ఒక బిడ్డకు తల్లి అయ్యాక తన వైవాహిక బంధాన్ని తెంచుకుంది.

ఆ తర్వాత దళం జాడ పట్టుకొని 2003 ఆగస్టులో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరింది. వివిధ బాధ్యతల్ని నెరవేర్చుతూ 2005 లో జగిత్యాల దళం డిప్యూటి కమాండర్‌గా ఎదిగింది..

కా. పద్మ కన్న బిడ్డను వదిలి వచ్చిన బాధను కడుపులోనే దాచుకొని దళానికి సంబంధించిన సమిష్టి పనుల్లో చురుకుగా పాల్గొనేది. 2005 లో జిల్లా కమిటీ కార్యదర్శి కా. రమేష్ (ఇదే ద్రోహ ఘటనలో అమరుడయ్యాడు) ను పెళ్ళి చేసుకుంది. 2005 ఫిబ్రవరి 23న ఒకే రోజు మూడు సార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో శత్రువును వీరోచితంగా ప్రతిఘటించింది.

తనను తాను మరింతగా అభివృద్ధి చేసుకుంటున్న క్రమంలో మానాల మారణహోమంలో అమరురాలయ్యింది.

## కా. కిషన్ రెడ్డి(శంకర్)

కరీంనగర్ జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రోడ్డుపదిరే గ్రామంలో పేద రైతు కుటుంబంలో కా. కిషన్ రెడ్డి పుట్టాడు. ప్రాథమిక విద్యను ఆపేసి వ్యవసాయపు పనుల్లో పాల్గొంటూ తల్లిదండ్రులకు చేదోడుగా వుండేవాడు. ఉద్యమ కార్యకాలాపాల్లో పాల్గొనడం ప్రారంభించగానే పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టారు. జైల్లో కూడ విప్లవ రాజకీయాలను అంటిపెట్టుకొని ఉంటూ జైలు కమ్యూన్‌లో వివిధ బాధ్యతల్ని నిర్వర్తించేవాడు.

2004 ఆగస్టులో పూర్తికాలం కార్యకర్తగా సిరిసిల్లా దళంలోకి రిక్రూట్ అయ్యాడు. అతని బాధ్యతాయుత స్వభావాన్నిచూసి పార్టీ 2004 డిసెంబర్‌లో పార్టీ సభ్యత్వం ఇచ్చి దళ డిప్యూటీగా నియమించింది. కొద్దికాలమే పని చేసినప్పటికీ తన స్నేహశీల స్వభావంతో అందరి అభిమానాన్ని చూరగొన్నాడు కా. శంకర్.

## కా. మల్లేష్

కరీంనగర్ జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో కా. మల్లేష్ పురుడు బోసుకున్నాడు. కటిక పేదరికంలో పుట్టినందు వల్ల పసితనంలోనే పాలేరుగా చేరాడు. వాళ్ళ గ్రామంలో జరుగుతున్న భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను చూసి ఆకర్షితుడై 2002లో పూర్తికాలం కార్యకర్తగా పెద్దపల్లి దళంలో చేరాడు.

ఆ తర్వాత రెండేళ్ళు ఎస్.జడ్.సి.ఎం కు గార్డుగా పని చేసాడు. ఆ తర్వాత, దెబ్బతిని నష్టాల్లో వున్న పశ్చిమ కరీంనగర్, నిజామాబాద్ డివిజన్‌కు పోవాలని పార్టీ ఆదేశించడంతో ఎటువంటి శషబిషలు లేకుండా వెళ్ళాడు. 2004 లో ఎ.సి సభ్యుడిగా

## సింగరేణి అమరుడు కా. రంజిత్ (శ్రీను)

వరంగల్ జిల్లాలోని భూస్వామ్య విధానం బలంగా వేళ్ళూనుకొన్న వెనుకబడిన ప్రాంతమయిన చిట్యాల మండలం జడల్‌పేట గ్రామంలోని మధ్యతరగతి కుటుంబంలో కా. రంజిత్ పుట్టాడు. తల్లిదండ్రులు అతనికి పెట్టుకున్న పేరు శ్రీనివాస్. ప్రాథమిక పాఠశాల విద్యను వాళ్ల వూరిలోనూ, ఉన్నత పాఠశాల విద్యను చిట్యాలలోనూ పూర్తిచేసి కళాశాల విద్యకోసం పరకాల చేరాడు. అప్పటికి తమ ప్రాంతంలో ఉవ్వెత్తున లేస్తున్న భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో పోరుబాట పట్టాడు. తమ గ్రామంలోని యువజనులతో సంఘం పెట్టి తాను నాయకుడయ్యాడు. భూస్వామ్య అణచివేతలో నలిగిపోతున్న ఆ గ్రామ చరిత్రను

తిరగరాస్తూ సంఘం ఆధ్వర్యంలో ప్రజలు భూస్వాములకు ఎదురు తిరిగారు. వాళ్ల అధికారాన్ని నిలదీస్తూ, సంఘం వారి భూములను ఆక్రమించుకుంది.

భార్యాభర్తల తగువు నుండి మొదలుకొని గ్రామస్తుల మధ్య వచ్చే అన్ని సమస్యలను పరిష్కరిస్తూ కా. రంజిత్ ప్రజలందరికీ తల్లో నాలుక అయ్యాడు. ఆ నాయకత్వ లక్షణాలు అతన్ని ఏరియా రాడికల్ యువజన సంఘం కార్యదర్శిని చేసాయి. కంటిలో నలుసుగా మారిన అతని అడ్డును తొలగించుకోవడానికి భూస్వాములు ఎన్నో ప్రయత్నాలు చేసారు.1992 లో,ఉత్తర తెలంగాణా పల్లెలు బి.ఎస్.ఎఫ్ పదఘట్టనల కింద నలిగిన కాలంలో కా. రంజిత్ కోసం వేట మొదలైంది. అతని ఇంటినీ పంటపొలాలను ధ్వంసం చేసారు. తల్లినీ, కుటుంబ సభ్యులను చిత్రహింసలు పెట్టారు. అతనితో పనిచేస్తున్న వారు శత్రువుకు లొంగిపోయారు. అతను వంటరయ్యాడు. ఆ సమయంలో ఏ దారి ఎంచుకోవాలో తెలియని అయోమయంలో అతను శత్రువుకు లొంగిపోయాడు. అయితే విప్లవానికి దూరమై బతికే జీవితం అతనికి సంతృప్తినివ్వలేదు. భూస్వాములకు తలవంచి రాజీపడలేక పోయాడు. ఫలితంగా 1997 లో స్వయం విమర్శను చేసుకొని తిరిగి పార్టీలో చేరాడు. 1998లో కరీంనగర్ జిల్లా మహదేవ్‌పూర్ దళ సభ్యుడయ్యాడు. 99 చివరలో కాటారం ఎల్.జి.ఎస్ కమాండర్‌గా ఎదిగాడు. ప్రజలకూ, తోటీ క్యాడర్‌కూ అభిమాన పాత్రుడయ్యాడు తన అనుభవాలను, విప్లవ రాజకీయాలతో జతచేసి నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి ప్రజలను పోరాటాల్లోకి కదిలిస్తూ పరిపక్వమైన నాయకుడుగా గుర్తింపు పొందాడు. 2002లో ఏటూరునాగారం



కార్యదర్శిగా బాధ్యతలను చేపట్టాడు.2003 నవంబర్‌లో జరిగిన జిల్లా ప్లీనంలో డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2004 వరకూ అక్కడే పనిచేసాడు. కా. రంజిత్ మంచి గాయకుడు అతని గళం నుంచి భావయుక్తంగా వెలువడే గానం శ్రోతలను కదిలించేది. శత్రువు అణచివేతలో నష్టపోయిన సింగరేణి ఉద్యమాన్ని పునర్ నిర్మించడం కోసం 2004 లో అతనికి పార్టీ సింగరేణి ఉద్యమ నిర్మాణ బాధ్యత అప్పగించింది. ఎటువంటి శషభిషలు లేకుండా ఆ బాధ్యతను స్వీకరించి, తన కృషిని ప్రారంభించిన నెల రోజులకే, కిష్టయ్య అనే కోవర్ట్ ద్రోహం వల్ల గోదావరి ఒడ్డున శివ్వారం గ్రామం వద్ద 2005 ఫిబ్రవరి 3వ తేదిన గ్రేహౌండ్స్ బలగాలు చుట్టుముట్టి కాల్పులు జరిపారు. దాడిని ప్రతిఘటిస్తూనే కా. శ్రీకాంత్, అంజన్నలతో పాటుకా. రంజిత్ నెలకొరిగాడు.

అతని అమరత్వాన్ని సింగరేణి తన గర్భంలో నిక్షిప్తం చేసుకుంది. అది రేపు దోపిడి వ్యవస్థ కాళ్ళకింద విస్ఫోటనం అవుతుంది.

## శ్రీకాంత్ (సమ్మన్న)

కరీంనగర్ జిల్లా తాడిచర్ల మండలం రుద్రారం గ్రామంలో పేదరైతు కుటుంబంలో సమ్మన్న అలియాస్ శ్రీకాంత్ పుట్టాడు. పేదరికం మూలంగా ప్రాథమిక విద్యనొదిలేసి పశువుల కాపరిగా మారాడు. పోరాటప్రాంతం కావడంతో అతనికి చిన్న తనంలోనే పార్టీ పరిచయమయింది. పశువులను కాపాడ్డానికి క్రూరమృగాలను తరిమెయ్యడం ఎంత అవసరమో, పేదలను కాపాడ్డానికి భూస్వాములను తరిమెయ్యడం అంతే అవసరమని గ్రహించాడు. అలా గ్రహించి ఈ పశవుల కాపరి సమాజ కాపరి అయ్యాడు.

1993లో తన జీవితాన్ని పూర్తికాలం విప్లవానికి అంకితం చేయాలని నిర్ణయించుకొని మహదేవ్‌పూర్ దళంలో సభ్యుడిగా చేరాడు. అనతికాలంలోనే ఏరియాపై పట్టు సాధించి 95లో ఏరియాకమిటీ సభ్యుడయ్యాడు. 98 వరకూ పాండవదళం డిప్యూటీ దళ కమాండర్‌గా పనిచేసాడు. 99లో మహదేవ్ పూర్ ఎల్.జి.ఎస్ దళ కమాండర్ అయ్యాడు.
ఇతను విప్లవ సాహిత్యాన్ని శ్రద్ధగా అధ్యయనం చేస్తు ఓపిగ్గా ప్రజలకు రాజకీయాలను బోధించేవాడు. ఆదివాసీ ప్రజల అభిమాన్ని చూరగొంటూ వారిని పార్టీ వెనుక సమీకరించాడు. శత్రువుతో ముఖాముఖి జరిగిన అనేక ఎదురుకాల్పుల సంఘటనల్లో శత్రువుపై చేసిన దాడుల్లో ఎంతో దృఢంగా నిలబడ్తూ తోటి కామ్రేడ్స్‌కు స్ఫూర్తిగా నిలిచాడు. ఆయనలోని మిలటరీ సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ 2000లో కొత్తగా ఏర్పాటు చేసిన ఎల్.జి.ఎస్‌కు కమాండర్‌గా నియమించింది. 2000లో ఆయుధాల స్వాధీన లక్ష్యంతో పక్కనే వున్న మహారాష్ట్రలోని ఆసరవెల్లి పోలీసుస్టేషన్‌పై చేసిన దాడిలో బాంబింగ్ గ్రూప్ కమాండర్‌గా వ్యవహరించాడు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు మైన్‌పేలి ఒక కామ్రేడ్ అమరుడుకాగా, కా. శ్రీకాంత్ గాయపడ్డాడు. అయినా రెయిడ్‌లో చురుగ్గా పాల్గొని తోటి కామ్రేడ్స్‌ను ధైర్యంగా నిలబెట్టాడు.

ఆ తర్వాత 2000లో మంథని ఏరియా కమిటీ కార్యదర్శిగా నియమితుడయ్యాడు. నష్టాలూ, లొంగుబాట్ల మధ్య క్యాడర్‌ని దృఢంగా నిలబెడ్తూ మంచి నాయకుడిగా ఎదిగాడు. 2003లో నవంబర్ జరిగిన జిల్లా ప్లీనంలో డివిజనల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత కొత్తగా ఏర్పడిన మొబైల్ పొలిటికల్ స్కూల్ టీచర్ అయ్యాడు. ఇంటిదగ్గర ప్రాథమిక విద్యను కూడ పూర్తిచేయని ఈ కామ్రేడ్ నిరంతర అధ్యయనం ద్వారా తత్వశాస్త్ర బోధకుడిగా ఎదిగి రాష్ట్రమంతా తిరుగుతూ రాజకీయ పాఠాలు చెప్పాడు. ఈ క్రమంలోనే ఆదిలాబాద్ నుండి కరీంనగర్‌కు సింగరేణి దళంతో ప్రయాణిస్తున్న సమయంలో కా. రంజిత్, అంజన్నలతో పాటు అమరుడయ్యాడు.

అమరుడయ్యేనాటికి ఇతను నెల కూడా నిండని ఒక బిడ్డకు తండ్రి. కన్నతండ్రి శవాన్ని కూడా చూడని ఈ పసిబాలుడు, తండ్రి త్యాగానికి గుర్తుగా నిలిచిన స్థూపం వద్ద శ్రీకాంత్ అని తన నామకరణాన్ని చేసుకున్నాడు. శ్రీకాంత్ చిందించిన రక్తం రేపటి తరాల విముక్తిని మరింత త్వరితం చేస్తుంది.

**వర్గయుద్ధంలో అమరత్వం అనివార్యం. అది విముక్తిని సుగమం చేస్తుంది!**

## కా. అంజన్న( శ్రీను)

కా. అంజన్న అదిలాబాద్ జిల్లాలోని కాసిపేట మండలం పల్లెంగూడ గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టాడు. పెరిగి పెద్దయి టైలర్ వృత్తిలో స్థిరపడ్డాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎంతపని చేసినా పూట గడవడం కష్టమై పెంచికల్ గ్రామానికి వలస వచ్చి, అక్కడ బట్టలు కుడుతూ వుండేవాడు.

ఈ క్రమంలో 2001లో స్థానిక గెరిల్లా దళంతో సంబంధాలు ఏర్పడ్డాయి. పార్టీ ఇచ్చిన చైతన్యంతో ప్రజలకు రాజకీయలను చెప్తూ, పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటుంటే వాడు.చర్చల కాలంలో అనేక గ్రామంలో స్థూప నిర్మాణాలు చేయడానికి ప్రజల్ని కదిలించాడు. ఈ క్రమంలో పోలీసుల కంట్లో పడ్డాడు. అతన్ని పట్టుకోవడానికి ప్రయత్నాలు తీవ్రం కావడంతో భార్యా పిల్లల్ని వదిలి 2005 జనవరిలో పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా రిక్రూట్ అయ్యాడు. చెన్నూర్ దళ సభ్యుడిగా చేరిన నెల రోజులకే 2005 ఫిబ్రవరి 3వ తారీఖున శివ్వారం గ్రామం వద్ద జరిగిన పోలీసు దాడిలో అమరుడయ్యాడు.

## కా. శ్రీను (మల్లిఖార్జున్)

కరీంనగర్ జిల్లా కమలాపురం మండలం కానిపర్తిలో ఒక మధ్య తరగతి కుటుంబంలో కా. శ్రీను పుట్టాడు. చదువులో చురుగ్గా ఉండే ఇతనికి చిన్నప్పుడే పార్టీ పరిచయమయింది. కమలాపురం లో ఉన్నత పాఠశాల చదువులో ఉండగానే, తమ బడిలో రాడికల్ విద్యార్థి సంఘాన్ని తయారు చేసి దానికి నాయకుడయ్యాడు. బడిలో అమ్మాయిలను ఏడిపించే జులాయిలను శిక్షించడంలో చురుకైన పాత్ర వహించేవాడు. 10వతరగతి పూర్తి చేసి, పార్టీ ఆదేశాల మేరకు హన్మకొండలో ఐ.టి.ఐలో చేరాడు. ఒకవైపు ఆర్.ఎస్.యులో పని చేస్తూనే మరోవైపు కొరియర్



బాధ్యతల్ని నెరవేర్చాడు. ఇతని కార్యకలాపాలను గమనించిన పోలీసులు కాలేజీలోనే అరెస్టు చేసి అయిదు రోజులు ఆచూకీ తెలియనీయకుండా చిత్రహింసలు పెట్టారు. అయినా ఒక్క రహస్యాన్ని కూడా రాబట్టలేక వదిలేసారు.

విడుదలయిన వెంటనే పార్టీ నిర్ణయం మేరకు 1996 లో హుజూరాబాద్ దళ సభ్యుడిగా చేరాడు. దళంలో చదువురాని కామ్రేడ్స్‌కు చదువు నేర్పడంలో రోగులకు వైద్యం చేయడంలో ఎంతో ఓపిగ్గా ఉండే వాడు అనేకశత్రుదాడులను తి ప్పికొట్టడంలో ధైర్యంగా వుండేవాడు. దళాన్ని రక్షించడంలో కమాండర్‌వలే దళాన్ని గైడ్ చేయడం లోనూ గొప్పమిలటరీ నైపుణ్యాన్ని ప్రదర్శించేవాడు. శ్రీనులో రాజకీయ,నిర్మాణ, మిలటరీ దక్షతల్ని చూసిన పార్టీ 97లో అతన్ని సెల్ సభ్యుడిగా గుర్తించి కొద్ది కాలానికి ఏరియా కమిటీ బాధ్యతలను అప్పగించింది.

99లో పోలీసులు పథకం ప్రకారం ఏర్పాటు చేసిన ఆంబుష్‌లో దళం చిక్కుకున్న సంఘటనలోనూ 2000సం..లో భీమదేవరపల్లి మండలం ఇనుపరాతి గుట్టల్లో జరిగిన పోలీసు దాడిలోనూ వీరోచితంగా పోరాడుతూ మిగతా క్యాడర్‌ను సురక్షితంగా రిట్రీట్ చేయించాడు.

2001లో పెద్దపల్లి ఏరియా కమిటీ కార్యదర్శిగా వెళ్లాడు. 2002లో పోలీసుల ఆదేశం మేరకు ఒక ద్రోహి విషం కల్పితెచ్చిన అన్నం తిని దళ సభ్యులు పడిపోవడం గమనించి వెంటనే అందరికీ విరుగుడు ఇంజక్షన్లు ఇచ్చి దళాన్ని దూరంగా తీస్కెళ్లి పోలీసు దాడి నుంచి తప్పించాడు.

2003లో జరిగిన జిల్లా ప్లీనంలో జిల్లా కమిటీ సభ్యుడుగా ఎన్నికయ్యాడు. మైదానప్రాంతంలో చాకచక్యంగా పనిచేస్తూ దెబ్బతిన్న సంబంధాలను పునరుద్దరించడంలో ఎంతగానో కృషిచేసాడు. ఇలా 10సం..రాల పాటు ఎంతో చాకచక్యంగా పనిచేస్తూ శతృవుపై సవాల్ విసురుతున్న కా. శ్రీనును పిరికి పందలైన పోలీసులు ఆయుధాల వ్యాపారం పేరుతో నమ్మించి, కాంటాక్టుకు రప్పించి 2005, ఫిబ్రవరి 25న మంథని పరిసరాల్లో పట్టుకొని చిత్రహింసలు పెట్టి గాడిదల గండి వద్ద కాల్చి, ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లారు.

## కా. గణేష్ (సతీష్)

కరీంనగర్ జిల్లా కాటారం మండలం దామెరకుంటలో 19సం..రాల క్రితం పేదరైతు కుటుంబంలో కా. గణేష్ పుట్టాడు. ఉన్నత పాఠశాల విద్యను తాడిచర్ల హాస్టల్‌లో వుంటూ సాగించాడు. చదువునే కాదు సమరాన్నీ సాగించి రాడికల్ విద్యార్థి నాయకుడయ్యాడు. 10వ తరగతి పూర్తి కాగానే చదువుకు స్వస్థి చెప్పి సాయుధ పోరాట బాట పట్టాడు. 2001లో పూర్తికాలం కార్యకర్తగా మారాడు. 2002లో మంథని దళంలో సభ్యుడిగా చేరాడు. నిప్పులు చెరుగుతున్న నిర్బంధంలో పట్టుదలగా నిలిచాడు. 2003లో పోలీసు ఆంబూష్‌లో చిక్కుకుని గాయపడినప్పటికీ వీరోచితంగా ప్రతిఘటించాడు. అదే సంవత్సరం మేలో పోలీసులను ఆంబూష్ సైట్లోకి రప్పించడానికి కావాలని పోలీసులు వున్న ఇంటి ముందుకు వెళ్లి వాళ్ల దృష్టిలో పడ్డాడు. అతన్ని గమనించిన పోలీసులు కాల్పులు జరుపుతూ అతని వెనకాలే ఆంబూష్ సైట్లోకి వచ్చేస్తారు. ప్రాణాలకు తెగించి ఈ సాహసానికి ఒడిగట్టిన సాహసి కా. గణేష్.

ఆయుధాల వ్యాపారం ముసుగులో పోలీసులు కా. శ్రీను (డి.సి.యం)కు పెట్టిన ఏపిటికి కా.శ్రీనుకు తోడుగా వెళ్లి అతనితో పాటే కా. గణేష్ అమరుడయ్యాడు.

## కా. తోటరాములు (అశోక్)

అదిలాబాద్ జిల్లాలోని తాండూరు పట్టణంలో కా. తోట రాములు పుట్టాడు. రాములు తండ్రి సింగరేణి కార్మికుడు. పదవ తరగతి చదివిన రాములు1988 లో సింగరేణిలో కార్మికుడిగా చేరాడు. క్రమంగా సి.కా.స కార్యకలాపాల పట్ల ఆకర్షితుడై క్రియాశీలక కార్యకర్తగా మారాడు. 2001లో పార్టీ సభ్యుడు అయ్యాడు. అప్పటి నుండి కార్మిక పోరాటాలకు నేరుగా నాయకత్వం వహించాడు. ప్రయివేటీకరణకూ, యాంత్రీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాల్లోకి కార్మికులను చురుగ్గా కదిలించాడు. బొగ్గుగని కార్మికుల 7వ వేతన సవరణ ఒప్పందం కొరకు సింగరేణిలోని అన్ని విప్లవ కార్మిక సంఘాలను ఏకం చేయటంలో ముఖ్యమయిన పాత్ర వహించాడు. జె.ఎ.సిలో ఉండి నిర్ణయాత్మక పాత్ర వహించాడు. తీవ్ర పోలీసు నిర్బంధం మధ్య అనేక సమ్మెలను నడిపి, నాయకత్వం వహించాడు.

2005 జనవరి వరకూ ఉద్యోగం చేస్తూనే పోరాటాలకు నాయకత్వం వహించిన కా. తోటరాములు నిర్బంధం తీవ్రం కావడంతో భార్య, ఇద్దరు పిల్లలనూ, ఇంటినీ విడిచిపెట్టి పూర్తికాలం కార్యకర్తగా కార్మికుల మధ్యన చాకచక్యంగా రహస్యంగా తిరుగుతూ పోరాటాలకు నాయకత్వం వహించాడు.

సింగరేణి వ్యాప్తంగా ఏర్పడిన సి.కా.స నిర్మాణంలో కా.తోటరాములు సభ్యుడిగా ఉన్నాడు. అనేక సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రకటినలిస్తూ, సింగరేణి వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేవాడు. అమరవీరుల సంస్మరణ వారం సందర్భంగా తీవ్ర నిర్బంధం మధ్యన గోదావరిఖని, భూపాల్‌పల్లి ప్రాంతాల్లో రాత్రిపూట రెడీమేడ్ స్థూపాలు ప్రతిష్టించి పోలీసుల్లో బెంబేలు పుట్టించాడు. చురుగ్గా సాగుతున్న సింగరేణి కార్యకలాపాలను అడ్డుకోవడం కోసం ఒక ద్రోహి ద్వారా కా. తోటరాములును పోలీసులు పట్టుకొని వారం రోజులపాటు చిత్ర హింసలు పెట్టి కోవర్ట్‌గా మార్చడానికి ప్రయత్నించారు. వాళ్ల ప్రయత్నాలు విఫలం కావడంతో 5.9.2005 న కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లారు. కా. తోటరాములు అమరత్వం సింగరేణిని మరింత రగిలిస్తుంది.

## కా. మొగిలి (స్వామి)

కరీంనగర్ జిల్లా మంగపేట గ్రామానికి చెందిన కా. మొగిలి ఒక నిరుపేద కుటుంబంలో పుట్టాడు. మేకలు కాస్తూ ఇంటిని పోషించే మొగిలి రైతుకూలీ సంఘంలో చేరి నాయకుడిగా ఎదిగాడు. 1999 చివర్లో పూర్తికాలం కార్యకర్తగా దళంలోకి వచ్చాడు. శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ అన్ని పనుల్లో ముందుంటూ ఆదర్శంగా వుండేవాడు.

అనేక దాడుల్లో తృటిలో తప్పించుకున్న ఈ కామ్రేడ్ టెక్నికల్ విషయాల పట్ల జాగరూకతతో వుండేవాడు. సహచరులను కూడా ఆవిషయంలో జాగరూకులను చేసేవాడు. 2005మార్చిలో జరిగిన ఎన్‌కౌంటర్లో కా. మొగిలి అమరుడయ్యాడు.

## కా. వసంత (నిర్మల)

కరీంనగర్ జిల్లా మల్యాల మండలం ఈశాల తక్కలపల్లి గ్రామంలో కా. వసంత ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టింది. అప్పటికే పోరుబాట నడుస్తున్న ఆమె తండ్రి కూతుర్ని పంచాది నిర్మల వారసురాలిగా చేయాలనే కోరికతో ఆమెకు నిర్మల అని పేరు పెట్టాడు. ఆ పేరును సార్థకం చేసుకుంటూ ఆమె ఎదిగింది. చిన్నప్పటినుండి గెరిల్లాలను చూస్తూ, వారితో ఆడుతూ పాడుతూ పెరిగింది. చదువులో చురుగ్గా వుంటూ ఇంటర్ వరకూ చదివింది. రకరకాల సామాజిక సమస్యల మీద కవితలు రాస్తూ ఉండేది. మావో రచనలన్నింటినీ చదివింది.

ఇక పార్టీలోకి పూర్తికాలం వెళ్లాలను కుంటుండగా పార్టీతో ఆ కుటుంబానికి కాంటాక్ట్ తెగిపోయింది. 2, 3సం..రాలు అష్టకష్టాలు పడి కాంటాక్ట్‌ను పట్టుకొని పార్టీని కల్సి ఆమె తండ్రి మా బిడ్డ ఎదిగింది, ఇక మీకు అప్పగిస్తున్నానంటు ఉద్యమంలోకి పంపాడు. అలా కా. నిర్మల 2004 సెప్టెంబర్‌లో పూర్తి కాలం కార్యకర్తగా మారి తన పేరును వసంత అని పెట్టుకుంది. పార్టీని దగ్గరి నుండి చూస్తు పెరిగిన ఆమె క్రమశిక్షణతో పట్టుదలతో మంచి రాజకీయ అవగాహనతో వుండేది. ప్రజలకు వైద్యం చెయ్యడంలో ఆసక్తిని చూపించేది. ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మకాం చుట్టుముట్టి కాల్పులు జరపడంతో మంథని మండలం గోపాల్ పూర్ సమీపంలో ఆమె అమరురాలయింది.

## కా. గంగరాజవ్వ (పద్మ)

కరీంనగర్ జిల్లా ధర్మపురి మండలం ఆరెపల్లి గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబంలో కా. పద్మ పుట్టింది. చిన్నప్పటినుండీ కూలికిపోతూ కాయకష్టం చేసేది. తాను వద్దంటున్నా వినకుండా 18వ ఏటనే ఆమెకు పెళ్లి చేసారు. ఇష్టం లేని కాపురాన్ని వదిలేసి కొన్నాళ్లకు ఇంటికి వచ్చింది. మద్దిమల్ల ఎన్‌కౌంటర్‌లో అమరుడైన కా. రవి ఆమెకు చిన్నాన్న. చిన్నాన్న బాటలోనే పార్టీలోకి వస్తానని తమ వూరికి వచ్చే దళానికి చెప్తుండేది. పార్టీ క్రమశిక్షణకు లోబడి కొన్నాళ్లు గ్రామంలోనే మహిళా, రైతాంగ సమస్యల పై పని చేసింది. 2004 జూలైలో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరింది. 2005 ఫిబ్రవరి 22న కోరుట్ల చెరుకు తోటలో ఉండగా పోలీసులు దాడి చేసారు. ఈ దాడిలో మిగతా దళాన్ని రక్షిస్తూ వీరోచితంగా పోరాడి కా. పద్మ అమరురాలైంది.

## కా. ఎర్రన్న (సమ్మన్న)

కరీంనగర్ జిల్లా మహాముత్తారం మండలం లింగాపూర్ గ్రామంలో కా. ఎర్రన్న ఒక పేదకుటుంబంలో పుట్టాడు. 8వ తరగతి వరకూ చదువుకున్నాడు. చిన్నప్పుడే పార్టీ పరిచయం కావడంతో 1990లో బాలల సంఘంలో చేశాడు. తర్వాత రైతు కూలీ సంఘంలో పనిచేసాడు. అయితే చాలా కాలం పాటు ఇంటి దగ్గర వుండి పనిచేసాడు. 2003లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. అనారోగ్యం వున్నప్పటికీ దళం పనులకు ఆటంకం కాకుండా చూసుకునే వాడు. ప్రతి విషయంలో ఓపిగ్గా ఆలోచించి మాట్లాడేవాడు. పనుల నిమిత్తం లింగాపూర్, జీలపల్లిలకు వెళ్లి వస్తుండగా హత్యకు గురయ్యాడు.

## కా. మాసం సాగర్ (సలీం)

కా.మాసం సాగర్ నిజామాబాద్ డివిజన్‌లోని సుద్దాలగ్రామంలో పేద దళిత కుటుంబంలో పుట్టాడు. అష్టకష్టాలు పడుతూ 10వ తరగతి వరకు చదివాడు. పేదరికం వల్ల పై చదువులు చదవలేక ఆటోడ్రైవర్‌గా మారాడు.

కా. సాగర్ దళితుల పట్ల సమాజంలో కొనసాగుతున్న అణచివేత, వివక్షలను చూసి రగిలిపోయేవాడు .తమ ప్రాంతంలో జరుగుతున్న వర్గ పోరాటమే దీనికి పరిష్కారమార్గంగా గుర్తించాడు. ప్రజాయుద్ధంలో భాగం కావాలనే తలంపుతో తమ గ్రామ యువతతో కల్సి చురుగ్గా పలు కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. ఈ క్రమంలో పోలీసుల దృష్టి అతనిపై పడింది.

2004లో పూర్తికాలం కార్యకర్తగా పనిచేయడానికి సిద్దపడ్డాడు. అతనిలోని ఆర్గనైజేషనల్ సామర్థ్యాన్ని గమనించిన పార్టీ అతన్ని ముస్తాబాద్ ప్రాంతంలో పి.ఆర్.టీం బాధ్యుడిగా పెట్టింది. ఈ క్రమంలో 2005, జనవరి 11న సిరిసిల్లా పట్టణంలోని ఒక రూంలో కామ్రేడ్ రాజు, అనిల్‌తో పాటు పోలీసులకు పట్టుబడ్డాడు. చిత్రహింసలు పెట్టి వీరిద్దరితో పాటు పోలీసులు కాల్చి హత్యచేసారు.

## కా. రాంచందర్ (రాజు)

కా. రాంచందర్ నిజామాబాద్ డివిజన్‌లోని ముస్తాబాద్ మండలం గన్నేవారి పల్లి గ్రామంలో పుట్టాడు. ఇతనికి 30సం..వయసు, ఇద్దరు బిడ్డల తండ్రి. తన బిడ్డలను ఎంతగా

ప్రేమించేవాడో విప్లవ కార్యకర్తలను అంతకంటే ఎక్కువగా ప్రేమించేవాడు. తరతరాలుగా దళితుల అణచివేత ఎంత తీవ్రంగా వుందో తన జీవిత అనుభవం నుంచి తెల్సుకున్నాడు. ఆ అణచివేతను పోగొట్టుకోవడానికి వర్గ పోరాట మార్గాన్ని ఎంచుకున్నాడు.

2004లో పార్టీ పిలుపునందుకొని సిరిసిల్లా దళంలోకి వచ్చాడు. చర్చల వెసులుబాటు కాలంలో ఆ ప్రాంత ప్రజల్ని విస్తృతంగా కదిలించడంలో చురుకైన పాత్ర వహించాడు. 2004 డిసెంబర్లో పార్టీ నిర్ణయం ప్రకారం ముస్తాబాద్ ప్రాంతంలో పని చేయడానికి కా. సాగర్‌తో కల్సి వెళ్లాడు. బాధ్యతలు నెరవేరుస్తున్న క్రమంలో 2005 జనవరి 11న సిరిసిల్లాలో పోలీసుల చేతికి చిక్కి అమరుడయ్యాడు.

## కా. అనిల్

నిజామాబాద్ డివిజన్‌లోని సుద్దాల గ్రామంలో దళితకుటుంబంలో కా. అనిల్ పుట్టాడు. సిరిసిల్లా పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుకుంటున్నాడు. కా. సాగర్‌కు మిత్రుడు కావడంతో రాడికల్ విద్యార్థి సంఘాన్ని ఆర్గనైజ్ చేయడానికి కృషి చేసాడు. కా. అనిల్ అనతి కాలంలోనే కామ్రేడ్స్ సాగర్, రాజులతో పాటు శత్రువుకు చిక్కి అమరుడై విప్లవ ప్రజానీకం తలపుల్లో నిలిచిపోయాడు.

## కా. కండెల తిరుపతి

కా. తిరుపతిది కరీంనగర్ జిల్లా మర్రిపెల్లి గ్రామం. ఈ వూరిలో వెలమ భూస్వాముల పీడన ఎక్కువగా ఉంటుంది. ఈ పీడనకు వ్యతిరేకంగా పోరాడాలని నిశ్చయించుకొని కా. తిరుపతి పార్టీ పరిచయాల్లోకి వచ్చాడు. సంఘ సభ్యుడిగా వుంటూ నిర్బంధానికి నిరసనగా కాటారంలో మిలీషియా, టెలిఫోన్ ఎక్చేంజ్‌ను పేల్చిన సంఘటనలో కా. తిరుపతి పాల్గొన్నాడు. మర్రిపెల్లిలో పార్టీ కార్యక్రమాలు జరగడం సహించలేని పోలీసులు తిరుపతిని పట్టుకొని 4, 5 రోజులు చిత్రహింసలు పెట్టి కాల్చిచంపారు. శవాన్ని ప్రతాపగిరి గుట్ట మీదికి తీసుకుపోయి శవంపై కాల్పులు జరిపి ఎన్‌కౌంటర్లో మావోయిస్టు చనిపోయాడని ప్రకటించాడు.

## కా. కనకకిషన్

కా. కనకకిషన్ పార్టీ సానుభూతి పరుడు. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లిలో టైలర్‌గా పనిచేసేవాడు. ఇతను దళానికి తన సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన సందర్భంలో దళంపైన ఫైరింగ్ జరిగింది. దళమంతా ప్రతిఘటిస్తూ రిట్రీట్ కాగా ఇతను ప్రాణాలతో పోలీసులకు దొరికాడు దళాన్ని దెబ్బతీయలేకపోయిన పోలీసులు కసితో కా. కనక కిషన్‌ను చంపి తమ క్రూరత్వాన్ని చాటుకున్నారు.

## కా. సంపత్

కరీంనగర్ జిల్లా దామెరకుంట నివాసి కా. సంపత్. పార్టీ రాజకీయాలకు ఆకర్షితుడై పార్టీలోకి వస్తానని ప్రతిపాదన పెట్టాడు. ఈ విషయం తెలిసిన పోలీసులు అతన్ని అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి కాల్చిచంపారు. ఎన్‌కౌంటర్ కథ అల్లారు.

## కా. జంగయ్య(రవి)

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పటి నుండే విద్యార్థి సంఘం కార్యకలాపాల్లో పాల్గొన్నాడు. హైదరాబాద్‌లో ఇంటర్మీడియేట్ చదువుతూ 1989 లో పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. జిల్లా కమిటీ కొరియర్‌గా వున్నాడు. సమయస్ఫూర్తితో ఎంతో చురుకుగా పనులు నిర్వహించాడు. గంటల తరబడి సైకిల్ తొక్కి అపాయింట్‌మెంట్‌కు వచ్చినా అతని ముఖంపై అలసట కన్పించేది కాదు. తన ఆచరణతో సిటీలో కా. చిన్న రవిగా అందరి ప్రేమాభిమానాలు సంపాదించాడు. 1992-94 వరకు రాష్ట్ర కమిటీ కొరియర్‌గా పని చేశాడు. ఉద్యమానికి దూరంగా ఇతర రాష్ట్రాలలో వుండవలసి వచ్చినప్పటికీ ఇబ్బందిపడలేదు. ఆ ప్రాంతాల భాషలు త్వరగా నేర్చుకొని అక్కడ ఎదురయ్యే సమస్యలను అధిగమించాడు. కా. పులి అంజన్న అమరుడయిన తర్వాత పార్టీ కా. రవిని కర్నూల్ జిల్లాలో గ్రామీణ ఉద్యమంలో పని చేయడానికి పంపింది. నల్లమల ఫారెస్టు డివిజన్ పరిధిలోని టైగర్ ప్రాజెక్టు, భవనాశి, వెలుగొండ, గిద్దలూరు దళాలలో డిప్యూటి కమాండర్‌గా, కమాండర్‌గా పని చేసి ప్రజల ప్రేమాభిమానాలు సంపాదించాడు.

1995 లో తపంచాలు తీసుక వస్తూ బెంగుళూర్‌లో పోలీసుల చేతికి చిక్కినప్పటికీ సమయస్ఫూర్తితో ధైర్యంగా శత్రువు నుండి తప్పించుకొని వచ్చాడు. కారులో కింద పడుకోబెట్టి తీసుకవెళుతూ ఏదో అవసరం కోసం పోలీసులు కారు ఆపి కిందకు దిగారు. ఇతని కాళ్ల వైపు వున్న డోర్‌ను సరిగా వేయకుండా ఒక పోలీసు పక్కన్నే నిలుచున్నాడు. దొరికిన ఆ చిన్న అవకాశాన్ని కా.రవి సమయస్ఫూర్తితో ధైర్యంగా ఉపయోగించుకున్నాడు. రెండు కాళ్ళతో స్పీడ్‌గా డోర్‌ను తన్నడంతో ఆ పోలీస్ కిందపడిపోగానే కారులో నుండి దూకి స్పీడ్‌గా మూడు గంటల పాటు ఆగకుండా పరిగెత్తి తప్పుకున్నాడు. శత్రువు చేజిక్కినప్పటికీ ఏ మాత్రం ఆందోళన చెందకుండా వుండడం వల్లనే కా. రవి తప్పుకొని రాగలిగాడు. 1996 జనవరిలో నిర్వహించిన రీజినల్ క్యాంపులో ఫస్ట్ వచ్చాడు. అంత బలమయిన వాడు కాకపోయినా శరీరంపై ఎంత ఒత్తిడి పడినా పర్వాలేదనే ఒకే ఒక దృఢ దీక్షతో ఫస్ట్ వచ్చాడు. తనకు అర్థం కాని విభేదించే విషయాలను నాయకత్వంతో వివరంగా చర్చించేవాడు. 1999 మధ్యలో నల్లమల డివిజన్ నుండి మెదక్ జిల్లాకు వెళ్ళాడు. అప్పటికి జిల్లాలో తీవ్ర నిర్బంధం కొనసాగుతూ అయిదు నెలల కాలం వ్యవధిలోనే 40 మంది కామ్రేడ్స్ అమరులై నాలుగు దళాలు దెబ్బతిన్నాయి. ఎంతో సమర్థవంతంగా దళాల్ని తిప్పుతూ క్యాడర్, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాడు. 2000 సంవత్సరంలో జరిగిన కాన్ఫరెన్స్‌లో జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. మొదటి టి.సి.ఒ.సిలో కా. రవి నాయకత్వంలో జిల్లాలో దళారీ బూర్జువా, భూస్వాముల ఆస్తులపై విస్తృతంగా దాడులు జరిగాయి. పార్టీ నిర్ణయం మేరకు ఆ తర్వాత నల్లగొండ జిల్లాకు మారాడు. 2003 చివరిలో జిల్లా కమిటీ సెక్రటరీగా ఎన్నికయ్యాడు.

నిరుపేద కుటుంబంలో జన్మించిన కా. రవి తల్లిదండ్రులకు పెద్ద కొడుకు. వారికి ఆరుగురు పిల్లలు. కా. రవి చదువుకొని తమకు అండగా వుంటాడని అతని తల్లిదండ్రులు ఆశించారు. కాని తమ కుటుంబంలాగానే దయనీయ స్థితిలో వున్న లక్షలాది కుటుంబాల, ప్రజల పేదరికానికి ఆకలికి కారణమయిన ఈ

దోపిడి వ్యవస్థను కూల్చడం కోసం పని చేయడమే తమ తల్లిదండ్రులకు నిజమయిన అండ అని కా. రవి భావించాడు. కుటుంబంలో పెద్ద కొడుకు లాగానే ఉద్యమంలో కూడ బాధ్యతగా పని చేశాడు. కా. రవి మంచి కవి, గాయకుడు కూడా. అతను రాసిన కవితలు రాడికల్ మార్చ్ అరుణతారల్లో అచ్చయ్యాయి. తన గానంతో ప్రజల్లో విప్లవోత్తేజాన్ని కలిగించేవాడు. 'కొరియర్ పెద్దయ్య' చైనా కథ అంటే అతనికి చాలా ఇష్టం. ఆ కథలో లాగనే ప్రతి క్షణం ఎంతో త్యాగ స్ఫూర్తితో తన చివరి ఊపిరి వరకు పని చేశాడు. జీవిత సహచరి తనతో పాటుగా సమానంగా అభివృద్ధి అయ్యేలా నిరంతరం కృషి చేశాడు. అతనిలోని వర్గ కసిని పట్టుదలను చూసి జడుసుకున్న పోలీసులు అతన్ని హత్య చేయడానికి కుట్రలు పన్నారు. కృష్ణ అనే దళ సభ్యుడిని కోవర్టుగా మార్చి అతడి ద్వారా హైదారాబాద్‌లో వైద్యం కోసం వెళ్లిన కా. రవిని పట్టుకున్నారు. కా. రవితో పాటు అతని బంధువు యాదగిరిని కూడా పట్టుకుని మహబూబ్‌నగర్ జిల్లాకు తీసుకువెళ్ళి హత్యచేసి ఎన్‌కౌంటర్ కథ అల్లారు. కృష్ణ ద్రోహం వెల్లడి కావడంతో తర్వాత పార్టీ ద్రోహి కృష్ణను చంపేసింది. నిరుపేద వర్గం నుండి వచ్చిన కా. రవి రాష్ట్ర స్థాయి నాయకుడిగా అభివృద్ధి అవుతున్న క్రమంలో అమరుడు కావడం ఉద్యమానికి ఎంతో నష్టం. కా. రవి నాయకత్వంలో ఎదిగిన క్యాడర్, పోరాడిన ప్రజలూ అతని ఆశయాన్ని మరింత దృఢంగా ముందుకు తీసుకుపోవడం ద్వారా ఆ నష్టాన్ని నివారిస్తారు.

## కా. శ్రీశైలం (సంతోష్)

నల్లగొండ జిల్లా ఆలేరు మండలానికి చెందిన కా. శ్రీశైలం(28) మధ్య తరగతి యాదవ కుటుంబంలో పుట్టాడు. ఆర్.ఎస్.యు పోరాటాల ద్వారా 1993లో పార్టీకి పరిచయం అయ్యాడు. వివిధ పోరాటాల్లో చురుకుగా పాల్గొనడం వల్ల పోలీసులు అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి జైల్లోపెట్టారు. జైలు నుండి విడుదల కాగానే 1994లో పూర్తి కాలం కార్యకర్తగా మారాడు. మొదట నల్గొండ జిల్లా కృష్ణ పట్టిలో దళ సభ్యుడిగా 95 వరకు పని చేశాడు. 95లో మహబూబ్‌నగర్‌కు బదిలీ అయి అచ్చంపేట, సరళా సాగర్ ఏరియాల్లో పని చేశాడు. అచ్చంపేట ఏరియా కార్యదర్శిగానూ బాధ్యతలను నెరవేర్చాడు.ఏరియాలో రైతాంగ సమస్యలు, ఆదివాసీ సమస్యలపై జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. కా.సంతోష్ ఆధ్వర్యంలో అనేక కరువు పోరాటాలు కూడా జరిగాయి. ఈక్రమంలో 2004లో జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు.

కా. సంతోష్ మిలటరీపరంగా ఎంతో చురుకైనవాడు. 1995లో జరిగిన రీజినల్ ఎం.సిలో ప్రథముడుగా వచ్చాడు. ఆ తర్వాత డి.సి మిలటరీ క్యాంపుకు ఇన్స్‌ట్రక్టర్‌గా వ్యవహరించాడు. సరళాసాగర్ ఏరియాలో 97లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అడ్వాన్స్ టీం బాధ్యుడిగా వుండి తీవ్రంగా గాయపడ్డాడు. అయినా వీరోచితంగా పోరాడుతూ రిట్రీట్ అయ్యాడు. అచ్చంపేట ఏరియాలో నిత్య శత్రు నిర్బంధం మధ్య దళాన్ని నడిపిస్తున్న కామ్రేడ్స్‌కు అండగా వుండి, కాషన్స్ ఇస్తూ అనేక ఎన్‌కౌంటర్లలో, దళాన్ని, కామ్రేడ్స్‌ను కాపాడాడు. యాక్షన్స్‌లో చాలా చురుగ్గా వుండేవాడు. శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవడంలో శ్రద్ధ కనబరిచేవాడు. అతనిలోని ఈ మిలటరీ సామర్థ్యాన్ని చూసి పార్టీ అతన్ని కేంద్ర మిలటరీ ఇన్‌స్ట్రక్టర్ టీం సభ్యుడిగా నియమించింది.

ఆ బాధ్యతల్ని స్వీకరించడంలో భాగంగా ప్రయాణంలో వుండగా ద్రోహం వల్ల కా. సంతోష్ అతని సహచరి కా. పుష్ప 2005 ఏప్రిల్‌లో పోలీసుల చేతిలో పడ్డాడు. పోలీసులు వీరిద్దర్ని చిత్ర హింసలు పెట్టి కాల్చి చంపి 'ఎన్‌కౌంటర్' అన్నారు.

## కా. పుష్ప(వెంకటమ్మ)

మహబూబ్‌నగర్ వనపర్తి మండలంలోని ఒక గ్రామంలో కా. పుష్ప పుట్టింది. చిన్నప్పటి నుంచి పొలం పనితో సహా అన్ని కష్టమైన పనులను చేసేది - గ్రామంలో భూస్వాములకు, పెత్తందారులకు పుష్ప అంటే హడల్. ఎంతటివారినైనా ఎదిరించి నిలవడంలో కా.పుష్ప ఏమాత్రం వెనకంజ వేసేది కాదు. ఆమెలోని ఈ ధైర్యం 1997లో ఆమెను సాయుధ పోరాటంలోకి నడిపించింది.

పార్టీలోకి వచ్చిన తర్వాత ఆమె కుటుంబ సభ్యులను గ్రీన్ టైగర్స్ ముఠా ఎంతగా బెదిరించినా, పోలీసులు ఎంతగా వేధించినా ఆమె వెనకడుగు వేయలేదు. 1998లో కా. సంతోష్‌ను పెళ్ళి చేసుకుంది.

కా. పుష్ప మంచి శారీరక ధారుఢ్యాన్ని కలిగి వుండేది. క్యాంపులు తదితర సమయాల్లో ఎంతో కష్టమైన పనులను చేసేది. ఎంత బరువైనా పోటీ పడి మోసేది. ఎన్నో సమస్యల్ని ఎదుర్కొని నిబ్బరంగా నిలబడిందామె, ఎదుటి వారిని సూటిగా విమర్శించడంలో, మాట్లాడటంలో ఎటువంటి సంకోచాన్ని కలిగి వుండేది కాదు. ఎ.సి సభ్యురాలిగా ఎదిగి తన బాధ్యతల్ని నిర్వర్తిస్తున్న క్రమంలో ద్రోహానికి గురై కా. సంతోష్‌తో సహా అమరురాలయింది.

## కా. రాఘవేంద్ర (శ్రీను, విజయ్)

గుంటూరు జిల్లా నారకోడూరు మండలానికి చెందిన కా. విజయ్ గుంటూరులో పాలిటెక్నిక్ చదువుతూ 1988లో ఆర్.ఎస్.యు కార్యకాలాపాల్లోకి వచ్చాడు. రెండేళ్ళ పాటు విద్యార్థి రంగంలో పని చేసి 1990లో పూర్తికాలం కార్యకర్తగా మారాడు.

ఉద్యమంలో క్రమంగా ఎదుగుతూ గుంటూరు జిల్లాలోని వెల్దుర్తి దళ కమాండర్ అయ్యాడు. 1995లో రాష్ట్ర స్థాయి రిపేర్ క్యాంపుకు విద్యార్థిగా హాజరయ్యాడు. అనారోగ్య కారణాల వల్ల 1996 చివర్లో టెక్నికల్ రంగంలోకి మారాడు. తను ఏ రంగంలో పని చేసినా ఎదురైన కష్టమైన సమస్యలను తన వాక్చాతుర్యంతో సహితం పరిష్కరించేవాడు. మహోపాధ్యాయుల

రచనలను చదివి సైద్ధాంతికంగా అభివృద్ధి కావడానికి తీవ్రమైన కృషి చేసేవాడు.

అతని సహచరి కా. సంధ్య(2004లో అమరురాలయ్యింది) ఒక పని మీద వెళ్తూ పాశవిక అత్యాచారానికి గురయింది. ఆ సంఘటనతో కుమిలిపోతున్న ఆమెను కోలుకోవడానికి తీవ్రమైన కృషి చేశాడు.

2004 మధ్యలో నల్లమల ఫారెస్టు డివిజన్ సభ్యుడిగా బాధ్యతల్ని స్వీకరించాడు. భవనాశి ఏరియా ఉద్యమాభివృద్ధికి కృషి చేశాడు. ఈ క్రమంలో ఒక యాక్షన్ కోసం బయటకు వెళ్ళి ద్రోహం వల్ల శత్రువుకు చిక్కాడు. పోలీసులు జరిపిన కాల్పుల్లో కా. విజయ్ కింద పడిపోవడంతో చనిపోయాడనుకుని ఒంగోల్ ఆసుపత్రి మార్చురీలో వుంచారు. ఉదయం 9గంటలకు స్పృహ వచ్చి నినాదాలు ఇచ్చాడు. ఆ తర్వాత వైద్యం చేయకుండా హంతక పోలీసులు అడ్డు కోవడంతో అమరుడయ్యాడు.

## కా. ఆజాద్

ప్రకాశం జిల్లాకు చెందిన కా. ఆజాద్ 1995లో పూర్తికాలం కార్యకర్తగా ఉద్యమంలోకి వచ్చాడు. నల్లమల, వెలిగొండ, టైగర్ ప్రాజెక్టు దళాలలో సభ్యుడిగానూ, ఏ.సి సభ్యుడిగానూ పని చేశాడు. 2001లో తనకిష్టమైన టెక్నికల్ రంగానికి మారాడు. తుపాకుల రిపేరింగ్, తయారీలో నైపుణ్యాన్ని సంపాదించాడు. మలేరియా జ్వరంతో తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో రంగం మారాడు.

2004 నుండి యాక్షన్ టీం సభ్యుడిగా పని చేసాడు. కా. ఆజాద్ మంచి గాయకుడు. మృదు స్వభావి, అమ్మతో విడదీయరాని అనుబంధాన్ని కలిగి వుండేవాడు. ప్రజలకు ఎద్దులా సేవ చేయాలన్న మావో సూక్తిని అక్షరాల నిజం చేసిన వాడు.

కా. విజయ్ తో పాటు యాక్షన్ చేయాల్సిన టీంలో కా. ఆజాద్ మరో ఇద్దరు కామ్రేడ్స్ ఉన్నారు. దాని కోసం కా. ఆజాద్ మరో ఇద్దరు కామ్రేడ్స్ కలిసి ప్రకాశం జిల్లాలో ఒక రూంలో ఉండగా ద్రోహం వల్ల పోలీసులకు దొరికిపోయాడు. ఈ ముగ్గురి కామ్రేడ్స్‌ను పోలీసులు లొంగదీసుకోవడం కోసం తీవ్రంగా హింసించారు. వాళ్లను ఎన్‌కౌంటర్ చేయకముందే ఎన్‌కౌంటర్లో వీళ్ళు ముగ్గురు మరణించినట్టు ప్రకటించారు. తమ చావు వార్తను విని కూడ లొంగని ఈ ధీశాలుల ముందు ఓడిపోయిన శత్రువు ఈ ముగ్గురు కామ్రేడ్స్‌ను చిలకచెర్ల గ్రామం వద్దకు తీసుకవచ్చి ఎన్‌కౌంటర్ చేసి తన పిరికి తనాన్ని మరోసారి చాటుకున్నాడు.

## కా. సుంకన్న(మోహన్)

కర్నూల్ పక్కనున్న ఒక చిన్న పల్లెలో దళిత కుటుంబంలో కా. సుంకన్న(28) పుట్టాడు. కర్నూల్‌లో డి ఫార్మసీ చదువుతూ ఆర్.ఎస్.యు పోరాటాల్లో భాగస్వామి అయ్యాడు. 2000 సంవత్సరంలో పూర్తికాలం కార్యకర్తగా అజ్ఞాత జీవితంలోకి వచ్చాడు. కొన్నాళ్ళు దళ సభ్యుడిగా పని చేసి, తర్వాత విద్యార్థి ఉద్యమ బాధ్యతల్లోకి వెళ్లాడు.

కా. సుంకన్న మంచి రచయిత. కథలూ, కవితలూ ఇతర ప్రక్రియల్లో నైపుణ్యం కలిగి వుండేవాడు. విద్యార్థిగా ఉన్నప్పుడే అతను రాసిన కథలు కర్నూల్ రేడియో కేంద్రం ద్వారా ఎందరో సాహిత్య ప్రియులకు పరిచయం అయ్యాయి. కా. సుంకన్న, మరో కామ్రేడ్ ఉద్యమావసరాల రీత్యా వెలుతుండగా, ద్రోహం వల్ల ప్రయాణంలో శతృవుకు చిక్కారు. వినుకొండ వద్ద వీరిద్దరిని పోలీసులు తమ అలవాటు ప్రకారం 'ఎన్‌కౌంటర్' చేశారు.

## కా. భాస్కర్

కా. భాస్కర్ ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం చిలకచెర్ల గ్రామంలో ఒక నిరుపేద దళిత కుటుంబంలో పుట్టాడు. ఆ గ్రామంలో మొదటి నుండి ఉద్యమ ప్రభావం వుంది. ఆ ప్రభావం కా.భాస్కర్‌ను భూపోరాటాల్లో, ప్రభుత్వ వ్యతిరేక పోరాటాల్లో చురుకైన పాత్ర వహించేలా చేసింది.

2000 చివర్లో పూర్తికాలం దళ సభ్యుడిగా వచ్చాడు. రెండు సంవత్సరాలు రాష్ట్ర కమిటీ సభ్యుడికి గార్డుగా వున్నాడు. ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించాడు. ఆ తర్వాత ఆర్గనైజేషన్ దళంలోకి వెళ్ళాడు. ప్రజలతో విస్తృతంగా సంబంధాలు పెట్టుకునేవాడు. ఎంత కష్టమైన బాధ్యతలైనా పట్టుదలతో నెరవేర్చేవాడు. అడవి దారులపై మంచి పట్టుకలిగి వుండేవాడు. ఈ సద్గుణాలు కా. భాస్కర్‌ను 2000లో ఎల్.జి.ఎస్ కమాండర్‌ను చేశాయి. 2005 జనవరి నెలలో అంతకుముందు రోజే ఒక ఎన్‌కౌంటర్ జరిగి శత్రువును ప్రతిఘటించి వస్తున్న క్రమంలో దళమంతా దారిలో ఆగగా కా. భాస్కర్, మరో ఇద్దరు కామ్రేడ్స్ నీళ్ళ కోసం వెళ్ళారు. మాటు గాసిన శత్రువు ఒక్క సారిగా కురిపించిన తూటాల వర్షంలో కా. భాస్కర్ మరో ఇద్దరు కామ్రేడ్స్ కూడా అమరులయ్యారు.

## కా. రామాంజనేయులు ( కైలాసం, రమణ)

అనంతపురం జిల్లా బుక్కపట్నం మండలం గూనిపల్లిలో ఒక కళాకారుల కుటుంబంలో కా. కైలాసం పుట్టాడు. ఇతని స్వంత పేరు రామాంజనేయులు. మొదటగా ఇతను యంగ్ ఇండియా అనే ఎన్.జి.ఒ లో పని చేసాడు. అందులో ఆర్గనైజర్‌గా వుంటూ గ్రామాల్లో దళితులను ఆర్గనైజ్ చేస్తున్న క్రమంలో అనివార్యంగా అది వర్గ పోరాట రూపం తీసుకుంది. అతను పని చేస్తున్న ఎన్.జి.ఒ నుంచి అతనికి ఎటువంటి సహకారం లభించలేదు. (సమస్యల్ని పైపైన చూడ్డమే తప్ప అటువంటి సంస్థలు మూలాల్లోకి వెళ్ళవు కనుక) ఆ సమయంలో సమస్యల నిజమైన పరిష్కారం పార్టీ ద్వారానే సాధ్యమని గుర్తించి కా. కైలాసం పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. అతని స్వంత ఊరితో పాటు అనేక గ్రామాల్లో పార్టీ నాయకత్వంలో సంఘాల్ని పెట్టాడు. వాళ్ళ వూరును ఇప్పటికీ ఉద్యమానికి కేంద్రంగా నిలిచేట్టు తయారు చేశాడు. ఆ గ్రామంలో అతను 1985లో పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. అప్పటికే వాళ్ళ తమ్ముడు కూడా ఉద్యమంలో ఉన్నాడు.

పేరూరు ఆర్గనైజర్‌గా పని చేస్తూ ఒకసారి అరెస్టు అయి జైలుకు వెళ్ళాడు. కొన్నాళ్ళ తర్వాత విడుదలై ఉద్యమంలో కొనసాగాడు.

ఉద్యమంలోకి రాక ముందే అతనికి పెళ్ళయింది. ప్రారంభంలో దళాల్లో మహిళలు తిరిగేవాళ్లు కాదు. అటువంటి స్థితిలో తన సహచరికి అర్థం చేయించి దళ జీవితంలోకి తీసుకవచ్చాడు. అతని కృషి వల్ల అనంతపురం జిల్లా దళాల్లో ఆమె మొదటి మహిళా కామ్రేడ్ అయింది.

1992లో వచ్చిన సంక్షోభంలో జిల్లాలో మెజారిటీ కామ్రేడ్స్, బండయ్య, పోతుల సురేష్ గ్రూపుల్లోకి వెళ్లినప్పటికీ వీళ్ళ కుట్రా రాజకీయాలను బహిర్గతం చేసి తిరిగి ఉద్యమం నిలదొక్కుకునేలా కృషి చేసిన వారిలో కా. కైలాసం ఒకరు. పార్టీ నిలదొక్కుకుంటున్న క్రమంలో జిల్లా కమిటీ సభ్యుడిగా వున్న తన తమ్ముడు దిగజారిపోయినా కా. కైలాసం ఉద్యమంలో మరింత దృఢంగా నిలబడ్డాడు.

ఆరోగ్యం సహకరించక పోవడంతో కొద్దికాలం టెక్నికల్ రంగంలో పని చేశాడు. తిరిగి దళ జీవితంలోకి వచ్చి 1996 నుండి 2001 వరకూ జననాట్య మండలిలో పని చేశాడు. 2001లో ఉద్యమావసరాల రీత్యా ఎ.ఓ.బికి వచ్చాడు. ఈస్ట్ డివిజన్‌లో వ్యవసాయ కమిటీలో వుండి ఆదివాసీల్లో వ్యవసాయాభివృద్ధి కోసం కృషి చేసాడు. కొన్నాళ్లు టెక్నికల్ రంగంలోనూ పని చేశాడు.

కా. కైలాసం మంచి కళాకారుడు, గానం, నృత్యం, నటన అన్నింటిలోనూ సమర్థతలు కలిగి వుండేవాడు. ఎందరో అమరుల మీద స్వయంగా పాటలు రాశాడు. ఉద్యమావసరాల రీత్యా ఒక క్యాంపు నడుస్తుండగా ద్రోహి సమాచారంతో పోలీసులు క్యాంపు మీద దాడి చేశారు. ఆ దాడిలో క్యాంపు నిర్వహణ బాధ్యతల్లో ఉన్న కా. కైలాసం అమరుడయ్యాడు.

## కా. గూసే నాయక్ (ప్రసాద్ )

అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ఆముదాలలో ఒక సుగాలీ కుటుంబంలో కా. ప్రసాద్ పుట్టాడు. ఇతని స్వంత పేరు గూసేనాయక్.

ఉరవకొండలో ఇంటర్ వరకూ చదివాడు. చదువుకుంటూ రాడికల్ విద్యార్థి సంఘంలో చురుగ్గా పని చేశాడు. హాస్టల్ విద్యార్థుల పోరాటానికి నాయకత్వం వహించాడు. స్థానికంగా కాలేజి సమస్యలపై విద్యార్థులను ఏకం చేసి నిర్వహించిన అనేక పోరాటాల్లో కా. ప్రసాద్ చురుకైన పాత్ర వహించాడు.

2000 ప్రారంభంలో పూర్తికాలం కార్యకర్తగా వచ్చి 2001 ఎ.ఓ.బికి బదిలీ అయ్యాడు. ఈస్ట్ డివిజన్లో కొన్నాళ్ల పాటు పని చేసి మల్కన్‌గిరికి బదిలీ అయ్యాడు. మల్కన్‌గిరిలో ఎస్. జి.ఎస్ కమాండర్‌గా బాధ్యతల్ని నిర్వహించాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు గ్రైనేడ్ పేలి అమరుడయ్యాడు. కా. ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు మిలిషియా కామ్రేడ్స్ కూడా ఈ సంఘటనలో అమరులయ్యారు.

## కా. శ్వేత (సత్యవతి)

కా. శ్వేత దాదాపు 30 ఏళ్ల క్రితం తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో పుట్టింది. ఆ తర్వాత వాళ్ళ అమ్మ పుట్టిన ఊరైన శ్రీకాకుళం జిల్లా బుడితి గ్రామంలో వాళ్ల కుటుంబం స్థిర పడింది. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో ఆమె తల్లి, పిల్లల్ని ఎంతో కష్టపడి పెంచి విద్యాబుద్ధులు చెప్పించింది. కా. శ్వేతది చిన్నప్పటి నుండి ఎంతో బాధ్యతగా ఉండే స్వభావం. తండ్రి చనిపోవటం వల్ల ఈ పితృస్వామ్య సమాజం దృష్టిలో వాళ్లది మగదిక్కు లేని కుటుంబం. కాబట్టి కా. శ్వేత మగవాళ్లు మాత్రమే నిర్వహించే ఎన్నో బాధ్యతలను తన భుజస్కందాల మీదకు ఎత్తుకొని ఆ యింటికి పెద్ద దిక్కులా మారింది.

డిగ్రీ పూర్తికాగానే శ్వేతకు పెండ్లి చేశారు. అయితే ఆమె మెడలో తాళి కట్టిన మృగంలాంటి వాడితో కలిసి బతుకలేక పోయింది. అతి త్వరలోనే అతనితో సహజీవనాన్ని రద్దుచేసుకుంది. ఆ తర్వాత రాజమండ్రిలో సోదరి ఇంట్లో ఉంటోన్న ఆమెకు ప్రగతిశీల ఉద్యమాలు పరిచయం కాసాగాయి. ఆ సమయంలో ఆమెకు కా. రమణ (విశాఖ సిటీ కమిటీ సభ్యుడు) పరిచయమయ్యాడు. ఆ పరిచయం ఆమెలో విప్లవోద్యమం పట్ల మరింత అభిమానాన్ని పెంచింది. విప్లవోద్యమాన్ని మరింత దగ్గరగా చూడాలని ఆమె జూలై 2003 లో కా. రమణతో కల్సి తూర్పుకనుమల్లో అడుగుపెట్టింది. అక్కడ గెరిల్లాలను చూసి ఉత్తేజితురాలైంది. తానూ గెరిల్లా కావాలనుకుంది. అయితే పార్టీ సూచన మేరకు కొన్నాళ్లు బయటేవుండి అంతకుముందే ఉపాధి కోసం నేర్చుకున్న కంప్యూటర్ విద్యలో ఉద్యమావసరాల కోసం మరిన్ని మెళకువలు నేర్చుకుంది. కొన్నాళ్లు బయటే వుండి పార్టీ పని చేస్తూ 2004 జూలైలో పూర్తికాలం కార్యకర్తగా గెరిల్లా జీవితంలోకి అడుగుబెట్టింది. అప్పటినుండీ ఎస్.జెడ్.సి స్టాఫ్‌లో ఉంటూ కంప్యూటర్ ఆపరేటర్‌గా అవిశ్రాంతంగా పని చేసింది.

కా. శ్వేతకు ఆటలన్నా, పాటలన్నా, నృత్యమన్నా, సాహిత్యమన్నా ఎంతో ఆసక్తి. మధ్యతరగతి పట్టణ జీవితం నుంచి వచ్చినప్పటికీ ఆదివాసీ కామ్రేడ్స్‌లో ఒకరుగా మెలిగేది. ప్రతిదీ తెల్సుకోవాలనీ, జ్ఞానాన్ని పెంచుకోవాలని ఎంతగానో తపించేది. తన జ్ఞానాన్ని నల్గురికి పంచాలనీ ఉవ్విళ్ళూరేది. పార్టీ తనకు అప్పగించిన పనిపట్ల అంకిత భావం కల్గివుండేది. ఎంతో క్రమశిక్షణతో క్షణం వృధా చేయకుండా ఎల్లప్పుడూ పనిలో మునిగి ఉండేది. 2004,ఫిబ్రవరి 20వ తేదీన ఉద్యమావసరాల్లో భాగంగా మల్కన్‌గిరి డివిజన్‌లో పూజారిగూడ వద్ద నడుస్తోన్న ఒక క్యాంపులో మధ్యాహ్నం పూట కంప్యూటర్ టెంట్‌లో కూర్చొని తన పని చేసుకుంటున్న సమయంలో హఠాత్తుగా శత్రువు పెద్ద ఎత్తునహెడ్‌క్వార్టర్స్‌మీద దాడి చేశాడు. హెడ్ క్వార్టర్ కంప్యూటర్ టెంట్‌కు సమీపంలో ఉండింది. దాడి మొదలుకాగానే వెంటనే కంప్యూటర్ తీసుకొని సహచర కామ్రేడ్స్‌తో కొద్ది దూరం రిట్రీటయిన కా. శ్వేతకు, హెడ్ క్వార్టర్ టెంట్‌లో ముఖ్యమైన సీడీలు వున్న విషయం గుర్తొచ్చింది. ఆ సీడీలను శత్రువుకు దొరకనీయ వద్దంటూ వెంటనే హెడ్‌క్వార్టర్ టెంట్‌లోకి సాహసంగా దూసుకుపోయింది. సీడీలు తీసుకొని వస్తున్న క్రమంలో తూటాలు తగిలి అక్కడే పడిపోయి, వీరమరణం పొందింది. ప్రాణాలు పణంగా పెట్టయినా పార్టీ రహస్యాలు కాపాడుకోవాలనే కా. శ్వేత ఆదర్శం, పార్టీ శ్రేణులందరికీ మార్గదర్శకంగా నిలుస్తుంది.

## కా. అనిత (కొర్రసాలో)

విశాఖ జిల్లా గూడెం మండలం బోనంపల్లి గ్రామంలో ఒక నిరుపేద కువి కుటుంబంలో కా. అనిత 22 (కొర్రసాలో) పుట్టింది. అమ్మా,నాన్న చనిపోవడంతో ఇద్దరు అక్కలూ అన్నా, తనూ కల్సి కూలీ చేసుకుంటూ బతికేవారు.

కా. అనిత చిన్న తనంలోనే బాలల సంఘంలో చేరింది. పెద్దయ్యాక మహిళా మిలీషియాలో చేరింది. ఆ తర్వాత 2001 లో దళంలోకి రిక్రూట్ అయింది. మొదట జననాట్యమండలి దళంలో పనిచేసింది. తర్వాత కొన్నాళ్లు గాలికొండ దళంలో పనిచేసింది.ఆ తర్వాత గాలికొండ స్పెషల్ దళంలో పనిచేసింది. 2002 లో గుర్తేడు దళాన్ని పున:ప్రారంభించినపుడు కా. అనిత ఆ దళంలో సభ్యురాలిగా వుంది. ఆ దళ ఏరియాను ఒక అనుకూల ప్రాంతంగా మార్చడంలో ఆమె కృషి ప్రధానమైనది. గుర్తేడు దళంలో ఉంటూనే ఆ ప్రాంతం మహిళా ఆర్గనైజర్‌కు తోడుగా వెళ్తూ వుండేది. అలా వెళ్లినప్పుడు ఎంతో చొరవగా మహిళలతో కల్సిపోయి, వారి సమస్యలను తెల్సుకునేది. ఆమెలోని ఈ ఆసక్తిని గమనించిన పార్టీ 2005 లో చిత్రకొండ దళంలోకి ట్రాన్స్‌ఫర్‌చేస్తూ మహిళారంగ బాధ్యతలనిచ్చింది. ఈ బాధ్యతలను నెరవేరుస్తున్న క్రమంలో 2005, ఏప్రిల్ 17న, గునుకురాళ్లు గ్రామంవద్ద కా. అనితతో సహా అయిదుగురితో కూడిన దళం మకాం వేసి ఉండగా, 60మంది పోలీసులు చుట్టుముట్టి ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఫైరింగ్‌లో రిట్రీట్ అవుతున్న అనిత ఆ దళ కమాండర్ కా. రమణ అక్కడే వుండి పోరాడడాన్ని చూసింది. అతన్ని వదిలి పెట్టి వెళ్లకూడదని భావించి తిరిగి వచ్చి పొజిషన్ తీసుకొని కమాండర్‌ను కాపాడుకోవడానికి కవర్‌ఫైర్ చేస్తూ శత్రువుతో ధీటుగా పోరాడుతూ వీర మరణం పొందింది. ఈ ఎన్‌కౌంటర్లో అనితతో పాటు దళ కమాండర్ కా. రమణ కా.నిర్మల, శాంతి అమరులయ్యారు.

## కా. నిర్మల

విశాఖ జిల్లా చింతపల్లి మండలం మొండిగడ్డ గ్రామంలో పుట్టింది. పేద కుటుంబం కావడం వల్ల చిన్నప్పటి నుంచి కష్టపడి పనిచేసేది. ఇంటి బాధ్యతలెన్నింటినో చిన్నప్పటి నుంచి మోసింది. చర్చల సందర్భంలోనే ఈ కామ్రేడ్ దళంలో చేరింది. చాలామంది అమ్మాయిల వలె బలవంతపు పెళ్లిని తప్పించుకోవడానికి ఉద్యమంలోకి వచ్చింది. దళ సభ్యురాలిగా ఉంటూ మహిళా రంగం బాధ్యతలను తీసుకుంది.

కొద్దికాలంలోనే మహిళాసంఘం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంది. సారా వ్యతిరేక పోరాటంలో భాగంగా చింతపల్లిలో జరిగిన ఊరేగింపులోనూ, చింతపల్లిలో సారా బ్రాందీ షాపులను ధ్వంసం చెయ్యడంలోను మహిళలను కదిలించడానికి కా. నిర్మల చురుగ్గా కృషి చేసింది. కొద్దికాలమే పనిచేసినప్పటికీ విప్లవోద్యమంలో చురుకైన పాత్రను వహించిన ఈ కామ్రేడ్ 2005 ఏప్రిల్ 17వ తేదిన గునుకురాళ్లు దగ్గర పోలీసుదాడిలో చిక్కుకుంది. ఎన్‌కౌంటర్ సమయంలో అక్కడ వున్న ఒక గ్రామస్తుడు 'నాతోరా తీస్కెళ్తాను' అని పిలిచినప్పటికీ ఆమె అతని తో వెళ్ళకుండా ముందుకే వెళ్ళి వీరోచితంగా పోరాడుతూ నేల కొరిగింది. విప్లవోద్యమంలో చేరిన అతికొద్ది కాలానికే ఎర్రజెండా రెపరెపల్లో కలిసిపోయిన కా. నిర్మలకు వినమ్రంగా జోహార్లర్పిద్దాం.

## కా.శాంతి (మల్లీశ్వరి)

విశాఖజిల్లా గూడెం మండలం శ్యామగడ్డలో కా.శాంతి(20) పుట్టింది. తండ్రి చనిపోవడంతో ఇంటి బాధ్యతల్లో చిన్నప్పుడే ఆమె భాగం పంచుకోవాల్సి వచ్చింది. అమ్మతో పాటు కూలీనాలీ చేసేది. చిన్నప్పటి నుంచి ఆమెకు కోరుకొండ దళం పరిచయం అయింది. క్రమంగా మిలీషియాలో చేరింది. ఆతర్వాత ఇష్టంలేని పెళ్లిని వ్యతిరేకిస్తూ అక్టోబర్ 2004 లో కోరుకొండ దళంలో చేరింది. దళం పనులలో ఎంతో చురుగ్గా ఉండేది. అనారోగ్యాన్ని లెక్కచేయకుండా పనులు చేసేది. బరువులు బాగా మోసేది. ప్రజలతో చొరవగా కల్సిపోయేది.

సిగ్గును ఏమాత్రం ప్రదర్శించకుండా మీటింగుల్లో మాట్లాడేది. 5వ తరగతి వరకూ చదువుకొని ఉండడంతో పార్టీ సాహిత్యాన్ని శ్రద్ధగా చదివేది. ఏరియాలో జరిగిన సారా పోరాటంలో చురుగ్గా ప్రజల్నికదిలించింది. మహిళల్నివేధించిన వారికి బుద్ధిచెప్పిన సంఘటనల్లో పాల్గొంది. అనేక సమస్యలపై ప్రజల్ని కదిలించడంలో చొరవగా ఉండేది. 2005 జనవరిలో గడ్డిబందలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తప్పించుకొని తుప్పల్లో మూడురోజులు వంటరిగా గడిపి దళాన్ని కల్సింది.అయినా ఏమాత్రం ఆధైర్యపడలేదు. ఎంతో చురుగ్గా వుండే ఈ కామ్రేడ్‌ను 2005 ఏప్రిల్ 17వ తేదిన గునుకురాళ్ల వద్ద పోలీసులు నిర్ధాక్షిణ్యంగా కాల్చిచంపారు.

## కా.సత్యవతి

కా. సత్యవతి(23) విశాఖజిల్లాలో నిరుపేద ఆదివాసీ ఇంట్లో పుట్టింది. యుక్తవయసు వచ్చాక అందరి ఆడపిల్లలకు చేసినట్టుగానే తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి చేసారు. అయితే పెళ్లికి ముందే ఆమె సహచరుడు సత్యవతితో తాను ఆదివాసీ రైతుకూలీ సంఘంలో పని చేస్తున్నట్టు చెప్పాడు. అంతేకాదు భవిష్యత్తులో తన సంసిద్ధతను మరింత పెంచుకొని పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరుతాననీ చెప్పాడు. అతని మాటలకు సత్యవతి భయపడలేదు. అతనితో పెళ్లి ఆలోచనను విరమించుకోలేదు. అతని లక్ష్యం మీద గౌరవాన్ని ఏర్పర్చుకొని మనస్ఫూర్తిగా అతన్ని పెళ్లి చేసుకుంది.

ఆ తర్వాత 2004 లో వాళ్ల వూరికి వచ్చిన దళాన్ని ఈ జంట కల్సింది. తమ పూర్తికాలపు సంసిద్ధతను వ్యక్తం చేసింది. పార్టీ వీరిద్దరినీ పూర్తికాలం కార్యకర్తలుగా గుర్తిస్తూ టెక్ అవసరాల రీత్యా ఒక టౌన్‌లో పెట్టింది. ఆదివాసీ ప్రాంతంలో పుట్టినప్పటికీ కా. సత్యవతి ఉద్యమావసరాల రీత్యా పట్టణంలో ఉండడానికి వెనుకాడలేదు. బయట కొన్నాళ్లు పనిచేసాక పార్టీ నిర్ణయం మేరకు ఆమె అటవీ జీవితానికి వచ్చింది. కొన్నాళ్లు గుర్తేడు దళంలో పని చేశాక ఆమెలో ఉన్న కళాభిరుచిని గమనించి పార్టీ ఆమెను జె.ఎన్.ఎమ్ దళంలోకి మార్చింది. కొద్ది కాలంలోనే అనేక గ్రామాల్లో తన ఆటపాటలతో ప్రదర్శనలు ఇచ్చింది. గ్రామాల్లోని యువతకు శిక్షణ ఇవ్వాలని వాళ్ల దళం తలపెట్టింది. అందులో భాగంగా ఒక శిక్షణాశిబిరం నిర్వహిస్తుండగా సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు 2005 అక్టోబర్ 23వ తేదీన శిబిరాన్ని చుట్టిముట్టి కాల్పులు జరిపారు. ఆ సమయంలో కా.సత్యవతి, ప్రభాకర్ అనే మరో కామ్రేడ్‌తో కల్సి సెంట్రీలో వుంది. క్యాంపును రక్షించే బాధ్యతను నెరవేర్చడంలో భాగంగా పోలీసుల పైకి కాల్పులు జరుపుతు కొద్దిసేపు ఇద్దరూ ప్రతిఘటించారు. దారుణ మారణకాండకు సిద్దమై వచ్చిన పాశవిక పోలీసులు సెంట్రీపోస్ట్ మీదకు పెద్ద ఎత్తున లాంఛర్స్ వేయడంతో ఈ యిద్దరు కామ్రేడ్స్ గాయపడి పడిపోయారు. ఆ తర్వాత పోలీసులు దగ్గరికి వచ్చి ఇద్దర్నీ పట్టుకొని అమానుషంగా కాల్చిచంపారు.

# ఫ్రాన్స్‌లో ఎగిసిన మంటలు

ఒక్క నిప్పురవ్వ కూడా దావానలాన్నిసృష్టించగలదు, అని ఒకసారి మావో అన్నాడు. ఫ్రాన్స్‌లో జరిగిన ఒక చిన్న సంఘటనే దేశవ్యాప్తంగా మంటలు చెలరేగడానికి కారణమయింది. ప్రధానంగా వలస వచ్చిన వాళ్ళే ఆందోళనలలో పాల్గొన్నారు. ఇది తీవ్రంగా అణచివేతకు గురవుతున్న ప్రజల తిరుగుబాటు. ప్రధానంగా ప్రభుత్వానికి, ధనవంతులకు వ్యతిరేకంగా స్పాన్‌టేనియస్‌గా వచ్చిన తిరుగుబాటు. 1968లో జరిగిన విద్యార్థుల తిరుగుబాటు తరువాత ఫ్రాన్స్‌లో వచ్చిన పెద్ద ఆందోళన ఇది. అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సి) ప్రకటించినప్పటికీ 20 రోజులు గడిచినా కూడా ఈ ఆందోళనను ప్రభుత్వం అదుపు చేయలేక పోయింది. వందలాది ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, దాదాపు 8,500 వాహనాలు (ఎక్కువగా ప్రభుత్వానికి చెందినవే) అగ్నికి ఆహుతయ్యాయి. పారిస్ నగరంలో వలసవచ్చిన వారి నివాసాల్లో(గెట్టొస్) ప్రారంభమై దేశంలోని ఇతర నగరాలకే కాక యూరప్ ఖండంలోని ఇతర పట్టణాలకు కూడా ఈ ఆందోళనలు వ్యాపించాయి. ఫ్రెంచ్ సమాజంలోని అట్టడుగు వర్గాల స్థితిగతులను ఈ ఆందోళనలు బట్టబయలు చేశాయి. ఆఫ్రికా నుండి వలస వచ్చి గెట్టొస్(మురికివాడ)లలో నివాసముంటున్న నల్లజాతీయులు, ప్రధానంగా ముస్లింల పిల్లలే ఈ ఆందోళనలలో పాలుపంచుకున్నారు. 1960లలో రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన వికాస(బూమ్) దశలో పరిశ్రమలలో కార్మికులుగా పని చేయడానికి అపుడు ఆఫ్రికా ఖండంలో ఫ్రెంచి వలసలుగా వున్న దేశాలనుండే వీళ్ళని తీసుకువచ్చారు. ఈ ఆందోళన నేరుగా తెల్లవాళ్ళకు వ్యతిరేకంగా కాక, సమాజంలోని అసమానతలకు ముఖ్యంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెలరేగింది. వాళ్ళలో చాలా కాలంగా అణిచి వేయబడివున్న కోపం ఒక్క సారిగా బద్దలయింది. నిరుద్యోగం, క్రూరమైన జాతివివక్ష, విద్యాసంస్థలలో ముస్లింల బాలికల తలలపై స్కార్ఫ్‌లు ధరించకుండా నిషేధించడం, రోజువారి పోలీసుల వేధింపుల లాంటి కారణాలు కోపాగ్ని చెలరేగడానికి కారణమయ్యాయి.

**పెద్దఎత్తున చెలరేగిన విధ్వంసం:** అక్టోబర్ మధ్యనాటికే మురికివాడలలో అసంతృప్తి సెగలు రగులుకొన్నాయి. అక్టోబర్ 19న ఫాసిస్టు హోంమంత్రి నికోలస్ సర్కోజి పట్టణ శివారులపై నిర్దాక్షిణ్యంగా యుద్ధం చేయాలని ప్రకటించాడు. ప్యారిస్ నగర శివారు ప్రాంతమయిన అర్జెంటయిల్‌ను అక్టోబర్ 25న సందర్శించినపుడు ఇతనిపై రాళ్ళు విసిరివేశారు. అక్టోబర్ 27న డైద్, బౌనా (వయస్సు15,17) అనే బాలురు పోలీసుల రోజువారి చెకింగ్‌లను తప్పించు కోడానికి విద్యుత్ సబ్-స్టేషన్‌లోకి పరిగెత్తడంతో విద్యుత్‌ఘాతానికి గురై మరణించారు. ఈ సంఘటనతో కోపోద్రిక్తులయిన యువకులకు పోలీసులకు మధ్య ఘర్షణలు నిత్యకృత్యమయిపోయి రోజులు గడిచినా కొద్ది ఫాన్స్‌లోని ఇతర పట్టణాలకు కూడా వ్యాపించాయి.

నవంబర్ 2న ఆల్‌నై-సౌస్-బైస్ ప్రాంతంలో యువకులు పోలీస్ స్టేషన్‌ను తగులబెట్టారు. నవంబర్ 3న ప్యారిస్‌లోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాలతో పాటు తూర్పున డిజాన్‌కు కూడా ఆందోళన -హింస విస్తరించింది. 400 వాహనాలు తగులబడి పోయాయి. నవంబర్ 4న ప్యారిస్ నగరాన్ని దాటి ఇతర పట్టణాలకు కూడా వ్యాపించింది. సాధారణ పరిస్థితులను నెలకొల్పుతామని అధ్యక్షుడు షిరాక్ హామీ ఇచ్చాడు. కాని ఆ రోజే 1500 వాహనాలు ఆహుతికాగా, 400 మంది యువకులను అరెస్టు చేశారు. ప్రారంభంలో యువకులు పోలీసులతో ముఖాముఖి ఘర్షణలకు మాత్రమే పరిమితమయ్యారు. నవంబర్ 4 తరువాత ప్రతిరోజు 1000 వాహనాల వరకు తగులబెట్టారు. పెట్రోల్ బాంబులతో పాటు సులభంగా లభించే పేలుడు పదార్థాలతో తయారు చేసిన  ఇతర ఆయుధాలను కూడా ఉపయోగించారు. అల్లర్లు ప్రారంభమయిన 12వ రోజయిన నవంబర్ 7న 1,173 వాహనాలు తగులబడి పోయాయి. 330 మంది యువకులను అరెస్టు చేశారు. 17 మంది పోలీసులు గాయపడ్డారు. తిరుగుబాటు మరింత తీవ్రరూపం దాల్చుతున్న కొద్ది ఆందోళనాకారులు మఖాముఖిగా పోలీసులతో  ఘర్షణ పడటం తగ్గించి పోలీసుల చేతికి చిక్కకుండా దాడులు చేశారు. మొబైల్ ఫోన్ల ద్వారా పోలీసుల దృష్టిని మళ్ళించి ఆకస్మికంగా అందరు ఒకేసారి గుమిగూడి దాడిచేసి మళ్ళీ విడిపోయే పద్ధతులు అవలంభించారు. మిగతా పట్టణాలలో కూడ ఇటువంటి దాడులనే చేయండని ఇంటర్నెట్ ద్వారా ప్రచారం చేసారు.

ప్యారిస్ దక్షిణ శివారు ప్రాంతంలోని ఒక బిల్డింగ్‌లో పోలీసులు బాంబులు తయారు చేస్తున్న ప్రదేశాన్ని కనుగొన్నారు. అక్కడ ఉపయోగించడానికి సిద్ధంగా వున్న 150 పేలుడు పదార్థాలు, 100 కన్నా ఎక్కువగా ఖాళీ బాటిళ్ళు, లీటర్లకొద్ది పెట్రోల్, ఇతర ఇంధనం ఇంకా ముఖాలకు తగిలించుకునే మాస్కులు పోలీసులకు లభించాయి. హోంశాఖ మంత్రి వివక్షతతో నల్లజాతీయులపై చేసిన ప్రకటనలు అగ్నికి ఆజ్యం పోసినట్టయ్యాయి. మురికివాళ్ళే ఈ అల్లర్లకు కారణమని, వాళ్ళపట్ల ఎటువంటి సహనం వహించేది లేదని ప్రకటించడమే కాక ఆందోళనలు జరుగుతున్న ప్రాంతాలలో అదనంగా 2000 మంది పోలీసులను మొహరింప చేశాడు. నవంబర్ 6న మసీదుపై పోలీసులు గ్రెనేడ్ పేల్చడంతో యువకుల అందులో ముఖ్యంగా ముస్లింల ఆందోళన తారాస్థాయికి చేరింది.

పరిస్థితి పూర్తిగా చేయిదాటి పోవడంతో ప్రభావిత ప్రాంతాలలో కర్ఫ్యూ విధించడం కోసం ఫ్రాన్స్ ప్రభుత్వం ఎమర్జెన్సీ(అత్యవసర) చర్యలు చేపట్టింది. హిట్ అండ్ రన్ పద్ధతిలో కార్లు పాఠశాల భవనాలపై, మున్సిపల్ భవనాలపై ప్రతిరోజు దాడులు జరుగుతుండడంతో 8,500 మంది పోలీసులతో పాటు అదనంగా మరో 1000 మందిని మొహరి స్తామని ప్రధానమంత్రి డివిల్లెపిన్ (Devillepin) ప్రకటించాడు. ప్రస్తుతం మిలిట్రీని రప్పించాలన్న ఆలోచన లేదని అన్నాడు. ఒకప్పుడు ఫ్రెంచి వలసగా వున్న అల్జీరియాలో తిరుగుబాటును అణచడం కోసం 50సంవత్సరాల క్రితం చేసిన చట్టం ఆధారంగా ఎమర్జెన్సీ చర్యలు చేపట్టారు. మురికివాడలలోని ప్రజలకు సహాయపడటం కోసం ప్రత్యేక ఆర్థిక సామాజిక పథకాన్ని ప్రధానమంత్రి ప్రకటించాడు. విద్య, సామాజిక సంస్థలకు తగ్గించిన నిధులను ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించింది.

**ఏ క్షణమయినా విస్ఫోటనం చెందేలా వున్న అంతర్గత పరిస్థితి**

ఫ్రాన్స్‌లో దాదాపు 50 లక్షల వరకు వలస వచ్చిన నల్లజాతీయులున్నారు. అందులో ఎక్కువ భాగం ముస్లింలు. 1950-60 లలో అల్జీరియా, ట్యునీషియా, మొరాకోలనుండి వచ్చిన వారే చాలా ఎక్కువ మంది వున్నారు. పిల్లలందరు ఫ్రాన్స్‌లోనే పుట్టడంతో వారందరికి ఫ్రాన్స్ పౌరసత్వం వుంది. ఫ్రాన్స్‌లోనే పుట్టిన వీరందరికీ వాళ్ళ మాతృదేశాల గురించి తెలిసింది చాలా తక్కువ. తూర్పుయూరప్ నుండి వలస వచ్చిన తెల్లజాతీయులను స్వంతం చేసుకున్నంతగా నల్లజాతీయులను ఫ్రెంచి సమాజం స్వంతం చేసుకోలేదు. వలస వస్తున్న తెల్లజాతీయులందరు క్రిస్టియన్లు కాగా వీరందరూ ముస్లింలు. ప్రతిరోజు చెకింగ్ పేర నిర్బంధించడం, వేధించడం సర్వ సాధారణమయిన విషయం. వీరు నివసించే ప్రాంతాలలో నిరుద్యోగం 50శాతం వరకు ఉంది. వీరు నివసించే కాలనీలలో ఎటువంటి కనీస వసతులుండవు. ఇళ్ళు అగ్గిపెట్టెల్లా వుంటాయి. పెచ్చులూడి పోయి, పగుళ్ళనుండి నీళ్ళు దిగి గోడలు నానిపోయి వుంటాయి. లిఫ్ట్‌లు చెడిపోయి డ్రైనేజి సిస్టం సరిగా లేక పోవడంతో మల మూత్రాలతో నిండిపోయి పరిసరాలు చాలా దుర్భరంగా వుంటాయి. ఫ్రాన్స్‌లోని పారిస్, లైన్ (Lyon) నగరాల చుట్టూ దాదాపు 700 వరకు ఇటువంటి హౌసింగ్ కాలనీలు వుంటాయి. ఫ్రాన్స్‌లోని ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఇటువంటి ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. దేశంలో నిరుద్యోగం 10శాతం వుండగా ఈ ప్రాంతాలలో 25శాతం వుంది. దేశీయ సగటు ఆదాయంలో 40శాతం మాత్రమే ఈ కాలనీల్లో నివసిస్తున్న వారికి లభిస్తున్నది.

ఈ పరిస్థితులన్నింటితో పాటు ప్రతిరోజూ ఎదురయ్యే వివక్షాపూరిత ధోరణుల వల్ల ఏ క్షణమైనా పేలిపోయే ప్రెషర్‌కుక్కర్ వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రధానంగా జాతి వివక్ష విధానాలకే ప్రచారం చేసే ఫాసిస్టులు బలపడటం మంటలను మరింత ఎగదోసినట్లైంది. ఫ్రెంచ్ సమాజం చాలా ఉదారమైనది(Liberal) అనే అభిప్రాయాన్ని ముక్కలు చేస్తూ గత ఎన్నికల్లో బలమైన సోషలిస్టు పార్టీని దాదాపు తుడిచిపెట్టినంత పని చేసి ఫాసిస్టు లిపెన్స్ పార్టీ చాలా బలాన్ని సంపాదించింది. అధికారంలోని మితవాద పార్టీయూనియన్ ఫర్ పాపులర్ మూమెంట్ (Union For Popular Movement) రాబోయే ఎన్నికలలో ఇపుడున్న హోంమంత్రి నికొలస్ సర్కోజినే దేశాధ్యక్ష పదవికి పోటీ చేయించాలను కుంటున్నది. సమస్యాత్మకమైన విషయాలైన శాంతి భద్రతలు, వలస వచ్చిన వారి సమస్యలపై తన వాగ్దాటితో మితవాదులతో పాటు అతివాదులను కూడా ఒప్పిస్తూ దేశంలోనే ప్రముఖ నాయకుడిగా ఎదిగాడు ఇతడు. ఆశ్చర్యకర విషయమేమిటంటే ఇతను కూడ హంగేరి నుండి వలస వచ్చిన వారికి పుట్టిన వాడే.

ఫ్రాన్స్‌లోని నల్లజాతీయులు సమస్యల మధ్య నలిగిపోతున్నారు. గ్లోబలైజేషన్ వల్ల పేదరికం మరింత పెరిగిపోయింది. సోషల్ డెమోక్రాట్లకు మితవాద పార్టీలకు మధ్య ఏమీ తేడాలేకుండా పోయింది. 9/11 తరువాత ముస్లిం వ్యతిరేకత, జాతివివక్ష, ఫాసిస్టు ధోరణులు విపరీతంగా పెరిగాయి. వామపక్షాలలో ఎక్కువగా ట్రాట్స్కైట్‌లే వున్నారు. విప్లవకర మావోవాద శక్తులేవీ దేశంలో లేవు. అటువంటి శక్తులు వున్నపుడే స్పాంటేనియస్‌గా వచ్చే ఇటువంటి తిరుగుబాట్లను నిర్మాణయుతమైన బలమైన శక్తిగా రూపొందించగలవు.

---

***మన అన్ని రంగాల పనులలో సరయిన నాయకత్వం "ప్రజల నుండి ప్రజల కొరకు" అనే సూత్రాన్ని ఖచ్చితంగా పాటించాలి. దీని అర్థమేమిటంటే, ప్రజల నుండి భావాలు (విడివిడిగా, చిందర వందరగా ఒక క్రమంలో లేనటువంటి) స్వీకరించి కేంద్రీకృతీకరించబడిన( అధ్యయనం ద్వారా సాంద్రీకరించబడిన, సక్రమమైన) భావాలుగా రూపొందించాలి. ఈ కేంద్రీకరించబడిన భావాలను ప్రజల వద్దకు వెళ్ళి వారు స్వంతం చేసుకునేలా అర్థం చేయించాలి. విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్రజలు వాటిని త్వరగా స్వీకరించి ఆచరణలో అమలు చేసేలా చూడాలి. ఈ విధంగా చేయడం ద్వారానే కేంద్రీకృతం చేయబడిన భావాలు సరయినవో కావో పరీక్షించుకోగలం. తిరిగి మరోసారి ప్రజల నుండి భావాలు స్వీకరించి వాటిని కేంద్రీకృతం చేసి ప్రజల వద్దకు తీసుకెళ్ళాలి. ఆ విధంగా చేయడం వలననే ఆ భావనలు సరయినవిగా, బలంగా రూపొంది ఆచరణలో అమలు చేయబడుతాయి. ఈ విధంగా మరల మరల అనంత సర్పిలాకార(ఎండ్‌లెస్ స్పైరల్) పద్ధతిలో చేయడం ద్వారానే భావాలు మరింత సరయినవి, సంపన్నమైనవిగా రూపొందుతాయి. ఇదే మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంత పద్ధతి.***

– మావో

# మొత్తం దోచుకోండి! మొత్తం కొల్లగొట్టండి!! ఎంతమందినైనా చంపండి!!! అనే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సామ్రాజ్యవాదుల లొంగుబాటు నీతి ఫలితమే కళింగనగర్ లో ఆదివాసుల పై పోలీసు కాల్పులు!!

ఒరిస్సా రాష్ట్రంలోని జాజ్‌పూర్ జిల్లాలో నూతనంగా అభివృద్ధి చేస్తున్న కళింగనగర్ పారిశ్రామిక ప్రాంతంలో జనవరి 2వ తారీఖున బి.జె.డి, బి.జె.పి రాష్ట్ర ప్రభుత్వం టిస్కో ఉక్కు కర్మాగారం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన జరుపుతోన్న ఆదివాసులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపింది. 12 మంది ఆదివాసులను హత్యచేసి, ఎంతో మందిని గాయపరిచింది. ఈసంఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘోరహత్యా కాండకు నిరసనగా దేశ వ్యాపితంగా నిరసన వెల్లువెత్తింది. ఒరిస్సా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజలు ఈ సంఘటనకు నిరసనగా సంపూర్ణ బంద్ నిర్వహించారు. ఎక్కడికక్కడ రైళ్లను బస్సులను నిలుపు చేసి, పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ రైళ్లను నిలిపివేసే కార్యక్రమం రోజుల తరబడి సాగింది. ఆదివాసులు, విల్లంబులు చేపట్టి రూర్కేలా మొదలు అనేక పట్టణాల్లో బ్రహ్మాండమైన నిరసన ప్రదర్శనలు చేసారు. పోలీసులతో ముఖాముఖి తల పడ్డారు. ప్రభుత్వం ఆందోళన చేస్తున్న ఆదివాసులను శాంతింప జేయడానికి కాల్పుల్లో చనిపోయిన వారికి నష్టపరిహారం యివ్వజూపింది.

ఆదివాసులు ఈ నష్టపరిహారాన్ని తిరస్కరించి, ఆందోళన పథంలో ముందుకు సాగారు. కంపెనీ నిర్మాణం వలన తాము కోల్పోతున్న భూములకు, ఆస్తులకు న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం కోసం పోరాడుతోన్న ఆదివాసులు యిప్పుడు నష్టపరిహారం కాదు మాకు కావాల్సింది అంటూ మా భూములను ఎలాంటి పరిస్థితిలోనైనా వదలం అని శపథం చేశారు. వారు తమ పోరాటాన్ని మరింత పదును పెడుతున్నారు. ఈ పోరాటం పక్క రాష్ట్రాలకు విస్తరిస్తున్నది. కళింగనగర్ ఆదివాసీల పోరాటం, తదనంతరం పోలీసు కాల్పుల సంఘటన దేశంలో పెద్ద అగ్ని పర్వతం బద్దలు కావడానికి ఒక సూచన మాత్రమే. సామ్రాజ్యవాదులు, వారితో మిలాఖతైన దళారీ నిరంకుశ బూర్జువా వర్గం దేశంలో ఖనిజ నిల్వల వెలికితీత కోసం దేన్నీ లెక్క చేయకుండా అనుసరించే విధానాల ఫలితంగా దేశంలో మరిన్ని 'కళింగనగర్'లు అతి త్వరలో ముందుకు వస్తాయి. ఆదివాసులను, విశాల ప్రజారాశులను పెద్ద ఎత్తున నిర్వాసితులను చేస్తూ, వారి జీవనానికి భద్రత లేకుండా చేస్తున్న ప్రభుత్వ విధానాలు ఏమిటో చూడాలి.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఉక్కుకు గిరాకి పెరిగిన నేపథ్యంలో సామ్రాజ్యవాదులు ముడి ఇనుము నిల్వల కోసం వేట ఉధృతం చేశారు. ముడి ఇనుముతో పాటు బొగ్గు, సిమెంట్, బాక్సైట్ నిల్వల కోసం కూడా వెంపర్లాట మొదలైంది. భారతదేశం నుండే ముడి ఇనుము, ఉక్కు పెద్ద ఎత్తున సామ్రాజ్యవాదులకు అమ్మివేయడానికి పథకం సిద్దమైంది. సామ్రాజ్యవాద పెట్టుబడిదారులు వేల కోట్లు పెట్టుబడులు పెట్టి కర్మాగారాలు నిర్మించి ముడి ఇనుముతో పాటు చవకగా లభించే ప్రజల శ్రమ దోచుకొని ఉక్కు తయారు చేసుకొని తీసుకు వెళ్ళడానికి సామ్రాజ్యవాదులకు అన్ని హక్కులు ఇచ్చేస్తారు. దేశంలో వున్న ఐరన్ ఓర్ నిల్వలలో ఒరిస్సాలో 32.9 శాతం ఉన్నాయి. దీనితో పాటు ఒరిస్సాలో 59.95 శాతం బాక్సైట్, 98.4 శాతం క్రోమైట్, 24.8 శాతం బొగ్గు యింకా 67.6శాతం మాంగనీసు, ఇనుప ఖనిజం మొదలైన విస్తారమైన ఖనిజ నిల్వలు వుండడంతో ఒరిస్సా రాష్ట్రం ఇటువంటి అమ్మకాలకు కేంద్ర బిందువయింది. ప్రజా సంపదను సామ్రాజ్యవాదుల పాలు చేయడంలో రాష్ట్రంలోని బి.జె.డి-బి.జె.పి కూటమి, కేంద్రంలోని కాంగ్రెస్ సి.పి.యం ఐక్యమయిపోయాయి. ఉత్పత్తి ధరలు పెరిగి పోతుండటం, నిల్వలు తరిగి పోతుండటంతో సామ్రాజ్యవాదులు తమ దేశాలలోని ఉక్కు కర్మాగారాలను మూసివేస్తున్నారు. అతి తక్కువ ధరలకు ముడి ఇనుము లభించే ప్రాంతాలకు కర్మాగారాలను తరలించడమనేది అంతర్జాతీయంగా సర్వసాధారణమై పోయింది. ఇనుప ఖనిజ నిల్వలు అపారంగా వుండడంతో ఛత్తీస్‌గఢ్‌పై కూడా కన్ను వేసారు. దీని ఫలితంగానే గడిచిన ఒక్క సంవత్సరంలోనే 3లక్షల కోట్ల రూపాయల విలువ గల ఒప్పందాలపై ఒరిస్సా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రప్రభుత్వాలు సామ్రాజ్యవాదులతో మిలాఖతైన దళారీ నిరంకుశ బూర్జువా కంపెనీలతో ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఒరిస్సా రాష్ట్రంలో నవీన్ పట్నాయక్ సర్కార్ వివిధ ప్రైవేట్ కంపెనీలతో 43 ఒప్పందాలను (MOU) కుదుర్చుకున్నాడు. మరో పది ఒప్పందాలకు రంగం సిద్దమవుతున్నది. రాష్ట్రంలో సుందర్‌గఢ్ జిల్లాలో రూర్కేలా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (SAIL) కింద ఒక ఫ్యాక్టరీ మాత్రమే నడుస్తుండగా, ఇప్పుడు కియోంజర్, జాజ్‌పూర్, డెంకానాల్ లాంటి జిల్లాల్లో కొత్త స్టీల్ ప్లాంట్‌లు విద్యుత్ కర్మాగారాల కోసం ఒప్పందాలు జరిగాయి. పోస్కో కంపెనీ( కొరియాకు చెందిన) తో చేసుకున్న ఒప్పందం దేశ చరిత్రలోనే అతి పెద్దది. ప్రపంచంలోనే అత్యధికంగా ఉక్కును తయారు చేస్తున్న కంపెనీ పోస్కో. ఆస్ట్రేలియాకు చెందిన బి.హెచ్.పి బిల్లిటన్ కంపెనీతో కలిసి 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి సిధ్ధమయింది. దభోల్ విద్యుత్ ప్లాంట్ కోసం ఎన్రాన్ పెట్టిన పెట్టుబడి కన్నా ఇది చాలా ఎక్కువ.

ఈ ఒప్పందం వల్ల ఈ కంపెనీ 30 సంవత్సరాల పాటు బిలియన్ టన్నుల ఇనుప ఖనిజాన్ని నిరాటంకంగా దోచుకుంటుంది. ఇందులో 600 బిలయన్ టన్నులు ఉక్కు రూపంలో కాగా 400 మిలియన్ టన్నులు ముడి ఖనిజ రూపంలో వుంటుంది. అన్ని పార్టీలు, ప్రజల నుండి ఒత్తిడి వచ్చినప్పటికీ వేలాది పోలీసులను సచివాలయం చుట్టూ మోహరింపజేసి మీడియాను కూడా రానివ్వకుండా పోస్కో కంపెనీతో రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఒప్పందం చేసుకున్నాడు. ఒప్పందం వివరాలను కూడ పూర్తిగా వెల్లడించ లేదు. ప్రధానమంత్రి, ప్లానింగ్ కమిషన్ చైర్మెన్‌లు ఈ ఒప్పందం జరగడానికి ప్రత్యక్షంగా తోడ్పడ్డారు. కళింగనగర్‌ను భారీ పారిశ్రామిక ప్రాంతంగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఇక్కడ జిందాల్, విసా, ట్యూబ్‌ఇన్‌వెస్టుమెంట్, మహారాష్ట్ర సీమ్‌లెస్, ఏ.ఎం.ఎల్. మాల్ ఇండస్ట్రీస్ సంస్థలు, ఉక్కుకర్మాగారాలు ఏర్పాటు

చేసేందుకు ఒప్పందాలు జరిగాయి. నీలాచల్ ఇస్పాత్‌నిగమ్ లిమిటెడ్, మిడ్ ఈస్ట్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ లిమిటెడ్ సంస్థలు ఇప్పటికే తమ ప్లాంట్లను ఏర్పాటు చేశాయి. 60 లక్షల టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం నిర్మించేందుకు టాటా టిస్కో కంపెనీ ఏర్పాట్లు చేస్తోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో 1.6 మిలియన్ టన్నుల ఉత్పత్తి నుండి 30 మిలియన్ టన్నుల ఉత్పత్తికి పెంచి, 2020 సంవత్సరానికి 100 మిలియన్ టన్నుల ఉత్పత్తుల లక్ష్యాన్ని పెట్టుకొంది. ఒరిస్సా ఉత్తర ప్రాంతంలో స్టీల్ కంపెనీల నిర్మాణానికి ఒప్పందాలు జరగగా, దక్షిణ జిల్లాలో అల్యూమినియం కంపెనీలకై ఒప్పందాలు జరిగాయి. కలహండి, రాయ్‌గఢ జిల్లాలో బాక్సైట్ ఖనిజం విస్తృతంగా దొరుకుతోంది. నాలుగు పెద్ద అల్యూమినియం కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్లాను చేసింది. వేదాంత, ఉత్కల్, ఆదిత్య, ఎల్ అండ్ టి అల్యూమినియం కంపెనీలతో పాటు గల్ఫ్ ఆధారిత దుబాయి అల్యూమినియం లిమిటెడ్, ఎల్ అండ్ టి జాయింట్ వెంచర్ సంస్థలు కూడా అల్యూమినియం ప్రాజెక్ట్‌లు నిర్మిస్తున్నాయి. వీటిని కలహండి జిల్లాలోని లాంజిగర్‌లోనూ, రాయ్‌గఢ జిల్లాలోని కాశీపూర్‌లోనూ ఆదివాసుల ఆందోళనలు నిరసనల మధ్యనే నిర్మిస్తున్నారు.

గడిచిన రెండు నెలల్లోనే ఝార్ఖండ్‌లో రెండు పెద్ద ఒప్పందాలు జరిగాయి. అందులో ప్రవాస భారతీయులలో అత్యంత సంపన్నుడయిన మిట్టల్ కంపెనితో ఒప్పందం ఒకటి. కాగా, మరొకటి జిందాల్ కంపెనీతో జరిగింది. మిట్టల్‌తో జరిగిన ఒప్పందం రూ. 40,000 కోట్లతో జరగ్గా జిందాల్‌తో రూ. 35,000 కోట్లతో కుదిరింది. ఈ రెండు కంపెనీలు స్టీల్ ప్లాంట్లు పెట్టుకొని ఇనుము, బొగ్గును యధేచ్ఛగా దోచుకోడాన్ని బి.జె.పి ప్రభుత్వం అనుమతించింది. అజితాబురు, సుక్రి, దొబిల్ బ్లాక్‌లలో ఇనుప ఖనిజాన్ని తవ్వడానికి మిట్టల్ గ్రూపు పథకం సిద్ధం చేసుకుంది. సంవత్సరానికి 12 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయనున్న ఈ కంపెనీకి ఝార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం 6,500 కోట్ల రూపాయల విలువ గల రాయితీలను ప్రకటించింది. ఈ మొత్తం, 2004-05 ఆర్థిక సంవత్సరంలో ఆ రాష్ట్రం ప్రభుత్వ మొత్తం రెవెన్యూ(ఆదాయం)తో దాదాపు సమానం. ఇంత పెద్ద మొత్తంలో కల్పించిన రాయితీలు కూడా సరిపోవని అన్ని రకాల పన్నులలో కంపెనీ తీసుకున్న అప్పులపై చెల్లించే వడ్డీలలో, కంపెనీ చెల్లించే ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్‌లలో రాయితీలు కావాలని డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వ భూములను తక్కువ రేటుకు ఇవ్వాలని అడుగుతున్నది. 10 మిలియన్ టన్నుల సామర్థ్యమున్న స్టీల్ ప్లాంట్‌ను జిందాల్ కంపెనీ సరైకెలా కర్సోవన్ ప్రాంతంలోని హెసాలాంగ్ వద్ద నెలకొల్పనుంది. టాటా కంపెనీ తన టాటానగర్ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలను కుంటున్నది. సంవత్సరానికి 42 మిలయన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే సామర్థ్యమున్న స్టీల్ ప్లాంట్లను నెలకొల్పడం కోసం వివిధ కంపెనీలకు ఝార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అనుమతులిచ్చింది.

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో రూ. 60,000 కోట్ల విలువ చేసే అవగహనా పత్రాల(MOU)పై సంతకాలు జరిగాయి. టాటా, ఎస్సార్(Ruias)లు కలసి 1,700 కోట్ల రూ. పెట్టుబడితో బస్తర్‌లో స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పనున్నాయి. టాటా స్టీల్ కంపెనీ ప్రస్తుతమున్న సంవత్సరానికి 5 మిలియన్ టన్నుల సామర్థ్యం నుండి 25 మిలియన్ టన్నులకు పెంచుకోడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అందుకోసం 1,00,000 కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టనుంది. ఝార్ఖండ్‌లోని మనోహర్‌పూర్ లేదా చండిల్ లో ప్లాంటు నెల కొల్పనుంది. టాటానగర్‌లోని స్టీల్ ప్లాంటులోనే అదనంగా 5 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాలను కుంటున్నది. ఒరిస్సాలో 6 మిలియన్, ఛత్తీస్‌గఢ్ లో 5 మిలియన్ టన్నుల సామర్థ్యముండే ప్లాంట్లను నెల కొల్పనున్నది. ఛత్తీస్‌గఢ్‌లో నెలకొల్పే ప్లాంటుకు బైలదిల్లా, రాయగఢ గనుల నుండి ఇనుప ఖనిజాన్ని తీసుకువెళ్ళాలను కుంటున్నది.

దేశంలోకి చొచ్చుకొస్తున్న కోట్లాది రూపాయల విదేశీ పెట్టుబడులు (ఎఫ్.ఐ.ఐ) నూతన మైనింగ్ ప్రాజెక్టులను చేపట్టడం స్టీల్, విద్యుత్, సిమెంట్, అల్యూమినియం ఫ్యాక్టరీలను విచ్చలవిడిగా స్థాపించడం వల్ల దేశ ప్రజల ముఖ్యంగా ఆదివాసీ ప్రజల జీవనానికి ముప్పు ఏర్పడుతున్నది. ఈ పెట్టుబడి ప్రవాహం వలన కొన్ని ఆదివాసీ తెగలే మటుమాయమైపోయే స్థితి వస్తున్నది. జాతీయ అడ్వయిజరీ కౌన్సిల్ తయారు చేసిన నివేదిక ప్రకారం ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు చేపడుతోన్న ఇలాంటి ప్రాజెక్టుల వలన 90 లక్షల మంది ఇప్పటికే నిర్వాసితులుగా మారారు. వీరికి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం పునరావాసాన్ని కల్పించలేదు. వీరు స్వంత ఆస్తులు కోల్పోయి, కూలీ చేసి బతికే దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు. వీరికి కనీసం నూతన ప్రాజెక్టుల్లో పనులు కూడా ప్రభుత్వాలు కల్పించలేదు. ప్రస్తుతం నిర్మిస్తున్న ఫ్యాక్టరీలు ప్రజల నిరుద్యోగాన్ని రూపుమాపేవి కావు. ఈ ఫ్యాక్టరీలు గనులన్నీ ఆధునిక యంత్రాలతో నడిపేవి మాత్రమే. గనులు విస్తృతంగా తవ్వడం ద్వారా అటవీ, జంతు సంపదతో పాటు నీటి వనరులు కూడా వట్టి పోవడంతో పాటు నీరు కలుషితం అవుతుంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా రాష్ట్రంలో నూతన ప్రాజెక్టుల వలన అక్కడి సుందరవనాలు తరిగి పోవడంతో పాటు ఏనుగు, పులి, జింకల సంతతి గిట్టడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. దక్షిణాన కలహండి జిల్లాలోని నియమగిరి కొండల్లోబాక్సైట్ గనుల తవ్వకం వలన నీటి ఊటలు ఆగిపోయి వంశధార, నాగావళి లాంటి నదులు ఒట్టిపోయే అవకాశం ఉంది. నీరు, వాతావరణం కలుషితమైపోతుంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఉక్కు ఉత్పత్తి చేసే పెట్టుబడిదారులు మాత్రం పర్యావరణ, నిర్వాసితుల సమస్యలు ఏమైనప్పటికి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపేది లేదని తెగేసి చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉక్కుకు పెరిగిన గిరాకీ రీత్యా కేంద్ర మంత్రి వర్గం నూతన స్టీల్ పాలసీని రూపొందించడంతో పాటు సంవత్సరానికి ప్రస్తుత 30 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తినుండి 100 మిలినియన్లకు పెంచాలని నిర్ణయించింది.

ప్రభుత్వాలు చేపడుతున్న గనులు, ఫ్యాక్టరీల వలన కలిగే దుష్ఫలితాలను భరించలేక ప్రజలు దేశ వ్యాప్తంగా తిరుగుబాట్లకు సిద్ధమవుతున్నారు. 2005 మే 9న కళింగనగర్ లో స్టీల్ కంపెనీ ప్రారంభోత్సవానికి భూమి పూజను వ్యతిరేకించి ప్రదర్శన చేసిన ఆదివాసుల పై పోలీసులు లాఠీచార్జీ చేసి కాల్పులు చేయడంతో 4 గురు చనిపోయారు. అనేక మందిని అరెస్టు చేశారు. రాయగఢ జిల్లా కాశీపూర్ బ్లాక్‌లో అల్యూమినియం ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తున్న ఆదివాసుల పై డిసెంబర్‌లో కాల్పులు జరిపి ముగ్గురిని పొట్టన పెట్టుకున్నారు. వందలాది మందిని అరెస్టులు చేశారు. ఈ సంఘటన తర్వాత తాత్కాలికంగా

**(తరువాయి 56వ పేజిలో..........)**

# పోలీసులూ, పారా మిలటరీ బలగాలూ సాయుధ బలగాల సిబ్బందికి విజ్ఞప్తి

ప్రియమైన మిత్రులకు,

మీకూ మాకూ ప్రస్తుతం ఒక యుద్ధం నడుస్తున్నది. ఇది రెండు దేశాల పాలక వర్గాల మధ్య యుద్ధం కాదు. లేదా మన దేశంలో రెండు పాలక వర్గ గ్రూపుల మధ్య యుద్ధమూ కాదు. ఇది మన దేశంలో రెండు విశేష వర్గాల మధ్య యుద్ధం. దోపిడి పాలక వర్గాలకూ దోపిడికి గురవుతున్న వర్గాలకూ మధ్య యుద్ధం. ఒక పక్క ప్రపంచ సామ్రాజ్యవాదం ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం, భూస్వామ్యం, దళారీ నిరంకుశ పెట్టుబడిదారి విధానానికీ మరో పక్క కార్మిక, రైంతాంగ, శ్రామిక ప్రజానీకానికి మధ్య యుద్ధమిది. భవిష్యత్‌కు సంబంధింది ఈ యుద్ధం రెండు అవకాశాలను తీసుకవస్తుంది - చీకటి భవిష్యత్, ప్రకాశ వంతమైన భవిష్యత్తు యుద్ధం చేస్తున్న పక్షాలలో ఒకటి పరమ ప్రతీఘాతుక అమెరికా సామ్రాజ్యవాదం కమాండర్‌గా వుండి నడిపిస్తున్న ప్రపంచ సామ్రాజ్యవాదం. మరొకటి ప్రపంచ కార్మిక వర్గంలో విడదీయలేని భాగంగా వున్న భారత కార్మిక వర్గ అగ్రగామిగా పని చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నాయకత్వంలో జరుగుతున్నది. వాస్తవానికి ఇది వర్గ యుద్ధం. ప్రస్తుతం ఇది అంతర్ యుద్ధంగా జరుగుతున్నది.

ఈ అంతర్ యుద్ధం అవసరం ఏమిటీ? ఈ రెండు పరస్పర వ్యతిరేక వర్గాల మధ్య సమస్యలు పరిష్కరించడానికి మరే ఇతర శాంతియుత మార్గాలు లేవా? ఎన్నికలు, పార్లమెంటరీ, లేదా లీగల్ ప్రక్రియల ద్వారా కానీ లేదా రాజకీయ చర్చ వల్ల కాని ఈ ఘర్షణను పరిష్కరించుకోవడానికి ఎటువంటి అవకాశమూ లేదా? లేదు. లేదు అన్నదే మేము నిస్సందేహంగా, స్పషంగా చెప్పే జవాబు!

అయితే మనం ఎప్పటికీ నిర్ణయించుకోకుండా యుద్ధం చేస్తునే వుంటామా? ఈ ప్రశ్నకు కలిసి జవాబు చెప్పుకుందాం. ఈ జవాబు కోసం మనం మూడు అంశాలను శోధించాలి. మొట్ట మొదటగా ఈ పోటీపడుతున్న పక్షాలకు వర్గ మూలాలు ఏంటీ? రెండోది, ఎవరు ఎందు కోసం యుద్ధం చేస్తున్నారు. మూడోది, ఎలా, ఎప్పుడు ఈ యుద్ధం ముగుస్తుంది.

మొదటి విషయాన్ని తీసుకుందాం. ఒక పక్క భారతీయ పోలీసు, పారామిలటరీ, సాయుధ బలగాలలో వివిధ విభాగాలలో చురుకుగా వున్న బలగాలు వున్నాయి. వీరిలో జవానులూ, కింది స్థాయి అధికారులూ టెక్నిషియన్లూ సహాయకులూ ఉన్నారు. వారి వర్గ మూలాలు కార్మిక, రైతాంగ, శ్రామిక ప్రజలలో ఉన్నాయి. వారికి ఆదేశాలను నిర్దేశిస్తూ జారీ చేస్తున్న వారిలో ఉన్నతాధికారులున్నారు. వారి వర్గ మూలాలు భూస్వామ్యంలోనూ, దళారీ నిరంకుశ పెటుబడిదారీ విధానంలోనూ ఉన్నాయి. మరో పక్షంలో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం(పి.ఎల్.జి.ఎ) లో మూడు భాగాలు - పునాది బలగాలు, ద్వితీయ బలగాలూ, ప్రధాన బలగాలూ ఉన్నాయి. వీరి వర్గ మూలాలు కార్మిక, రైతాంగ, శ్రామిక ప్రజానీకంలో ఉన్నాయి. వారి మార్గదర్శకులు, విధానకర్తలు, సలహాదారులూ అనుచరులు కార్మిక వర్గం, వారి పార్టీ భా.క.పా(మావోయిస్టు).

ఇక మనం రెండో అంశంలోకి వెళదాం. ఎందుకు, ఎవరి ప్రయోజనం కోసం, ఎవరి ఆదేశం మేరకు మొట్టమొదటి పక్షంలో ఉన్న - భారత పోలీసు, పారామిలటరీ, సాయుధ బలగాలు యుద్ధం చేస్తున్నారు? కేవలం కొన్ని అన్నం మెతుకుల కోసం, కొద్ది రూపాయల కోసం, భారత పోలీసు, పారామిలటరీ సాయుధ బలగాలు మన దేశ ప్రజలకు క్షమించ లేని శత్రువులు అవుతున్నారు. మన తల్లి నుంచీ, మన మాతృ భూమి నుంచీ గౌరవాన్నీ, స్వేచ్ఛనూ హక్కులనూ లాగేసుకుంటున్నారు. తమ బానిసత్వంతోనూ దుష్ప్రవర్తనతోనూ నయా వలస, విదేశీ సామ్రాజ్యవాదుల, ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదుల బూటకపు ఫలితం అయిన భూస్వామ్య, దళారీ నిరంకుశ పెటుబడిదారీ అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను పరిరక్షిస్తున్నారు. దళారీ నిరంకుశాధికారుల ఆదేశంతోనే పోలీసు, పారామిలటరీ సాయుధ బలగాలూ విప్లవ, ప్రజాస్వామిక బలగాల మీద యుద్ధం చేస్తున్నారు. దేశ విముక్తినీ స్వేచ్ఛనూ, ప్రగతినీ నిరోధిస్తున్నారు. మరో పక్షం - పి.ఎల్.జి.ఎలో మూడు భాగాల సంగతేమిటి? అర్ధ వలస, అర్ధభూస్వామ్య వ్యవస్థనూ, సామ్రాజ్యాద, భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా దోపిడినీ పాలననూ కూల దోసి నూతన ప్రజాస్వామిక రాజ్యం కోసం తమ విముక్తితో పాటుగా ఈ బలగాలు విశాల ప్రజానీకం, కార్మికులు, రైతాంగం, పీడిత జాతుల విముక్తి కోసం కార్మిక వర్గం దాని పార్టీ మార్గదర్శకం కింద యుద్ధం చేస్తున్నాయి.

ఇప్పుడు చెప్పిన దాన్ని బట్టి, ఈ రెండు పక్షాలలోనూ చంపుతున్నదీ చనిపోతున్నదీ ప్రధాన పాత్ర వహిస్తున్న కార్మిక, రైతాంగ, శ్రామిక ప్రజానీకపు కొడుకులూ, కూతుళ్లు, అన్న చెప్పుకోదగ్గ నిర్ధారణ ముందుకు వస్తుంది. అయితే ఈ రెండు

పక్షాలలో ఇలా విడిపోయిన వాళ్ళు రెండు పరస్పర వ్యతిరేక వర్గాల ప్రయోజనాల కోసం పోరాడుతున్నాయి.

అంతిమంగా మూడో అంశం. రెండు పరస్పర వ్యతిరేక వర్గాలు రెండు పరస్పర భిన్నమైన కారణాల కోసం చేస్తున్న ఈ యుద్ధం ఎప్పుడు, ఎలా ముగుస్తుంది? మొదటి పక్షం, అంటే, సామ్రాజ్యవాదం, దాని చెంచాలు, భూస్వామ్యం, దళారీ నిరంకుశ పెటుబడిదారీ విధానం ప్రయోజనాలు స్పష్టమే వాళ్లకు కావాల్సిందల్లా వివిధ అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న, వెనుకబడ్డ దేశాలలో, అంటే యావత్తు ప్రపంచ వ్యవస్థలో కార్మిక, రైతాంగ ప్రజానీకం, శ్రామికులు శాంతి కాముకులయిన సమస్త ప్రజలూ కూడా, వేళ్ల మీద లెక్కబెట్టగలిగిన సైతానులు, సామ్రాజ్యవాదులు, వారి చెంచాలను ప్రజల జీవనానికి అవసరమయిన ఉత్పత్తి సాధనాల మీద నిరాటంకంగా గుత్తాధిపత్యం చెలాయించడానికీ, ప్రజల నెత్తురు పీల్చడానికీ వారి చర్మాన్నీ, ఎముకలనూ ముక్కలు ముక్కలుగా తినేయడానికీ, వారి మీద లెక్క లేనన్ని అత్యాచారాలు చేయడానికీ అనుమతించాలి. భూమి మీద ఏ ప్రాణీ కూడ ఇటువంటి పని జరగనివ్వదన్నది వేరే చెప్పనక్కర్లేదు. కాని అరాచకాన్ని సృష్టిస్తూ, రక్తం జల్లుతూ, దోపిడి పాలకవర్గాల వారి మీద రుద్దుతున్న అధర్మ యుద్ధాల అన్యాయాన్ని సహించకుండా ఉండడం కోసం ప్రజలు మూల్యం చెల్లించవలసి వస్తున్నది. మరో పక్క వేర్పాటు వాద, తీవ్రవాద, విదేశీ కుట్రలనూ క్రూరమైన నిర్బంధాన్నీ, హత్యలనూ, లూటీనీ, ఊచకోతనూ, తగలబెట్టడాలనూ, ఖైదులనూ, ఉరి శిక్షలనూ, ఆంధ్ర, ఝార్ఖండ్, దండకారణ్యం, బీహార్‌లలో రేగుతున్న సాయుధ వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధం, ప్రజా యుద్ధాలమీద సాగుతున్న నిర్బంధాలను ఎదురుకుంటున్న మరో పక్షం తమ జీవితాల కోసం, శాంతి కోసం, ధర్మ యుద్ధం చేయవలసి వస్తున్నది. వర్గ పోరాటంలో న్యాయ వ్యవస్థ తప్పని సరిగా విప్లవ ప్రజానీకానికి యావజ్జీవ కారాగార శిక్ష, మరణశిక్ష వేస్తుంది. నిర్బంధ బలగాలకు భద్రత కలిగిస్తుంది. దలాల్ చెక్ - బథూరా, బాహా, బెలూ వంటి సంఘటనల విషయంలో న్యాయ వ్యవస్థ స్పందన దాని అసలు రంగును స్పషం చేసింది. ఇది వర్తమాన విషయం మాత్రమే కాదు. గతంలో కూడ ఇటువంటి సంఘటనలు లెక్కలేనన్ని జరిగాయి. ఆ విషయం మీకు కూడా తెలుసు. ఇది ప్రత్యేక పరిస్థితి కాదా? అవును. ఇది తప్పకుండా ప్రత్యేక పరిస్థితి. ఇటువంటి పరిస్థితిలో మీరు ఏ పక్షం ఉంటారో తేల్చుకోవడం అవసరం.

ఇవాళ సాధారణ ప్రజలు క్రూర పోలీసు చుట్టివేత, నిర్బంధం, లూటీ, అరెస్టులు, కొట్టడాలూ, వివిధ రకాల అమానవీయ చిత్రహింస, తప్పుడు కేసులలో ఆరోపణలతో బనాయించడం, రాజ ద్రోహం కుట్రల వంటి నేరాలు మోపడం వంటి వివిధ రకాల సంఘటనలుపెరుగుతున్నాయి.

న్యాయ స్థానాలు కూడా కేసులు పరిష్కరించడంలో క్లిష్టమైనవేధింపు ప్రక్రియలకు దిగుతున్నాయి. అపరిమితంగా డబ్బులు చేసుకోవడానికీ మరణ శిక్షలూ ఇటువంటి ధోరణులూ పెరుగుతున్నాయి. అందుకని సహజంగానే రేగుతున్న ప్రజలు, పోలీసు, మిలటరీ మీద మాదిరిగానే న్యాయ వ్యవస్థ మీద ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వాళ్లు ఇక ఎంత మాత్రమూ ప్రేక్షక మాత్రంగానే వుండరు. దీన్ని టార్గెట్ చేస్తారు. ఒక పక్షానికి న్యాయం అంటే ప్రజాస్వామిక వాదులనూ విప్లవ కారులను అణిచివేయడం. మరో పక్షానికి న్యాయం అంటే, ప్రతీఘాతకులను విప్లవ ప్రతీఘాతకులనూ అణచివేయడం ధ్వంసం చేయడం. ఈ రెండు పక్షాలు కూడ తమ న్యాయం న్యాయమైన ఆశయం కోసం అని నిర్వచిస్తారు. ఇటువంటి పరిస్థితిలో మీరు దేన్ని న్యాయమంటారు? దేన్ని అన్యాయం అంటారు. ప్రతి న్యాయ సందర్భమూ ఒక వర్గ ప్రయోజనానికి సేవ చేస్తుంది. మరో వర్గానికి వ్యతిరేకం అవుతుంది.

అందుకని మీరు ఏ రకమైన న్యాయాన్ని కోరుకుంటున్నారు? దోపిడి పాలక వర్గాలకు సేవ చేసే న్యాయాన్నా? లేక దోపిడికి గురయ్యే వర్గాలకు సేవ చేసే న్యాయాన్నా? నేటి పరిస్థితులు మిమ్మల్ని ఈ విషయం తేల్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

దోపిడికీ, పీడనకూ గురయ్యే ప్రజల న్యాయంవైపు నిలబడమని మీకు పిలుపునిస్తున్నాం. ప్రస్తుత న్యాయ వ్యవస్థ బోలు తనాన్ని ఎండగట్టాలనీ శత్రు వర్గానికి కాకుండా సాధ్యమయినంత వరకు విప్లవ ప్రజానీకానికి సహాయాన్ని అందించాలనీ నూతన ప్రజాస్వామిక రాజ్యాన్ని నెలకొల్పడం కోసం సంఘటితం కావాలనీ విశాల ప్రజానీకానికి సేవ చేసే నిజమయిన న్యాయ వ్యవస్థ కోసం కృషి చేయాలనీ ఐక్య సంఘటనను నిర్మించడానికీ, పోరాటానికి సిద్ధం కావాలని కోరుతున్నాం. అంతే కాదు, కార్మిక వర్గ నిజమయిన నియంతృత్వం ద్వారా సోషలిజం కమ్యూనిజాల వైపు పురోగమించడానికి కార్మిక వర్గ పురోగామి భావజాలాన్నీ నిరంతర విప్లవ తత్వాన్ని మీలో నింపుకోవడానికి మీరు సిద్ధం కావాలి.

కేంద్ర కమిటీ(ప్రొ)
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# రాజ్య బీభత్సకాండకు వ్యతిరేకంగా మార్చి 8 ని ముందుకు తీసుకపోదాం !

తమ సంక్షోభాన్ని పరిష్కరించుకోవడానికి పాలక వర్గాలు రోజు రోజుకూ ప్రజలను సమస్యల సుడిగుండంలోకి తోసేస్తున్నాయి. ఆ సమస్యలతో ఊపిరాడని ప్రజలు పాలక వర్గాలకు వ్యతిరేకంగా మరింతగా ఉద్యమిస్తున్నారు. ఈ ఉద్యమాలను అణచడానికి పాలక వర్గాలు తీవ్రమైన హింసను ప్రయోగిస్తున్నాయి.

తన పోలీసు, అర్ధ సైనిక బలగాలతో ఉద్యమకారులనూ, ప్రజాస్వామ్యవాదులను అరెస్టు చేయించడం, చిత్రహింసలకు గురిచేయడం, జైళ్లలో పెట్టడం, చంపడం చేస్తున్నాయి. ఈ బలగాలు చాలనట్టు గూండాలనూ, రౌడీలనూ, ఉద్యమ వ్యతిరేకులనూ ఉద్యమ ద్రోహులను చేరదీసి వారిని కూడా తమ అణచివేతలో వాడుకుంటున్నాయి. ఇటువంటి వారితో రకరకాల ముఠాలను తయారు చేసి ఉద్యమం పైకి ప్రయోగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని నల్లదండు ముఠాలు, దండకారణ్యంలోని 'జన జాగరణ్ సేన' ఝార్ఖండ్‌లోని 'గణ సురక్షా సమితి' ఈస్ట్ సింగ్‌భూమ్‌లోని 'నాగరిక్ సురక్షా సమితి' ఒరిస్సాలోని 'శాంతిసేన' ఇవన్నీ ఇటువంటి కోవకే చెందినవి. ఈ ముఠాలు ప్రజలపై దాడులు చేసి వారిని భయ భ్రాంతులకు గురి చేసి ఒక సెక్షన్‌ను విప్లవోద్యమానికి దూరం చేసి వారిని కూడా తమ నాయకత్వం కిందకు తెచ్చుకుంటున్నాయి. పాలక వర్గాలు కొన్ని ప్రాంతాల్లో హింసను ఒక క్యాంపెయిన్ వలె చేపడుతున్నాయి. దండకారణ్యంలోని 'సల్వాజుడూం' ఝార్ఖండ్‌లోని ' సేంద్ర'లు ఇటువంటివే. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా ప్రజలపై బీభత్సకరమైన హింసను ప్రయోగిస్తున్నాయి.

ఈ హింస మహిళలపై మరింత తీవ్రంగా వుంటున్నది. పురుషులతో పాటు వీరు బెదిరింపులూ, అరెస్టులూ, హత్యలకూ గురవుతున్నారు. అంతేకాక మహిళలుగా అత్యాచారం అనే ప్రత్యేక హింసా రూపాన్ని ఎదుర్కొనవలసి వస్తోంది.

భూస్వామ్య, సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా తీసుకవచ్చే పాలక వర్గాల విధానాలన్నీ ప్రజల ప్రయోజనాలకు విఘాతాన్ని కలిగించేవే. అందులోనూ మహిళా ప్రజానీకానికి మరింత హానికరమైనవి. అందుకే నేడు మహిళలకు పోరాడడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. ఆ పోరాటాలు సాయుధ పోరాట రూపంలోనూ, ప్రజాస్వామిక పోరాట రూపంలోనూ ఉంటున్నాయి. నాలుగు గోడల మధ్య మహిళల స్థానాన్ని నిర్దేశించిన మనువు వారసులైన పాలకులు మహిళల చైతన్యాన్ని చూసి సహించలేక పోతున్నారు. అందుకే వందలాది బలగాలను మోహరించి వేటాడీ కామ్రేడ్స్ పద్మ, లలిత వంటి మహిళా నాయకులను హత్య చేసారు. కనీస ప్రజాస్వామ్య చైతన్యాన్ని కూడ సహించలేక బెల్లి లలితనూ, లక్ష్మిని హత్య చేసారు.

మహిళలు స్వయంగా ఉద్యమాల్లో పాల్గొంటున్నందుకే కాదు ఉద్యమకారులకు బంధువులయినందుకు కూడా హింసకు గురవుతున్నారు. మహిళలను పురుషుల స్వంత ఆస్తిగా భావించే పాలక వర్గాలు ఉద్యమకారులైన పురుషులను అదుపు చేయడానికీ, అవమానించడానికీ వారి తల్లులూ, అక్కలూ, చెల్లెళ్లూ, భార్యలపై హింసను ప్రయోగిస్తున్నాయి. మానసికంగా వేధించడం, చిత్రహింసలు పెట్టడం, అత్యాచారాలు చేయడం, హత్యలు చేయడం మొదలగు రూపాల్లో వారిపై హింస ఉంటున్నది. ఇలా ప్రత్యక్షంగా ఉద్యమాల్లో పాల్గొనని మహిళలపై హింస ప్రయోగించడాన్ని కూడా ఒక ముఖ్యమైన ఉద్యమాణచివేత రూపంగా పాలక వర్గాలు ఎంచుకున్నాయి.

ఉద్యమాలపై సానుభూతిని కలిగి వుంటున్నందుకూ, ఉద్యమ ప్రాంతాల్లో నివసిస్తున్నందుకు కూడా మహిళలు తీవ్రమైన రాజ్యహింసకు గురికావల్సి వస్తోంది. నక్సలైట్లకు అన్నం పెట్టినందుకూ, ఆశ్రయమిచ్చినందుకూ, సహకరించినందుకూ ఎన్నో రకాల హింసలకు గురికావడంతో పాటు ప్రాణాలు కోల్పోయిన మహిళలు తక్కువ మందేమీ లేరు. ఇక కూంబింగ్‌ల పేరిట నక్సల్స్ వేటకు వచ్చే బలగాలు ఉద్యమ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళల జీవితాల్లో తీవ్ర అభద్రతను సృష్టిస్తున్నాయి. ఈ బలగాలు ఉద్యమ ప్రాంతాల్లో బీభత్సాన్ని సృష్టించడం కోసమే కాక తమ పశువాంఛలను తీర్చుకోవడం కోసం కూడా మహిళలపై అత్యాచారాలకు పాల్పడడం సర్వసాధారణమైంది. అత్యాచారానికి గురయిన మహిళనే దోషిగా చూసే పితృస్వామ్య సమాజంలో ఇటువంటి సంఘటనలు సాధారణంగా వెలుగులోకి రావు. వెలుగులోకి వచ్చిన ఒకటి రెండు సంఘటనలను కూడా పాలక వర్గాలు తొక్కిపడుతున్నాయి. గత సంవత్సరం ప్రకాశం జిల్లాలోని చెంచు మహిళపై కూంబింగ్‌కు వెళ్ళిన గ్రేహౌండ్స్ దళాలు అత్యాచారానికి పాల్పడ్డాయి. ప్రజాస్వామిక వాదుల సహకారంతో బాధితురాలు విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. అయితే పోలీసు వర్గాలు ఆమెను బెదిరించి తన మీద అత్యాచారం జరగలేదనీ ప్రజా సంఘాల వారు బెదిరించి తనతో తప్పుడు ఆరోపణలు చేయించారని ఆమె చేత స్టేట్‌మెంట్ ఇప్పించారు. ఇటువంటి అత్యాచారాలను తొక్కిపట్టడం,వెలుగులోకి వచ్చినప్పటికీ నేరస్థుల పక్షమే వహించడం చేస్తున్నాయంటే ఉద్యమ ప్రాంతాల్లోని మహిళలను పాలక వర్గాలు తమ బలగాల పశు వాంఛలు తీర్చే సాధనాలుగానే చూస్తున్నాయనేది స్పష్టమవుతుంది.

మహిళా అభివృద్ధి అనీ, మహిళా సాధికారత అనీ వల్లించిన చంద్రబాబు ఆచరణలో మాత్రం అభివృద్ధి కోసం సాధికారత కోసం పోరాడుతున్న మహిళలపై తీవ్ర హింసను ప్రయోగించాడు. అత్యధిక సంఖ్యలో మహిళా కామ్రేడ్స్‌ను హత్య చేసిన నరహంతకుడిగా చంద్రబాబు చరిత్రకెక్కాడు. అతని అడుగు జాడల్లోనే నడుస్తూ వై.ఎస్ హింసాకాండను కొనసాగిస్తున్నాడు. ఇటీవలి కాలంలో అనేక మంది ప్రజాస్వామిక మహిళా ఉద్యమకారులకు రాజీనామా చేయాలంటూ నల్లదండు ముఠాల నుంచి బెదిరింపులు రావడం ఈ హింసాకాండలో భాగమే. ఉద్యమ అణచివేతలో భాగంగా దేశ వ్యాప్తంగా మహిళలు తీవ్రమైన హింసకు గురవుతున్నారు. 'సల్వాజుడూం' 'సేంద్ర'లలో భాగంగా మహిళలు బీభత్సకరమైన హింసను ఎదుర్కొంటున్నారు. వందల సంఖ్యలో గూండాలూ, పోలీసులూ, అర్ధసైనికులు కలిసి చేసే 'సల్వాజుడుం' దాడుల్లో దొరికిన ప్రతి మహిళను చిత్ర

హింసలు పెట్టడం, బట్టలు విప్పి అవమానించడం, అత్యాచారాలు చేయడం, కాల్చి, నరికి చంపడం సర్వ సాధారణమైపోయింది. అనేక మంది మహిళల్ని మాయం చేస్తున్నారు. గర్భంలోని పిండం మీద కూడా తమ పాశవికతను ప్రదర్శిస్తున్నారు. ఈ గూండాలు ఊర్లకు వూర్లను తగులబెడితే ఎంతో మంది మహిళలు తమ కట్టు గుడ్డలు కోల్పోయి తల దాచుకునే నీడను కోల్పోయి చేతికొచ్చిన పంటను కోల్పోయి దుర్భరమయిన ఆకలితో తమ పిల్లల్ని రక్షించుకొనే ప్రయత్నం చేస్తూ అడవిలో తల దాచుకుంటున్నారు. మరెంతో మంది మహిళలు తమ భర్తల్ని, తమ బిడ్డల్ని కోల్పోయిన స్థితిలో, ఇంకెంతో మంది మహిళలు గూండాలు ఎత్తుకపోయిన తమ భర్తలూ, పిల్లలూ ఏమయ్యారో అర్థంకాని స్థితిలో ఉన్నారు. ఈ విధంగా రాజ్యహింసలో మహిళలు జీవించే హక్కునూ, గౌరవంగా బతికే హక్కునూ తమ బతుకులను తాము నిర్ధేశించుకునే హక్కును కోల్పోతున్నారు.

మహిళలు ఎంత మేరకు ఉద్యమాలకు దూరంగా వుంటే అంత మేరకు పాలక వర్గాలకు ప్రయోజనాలు నెరవేరుతాయి. మహిళలను ఉద్యమాలకు దూరంగా ఉంచడానికి పాలక వర్గాలు ఇటువంటి బీభత్సకాండను సృష్టిస్తున్నాయి. అయితే అన్నిరకాల అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడుతున్న చరిత్ర మహిళలకు ఉన్నది. అటువంటి ఒక పోరాటంలోంచి పుట్టినదే 'మార్చి 8' .కార్మిక మహిళలు పని గంటల తగ్గింపు కోసం, శ్రమకు తగ్గ వేతనం కోసం, తమ హక్కుల కోసం, పోరాడిన రోజది. ఆ మార్చి 8 అంతర్జాతీయంగా మహిళలందరికీ స్ఫూర్తిగా మారి అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంగా నిలిచింది. ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకుపోతూ ఎందరో మహిళలు తమ వర్గసోదరులతో భుజం కలిపి శ్రమ విముక్తి కోసం పోరాడుతున్నారు. ఆ పోరాటంలో భాగమే నేడు భారతదేశంలో మావోయిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహిళా పోరాటం.

ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకపోదాం. ఈ సారి మార్చి 8ని రాజ్య బీభత్సకాండకు వ్యతిరేకంగా జరుపుకుందాం. ఈ సందర్భంగా రాజ్యహింసను దేశవ్యాప్తంగా ఎండగడుదాం, తిప్పికొడుదాం!

**మహిళా ఉద్యమాన్ని బలోపేతం చేయడమే రాజ్యహింసకు పరిష్కారం !**

**సాయుధ పోరాటమే మహిళా విముక్తికి ఏకైక మార్గం!**

**అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం వర్ధిల్లాలి !**

*"గొప్ప కార్మిక వర్గ సాంస్కృతిక విప్లవంలో, 'ప్రజలు తమను తాము విముక్తి చేసుకుంటారు' అనే ఒకే ఒక నియమం పాటించబడింది, ప్రజలకు దూరంగా వుండే ఎటువంటి పద్ధతిని కూడా అనుసరించలేదు. ప్రజలను విశ్వసించాలి. వారిపైననే ఆధారపడాలి, దేనినైనా వారే ప్రారంభించాలి అనే ఆలోచనను గౌరవించాలి. భయాన్ని వదిలి వేయాలి"*

*"ఈ గొప్ప విప్లవోద్యమంలో ప్రజలు తమంతట తాము అన్ని విషయాలను నేర్చుకునేలా చేద్దాం. తప్పుకు, ఒప్పుకు మధ్య ఏ పనినైనా సరిగా చేయడానికి, చేయకపోవడానికి మధ్య తేడాను తెలుసుకోనిద్దాం"*

*"పెద్ద వాల్‌పోస్టర్లను పూర్తిగా వినియోగించుకునేలా, విషయాలు బహిర్గతమయ్యే విధంగా పెద్ద చర్చ జరిగేలా చేద్దాం. అప్పుడు ప్రజలు సరయిన దృక్పథాన్ని గుర్తించగలరు. తప్పుడు దృక్పథాన్ని విమర్శించగలరు. దుష్టులను, దయ్యాలను బహిరంగం చేయగలరు. ఈ విధంగా చేయడం వల్లనే పోరాటంలో ప్రజల రాజకీయ చైతన్యం, శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. తప్పు నుండి ఒప్పు గుర్తించగలరు. మనకూ శత్రువుకు మధ్య స్పష్టమయిన విభజనరేఖ గీయగలరు'*

*- మావో*

(...........52వ పేజీ తరువాయి)

అల్యూమినియం ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేశారు. 2006 జనవరిలో కళింగనగర్‌లో 12 మందిని కాల్చి చంపారు. ఈ పరిస్థితి ఒరిస్సాలోనే కాక తక్కిన రాష్ట్రాల్లో కూడా ఉంది. బడాబూర్జువా - భూస్వామ్యపాలక వర్గాలు తుపాకి సన్నీల నీడలో అభివృద్ధి పేరిట సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు కాపాడడానికి కంకణం కట్టుకొన్నారు.

ఇక గనుల తవ్వకం, కొత్తగా ప్యాక్టరీలు నిర్మిస్తున్న ప్రాంతాలన్నింటా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) బలమైన శక్తిగా ఆవిర్భవించిన విషయం తెలిసిందే. మావోయిస్టు ఉద్యమం వలన పెట్టుబడికి భద్రత లేదని మావోయిస్టులను నిర్మూలించకుండా తమ దోపిడీని నిరాటంకంగా కొనసాగించి లాభాలు గడించ లేమని భావించి, ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించిన పాశవిక పాలక వర్గాల దాడి, నేడు ఈ రాష్ట్రాలకు విస్తరిస్తున్నది. అందులో భాగంగానే ఈ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సి.ఆర్.పి.ఎఫ్ స్పెషల్ పోలీసు బలగాల మోహరింపుతో పాటుగా సల్వాజుడూం, సేంద్ర, నాగరిక్ సురక్ష సమితి లాంటి సంస్థలను ఏర్పరిచి ఆదివాసులపై ఆటవిక దాడి సాగిస్తున్నారు.ఇక్కడ నిర్మించే ఫ్యాక్టరీల రక్షణ కోసం వందలాది పోలీసు బలగాలను మోహరించడం సర్వసాధారణమైంది. ఈ బలగాలే ప్రజలపై అణచివేత చర్యలు చేస్తున్నాయి. అందుకు సాక్ష్యమే కళింగనగర్, కాశీపూర్‌లు. కాకపోతే, ప్రజలను పక్కదారి పట్టించడానికి నక్సలిజంపై పోరు పేర యిదంతా జరుగుతోంది. సామ్రాజ్యవాదులు వారి తొత్తులైన దళారీ నిరంకుశ బూర్జువా భూస్వామ్య వర్గం పేలనున్న అగ్ని పర్వతంపై కూర్చున్నాయి. ఆదివాసీ తిరుగుబాటుతో ఈ అగ్ని పర్వతం బద్దలై వీరు బూడిదగా మారే రోజులు దగ్గర పడుతున్నాయి.

*(.......చివరి పేజీ తరువాయి)*

అజ్ఞాత జీవితంలోకి వెళ్లాడు. ఆయన సైద్ధాంతికంగా దీర్ఘకాల సాయుధ పోరాటాన్ని ఎత్తిపట్టటమే గాక నాయకుడిగా ముందుండి సాయుధ పోరాటాన్ని నడిపించాడు. బూటకపు ఎన్‌కౌంటర్‌లలో సీనియర్ కామ్రేడ్స్ అమరులు కావడంతో ఆయన సి.పి.ఐ(ఎం.ఎల్) రాష్ట్రకమిటి సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1969-70 కాలంలో నక్సలైట్ ఉద్యమంలో జరిగిన అత్యంత విజయవంతమయిన మిలటరీ చర్యలలో పాటియాలలో డి.ఎస్.పిని ఖతం చేసిన సంఘటన ఒకటి. ఈ సంఘటన (యాక్షన్)తో పాటు దీని తరువాత సంగ్రూర్, పాటియాల జిల్లాలలో జరిగిన అన్ని మిలటరీ చర్యలలో కా. షేరి పాల్గొన్నాడు.

అప్పటికే సుదీర్ఘకాలం విద్యార్థి ఉద్యమంలో పాల్గొంటున్నందుకు ప్రభుత్వం పోలీసులు కా. షేరిని హెచ్చరించారు. ఈ మిలటరీ చర్యల అనంతరం ఆయన కోసం కుటుంబ సభ్యులూ, స్నేహితులూ గ్రామస్తులపై తీవ్ర నిర్బంధం కొనసాగించారు. 80-90 మంది గ్రామస్తులనూ స్నేహితులనూ చిత్రహింసలు పెట్టారు. అతని సహచరినీ, అన్నలూ, వదినలనూ చిత్రహింసలకు గురిచేయడమే కాక అతని సహచరినీ, వదిననూ మూడు నెలల పాటు జైలులో నిర్బంధించారు. పాటియాలా సంఘటన అనంతరం జరిగిన సంగ్రూర్ జిల్లా దాదాహర్ పోలీస్ పోస్ట్‌పై దాడి, చాంగ్లీవాల భూస్వామి ఖతం, మొగా విద్యార్థి ఉద్యమం అనంతరం పెద్ద ఎత్తున నిర్బంధం కొనసాగింది. కా. షేరి సహచరిని భూమి సాగు చేసుకోనివ్వక పోవడమే కాక ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంది. కొద్దిగా పరిస్థితులు మారిన తరువాత ఆమె సాగు చేయడానికి ప్రయత్నించడంతో తిరిగి ప్రభుత్వం అడ్డుకుని ఆంక్షలు విధించింది. ఈ రోజుకు కూడా ఆ భూమిపై వారికి ఎటువంటి హక్కులేదు. పిల్లలు పుట్టినపుడు ఈ పిల్లలు ఎలాపుట్టారు, మీరు ఎక్కడ కలుస్తున్నారని కా. షేరి సహచరిని పోలీసులు తీవ్రంగా వేధించారు. ఎంత నిర్బంధం ఎదురయినప్పటికీ కా. షేరి కుటుంబ సభ్యులు పోలీసులకు తలవంచకుండా, రాజకీయ నాయకుల సహాయం ఆశించకుండా చివరి వరకు ఎంతో ధైర్యంగా నిలబడినారు. సుదీర్ఘకాలం ఇంటికి దూరంగా వుంటున్నప్పటికీ, కుటుంబం నుండి ఒత్తిడి వచ్చినప్పటికి కా. షేరి చివరి వరకు అజ్ఞాత జీవితంలోనే వుండి విప్లవోద్యమానికే జీవితాన్ని అంకితం చేశాడు. పెరుగుతున్న ప్రభుత్వ నిర్బంధానికి అనుగుణంగా తాను మరింత రాటుదేలుతూ పట్టుదలతో ఉద్యమంలో నిలబడినాడు. పంజాబులో సి.పి.ఐ(ఎం.ఎల్) బలహీనపడిన తరువాత 1974 ప్రాంతంలో యు.సి.సి.ఆర్.ఐ.(ఎం.ఎల్)లో చేరాడు. 1974 నుండి 82 వరకు ఆ పార్టీ రీజనల్ కమిటి సభ్యునిగా కొనసాగాడు. ఈ పార్టీ యొక్క మితవాద సంస్కరణవాద పంథాలో కా. షేరి ఇమడలేక పోయాడు. పంథాలోని లోపం వల్ల ఈ పార్టీ క్రమంగా బలహీనపడుతూ వచ్చింది. కేంద్రకమిటిలోని సగానికంటే ఎక్కువ (మెజారిటి) మంది మూడు ప్రపంచాల సిద్ధాంతాన్ని అనుసరించగా కొద్ది మంది దాన్ని తిరస్కరించారు. ఈ రివిజనిస్టు సిద్ధాంతాన్ని తిరస్కరించిన ముఖ్య నాయకులలో కా. షేరి కూడ ఒకరు. ఈ సందర్భంలోనే కాక మిగతా విషయాలలో కూడా స్పష్టమయిన వైఖరి అవలంభించాడు. కేంద్రకమిటి యొక్క రివిజనిస్టు పంథాను వ్యతిరేకించిన వారంతా 1982 లో సి.సి గ్రూపుగా ఏర్పడ్డారు. గ్రూపు లీడింగ్ కమిటీ సభ్యులలో కా.షేరి కూడ ఒకరు. ఈ గ్రూపు 1983 లో కాన్ఫరెన్స్ జరిపి ఆర్.సి.సి.ఐ(ఎం.ఎల్) పేరుతో పార్టీని స్థాపించారు. వ్యవస్థాపక కార్యదర్శిగా కా. షేరి ఎన్నుకోబడ్డాడు. 1984 లో రిమ్ (రెవల్యూషనరి ఇంటర్నేషల్ మూవ్‌మెంట్ ) ఏర్పడడాన్ని ఈ గ్రూపు సమర్థించడమే కాక అందులో చేరింది.

సామ్రాజ్యవాదులు అమలు జరిపిన హరిత విప్లవం వల్ల వ్యవసాయంలో అభివృద్ధి జరిగి పెట్టుబడిదారి సంబంధాలు ఏర్పడ్డాయన్నపేర రెండు రకాల రివిజనిస్టు వాదనలు బయలు దేరాయి. వ్యవసాయంలో పెట్టుబడిదారి సంబంధాలు అభివృద్ధి అయినవి కాబట్టి సార్వత్రిక సాయుధ తిరుగుబాటు పద్ధతిలో సోషలిస్టు విప్లవం జరగాలనే వాదన ఒకటి. ఈ రివిజనిస్టు పంథా పార్లమెంటరీ వ్యవస్థలో పాల్గొనాలి అనడమేకాక భారతదేశ పరిస్థితిని ఆర్థికంగా సామ్రాజ్యవాదులపై ఆధారపడినప్పటికి రాజకీయ స్వాతంత్ర్యం పూర్తిగా లేదా ఒక మేరకు వుందని విశ్లేషించింది. రెండవ రివిజనిస్టు పంథా భారత విప్లవం జాతుల విప్లవాల రూపంలో వుంటుందని విశ్లేషించింది. కా.షేరి ఈ రెండు రకాల రివిజనిస్టు పంథాలను తీవ్రంగా వ్యతిరేకించడమే కాక దీర్ఘకాలిక ప్రజాయుద్ధ రూపంలోని నూతన ప్రజాస్వామిక విప్లవపంథా వైపు దృఢంగా నిలబడినాడు.

కా. షేరి నాయకత్వంలోని ఆర్.సి.సి.ఐ(ఎం.ఎల్) 1992లో రెండవ కాన్ఫరెన్స్ జరిగిన తరువాత, 1995 లో ఆర్.సి.సి.ఐ(మవోవాది), ఆర్.సి.సి.ఐ(ఎం.ఎల్.ఎం) అని రెండు గ్రూపులుగా విడిపోయింది. 1996, 2002 లో జరిగిన ఆర్.సి.సి.ఐ(మావోవాది) కాన్ఫరెన్స్‌లలో కా. షేరి కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. దక్షిణాసియా ప్రాంత కమ్యూనిస్టు పార్టీల, ఆర్గనైజేషన్‌ల సమన్వయ కమిటీ (CCOMPOSA) ఏర్పడటంలో కా. షేరి నాయకత్వంలోని ఆర్.సి.సి.ఐ(మావోవాది) గణనీయమైన పాత్రను పోషించింది.

ఆర్.సి.సి.ఐ(మావోవాది), ఎం.సి.సిలు 2003 జనవరిలో ఐక్యమై ఎం.సి.సి.ఐగా ఏర్పడ్డాయి. కా. షేరి కేంద్రకమిటి సభ్యునిగా ఎన్నికయ్యాడు. ఆర్.సి.సి.ఐ(ఎం.ఎల్.ఎం), ఎం.సి.సి.ఐలు విలీనం కావడంలో కా. షేరి ప్రముఖ పాత్రను పోషించాడు. సి.పి.ఐ(ఎం.ఎల్) పీపుల్స్‌వార్, ఎం.సి.సి.ఐల విలీనం కోసం రూపొందించిన ఐక్య డాక్యుమెంట్స్ కోసం ఎం.సి.సి.ఐ కేంద్రకమిటి సభ్యునిగా తీవ్రమయిన కృషిచేసాడు. 2004 సెప్టెంబర్ 21న రెండు పార్టీల కేంద్రకమిటీల ఉమ్మడి సమావేశంలో సి.పి.ఐ(మావోయిస్టు) కేంద్రకమిటీ, పోలిట్ బ్యూరో సభ్యునిగా ఎన్నికయ్యాడు. కేంద్రకమిటీ, పోలిట్ బ్యూరో సభ్యునిగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి గణనీయమైన కృషి చేసాడు. గతంలో ఒక వైపు విప్లవోద్యమం క్రమంగా బలహీనపడి చిన్నచిన్న గ్రూపులుగా విడిపోతున్నప్పటికీ పట్టుదలతో ధైర్యంగా ఉద్యమాన్ని నడిపించాడు. అతివాద మితవాద పొరపాట్ల నుండి గుణపాఠాలు నేర్చుకున్నాడు. విప్లవోద్యమం ఎదుర్కొన్న క్లిష్ట సమయాలు-సందర్భాల్లో తోటి కామ్రేడ్స్ ఇంటిదారి పడుతున్నప్పటికీ మార్క్సిస్టు సాహిత్యాన్ని మరింత పట్టుదలతో అధ్యయనం చేసి గొప్ప సిద్ధాంతవేత్తగా ఎదిగాడు. కా.షేరి రాసిన సిద్ధాంత వ్యాసాలు, డాక్యుమెంట్స్ భారత విప్లవోద్యమానికి ఎంతోవిలువైన సంపదలాంటివి.

కా. షేరి ఆలోచనలో, ఆచరణలో వున్న నిబద్ధతను రివిజనిస్టులు వామపక్ష సాహసవాదం (Left Adventurism)గా

చిత్రీకరించే వాళ్ళు. కానీ ఆయన ఆలోచనలోని అభివృద్ధి క్రమం వల్ల విశాల భారతదేశపు కొండలలో, మైదానాలలోనే గాక నేపాల్‌లో సుపరిచితుడయ్యాడు. మావోయిస్టు ఉద్యమం బలంగా వున్న బీహార్, ఝార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, దండకారణ్యాం, పంజాబ్ ప్రాంతాలలో కా. షేరి (కె.ఎస్) మరణం తీవ్ర దు:ఖాన్నీ, బాధనూ కలిగించింది. కా. షేరి విప్లవోద్యమంలో సుదృఢంగా నిలబడటమే కాక పంజాబులో వందలాది యువకులను మావోయిస్టు ఉద్యమంలో నిలబెట్టడంలో సఫలీకృతుడయ్యాడు. పంజాబులో మావోయిస్టు ఉద్యమం శత్రువుతో తలపడడానికి సన్నద్దమవుతున్న ఈ క్లిష్ట పరిస్థితులలో మహోన్నత నాయకుడైన కా. షేరి మరణం చాలాకాలం పూడ్చుకోలేనటువంటి తీవ్రమయిన నష్టం.

భారతదేశ మావోవాదులే కాక ప్రపంచ వ్యాప్తంగా వున్న మావోవాదులందరు ఐక్యం కావాలని ఆయన భావించేవారు. ప్రపంచ సామ్రాజ్యవాదం మనందరి శత్రువని, ప్రపంచ వ్యాప్తంగా వున్న శ్రామికవర్గమంతా ఒకే వర్గమని భావించేవాడు. ప్రపంచంలోని అన్నిదేశాల కార్మిక వర్గాలు తమ విముక్తి కోసం చేస్తున్న పోరాటాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ఒకే రకంగా వున్నాయి. ప్రపంచ సామ్రాజ్యవాద నిర్మూలనతోనే సకలదేశాల కార్మికవర్గాల విముక్తి ముడిపడి వుందని, దేశవ్యాప్త కార్మికవర్గ ఐక్యత ఎంత అవసరమో ప్రపంచవ్యాప్త కార్మిక వర్గ ఐక్యత అంతే అవసరమనీ, ప్రపంచవ్యాప్తంగా ఐక్యమయిన కమ్యూనిస్టు ఉద్యమం మాత్రమే ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదంతో ఎదురవుతున్న నూతన సవాళ్ళను ఓడించగలదనీ, దేశవ్యాప్తంగా ఐక్యమైన మావోవాద ఉద్యమం మాత్రమే అంతర్గతంగా ఎదుర్కొంటున్న సవాళ్ళను సమర్ధవంతంగా పరిష్కరించగలదని కా.షేరి భోదించాడు. కా. షేరి మరణం దేశవ్యాప్త మావోవాద ఉద్యమానికి అందులో ముఖ్యంగా పంజాబు ఉద్యమానికి మరింత తీవ్ర నష్టం. నక్సల్‌బరీ ఉద్యమంలోనే కా. షేరి అన్ని విషయాల్లో ముందున్న వ్యక్తి. కార్మిక రైతాంగ విముక్తికై తన జీవితాన్ని అంకితం చేశాడు. 63 సంవత్సరాల వయస్సులో కూడ యవ్వనోత్సాహంతో యువకునిలా శ్రమించేవాడు. రాజ్యనిర్బంధానికి ఏ రోజూ తలవంచలేదు, వ్యక్తిగత అవసరాల కన్నా సమిష్టి ప్రయోజనాలకే విలువ నిచ్చాడు. చీలిపోయిన మావోవాద ఉద్యమాన్ని ఐక్యం చేయడానికి నిర్విరామకృషి చేశాడు. పంజాబులోని మావోవాద ఉద్యమాన్ని ఐక్యం చేయడంలోనే కాక, దేశవ్యాప్త, ప్రపంచవ్యాప్త ఉద్యమాన్ని ఐక్యం చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. కా. షేరిని జీవించివున్న చరిత్ర (Live History) అని అనడం ఏమాత్రం అతిశయోక్తికాదు. విప్లవోద్యమం, కార్మికవర్గ ప్రజలు కా. షేరిని చిరకాలం గుర్తుపెట్టుకుంటారు. తమ విముక్తి కోసం పోరాడుతున్న పీడిత ప్రజానీకానికి (నాయకుడైన ఈ భూమిపుత్రుడు) నిరంతరం దారి చూపుతూనే వుంటాడు. ఆయన అడుగుజాడల్లో నడుద్దామని, ఆశయాలను పాటిద్దామని శపథం చేద్దాం.

### విజయవంతమయిన కా. షేరి (కె.ఎస్) అంతిమ యాత్ర మరియు స్మారకసభ

కా. షేరి స్వగ్రామమయిన ఖోఖర్‌కలాన్‌లో అక్టోబర్ 31న దహనసంస్కారాలు జరిగాయి. 1500మంది వరకు ప్రజలు అంతిమయాత్రలో పాల్గొన్నారు. దహనం చేసిన చోటనే స్మృతి చిహ్నం నిర్మించడానికి ఒక కమిటి ఏర్పడింది. 2005 నవంబర్ 13న ఖోఖర్‌కలాన్ గ్రామంలో సంతాపసభ జరిగింది. పంజాబులోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 6,000 మంది రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువతీ యువకులు ప్రముఖ నక్సలైట్ నాయకుడు, సి.పి.ఐ( మావోవాది) కేంద్రకమిటీ పోలిట్‌బ్యూరో సభ్యుడైన అమరుడు కా. షంషేర్‌సింగ్ షేరికి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ విప్లవ గ్రూపులతో వ్యక్తులతో ఏర్పడిన కా. షంషేర్‌సింగ్ షేరి స్మారక కమిటి ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది.

నక్సల్‌బరి జిందాబాద్, నక్సల్‌బరి మార్గమే మన మార్గం, కా. షంషేరిసింగ్ షేరి జోహార్ వంటి నినాదాలు సభలో మారు మోగాయి. స్మారక కమిటి కన్వీనర్ అయిన కా. తారాసింగ్ జెండాను అవనతం చేసిన అనంతరం కా. షేరిని స్మరిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. తరువాత సభ ప్రారంభమైంది. కా. బల్వంత్‌సింగ్ 'మాకు' కమిటి తరుపున సభను నిర్వహించాడు. స్మారక కమిటీ సభ్యులయిన కా. దర్శన్‌పాల్, కా. జస్పాల్'జస్సి', కా. ముక్తియార్ 'పుహ్లా', కా. రాజేందర్ శర్మ, కా. నిర్భయ్‌సింగ్ 'ధుడ్కి', కా. హరిసింగ్ 'తారక్ ', కన్వీనర్ తారాసింగ్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. నక్సలైట్ ఉద్యమంతో సంబంధమున్న వివిధ సంస్థలు, సంఘాలు పంపిన సంతాప తీర్మానాలు సభలో చదివి వినిపించడం జరిగింది. మొదటగా సి.పి.ఐ(మావోయిస్టు) కేంద్రకమిటీ, పంజాబ్ రాష్ట్రకమిటీలు పంపిన సంతాప తీర్మానాలు చదవడం జరిగింది. ఆ తరువాత సి.పి.ఐ(ఎం.ఎల్)(నక్సల్‌బరి), కమ్యూనిస్టు పార్టీ రీ-ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా(ఎం.ఎల్), సి.ఎల్.ఐ(ఎం.ఎల్), ఆర్.సి.సి.ఐ(ఎం.ఎల్.ఎం)ల తీర్మానాలు చదవడం జరిగింది. రెవల్యూషనరీ ఇంటర్‌నేషనల్ మూవ్ మెంటు (RIM) ఆధ్వర్యంలోని ఏ వరల్డ్ టు విన్ పత్రిక పంపిన ప్రత్యేక తీర్మానాన్ని చదివి వినిపించడం జరిగింది. వివిధ పార్టీలు పంపిన సందేశాలలోనూ, సభలో ప్రసంగించిన వక్తలందరు కూడ కా. షేరి సుదీర్ఘవిప్లవ జీవితాన్ని ప్రశంసించారు. మార్క్స్, లెనిన్, మావోల సిద్ధాంతాలను ప్రచారం చేయడంలోను నక్సల్‌బరీ పంథాపట్ల వున్న నిబద్ధతను, సి.పి.ఐ(ఎం.ఎల్)(పీపుల్స్‌వార్), ఎం.సి.సిల మధ్య ఘర్షణను నివారించి సి.పి.ఐ(మావోయిస్టు) పార్టీ ఏర్పాటులో కా. షేరి కృషిని ప్రశంసించారు.

మరో ముఖ్యమయిన విషయమేమిటంటే ప్రపంచ వ్యాప్త విప్లవోద్యమాన్ని నిర్మించి బలోపేతం చేయాలని కా. షేరి బలంగా ఆశించాడు. RIM ఏర్పడటంలో తనవంతు పాత్రను పోషించాడు. సామ్రాజ్యవాదం మన శతృవు, దీనికి వ్యతిరేకంగా పోరాడాలంటే ప్రపంచవ్యాప్తంగా ఐక్యం కావాలని బలంగా విశ్వసించే వాడు. నేపాల్, పెరు, పిలిప్పైన్స్‌ల విప్లవ పోరాటాలతో పాటు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఇరాక్, పాలస్తీనా పోరాటాలను, సామ్రాజ్యవాద దేశాలలోని ప్రజలు అక్కడి పాలకులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలను బలంగా సమర్ధించేవాడు. ముఖ్యంగా నేపాల్ విప్లవోద్యమంతో ప్రత్యేక అనుబంధాన్ని కలిగివున్నాడు. కంపోసా (CCOMPOSA) ఏర్పాటు కావడంలో కా. షేరి పాత్ర చిరకాలం గుర్తుంటుంది. వర్గపోరాట సిద్ధాంతాన్ని బలహీన పరిచే రాజీ ధోరణులను, వర్గ సంకర విధానాలను తీవ్రంగా అసహ్యించుకొనే వాడు.

కా. షంషేర్‌సింగ్ షేరి జీవిత సహచరి కా. హర్బన్స్‌కౌర్‌ను స్మారక కమిటీ సన్మానించింది. కమిటీ కన్వీనర్ కా. తారాసింగ్ శాలువను, కా. జెస్పాల్ (జస్సి) మెమెంటోను, ముక్తియార్ పౌహ్లా

కా. షేరి చిత్రపటాన్ని ఆమెకు బహూకరించారు. ప్రముఖ విప్లవ కళాకారుడు కా. గురుశరణ్ కూడ సభలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించాడు. ఈ సందర్భంగా లాల్‌ఖఫ్లా పత్రిక కామ్రేడ్ షేరి స్మృతిలో రూపొందించిన క్యాలెండర్‌ను వేదికపై ఆవిష్కరించారు. స్మారక కమిటీ యొక్క సంతాప సందేశాన్ని సభ తీర్మానంగా ఆమోదించింది. విప్లవోద్యమంపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ, భారతదేశంలో జరుగుతున్న న్యాయమైన జాతుల పోరాటాలను సమర్థిస్తూ, ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ, ప్రజానాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్ళలో నిర్బంధించడాన్ని ఖండిస్తూ సభ తీర్మానాలు చేసింది. ఖోఖర్‌కలాన్ గ్రామ ప్రజలే కాక చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడ సభ నిర్వహణకు ఎంతో సహకరించారు. సభకు వచ్చిన వారందరికి గ్రామ ప్రజలే భోజన వసతి ఏర్పరిచారు. లోక్‌సంగ్రామ్ మార్చ్ సంస్థ ఈ గ్రామంలో ఒక కమ్యూన్‌ను ఏర్పరిచి ఈ కార్యక్రమాలను నిర్వహించింది. చుట్టుపక్కల 6-7 గ్రామాల్లో వాల్‌రైటింగ్, వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, ఊరేగింపుల ద్వారా విస్తృత ప్రచారం చేసారు. సభ చివరలో కా. షేరి చితాభస్మాన్ని హుస్సేనివాలా గ్రామం వద్ద భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల స్మారకచిహ్నం పక్కన సట్లేజ్‌నదిలో కలపాలని లోక్ సంగ్రామ్ మార్చ్ (RDF) ప్రకటించింది. నవంబర్ 14 ఉదయంతో ఖోఖర్‌కలాన్ గ్రామం నుండి 50 వాహనాలలో బయలు దేరి ఓనాం, బర్నాలా, మోగాల మీదుగా హుస్సేనివాలా గ్రామం చేరుకున్నారు. ఆ రోజు సాయంకాలం చితాభస్మాన్ని సట్లెజ్ నదిలో కలిపి భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల స్మృతి చిహ్నం వద్ద ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత కా. షంషేర్‌సింగ్ షేరి జీవిత సహచరి హర్బన్స్‌కౌర్, గ్రామస్తులు కలిసి కర్మకాండ నిర్వహించారు.

**నవంబర్ 13న జరిగిన స్మారకసభలో చదివిన సి.పి.ఐ(మావోయిస్టు) కేంద్రకమిటీ సంతాప ప్రకటనలో కొన్ని భాగాలు :**

మన సీనియర్ నాయకుడు అమరుడు కా. కరమ్‌సింగ్‌కు విప్లవజోహార్లు అర్పిద్దాం! ఆయన ఉన్నత ఆశయాలైన సోషలిజం, కమ్యూనిజంల నిర్మాణానికి తీవ్రంగా కృషిచేద్దాం!!

2005 అక్టోబర్ 30న మా ప్రియమయిన, గౌరవ నీయమైన సుదీర్ఘ అనుభవమున్న నాయకుడు కా. కరమ్‌సింగ్ (కె.ఎస్) అమరుడయ్యాడని ఏమాత్రం ఊహించనటువంటి, దురదృష్టకరమయిన వార్తను విని కేంద్రకమిటీ తీవ్రవేదనకు గురయింది. మొత్తం పార్టీ, కేంద్ర మిలటరీ కమిషన్, మొత్తం పి.ఎల్.జి.ఎ, ప్రజల విప్లవ ప్రజాస్వామికాధికార సంస్థల, విప్లవ ప్రజాస్వామిక సంఘాల, విప్లవ సానుభూతిపరుల, ప్రజల, తరపున మొత్తం మా కేంద్రకమిటీ తలలు వంచి మా ప్రియమైన నాయకుడు అమరుడు కా. కరమ్‌సింగ్‌కు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తున్నది.

గత సెప్టెంబర్‌లో ఒక నెల రోజుల పాటు గెరిల్లాజోన్‌లో వున్నాడు. అక్కడే కా. కె.ఎస్‌కు రెండుసార్లు మలేరియా వచ్చింది. ఆ యుద్ధ రంగంలో మా ప్రజా వైద్యులు ఆయన్ని రక్షించగలిగారు కాని, బయట హంతక జబ్బులయిన మలేరియా జాండిస్‌ల నుండి మేము ఆయన్ను రక్షించడంలో విఫలమైనాము. సెరిబ్రల్ మలేరియా వల్ల ఇప్పటికే ఎందరో నాయకులను, కార్యకర్తలను కోల్పోయాము. ఇప్పుడు మరో విలువయిన కామ్రేడ్‌ను కూడా కోల్పోయాము. సామ్రాజ్యవాదుల, భారతదేశం వంటి మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాల ఆర్థిక, పారిశ్రామిక, పర్యావరణ ఔషధ విధానాల ఫలితంగానే ఈ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ వ్యాధులు అగ్నిమంటల్లా వ్యాపిస్తూండడంతో మన దేశంలో లక్షలాది ప్రజలు మృత్యువాత పడుతున్నారు. కామ్రేడ్ షేరి నాలుగు దశాబ్దాల సుదీర్ఘ విప్లవానుభవమున్న మా పార్టీ సీనియర్ నాయకుడు. విద్యార్థిగా వున్నప్పుడే విప్లవ రాజకీయలలో భాగమయ్యాడు. పంజాబులోని ఎంతోమంది యువకుల్లాగే తాను కూడా విప్లవోద్యమానికి ముందుభాగాన నడిచాడు. పంజాబులోని చాలమంది కామ్రేడ్స్‌తో పాటు తాను కూడ సి.పి.ఐ, సి.పి.ఐ(ఎం)ల రివిజనిస్టు నయా రివిజనిస్టు విధానాలపై తిరుగుబాటు చేసి నక్సల్‌బరి విప్లవపంథాను, కా. చారుమజుందార్ నాయకత్వాన్ని సమర్థిస్తూ సి.పి.ఐ(ఎం.ఎల్)లో చేరాడు. కా. షేరి పార్టీ వ్యవస్థాపకులలో ఒకడే కాక మొదటి రాష్ట్రకమిటీ సభ్యులలో కూడ ఒకరు. సాహసవంతమయిన పంజాబు సాయుధ రైతాంగ పోరాట నాయకులలో ఒకరు. మావోవాద ఉద్యమం వివిధ గ్రూపులుగా విడిపోయిన సుదీర్ఘ కాలం తరువాత, చాలకాలం పాటు సాగిన ప్రయత్నాల అనంతరం- ఒక కీలకమయిన సమయంలో కా. షేరి నాయకత్వంలోని ఆర్.సి.సి.ఐ(మావోయిస్టు), ఎం.సి.సిఐలు 2002లో విలీనమయ్యాయి. ఆర్.సి.సి.సి.ఐ(మావోయిస్టు) నాయకుడుగా, అపుడు కొనసాగిన ఎం.సి.సి.ఐ, పి.డబ్ల్యులు విలీనం కావడంలో ఎం.సి.సి.ఐ కేంద్రకమిటీ సభ్యునిగా గణనీయమైన పాత్ర పోషించాడు. ఐక్య పార్టీ ప్రాథమిక - డాక్యుమెంట్స్ రూపొందించడంలో సైద్ధాంతికంగా, రాజకీయంగా చాలా కృషి చేశాడు. సి.పి.ఐ(మావోయిస్టు) ఏర్పడిన తరువాత పోలిట్ బ్యూరో సభ్యునిగా కేంద్ర కమిటీ (ప్రొవిజనల్)లో విలువైన పాత్ర పోషించాడు. భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా సోషలిజం, కమ్యూనిజంలను నిర్మించాలనే కా. కె.ఎస్ కలను నిజం చేయడానికై పోరాడుతామని మా కేంద్రకమిటీ (ప్రొవిజనల్) ప్రతిజ్ఞ చేస్తున్నది!. పార్టీలోని మొత్తం శ్రేణులు, అన్ని కమిషన్‌లు, పి.ఎల్.జి.ఎ, విప్లవ ప్రజానీకం కా. కె.ఎస్ అమరత్వాన్ని ఎత్తిపట్టాలని కేంద్రకమిటీ (ప్రొవిజనల్) పిలుపునిస్తోంది.

> *ప్రజలు సారవంతమైన భూమి కాగా మనం(కమ్యూనిస్టులం) విత్తనాల వంటి వారం. మనం ఎక్కడికి వెళ్ళినా తప్పకుండా ప్రజలతో ఐక్యం కావాలి. ప్రజా సమూహంలోకి వేరులాగా పాకిపోయి అభివృద్ధి కావాలి. మనం ఎక్కడకు వెళ్ళిన ప్రజల మధ్య మంచి సంబంధాలు నెలకొల్పుకోవాలి. వారికి సేవ చేయాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యల నుండి బయఐఐఐఐఐఐఐఐఐఐపటుట పడేలా సహాయపడాలి. మనం తప్పకుండా ప్రజలతో ఐక్యం కావాలి. ఎంత ఎక్కువగా, ఎంత మంచిగా ఐక్యం కాగలమో అంతగా ఐక్యం కావాలి. అన్ని రకాలుగా మనం ప్రజలను సమీకరించాలి. ప్రజా శక్తిని విస్తరింపజేయాలి. -*
>
> *మావో*

# . శాశ్వతంగా మనకు దూరమైన కా. షంషేర్‌సింగ్ షేరి (కా. కరమ్‌సింగ్, కా. కె.ఎస్) కు విప్లవ జోహార్లు! ఆయన అడుగుజాడల్లో నడుద్దాం! ఆశయాలనుకొనసాగిద్దాం!!

సి.పి.ఐ(మావోయిస్టు) కేంద్రకమిటీ, పోలిట్ బ్యూరో సభ్యుడూ అయిన కా. షంషేర్‌సింగ్ షేరి, అలియాస్ కా. షేర్‌సింగ్ షేరి, అలియాస్ కా. కె.ఎస్ విప్లవోద్యమంలోని తన సహచరులను, మిత్రులను, బంధువులను, కుటుంబ సభ్యులను ముఖ్యంగా భారతదేశ పీడిత ప్రజానీకాన్ని వదిలి ఒక అజ్ఞాత ప్రాంతంలో అమరుడయ్యాడు. కా. కె.ఎస్‌ను బతికించడానికి పార్టీ తన శాయశక్తులా కృషిచేసింది. తీవ్ర అనారోగ్యానికి గురికావడం వల్ల ఎంత ప్రయత్నించినప్పటికి ఆయన్ను బతికించుకోలేక పోయాము. కష్టభరితమయిన గెరిల్లా జీవితంలో ప్రాణాంతక వ్యాధులయిన సెరిబ్రల్ మలేరియా, జాండిస్ సోకి రోజు రోజుకు మరింత తీవ్రమై చివర్లో మాట్లాడలేని స్థితికి వచ్చాడు. అపస్మారక స్థితి (కోమా)లోకి వెళ్లి అక్టోబర్ 30న అమరుడయ్యాడు. కా. షేరి సాధారణ జీవితంలోని సుఖాలన్నింటినీ తిరస్కరించి చివరి వరకు ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసాడు.



కా. షేరి పంజాబు రాష్ట్రంలోని సంగ్రూర్ జిల్లా సూనమ్ సబ్ డివిజన్, లెహరాగాగ ప్రాంతంలోని ఖోఖర్‌కలాన్ గ్రామంలో జన్మించాడు. పంజాబ్ రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతమయినప్పటికి, ఈ ప్రాంతం మొదటి నుండి కూడ గొప్పవిప్లవ సాంప్రదాయం కలిగినటువంటిది. అప్పటి ఎర్ర పార్టీ నాయకత్వంలో జరిగిన పెప్సూ కౌలు పోరాటానికి ఈ ప్రాంతంలో బలమయిన పట్టు వుండేది. ఎర్ర పార్టీ వ్యవస్థాపకుడు పంజాబులోని ప్రఖ్యాత కమ్యూనిస్టు నాయకుడు కా. తేజ్‌సింగ్ స్వతంతర్ ఈ ప్రాంతంలోనే సుదీర్ఘ కాలంపాటు పని చేసాడు.

అతను ఈ ప్రాంతం వాడు కాకపోయినా ప్రజలు ఎంతగానో అతన్ని స్వంతం చేసుకున్నారు. జలియన్ వాలాభాగ్ హత్యాకాండకు బాధ్యుడయిన జనరల్ డయ్యర్‌ను ఇంగ్లాండ్‌లో కాల్చి చంపిన అమరుడు ఉద్ధంసింగ్ కూడ ఈ ప్రాంతంకు (సునామ్)కు చెందినవాడే. ఎవరూ మరచి పోలేనటువంటి, కళ్లు కనిపించక పోయినా జీవితాంతం ప్రజలకు సేవ చేసినటువంటి, కొరియర్‌గా పనిచేసిన కా. రాహ కూడా ఈ ప్రాంతంలోని ఉగ్రహన్‌కు చెందిన వాడే కా. షేరి ఈప్రాంతపు వారసత్వాన్ని కొనసాగించడమే కాక రేపటి తరాలవాళ్ళు గర్వించేంతగా మరింత ఉన్నతస్థితికి తీసుకుపోయాడు.

1942 చివర్లో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో కా. షేరి జన్మించాడు. కుటుంబంలో అందరికన్నా చిన్న వాడయిన కా. షేరికి ఆరుగురు అన్నలు, ముగ్గురు అక్కలు. నాలుగు నెలల వయస్సున్నప్పుడే అతని తండ్రి చనిపోయాడు. ఆ కాలంలో బాల్యవివాహ సంప్రదాయం బలంగా వుండడంతో అతనికి 15సంవత్సరాల వయస్సులోనే జాల్‌రన్ గ్రామానికి చెందిన 9సంవత్సరాల హర్బన్స్‌కౌర్‌తో వివాహమయింది.

గత 35సంవత్సరాలుగా షేరి ఇంటికి దూరంగా అజ్ఞాత జీవితంలో వుంటున్నప్పటికీ ఒత్తిడినీ, తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే అతని జీవిత సహచరి హర్బన్స్‌కౌర్ చివరి వరకు అతని వెంట నిలబడడం చాల గర్వించదగ్గ విషయం.

1957 లో ప్రైవేట్‌గా మెట్రికులేషన్ పాస్ అయిన తరువాత డిగ్రీ కొరకు పాటియాలలోని మహేంద్ర కళాశాలలో కా. షేరి చేరాడు. మొదటి నుండే కా. షేరికి సాహిత్యమంటే చాలా ఇష్టం. అతను రాసిన కొన్నిపద్యాలు, పాటలు కళాశాల పత్రికలో ముద్రించబడ్డాయి. కబడ్డీ ఆట కూడా అతను బాగా ఆడేవాడు. కబడ్డీ ఆడుతున్నపుడు కాలువిరిగి ఆర్థిక ఇబ్బందుల వల్ల సరిగా వైద్యం చేయించక పోవడంతో కాలులో శాశ్వత వైకల్యం ఏర్పడింది. మహేంద్ర కళాశాలలో గూండాలతో గొడవ రావడంతో చివరి సంవత్సరంలో రిపుడ్‌మాన్ కాలేజికి మారాడు.

ఈ కాలంలోనే కా. షేరికి పంజాబు విద్యార్థి సమాఖ్య (పి.ఎస్.యు) మొదటి కార్యదర్శి దర్శన్‌భాగితో సంబంధాలు ఏర్పడడంతో విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు.

1960 దశకం చివర్లలో ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జాతి విముక్తి ఉద్యమాలు చెలరేగాయి. మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం ద్వారా విప్లవ ప్రతీఘాతకులను ఓడించి చైనా విప్లవం కా. మావో నాయకత్వంలో ముందడుగు వేసింది. ఈ కల్లోల కాలంలోనే కా. షేరి విప్లవోద్యమంలో చేరడమేకాక పంజాబు విద్యార్థి ఉద్యమానికి నాయకుడుగా ఎదిగాడు. పై చదువులకై అమృత్‌సర్ కాలేజిలో చేరిన కా.షేరి 1967 ఆగస్టులో జిల్లా విద్యార్థి సంఘానికి కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. 1967 అక్టోబర్‌లో రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.

పంజాబ్ విద్యార్థిసంఘ (పి.ఎస్.యు) మొదటి రాష్ట్ర కార్యదర్శి దర్శన్‌భాగి 1968 డిసెంబర్‌లో అరెస్టు కావడంతో కా. షేరి నిర్వాహక ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడు. ఆయన ఆధ్వర్యంలోనే మొదటిసారిగా ప్రణాళిక - నిబంధనావళి వచ్చింది. సి.పి.ఐ, సి.పి.ఐ(యం) రివిజనిస్టు పంథాకు వ్యతిరేకంగా దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో నక్సల్‌బరిలో ఉద్యమం ప్రారంభం కావడాన్ని, సి.పి.ఐ(ఎం.ఎల్) ఏర్పడడాన్ని కా. షేరి ఎత్తిపట్టాడు. 1969-70 ప్రాంతంలో పార్టీ నిర్ణయం మేరకు

(తరువాయి 56వ పేజిలో......)